ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital

ఖతార్‌లో భారీ అగ్ని ప్రమాదం
12 మంది భారతీయులు మృతి 5లో

'నీట్'లో నకి'లీల'లు..
బీహార్‌లో 24 మంది అరెస్టు

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
23-6-2026 మంగళవారం సంపుటి: 32 సంచిక: 143 పేజీలు: 16 వెల: 6.50

## బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ రాజీనామా



### లేబర్ పార్టీ నాయకత్వాన్నీ వీడుతున్నట్లు ప్రకటన

### తదుపరి ప్రధాని రేసులో ఆండీ బర్న్‌హామ్, వెస్ స్ట్రీటింగ్

### జులై 9 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

**లండన్, జూన్ 22:** పెరుగుతున్న రాజకీయ ఒత్తిడి నేపథ్యంలో బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ సోమవారం పదవి నుంచి తప్పుకోనున్నట్లు ప్రకటించారు. అధికార లేబర్ పార్టీ నాయకత్వానికి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. డౌనింగ్ స్ట్రీట్‌లోని అధికార నివాసం నుంచి భార్యతో కలిసి బయటకు వచ్చిన స్టార్మర్‌కు మద్దతుదారులు చప్పట్లతో వీడ్కోలు పలికారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, దేశ ప్రయోజనాలనే ఎప్పుడూ ముందుంచానని వివరించారు. >>2

## భగ్గుమన్న కోచింగ్ సెంటర్



### లక్నోలో భారీ అగ్నిప్రమాదం

### 18 మంది మృతి, మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రధాని

**లక్నో, జూన్ 22:** ఉత్తర్‌ప్రదేశ్‌రాష్ట్రం లక్నో నగరం అలీగంజ్‌లోని పురానియా ప్రాంతంలో ఉన్న మూడు అంతస్తుల వాణిజ్య భవనంలో సోమవారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో 18 మంది మృతి చెందారని పోలీసులు తెలిపారు. మృతులు 20 నుంచి 24 యేళ్ల మధ్య వయస్సు వారని చెబుతున్నారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. భవనంలోని ఒక కోచింగ్ సెంటర్‌లో మధ్యాహ్నం మంటలు చెలరేగడంతో, ప్రాంగణమంతా వేగంగా దట్టమైన పొగతో నిండి >>2

## భారీ వర్ష సూచన

**విజయవాడ, జూన్ 22, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో సోమవారం భారీ వర్షాలు కురిసాయి. మార్కాపురం పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో సోమవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దాదాపు గంటపాటు ఎడతెరపి లేకుండా వర్షం కురవడంతో రహదారులన్నీ జలమయ మయ్యాయి. మధ్యాహ్నమంతా తీవ్ర ఎండ తాపానికి ఉక్కిరిబిక్కిరైన ప్రజలు సాయంత్రానికి ఒక్కసారిగా మేఘాలు చల్లబడి వర్షం కురవడంతో సేద తీరారు. వర్షం కురవడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సాగుకు సన్నద్ధం అవుతున్నారు.

**ఈ నెల 23 నుంచి 26 వరకు భారీ వర్షాలు**

మరోవైపు రాష్ట్రంలో ఈ నెల 23 నుంచి 26 వరకు ఉత్తర కోస్తా, కోస్తా, రాయలసీమలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ, అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉత్తర కోస్తాలో ఈ నెల 23 నుంచి 26 వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశం ఉందని సూచించింది. అదే >>2

## మానవీయ కోణంలో అర్జీల పరిష్కారం

### ఉద్యోగులు వినూత్నంగా ఆలోచించాలి

### పనితీరు ఆధారంగా బాధ్యతల అప్పగింత

### అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

### ఆర్టీజిఎస్‌పై సమీక్షలో సిఎం చంద్రబాబు



ఆదివారం సచివాలయంలో ఆర్టీజిఎస్ సమావేశంలో సిఎం చంద్రబాబు

**విజయవాడ., జూన్ 22,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగులు వినూత్నంగా ఆలోచనలు చేసేలా ప్రోత్సహిస్తాం. పనితీరు ఆధారంగా బాధ్యతలు అప్పగిస్తామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. పిజిఆర్ఎస్ సహా ప్రజలనుంచి వచ్చే అర్జీలను మానవీయ కోణంలో పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఉద్యోగులు, అధికారులు సాఫ్ట్ స్కిల్స్ అలవరచుకోవాలని స్పష్టం చేశారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలోని ఆర్టిజిఎస్ కేంద్రం నుంచి వివిధ శాఖల పని తీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... అర్జీదారుల స్థానంలో ఉండి ఫిర్యాదుల పరిష్కారంపై దృష్టి సారించాలి. సమస్య పరిష్కారం కోసం అధికారులు, ఉద్యోగుల వద్దకు వచ్చే పౌరులతో సౌమ్యంగా వ్యవహరించాలి. దీని ద్వారా పాలనపై ప్రజల్లో మంచి భావన కలుగుతుంది.

మానవ వనరులను సద్వినియోగం చేసుకోవాలి. ఎప్పటికప్పుడు ఉద్యోగులు పాలనా పరంగా సామర్థ్యాలను పెంచుకోవాలి. మారుతున్న కాలానికి అనుగుణంగా పని విధానం మార్చుకోవాలి. క్షేత్ర స్థాయిలో పర్యటిస్తేనే వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోగలుగుతాం. మంత్రులు, అధికారులు, ఉద్యోగులు క్షేత్ర స్థాయి పర్యటనలకు ప్రాధాన్యమివ్వాలి. ఎపికి బలమైన మానవ వనరుల వ్యవస్థఅవసరం. పాలనలో సంస్కరణలపై ఉద్యోగులకు, అధికారులకు శిక్షణ >>2



సోమవారం ఢిల్లీలో జరిగిన టివి సమ్మిట్‌లో మాట్లాడుతున్న లోకేష్

## స్పీడ్, స్టెబిలిటీ, సర్వీసు

### మా విజయ రహస్యాలు అవే..

### 2028కి అమరావతిలో ప్రభుత్వ భవనాలు సిద్ధం

### ప్రాంతీయ పార్టీ అయినా జాతీయ భావం మాది

### 2047కు 2.4 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా ఎపి

### ఢిల్లీలో జరిగిన టీవీ సమ్మిట్‌లో మంత్రి లోకేష్

**విజయవాడ,జూన్ 22,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి కేవలం ప్రభుత్వ కార్యకలాపాలకే పరిమితం కాకుండా, ఎపికి ఒక ఆర్థిక శక్తిగా (ఎకనామిక్ పవర్‌హౌస్‌గా) మారాలన్నదే మా లక్ష్యం. 2028 నాటికి అమరావతిలోని అసెంబ్లీ, సెక్రటేరియట్, హైకోర్టు లాంటి ప్రభుత్వ భవనాలన్నీ సిద్ధం చేస్తాం. ఇది మేం ఇచ్చిన మాట, కచ్చితంగా నిలబెట్టుకుంటాం. ఇక రాజధాని కోసం 60వేల కోట్లు సేకరించబోతున్నాం. కేవలం ప్రభుత్వ భవనాలే కాదు. ఇప్పటికే బిట్స్ వాళ్లు తమ క్యాంపస్ నిర్మిస్తున్నారు, వచ్చే యేడాది అడ్మిషన్లు కూడా స్టార్ట్ అవుతాయి. వేగంగా అభివృద్ధి జరుగుతోంది. ఆసుపత్రులు, హోటళ్లు, ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ అన్నీ వస్తున్నాయి. నేను ఇందాక చెప్పిన 2.4 ట్రిలియన్ ఎకానమీ అనేది ఒకే నగరంతో సాధ్యం కాదు. అందుకే విశాఖపట్నం, అమరావతి, తిరుపతిలను వేర్వేరు ఆర్థిక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తున్నాం. విశాఖను ఐటీ, డేటా సెంటర్లకు కేరాఫ్‌గా మార్చుతున్నాం. అమరావతిలో క్వాంటం ఎకోసిస్టమ్ డెవలప్ చేస్తున్నాం. ఇక రాయలసీమ (తిరుపతి ప్రాంతం)లో మాన్యుఫ్యాక్చరింగ్ (తయారీ) రంగాన్ని ప్రోత్సహిస్తున్నాం. రాజధాని అమరావతే అయినా, మిగతా రాష్ట్రాన్ని కూడా సమానంగా అభివృద్ధి చేస్తున్నామని ఢిల్లీ వేదికగా జరిగిన రిపబ్లిక్ టీవీ సమ్మిట్ 2026లో ఎపి ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పాల్గొని రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్తు ప్రణాళికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ టివి సంపాదకుడు అర్నాబ్‌గోస్వామి ప్రశ్నలకు ఆయన సవివరంగా బదులిస్తూ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణంపై లోకేష్ ప్రత్యేకంగా మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు కేవలం ప్రారంభమేనని, అమరావతి ఒక సెల్ఫ్‌ఫైనాన్సింగ్ ప్రాజెక్ట్ అని స్పష్టం చేశారు. ప్రస్తుతం రూ.60,000 కోట్ల నిధుల సమీకరణతో అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీకి ఇచ్చిన మాట ప్రకారం ముందు అమరావతి కోర్ క్యాపిటల్ భవనాలను సిద్ధం చేస్తామని అన్నారు. ఢిల్లీ రాజకీయాల్లో ఎపి ప్రాధాన్యాన్ని ప్రస్తావిస్తూ.. ప్రస్తుత కేంద్ర >>2

## పెరిగిన ఎరువుల ధరలు

**హైదరాబాద్, జూన్ 22, ప్రభాతవార్త :** ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్న అన్నదాతలకు ఖరీఫ్ ఆరంభంలోనే పెరిగిన ఎరువుల ధరలు మరింత ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇప్పటికే వ్యవసాయంలో పెట్టుబడుల భారం రోజురోజుకు పెరుగుతుండడంతో ఇబ్బందులు పడుతున్న రైతులు ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు తోడు తాజాగా ఎరువుల ధరలు కూడా భారీ పెరిగడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రధానంగా కాంప్లెక్స్, డిఎపి, సూపర్ ఫాస్ఫేట్, పొటాష్ వంటి ఎరువుల ధరలకు అమాంతం రెక్కలొచ్చాయి. దీంతో అన్నదాతకు పెరిగిన ఎరువుల ధరలు మరింత కుంగదీస్తున్నాయి. ఈ సీజన్‌లో సాగు చేసే వరి, పత్తి తదితర పంటలకు కాంప్లెక్స్ ఎరువులు తప్పనిసరి. ఈ తరుణంలోనే కాంప్లెక్స్ ఎరువుల ధరలను ప్రభుత్వం భారీగా పెంచి రైతాంగాన్ని తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టింది. మరోవైపు ఎరువుల వ్యాపారులు ఇష్టానుసారంగా ధరలు పెంచి రైతులను నిలువుదోపిడీ చేస్తున్నారు. పత్తి, మొక్కజొన్న వంటి పం టలకు ఎకరాకు ఒకటి నుంచి రెండు బస్తాల వరకు కాంప్లెక్స్ ఎరువులను వాడాల్సిందే. గ్రోమోర్, యూరియా యథాతథంగా ఉన్నా కాంప్లెక్స్ ఎరువులపై రూ.300రూ. 550వరకు పెంచారు. యూరియా, డీఏపీ ధరలు స్థిరంగానే ఉన్నప్పటికీ మిశ్రమ ఎరువుల ధరలు ఆకాశాన్నంటడం >>2

## ఎఐ ఆధారిత సేవలు భేష్

### కెజిహెచ్, ఆంధ్ర మెడికల్ కాలేజిని సందర్శించిన ప్రపంచ బ్యాంక్ ఉపాధ్యక్షుడు జోహాన్నెస్ జుట్



సోమవారం విశాఖ కెజిహెచ్, ఆంధ్ర మెడికల్ కాలేజీని సందర్శించిన ప్రపంచ బ్యాంక్ ఉపాధ్యక్షుడు జోహాన్నెస్ జుట్

**విశాఖపట్నం, జూన్ 22 ప్రభాత వార్త:** విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ హాస్పిటల్ (కెజిహెచ్), ఆంధ్ర మెడికల్ కాలేజీని ప్రపంచ బ్యాంక్ దక్షిణాసియా ప్రాంత ఉపాధ్యక్షుడు జోహాన్నెస్ జుట్ సోమవారం సందర్శించారు. ఈ పర్యటనలో రాష్ట్ర సెకండరీ హెల్త్ డైరెక్టర్ కె.వి.ఎన్. చక్రధర్ బాబు, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ కె. పద్మావతి, ప్రపంచ బ్యాంక్ హెల్త్ టీమ్ ప్రతినిధి అమిత్ నాగరాజ్, విశాఖపట్నం జాయింట్ కలెక్టర్, అదనపు జిల్లా మేజిస్ట్రేట్ గొబ్బిళ్ల విద్యాధరి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి. జగదీశ్వరరావు, కెజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ బి.వి. రమణ, డిప్యూటీ సూపరింటెండెంట్, డా. డి. రాధకృష్ణన్, డి. సిఎస్ ఆర్ ఎంఒ .డాక్టర్ కుమార్, డి. సి. హెచ్ ఎస్.డాక్టర్ నరేంద్ర సింగ్, అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ బి. కిరణ్ కుమార్ ఇతర జిల్లా అధికారులు, మంత్రిత్వ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.ఆంధ్ర మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కెవిఎస్ఎమ్ సంధ్యా దేవి అతిథులకు స్వాగతం పలికి, ఆంధ్ర మెడికల్ కాలేజీ, కెజిహెచ్ శతాబ్ద కాల చరిత్ర, వైద్య సేవలు, వైద్య విద్య, పరిశోధన రంగాల్లో సాధించిన విజయాలు, ఆధునిక వైద్య రంగంలో తీసుకొచ్చిన వినూత్న ఆవిష్కరణలను వివరించారు. అనంతరం పీడియాట్రిక్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ బి.ఎస్. చక్రవర్తి, గైనకాలజీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ఉషా ప్రసాద్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ)ఆధారంగా గర్భిణీ స్త్రీలలో ప్రసవానికి ముందు శిశువుల ఆరోగ్య పరిస్థితి, గుండె వేగాన్ని డిజిటల్ ఫీటల్ మానిటరింగ్ ద్వారా ఎలా పర్యవేక్షిస్తున్నారో ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

ఈ సాంకేతికత ద్వారా పుట్టబోయే బిడ్డకు ప్రమాద సూచనలు ఉంటే ముందుగానే గుర్తించి తక్షణ చికిత్స అందించడం ద్వారా శిశువును సురక్షితంగా కాపాడవచ్చని తెలిపారు. అంతేకాకుండా, ఈ పరికరాలను నిపుణులైన వైద్యులు అందుబాటులో లేని మారుమూల ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తే, అక్కడ పనిచేస్తున్న ఎఎన్ఎంలు, నర్సింగ్ సిబ్బంది లేదా ఇతర ఆరోగ్య సిబ్బంది పరీక్షల వివరాలను వెంటనే నిపుణులకు పంపించి వారి సూచనల మేరకు అత్యవసర వైద్య సహాయం అందించవచ్చని వివరించారు. దీనివల్ల శిశుమరణాలరేటుతో పాటు మాతృ మరణాల రేటునుకూడా గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈఅంశంపై నిర్వహించిన పరిశోధనకు ఇటీవల మెడ్‌టెక్ >>2

## సాయికృష్ణ కేసులో కొనసాగుతున్న దర్యాప్తు

### కుటుంబ సభ్యుల వాంగ్మూలం నమోదు

**విజయవాడ, జూన్ 22. ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న గాదే సాయికృష్ణ అదృశ్యం కేసులో సిట్ దర్యాప్తు కొనసాగుతోంది. సోమవారం సాయికృష్ణ ఇంటికి వెళ్లిన సిట్ అధికారులు కుటుంబ సభ్యుల వాంగ్మూలాలు సేకరించారు. తమకు తెలిసిన విషయాలన్నీ చెప్పామని సాయికృష్ణ మేనమామ నవరంగ్ చెప్పారు.

కేసులో న్యాయం జరుగుతుందనే విశ్వాసం ఉందన్నారు. సాయికృష్ణ అదృశ్యం ఘటనపై ప్రభుత్వం సిట్ వేయటం ఆహ్వానించదగ్గ విషయమని సాయికృష్ణ మేనమామ నవరంగ్ అన్నారు. తమకు న్యాయం చేస్తామని సిఎం హామీ ఇచ్చారని, ఈ కేసులో నిందితులపై కఠిన చర్యలు ఉంటాయనే నమ్మకం తమకు ఉందన్నారు. నూతన సిట్ సభ్యులు కృష్ణలంక లోని సాయికృష్ణ ఇంటికి >>2



సోమవారం హైదరాబాద్‌లో బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ ఆస్పత్రి రజతోత్సవంలో కేంద్రమంత్రులు అనుప్రియా పటేల్, పెమ్మసాని, సిఎం చంద్రబాబు తెలంగాణ మంత్రి దామోదర రాజనర్సింహ, వెంకయ్యనాయుడు, బాలకృష్ణ తదితరులు

## లాభాపేక్ష లేని ఆస్పత్రులవసరం

### ఎన్టీఆర్ విజన్‌తోనే బసవతారకం కేన్సర్ ఆస్పత్రి: సిఎం చంద్రబాబు

### అమరావతిలో కేన్సర్ ఆస్పత్రి: రజతోత్సవ వేడుకల్లో బాలకృష్ణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్22:** ఇండో అమెరికన్ బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి, పరిశోధనా సంస్థ తన సేవామార్గంలో 25 సంవత్సరాల ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా రజతోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం సాయంత్రం హైటెక్స్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎపి సిఎం నారా చంద్రబాబునాయుడు, కేంద్రమంత్రి అనుప్రియ పటేల్, పెమ్మసాని చంద్రశేఖర్, మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు, తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యమంత్రి దామోదర రాజనర్సింహ, ఏపీ మంత్రి సత్యకుమార్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, విశాఖ ఎంపీ భరత్, ఆసుపత్రి ట్రస్ట్ చైర్మన్ బాలకృష్ణ,నారా బ్రాహ్మణి,నటి గౌతమి తదితరులు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి రజోత్సవ కార్యక్రమాన్ని సిఎంచంద్రబాబు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ >>2

## రాష్ట్రంలో నెత్తురోడిన రహదార్లు

### 12 మంది మృతి, 45 మందికి గాయాలు

(ప్రభాతవార్త /న్యూస్‌నెట్‌వర్క్)

ఆంధ్రప్రదేశ్‌లో పలు ప్రాంతాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో పన్నెండు మంది మృతి చెందగా 45 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదాల్లో చిన్నారులు ముగ్గురు సైతం ప్రాణాలు వదిలారు. జరిగిన ప్రమదాలతీరును పరిశీలిస్తే అధికభాగం డ్రైవింగ్ నిర్లక్ష్యమే కారణమని పోలీసులు పేర్కొంటున్నారు. విజయనగరంలో అతివేగంగా వస్తున్న కారు ఏకంగా డివైడర్ దాటి ఎదురుగా వచ్చే లారీని ఢీకొంది. భోగాపురం వద్ద ఈ ప్రమాదం జరగ్గా కారు ముందు సీటులో కూర్చొని ఉన్న తాత, 18 నెలల మనవడు మృతి చెందారు. కృష్ణా జిల్లా ఎ కొండూరులో ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న మహిళ డ్రైవర్ సడన్ బ్రేకేయడం కిందపడి మృతి చెందింది. తిరుపతి జిల్లా ఉడుంవారిపల్లి వద్ద లారీని బస్సు ఢీకొన్న ఘటనలో చిన్నారి, మరో వ్యక్తి మృతి చెందారు. బస్సులో ఉన్న సుమారు 25 మందికి గాయాలు తగలడంతో రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రకాశం జిల్లా సంతమాగులూరు వద్ద ఆటోను లారీ ఢీకొన్న ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా, ఏడుగురు గాయపడ్డారు. పల్నాడు జిల్లా కామేపల్లిలో లారీ ఆటో ఢీకొన్నఘటనలో ముగ్గురు మృతిచెందగా 5గురుగాయపడ్డారు. నెల్లూరు జిల్లా వరికుంటపాడు వద్ద బైక్‌ను కారు ఢీకొట్టగా ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. -వివరాలు లోపలి పేజీల్లో

## ఒకే కుటుంబంలో నలుగురు ఆత్మహత్య

### భార్య, పిల్లలకు విషం ఇచ్చి ఆపై ఫ్యానుకు ఉరి వేసుకున్న భర్త

### తన డబ్బులతోనే దహన సంస్కారాలు చేయాలని పేపర్‌పై ఫోన్‌పే పిన్ నంబర్ రాసి ఆత్మహత్య చేసుకున్న వైనం

### చిత్తూరు రూరల్ మండలం బంగారెడ్డిపల్లిలో విషాదం

**చిత్తూరు, జూన్ 22 ప్రభాతవార్త:** భార్యకు వచ్చిన బ్రెయిన్ స్ట్రోక్ వ్యాధికి సరైన చికిత్స చేయలేక, ఆర్థిక ఇబ్బందులతో జీవించలేని ఓ భర్త తన భార్యతో పాటు ఇద్దరు పిల్లలకు విషం తాగించి ఆపై తాను ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం చిత్తూరు జిల్లాలో సంచలనం కల్గించింది. చిత్తూరు రూరల్ మండలం బంగారెడ్డిపల్లి గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన దామోదర్, అతని భార్య నిర్మల, 8వ తరగతి చదవుతున్న కుమారుడు దిలీప్, 6వ తరగతి చదువుతున్న కుమార్తె శ్రీవిద్య ఒకే రోజు వారి ఇంట్లో ఆత్మహత్య చేసుకున్నారు. దామోదర్ తన భార్య నిర్మల, పిల్లలు దిలీప్, శ్రీవిద్యలకు విషం కలిపిన పాలు తాగించి తాను ఇంట్లో వున్న ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ ఘటనలో ఒకేసారి ఒకే కుటుంబంలో నలురుగు ప్రాణాలు కొల్పోవడంతో చిత్తూరు రూరల్ మండలంతో పాటు చిత్తూరు నగర పరిసరాల్లో ఈ వార్త సంచలనంగా మారింది. ఎన్ఆర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ వార్తకు సంబంధించిన వివరాలిలా వున్నాయి. చిత్తూరు రూరల్ మండలం బంగారెడ్డిపల్లి గ్రామంలో దామోదర్ కుటుంబం నివాసం వుండేది. దామోదర్‌కు భార్య నిర్మలతోపాటు కుమారుడు దిలీప్, కుమార్తె శ్రీవిద్యలు వున్నారు. ఈ పరిస్థితిల్లో దామోదర్ భార్యకు బ్రెయిన్ స్ట్రోక్ >>2



సోమవారం ఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో ఇజ్రాయెల్ రక్షణ శాఖ డైరెక్టర్ జనరల్ అమీర్ బరామ్ భేటీ అయిన దృశ్యం

# భగ్గుమన్న కోచింగ్ సెంటర్

>> పోయి, అక్కడున్న విద్యార్థులు, ఇతరులు భయాందోళనలతో ప్రాణాలతో బయటపడాలనే తీవ్ర ప్రయత్నంలో, కొందరు పై అంతస్తుల నుండి, టెర్రస్ నుండి దూకి తీవ్రంగా గాయపడ్డారు. మధ్యాహ్నం భవనం నుండి మొదటగా దట్టమైన పొగ రావడం కనిపించిందని, ఆ తర్వాత మంటలు వేగంగా వ్యాపించి భవనం మొత్తాన్ని చుట్టుముట్టాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మంటలు, పొగతో బయటకు వెళ్లే మార్గాలు మూసుకుపోవడంతో, భయాందోళనలకు గురైన విద్యార్థులు కిటికీలు, పైకప్పు వైపు పరుగులు తీశారు. కొందరు తమ ప్రాణాలను కాపాడుకోవడానికి నేలపైకి దూకినట్లు సమాచారం. అగ్నిమాపక దళం, పోలీసులు, జిల్లా యంత్రాంగం నుండి పలు బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. జిల్లా మేజిస్ట్రేట్, పోలీస్ కమిషనర్‌తో సహా ఉన్నతాధికారులు ఘటనా స్థలంలో ఉండి, సహాయక, పునరావాస చర్యలను పర్యవేక్షి ంచారు. భవనం గోడకు రంధ్రం చేసి లోపల చిక్కుకున్న వారిని సహాయక బృందాలు రక్షించాయి. ఘటనపై ప్రధాని నరేంద్ర మోడీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలియజేశారు. మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి కేంద్ర ప్రభుత్వం రూ.5 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.2 లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించగా, క్షతగాత్రులకు కేంద్రం రూ.50 వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.50 వేలు ఆర్థిక సాయం ప్రకటించారు. అలీగఢ్ పర్యటనలో ఉన్న సిఎం ఆదిత్యనాథ్ హుటాహుటిన లక్నోకు తిరిగి వచ్చి ఆసుపత్రిలో బాధితులను పరామర్శించారు.

# లాభాపేక్ష లేని ఆస్పత్రులవసరం

>> 'బసవ తారకం కాన్సర్ ఆస్పత్రి ప్రస్థానం వెనుక ఓ కథ ఉంది. మా అత్తగారు బసవతారకం స్ఫూర్తితో ఇది నిర్మితమైంది. ఆమెకు సోకిన క్యాన్సర్ వ్యాధి చికిత్స కోసం ఆ సమయంలో ఎక్కడా ఆస్పత్రి లేని పరిస్థితి. ముంబై, చెన్నై లాంటి ప్రాంతాల్లోనే క్యాన్సర్ ఆస్పత్రులు ఉండేవి, ఆగస్టు సంక్షోభం సమయంలోనే ఆమె క్యాన్సర్ కారణంగా మృతి చెందారు. క్యాన్సర్ వ్యాధికి చికిత్స అందక ఇక ఎవరూ చనిపోకూడదనే ఆలోచనతో ఈ ఆస్పత్రిని నిర్మించారు' అని చెప్పారు. ఎన్టీఆర్ విజన్‌తో పాటు పేదలకు వైద్య చికిత్స అందించాలన్న సంకల్పంతో ఆస్పత్రి నిర్మాణం చేశాం, తొలుత 100 పడకల ఆస్పత్రిగా ఇండో అమెరికన్ కేన్సర్ ఆస్పత్రిని ప్రారంభించాం. మొక్కగా నాటిన ఈ ఆస్పత్రి ఇప్పుడు మహా వృక్షంగా ఎదిగింది. 25 యేళ్ల ప్రస్థానంలో ఎందరో త్యాగాలు ఉన్నాయి, వివిధ సవాళ్లను అధిగమించి ఈ ఇనిస్టిట్యూట్ చైర్మన్‌గా బాలకృష్ణ నియమితులు అయ్యారు అని చెప్పారు. అన్ స్టాపబుల్‌గా బాలకృష్ణ ఈ ఆస్పత్రి కోసం పనిచేస్తున్నారు. ఎంత బిజీగా ఉన్నా బసవతారకం ఆస్పత్రికి వెళ్లి రోగులను పరామర్శిస్తూ వారికి స్వాంతన కలిగిస్తున్నారు అని పేర్కొన్నారు. లాభాపేక్ష లేని సంస్థగా బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రిని నడుపుతున్నారు. 650 పడకల ఆస్పత్రిగా ప్రస్తుతం ఇక్కడ సేవలందుతున్నాయి. తెలంగాణ, ఏపీ, మహారాష్ట్ర, కర్ణాటక, ఒడిశా రాష్ట్రాల నుంచి రోగులు ఈ ఆస్పత్రికి వస్తున్నారు ఏడాదికి 3 లక్షల పైచిలుకు మంది రోగులకు ఈ ఆస్పత్రి సేవలు అందిస్తోందన్నారు. పబ్లిక్ హెల్త్ రంగంలో ప్రభుత్వం ఒక్కటే ప్రజారోగ్యాన్ని కాపాడలేదు. లాభాపేక్ష లేని ఆస్పత్రులు కూడా వస్తే పేదలకు వైద్య సేవలు మెరుగ్గా అందుతాయన్నారు. బసవతారకం ఇండోఅమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రుల లాంటి లాభాపేక్ష లేని ఆస్పత్రులు మరిన్ని రావాల్సి ఉందన్నారు. ప్రతి ఒక్కరూ భారతీయ సనాతన ధర్మం బోధించిన ఆరోగ్యకరమైన జీవన శైలికి మళ్లాల్సిన అవసరం ఉందని వెంకయ్య నాయుడు స్పష్టం చేశారు. వైద్య రంగంలో "ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దేన్ క్యూర్" అన్నది అత్యంత ముఖ్యమైన సూత్రమని, వ్యాధి వచ్చాక బాధపడటం కంటే రాకుండా చూసుకోవడం ఉత్తమమని స్పష్టం చేశారు. కేన్సర్ పట్ల సమాజంలో భయాన్ని పోగొట్టి, అవగాహన పెంచడం, ముందస్తు స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. కేవలం చికిత్సకే పరిమితం కాకుండా, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సుల ద్వారా పల్లె పల్లెకూ వెళ్లి ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాలను నిర్వహిస్తూ, వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించడంలో బసవతారకం ఆసుపత్రి చేస్తున్న కృషి అమోఘమైనదన్నారు. ఈ సందర్భంగా మంత్రి రాజనర్సింహ మాట్లాడుతూ క్యాన్సర్ కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయని అన్నారు. బసవతారకం ఆస్పత్రిలో నాణ్యమైన సేవలు అందుతున్నాయని కొనియాడారు. అంతర్జాతీయ స్థాయి వైద్య సేవలు తక్కువ ధరకే అందిస్తున్నారని వెల్లడించారు. రాష్ట్రంలో కాన్సర్ రిజిస్ట్రీ మెయింటెన్ చేస్తున్నామన్నారు. కాన్సర్‌ను నోటిఫైడ్ వ్యాధిగా గుర్తించామని వెల్లడించారు. బాలకృష్ణ మాట్లాడుతూ మా అమ్మ బసవతారకం క్యాన్సర్‌తో చనిపోయారని పేర్కొన్నారు. క్యాన్సర్‌తో బాధపడేవారికి అండగా ఉండాలనే ఈ ఆస్పత్రి నిర్మించామన్నారు. దేశంలోనే ప్రముఖ క్యాన్సర్ ఆస్పత్రిగా పేరు తెచ్చుకున్నామని వెల్లడించారు. క్యాన్సర్‌తో అనేక కుటుంబాలు ఆర్థికంగా నలిగిపోతున్నాయని పేర్కొన్నారు. ఖర్చులు భరించలేక అనేక కుటుంబాలు సమస్యలు ఎదుర్కొంటున్నాయన్నారు. బసవతారకం ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది సేవలు చూసి గర్వపడుతున్నామన్నారు. అమరావతిలో కేన్సర్ ఆస్పత్రి నిర్మిస్తున్నామన్నారు.

# అర్జీల పరిష్కారం

>> ఇప్పించాం. పాత రోజుల్లో ఫైళ్ల క్లియరెన్స్ అనేది అతి పెద్ద టాస్క్ గా ఉండేది. టెక్నాలజీ అందుబాటులోకి వచ్చాక సులభంగా వాటిని క్లియర్ చేయగలిగే పరిస్థితి ఉంది. వినూత్నంగా ఆలోచన చేయకపోతే వ్యవస్థలు నిర్వీర్యం అవుతాయి."అని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు

**పాత కేసుల ట్రేసింగ్.**

రాష్ట్రంలో కుట్రలు పన్నే పార్టీలు ఉన్నాయి. ప్రతి అంశాన్ని రాజకీయం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. వివిధ సంఘటనలకు కులం, మతం అనే రంగు పులుముతున్నారు. వాటిని వివాదాస్పద అంశాలుగా మార్చేస్తున్నారు. ఫేక్ ప్రచారం చేస్తూ ఉద్యోగులను, అధికారులను బద్నాం చేస్తున్నారు. ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ దుష్ప్రచారం చేస్తున్నారు. ఇలాంటి విషయాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలి. తప్పుడు ప్రచారాలను, విద్వేషాలు పెంచే ఘటనల్ని కంట్రోల్ చేసేలా ఉద్యోగులు, అధికారులు అప్రమత్తతతో వ్యవహరించాలి. ఇటీవల కాలంలో మానసిక సమస్యల కారణంగా కూడా కొంత మంది నేరాలకు పాల్పడుతున్నారు. డ్రగ్స్, గంజాయిలకు అలవాటు పడి తప్పు దారి పడుతున్నారు. పాత కేసులను పరిష్కరిస్తున్నాం. 2019లో జరిగిన కొన్ని నేరాలను ఇప్పుడు ట్రేస్ చేసి పట్టుకుంటున్నారు. శిక్షలు కూడా పడుతున్నాయి. ఇలాంటివి ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. తప్పు చేసిన వాడు ఎప్పుడూ తప్పించుకోలేడు. వాహనాల నెంబర్ ప్లేట్ల విషయంలో నిబంధనలను పక్కాగా పాటించాలి. ప్రమాణాల ప్రకారం నెంబర్ ప్లేట్లు అమర్చుకోవాలి. డిసెంబర్ నెలలో క్వాంటం కంప్యూటర్ లాంఛ్ చేయాల్సి ఉంది. ఈలోగా క్వాంటం పార్కు, సెమీ కండక్టర్ల పార్క్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో పచ్చదనం పెంపు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, నీటి భద్రత, భూగర్భ జలాల పెంపు, నీటి వనరుల సంరక్షణ, నదీ జలాలను కాలుష్యం నుంచి కాపాడడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిఎస్ సాయి ప్రసాద్, డిజిపి హరీష్ కుమార్ గుప్తా సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కీర్ స్టార్మర్ రాజీనామా

>> "తాను ప్రేమించే దేశాన్ని ముందు ఉంచడానికే ప్రతి నిర్ణయం తీసుకున్నా" అని పేర్కొన్నారు. 2024 సాధారణ ఎన్నికల్లో లేబర్ పార్టీ ఘన విజయం సాధించిన విషయాన్ని స్టార్మర్ గుర్తుచేశారు. అయితే గత కొన్ని నెలలుగా స్టార్మర్ నాయకత్వంపై విమర్శలు పెరుగుతున్నాయి. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయలేకపోయారనే ఆరోపణలు ఎదుర్కొన్నారు. పలు విధానాలపై వెనక్కి తగ్గడం, ప్రజాదరణ తగ్గడం కూడా ఆయనపై ఒత్తిడిని పెంచింది. లేబర్ పార్టీకి చెందిన 100 మందికిపైగా ఎంపీలు స్టార్మర్ రాజీనామా చేయాలని లేదా పదవి వీడే గడువును ప్రకటించాలని బహిరంగంగా డిమాండ్ చేసినట్లు సమాచారం. స్టార్మర్ వైదొలగడంతో గత పదేళ్లలో బ్రిటన్‌లో ఏడుగురు ప్రధానులు మారినట్లైంది. యుకెలో 14 యేళ్ల కన్జర్వేటివ్ ప్రభుత్వం తర్వాత, 2024లో లేబర్ పార్టీని భారీ విజయానికి నడిపించిన బ్రిటిష్ ప్రధానమంత్రికి ఇది ఒక తీవ్రమైన ఎదురుదెబ్బగా రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

**తదుపరి ప్రధాని ఎవరంటే?:**

లేబర్ పార్టీ నాయకుడిగా తద్వారా బ్రిటన్ ప్రధానిగా స్టార్మర్ స్థానాన్ని భర్తీ చేయడానికి నామినేషన్ల ప్రక్రియ జులై 9న ప్రారంభం కానుంది. "ఈ పోటీ ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రధానమంత్రిగా కొనసాగుతాను" అని స్టార్మర్ చెప్పారు. "అలాగే, అధికార బదిలీ సజావుగా జరిగేలా చూసేందుకు నా వంతు కృషి చేస్తాను" అని పేర్కొన్నారు.

తదుపరి ప్రధాని రేసులో మాంచెస్టర్ మాజీ మేయర్ ఆండీ బర్న్‌హామ్ ముందంజలో ఉన్నారు. ఆదివారం జరిగిన ఉప ఎన్నికలో విజయం సాధించిన ఆయన బ్రిటన్ పార్లమెంటుకు తిరిగి వస్తున్నారు. గతంలో ఆయన రెండుసార్లు లేబర్ పార్టీ నాయకత్వానికి పోటీ చేశారు. స్టార్మర్ ప్రకటన వెలువడిన రెండు గంటల లోపే, పార్టీ నాయకుడిగా, ప్రధానిగా ఆయన స్థానాన్ని భర్తీ చేయడానికి తాను పోటీ చేస్తానని బర్న్‌హామ్ ధ్రువీకరించారు.

# పెరిగిన ఎరువుల ధరలు

>> మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా తయారైంది. రాష్ట్రంలోని జిల్లాల్లో అత్యధికంగా వినియోగించే 20:20:0:13 కాంప్లెక్స్ ఎరువు గత నెల రోజుల కిందట 50 కిలోల బస్తాకు గరిష్ట ధర రూ. 1,450 ఉండేది. ఒక్కసారిగా ఈ ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే రూ.350 పెరిగింది. ఇప్పుడు రైతులు ఇంకా సేద్యం మొదలు పెట్టక ముందే మరో రూ.350 పెంచారు. ఫలితంగా దుకాణాల్లోకి కొత్తగా వచ్చే కాంప్లెక్స్ ఎరువులు ఇప్పుడు బస్తా ధర రూ.2,150 కొనుగోలు చేసే పరిస్థితి ఏర్పడింది. అంటే నెలన్నర రోజుల వ్యవ ధిలోని రూ.600 పెరగడం కర్షకునికి కంటిమీద కునుకు లేకుండాచేస్తుంది.

రాష్ట్రం మొత్తం మీద అత్య ధికంగా వినియోగించే ఎరువులకు పెరగడం విశేషం. ముఖ్యంగా 12:32:16 ఎరువులు బస్తా రూ.1,900 ఉండగా, రూ.550 పెరిగిన రూ.2,450కి చేరింది. అలాగే బస్తా రూ.1,950 ఉన్న 10:26:26 ఎరువులకు రూ.500 పెరిగి ఇప్పుడది రూ.2,450కి, రూ.615 ఉన్న సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ (ఎస్ఎస్‌పి)కు రూ.385 పెరిగి రూ.1,000కి, రూ.1,800 ఉండే 20:20:0:13 ఎరువులకు రూ.350 పెరిగి రూ.2,150కి, చేరింది.

## వారం - వర్జ్యం

**23-06-2026, మంగళవారం**
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
నిజ జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం, ఆరుద్ర కార్తె
నవమి సా.4.43,
హస్త ఉ.11.56
వర్జ్యం : రా.8.38-రా.10.22
దు.ఉ.8.13-ఉ.9.05,
(2)రా.11.58-రా.12.50
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం:** చెప్పుకోదగిన మార్పు ఆలోచనా ధోరణిలో ఏర్పడుతుంది. జీవిత భాగస్వామితో రాజీధోరణి. అవలంభించడం మేలు.

**వృషభం:** రాజకీయ, కళారంగాలలో వారికి విదేశీ పర్యటనలు. స్థలాలు కొనుగోలు చేస్తారు. నూతన విద్యావకాశాలు కలవు.

**మిథునం:** నిదానమే ప్రధానమన్న నానుడిని గుర్తుపెట్టుకుని ఒకటి రెండు మార్లు ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటారు.

**కర్కాటకం :** నూతన కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. మిత్రుల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**సింహం:** ఇంటర్వ్యూలు పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. ఊహించని అవకాశాలు అప్రయత్నంగా లాభిస్తాయి.

**కన్య :** కష్టపడి పైకి రావాలన్న మీ ధ్యేయం నెరవేరుతుంది. లోన్లు మంజూరు అవుతాయి. బంధువుల కలయిక.

**తుల :** గతంలో మీకు సానుకూలపడని వ్యవహారాలు అనూహ్యంగా సానుకూల పడతాయి. వివాహ యత్నాలు ఫలిస్తాయి.

**వృశ్చికం:** కుటుంబ బాధ్యతలు పెరుగుతాయి. కళాకారులు సన్మాన, సత్కారాలు పొందుతారు. వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు:** మొండికేసిన స్థిరాస్తి రిజిస్ట్రేషన్ కాకుండానే స్వాధీనములోని వచ్చుట జరుగుతుంది. ప్రముఖుల కలయిక.

**మకరం:** ముఖ్యమైన ప్రయాణాలు తత్సంబంధిత యత్నాలు కొంత ఆలస్యముగా సానుకూలపడతాయి.

**కుంభం:** తనఖాలో ఉంచిన డాక్యుమెంట్స్‌ను విడుదల చేసుకుంటారు. ఇతరులకు సహాయం అందిస్తారు.

**మీనం :** వీసా, పాస్‌పోర్ట్ అంశాల కలిసి వస్తాయి. వాక్చాతుర్యంతో ఎదుటివారిని ఆకట్టుకొని ముందుకు సాగుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఎఐ ఆధారిత సేవలు భేష్

>> ఇన్నోవేషన్ విభాగంలో ప్రత్యేక ప్రశంసలు లభించాయని, ఆ వివరాలను కూడా ప్రపంచ బ్యాంక్ బృందానికి వివరించారు. ఈ వినూత్న కార్యక్రమాల గురించి తెలుసుకున్న ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులు బృందం కేజీహెచ్ వైద్యులు చేస్తున్న కృషిని ప్రత్యేకంగా అభినందించారు. తదుపరి కెజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ. వాణి, ప్రసూతి, గైనకాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ సామిని, ప్రొఫెసర్ డాక్టర్ శైలజా కలిసి గర్భాశయ క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించే సరికొత్త ఎఐ డయాగ్నోస్టిక్స్ సాంకేతికతపై ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సాంకేతికత పనితీరును చూసి ప్రపంచ బ్యాంక్ బృందం ఎంతో ఆసక్తి కనబరిచి, ఈ వినూత్న ప్రయత్నాన్ని ప్రత్యేకంగా అభినందించింది. లైవ్ డెమోకు ముగ్ధులైన వరల్డ్ బ్యాంకు హెల్త్ టీమ్ అధికారులు. ప్రజెంటేషన్ల అనంతరం అధికారుల బృందం నేరుగా గైనకాలజీ విభాగంలోని లేబర్ రూమ్ కాంప్లెక్స్, మెటర్నల్ ఐసీయూను సందర్శించింది. అక్కడ ప్రస్తుతం వినియోగంలో ఉన్న ఎఐ ఆధారిత డిజిటల్ ఫీటల్ మానిటరింగ్ వ్యవస్థ, రియల్ టైమ్ అలర్ట్ సిస్టమ్, ఎఐ డయాగ్నోస్టిక్ పరికరాల పనితీరును స్వయంగా పరిశీలించారు. వైద్య సేవల్లో డిజిటల్ టెక్నాలజీ, కృత్రిమ మేధస్సును వినియోగిస్తున్న తీరుపై ప్రపంచ బ్యాంక్ ఉపాధ్యక్షుడు జోహన్నెస్ జుట్ సంతృప్తి వ్యక్తం చేశారు.

కేజీహెచ్ ఆంధ్ర మెడికల్ కాలేజీలో అమలవుతున్న ఈ వినూత్న కార్యక్రమాలు ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలుస్తాయని అయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేజీహెచ్ పరిపాలనావిభాగాన్ని, ఈకార్యక్రమాన్ని సమర్థ వంతంగా ముందుకు తీసుకెళ్తున్న ఆంధ్ర మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి. ఎస్.ఎమ్. సంధ్యా దేవి, కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ. వాణి, ప్రసూతి, గైనకాలజీ, పీడియాట్రిక్స్ విభాగాల వైద్య బృందాలను ప్రత్యేకంగా అభినందించి, వారి సేవలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీహెచ్, ఆంధ్ర మెడికల్ కాలేజీ అధ్యాపకులు, వైద్యులు, అధికారులు, మంత్రిత్వ శాఖ సిబ్బంది మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# స్పీడ్, స్టెబిలిటీ, సర్వీసు

>> ప్రభుత్వ కూటమిలో ఎపి నుంచి ఎక్కువ మంది ఎంపీలు ఉండటం వల్ల దేశ రాజధానిలో ఎపి గొంతు ఎంతో బలంగా వినిపిస్తోందని అని లోకేష్ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర రూపురేఖలను మార్చేందుకు అత్యంత వేగంగా అడుగులు వేస్తోందని స్పష్టం చేశారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ప్రధాన విజన్ అని లోకేష్ వెల్లడించారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల సృష్టే ధ్యేయంగా ప్రభుత్వం అహర్నిశలూ శ్రమిస్తోందని చెప్పారు. పెట్టుబడులను ఆకర్షించడంలో దేశంలోని ఇతర రాష్ట్రాలకు (ఎపి 3ఎస్ స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్) ఫార్ములాను అందిస్తోందని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలోకి వస్తున్న మొత్తం విదేశీ పెట్టుబడులలో (ఎఫ్‌డిఐ) 25 శాతం వాటా ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే వస్తుండటం మా ప్రభుత్వ సమర్థతకు నిదర్శనం అని లోకేష్ ప్రకటించారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్‌ను మూడు ప్రధాన ఆర్థిక హబ్‌లుగా తీర్చిదిద్దుతున్నట్లు మంత్రి లోకేష్ వివరించారు. విశాఖపట్నం (వైజాగ్) ఐటీ హబ్ అమరావతి నాలెడ్జ్ హబ్ రాయలసీమ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌లు అందుబాటులోకి వస్తాయన్నారు. రాజకీయాల్లో మార్పుల గురించి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీలో స్పష్టమైన జనరేషన్ షిఫ్ట్ (నాయకత్వ మార్పు) కనిపిస్తోందని లోకేష్ అన్నారు. తాము యువతకు పెద్దపీట వేస్తున్నామని, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో 50 శాతం మంది తొలిసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వారేనని మంత్రి నారా లోకేష్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఒక నాయకుడితో 15-20 యేళ్లు కలిసి ప్రయాణించాక, మనమంతా ఆయనకు కార్బన్ కాపీలా మారిపోతాం. ఆ వర్క్ కల్చర్ మనకూ వస్తుంది. మేం ప్రాంతీయ పార్టీ అయినా ఎప్పుడూ దేశం గురించే ఆలోచించాం. మా విధానాల వల్ల దేశానికి లాభం చేకూరింది. వ్యాపారవేత్తలు దేశ నిర్మాతలు, వాళ్లు జాబ్స్ ఇస్తారు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మిస్తారు. అయితే, వాళ్ల పెట్టుబడుల కోసం ఎపి మాత్రమే కాదు, అన్ని రాష్ట్రాలూ పోటీ పడుతున్నాయి. ఎపిలో పెట్టుబడులు పెడుతున్న సంస్థలు చాలా పెద్దవి, వాళ్లకు అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయం కావాలి. నేను చేస్తోంది అదే. వాళ్ల ప్రాజెక్ట్ స్టేటస్‌ను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తాను. ఎందుకంటే వాళ్లు పెట్టుబడులు పెడితేనే మా దగ్గర ఉద్యోగాలు వస్తాయి, స్థానికంగా ఆర్థిక వృద్ధి జరుగుతుంది. ఎక్కువ మంది ఎంపీలు ఉంటే మన మాట గట్టిగా వినిపించడానికి కచ్చితంగా ఉపయోగపడుతుంది. కానీ దానివల్ల రాష్ట్రానికి, నాకు ఏం లాభం కలిగింది? ప్రధానితో కలిసి డిన్నర్ చేసే అవకాశం దొరికింది. మోడీ గారు చాలా ప్రేమగా ఆతిథ్యం ఇచ్చారు. ఆయన విజన్ ఏంటో నాకు అర్థమైంది. కేంద్రం అద్భుతమైన పాలసీలు తీసుకొస్తోంది. ఆయన దిశానిర్దేశం చేస్తున్నారు, కానీ ఆచరణలో పెట్టాల్సింది రాష్ట్రాలే. ఆ విషయంలో ఎపి మిగతా రాష్ట్రాల కంటే చాలా వేగంగా ముందుకెళ్తోంది, అందుకే మాకు తగిన గుర్తింపు వస్తోంది. ఇతర రాష్ట్రాలు సైలెంట్‌గా ఉన్నప్పుడు, నేను డిఫెన్స్ మినిస్టర్ దగ్గరికి వెళ్లి మాకు ప్రాజెక్ట్ ఇవ్వండి, మా దగ్గర భూమి రెడీగా ఉంది అని అడిగితే ఆయనెందుకు కాదంటారు? 37 రోజుల్లోనే 600 ఎకరాల భూమి ఇచ్చాం, దానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు. అదే మా స్పీడ్. ప్రధాని కూడా ఇలా స్పీడ్‌గా పనిచేసే రాష్ట్రాల వైపే చూస్తున్నారు. రాష్ట్రాలు పోటీ పడితేనే దేశం గెలుస్తుందని నా నమ్మకం. అమరావతి విషయానికొస్తే.. ప్రాజెక్ట్ మొదలుపెట్టడానికి వాళ్లు మొదట 1213 వేల కోట్ల స్టార్టప్ క్యాపిటల్ ఇచ్చారు. కానీ అది కేవలం ప్రారంభం మాత్రమే. మేమే సొంతంగా నిధులు సమకూర్చుకుంటున్నాం. ఇదొక సెల్ఫ్‌ఫైనాన్సింగ్ ప్రాజెక్ట్. దేశం గర్వపడేలా ప్రపంచ స్థాయి నగరాన్ని నిర్మిస్తున్నాం. ఇకపై మనం విదేశాల్లోని నగరాల గురించి కాదు, ఇండియాలోని అమరావతి గురించే మాట్లాడుకుంటాం. అదే మమ్మల్ని మిగతా రాష్ట్రాల కంటే ప్రత్యేకంగా నిలబెడుతుందన్నారు.



సోమవారం ఢిల్లీలో దక్షిణ కొరియా రాయబారి లీ సియోంగ్ హోతో మంత్రి లోకేష్ భేటీ అయిన దృశ్యం

# దక్షిణ కొరియా రాయబారితో మంత్రి లోకేష్ భేటీ

**విజయవాడ,జూన్ 22,ప్రభాతవార్తప్రతినిధి:** భారత్‌లో రిపబ్లిక్ ఆఫ్ కొరియా (దక్షిణ కొరియా) రాయబారి లీ సియోంగ్ హోను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ న్యూఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా భారతదేశంలో కొరియన్ కంపెనీల విస్తరణ, భవిష్యత్తులో ఇరు దేశాల నడుమ మరింత సహకారానికి ఉన్న అవకాశాలపై చర్చించారు. సెమీకండక్టర్లు, మైక్రో ఎలక్ట్రానిక్స్, స్టోరేజ్, నౌకా నిర్మాణం, ఎలక్ట్రిక్ వాహనాల రంగాల్లో కొరియా ప్రపంచ అగ్రగామిగా ఉంది. భారతదేశంలో కొరియన్ కంపెనీలకు ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ఏ విధంగా దీర్ఘకాలిక భాగస్వామిగా నిలవగలదనే అంశంపై మంత్రి లోకేష్ చర్చించారు.

# కొనసాగుతున్న దర్యాప్తు

>> వచ్చి కుటుంబసభ్యుల స్టేట్ మెంట్స్ నమోదు చేశారు. సాయికృష్ణ తల్లి, మేనమామలు, న్యాయవాది స్టేట్ మెంట్లను రికార్డు చేశారు. సాయికృష్ణ కుటుంబ సభ్యులకు నోటీసులిచ్చి వివరాలు తీసుకున్నారు. ఎస్పీ అమిత్ బర్దార్, ఏఎస్పీ సుధాకర్ బృందం విచారణ జరిపింది. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు స్టేట్ మెంట్స్ తీసుకున్నారు. మార్కాపురం నుంచి విజయవాడ ఎప్పుడు తీసుకువచ్చారు? ఎవరు తీసుకువచ్చారు. సాయికృష్ణ ఆఖరిగా ఎప్పుడు మాట్లాడారు? అదృశ్య ఘటనపై అనుమానాలు ఏమి ఉన్నాయి? తదితర విషయాలపై ఆరా తీసినట్లు సమాచారం. సాయికృష్ణ అదృశ్యంపై తమకు తెలిసిన అన్ని విషయాలు చెప్పామని సాయికృష్ణ మేనమామ నవరంగ్ అన్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న సిఐ నాగరాజుపై చట్టపరమైన చర్యలుంటాయని తెలిపారు. విజయవాడ కృష్ణలంక రౌడీషీటర్ సాయికృష్ణ అదృశ్యం కేసు దర్యాప్తును సిట్ చేపట్టింది, నిన్న విజయవాడ చేరుకున్న సిట్ బృందం సభ్యులు టాస్క్‌ఫోర్స్ కార్యాలయంతో పాటు కృష్ణలంక స్టేషన్‌ను సందర్శించారు. ఇప్పటి వరకు జరిగిన దర్యాప్తు వివరాలు, అధికారులు, సిబ్బంది స్టేట్‌మెంట్లను పరిశీలించారు.

# దువ్వాడ అరెస్టు?

## సోషల్ మీడియా పోస్టుతో ఉత్కంఠ

## పిఎస్ వద్ద దివ్వెల మాధురి ధర్నా

**కొత్తూరు (శ్రీకాకుళం జిల్లా), జూన్ 22 ప్రభాతవార్త) :** ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌ను పోలీసులు అరెస్టు చేశారా? లేక ఇంకా కేవలం విచారణ మాత్రమే కొనసాగుతోందా? అనే ప్రశ్న సోమవారం రాత్రి వరకు రాజకీయ, న్యాయ వర్గాల్లో తీవ్రచర్చకు దారి తీసింది. ఉదయం నుంచి రాత్రి వరకు కొనసాగిన పరిణామాలు కొత్తూరు పోలీస్ స్టేషన్ పరిసరాల్లో ఉత్కంఠభరిత వాతావరణాన్ని సృష్టించాయి. డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌పై ఒక టివి చర్చా కార్యక్రమంలో దువ్వాడ శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలు జనసేన కార్యకర్తల మనోభావాలను దెబ్బ తీశాయంటూ హిరమండలం మండలం గొట్ట గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త వంజరాపు సింహాచలం ఫిర్యాదు చేయడంతో, కొత్తూరు పోలీసులు క్రైం నంబర్ 21/2025 కింద కేసు నమోదుచేశారు. ఈ కేసులో విచారణకు హాజరుకావాలని ఇప్పటికే మూడు సార్లు నోటీసులు జారీ చేశారు. నోటీసుల మేరకు సోమవారం దువ్వాడ శ్రీనివాస్ తన అనుచరులు దివ్వెల మాధురి, సోదరుడు దువ్వాడ శ్రీధర్ బాబాలతో కలిసి హిరమండలం పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా, ఎస్ఐ అందుబాటులో లేకపోవడంతో కొత్తూరు పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడ సిఐ చింతాడ ప్రసాద్ ఆధ్వర్యంలో ఆయనను సుదీర్ఘంగా విచారించారు. అయితే విచారణ జరుగుతుండగానే దువ్వాడ సోదరుడు బాబా సోషల్ మీడియాలో 'దువ్వాడ అరెస్ట్' అంటూ పోస్టు చేయడంతో ఒక్కసారిగా పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. ఆ పోస్టు వైరల్ కావడంతో దివ్వెల మాధురి పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగారు. దీంతో పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా బయటకు వచ్చిన సిఐ చింతాడ ప్రసాద్, "దువ్వాడ శ్రీనివాస్‌ను అరెస్టు చేయలేదు.. ప్రస్తుతం విచారణ మాత్రమే కొనసాగుతోంది" అని స్పష్టం చేసినప్పటికీ, మధ్యాహ్నం 12.30 గంటలకు స్టేషన్‌లోకి వెళ్లిన దువ్వాడ రాత్రి వరకు బయటకు రాకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఇక దువ్వాడపై నమోదు చేసిన బిఎన్ఎస్ సెక్షన్ 353(2), 351(2)తోపాటు ఐటీ చట్టంలోని సెక్షన్ 67లపై న్యాయవర్గాల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇవి బెయిలబుల్‌నా? నాన్‌బెయిలబుల్‌నా? అనే అంశంపై న్యాయ నిపుణులు భిన్న వాదనలు వినిపిస్తున్నారు. ఒకవేళ పోలీసులు అరెస్టుచేసినా కోర్టులో బెయిల్ పొందే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని న్యాయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఇదిలా ఉండగా, దువ్వాడ సోదరుడు, న్యాయవాది అయిన శ్రీధర్‌బాబా హైకోర్టు సీనియర్ న్యాయవాదుల అభిప్రాయాలను సేకరిస్తున్నట్లు సమాచారం. మరోవైపు "విచారణ" పేరుతో గంటల తరబడి స్టేషన్‌లో ఉంచడంపై రాజకీయ వర్గాలు, న్యాయవాదుల్లో చర్చ సాగుతోంది. ఇదిలాఉండగా దువ్వాడ శ్రీనివాస్ అరెస్ట్ హైడ్రామా అనంతరం రాత్రి 8.30 గంటల తర్వాత విడిచిపెట్టారు.

# సిఎంను కలిసిన కర్ణాటక మంత్రి బోస్‌రాజు

**విజయవాడ,జూన్22,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబుని సచివాలయంలో కర్నాటక రాష్ట్ర మైనర్ ఇరిగేషన్ శాఖ మంత్రి ఎన్ఎస్ బోసురాజు, ఎమ్మెల్యే బసవరాజు, ఎమ్మెల్సీ బసవన్న గౌడ కలిశారు. ఈ నెల 25న తుంగభద్ర ప్రాజెక్టు కొత్తగేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవ్వాలని కోరుతూ సిఎంకు ఆహ్వానపత్రిక అందించారు. సిఎం వారితో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు.

# భారీ వర్ష సూచన

>> విధంగా భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్లసంభవించే అవకాశం ఉంది. ఈదురు గాలులు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉందని హెచ్చరిక జారీ చేసింది. కోస్తాలో ఈ నెల 23 నుంచి 26 వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశం ఉందని సూచించింది. ఒకటి, రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, అదే విధంగా ఉరుములతో కూడిన మెరుపులు సంభవించే అవకాశం ఉందని వెల్లడించింది. ఈదురు గాలులు గంటకు 40 నుంచి 50కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. రాయలసీమలో ఈ నెల 23 నుంచి 26 వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశం, భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. ఒకటి రెండు చోట్ల ఉరుములతో కూడిన మెరుపులు సంభవించే అవకాశం ఉందని, ఈదురు గాలులు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉందని హెచ్చరిక జారీ చేసింది. ఏపీలో రాగల 72 గంటల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది.

# ఒకే కుటుంబంలో నలుగురు ఆత్మహత్య

>> వ్యాధి సంక్రమించింది. ఈ వ్యాధిని నయం చేయడానికి సుమారు రూ.10 లక్షలు ఖర్చుచేసినా నిర్మల వ్యాధి నయం కాకపోవడం, వైద్యం కోసం మరింత డబ్బులు ఖర్చు చేయాల్సి వుండటం, మరోవైపు పిల్లల చదువులు, కుటుంబ పోషణకు సైతం ఆర్థిక పరిస్థితి సంకటంగా మారడంతో దామోదర్‌కు జీవితంపై విరక్తి పెంచుకున్నాడు. ఆదివారం రాత్రి భోజనం చేసిన అనంతరం టివి చూసిన దామోదర్ కుటుంబసభ్యులు రాత్రి 12 గంటల సమయంలో ముందుగా దామోదర్ తన భార్య నిర్మలకు విషం ఇచ్చి తాగించాడు. ఆపై కుమారుడు దిలీప్, కుమార్తె శ్రీవిద్యలకు విషం ఇచ్చి తాగించాడు. వీరు ముగ్గురు విషం సేవించిన అనంతరం తాను సైతం ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించిన దామోదర్ ఇంట్లో వున్న సీలింగ్ ఫ్యానుకు తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆత్మహత్య చేసుకోవడానికి దామోదర్ ఒక తెల్ల కాగితంపై తనతో పాటు తన కుటుంబసభ్యులను దహన సంస్కారాలు చేయడానికి సైతం ఇతరుల డబ్బు వినియోగించవద్దని, తన బ్యాంకు అకౌంట్‌లో వున్న డబ్బులను ఫోన్ పే ద్వారా డ్రా చేసి ఉపయోగించాలని, కాగితంపై ఫోన్‌పే పిన్ నెంబర్‌ను రాసి వుంచి ఇంట్లో వున్న టివికి ఈ పేపర్‌ను అతికించి ఫ్యానుకు ఉరి వేసుకుని మృతి చెందినట్లు తెలుస్తోంది. ఇదేమి తెలియన దామోదర్ సోదరి తెల్లవారుజాము దామోదర్ ఇంటికి వెళ్లి ఇంట్లో వున్న వారిని లేపడానికి ప్రయత్నించడంతో ఈ విషాదం వెలుగులోకి వచ్చింది. ఈ సమాచారంను దామోదర్ సోదరి స్థానికులకు తెలియజేయడంతో అక్కడ స్థానికులు గుమిగూడి విషయం తెలుసుకుని ఎన్ఆర్ పేట పోలీసులకు సమాచారం అందించారు. ఎన్ఆర్ పేట పోలీసులు సంఘటన స్థలం చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 15% వృద్ధిరేటు లక్ష్యం: సిఎం చంద్రబాబు

## ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ రీసెర్చ్‌తో ఒప్పందం



సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో రాష్ట్ర ప్రణాళికా విభాగం కేఆర్ఈఏ యూనివర్సిటీ ఆధ్వర్యంలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ రీసెర్చ్ మధ్య అవగాహనా ఒప్పందం

**విజయవాడ, జూన్ 22,ప్రభాతవార్తప్రతినిధి:** స్వర్ణాంధ్ర 2047 విజన్‌లో భాగంగా 15 శాతం వృద్ధిరేటు లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. 2014-19మధ్య 13.5 శాతం మేర సీఏజీఆర్ సాధిచామని, వివిధ కారణాల వల్ల ప్రస్తుతం 11 శాతం మేర వృద్ధిరేటు నమోదైందని తెలిపారు. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో రాష్ట్ర ప్రణాళికా విభాగం కేఆర్ఈఏ యూనివర్సిటీ ఆధ్వర్యంలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ రీసెర్చ్ మధ్య అవగాహనా ఒప్పందం కుదిరింది. స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాల సాధనలో పది సూత్రాల అమలుపై ఈ ఎంఓయూ కుదుర్చుకున్నారు. రాష్ట్ర ప్రణాళికా విభాగం ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, ఐఎఫ్ఎంఆర్ సంస్థ ప్రతినిధి కపిల్ విశ్వనాథన్ ఒప్పందాలు మార్చుకున్నారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి, వృద్ధిరేటు సాధనలో పది సూత్రాల మిషన్ సెల్స్ ఏర్పాటుతో పాటు కార్యక్రమం అమలుపై ఐఎఫ్ఎంఆర్ సంస్థ పర్యవేక్షణ చేయనుంది. జీరో పావర్టీ మిషన్, వాటర్ సెక్యూరిటీ, డీప్ టెక్ మిషన్లపై ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ రీసెర్చ్ సంస్థ రాష్ట్రంలో ప్రభుత్వంతో పని చేయనుంది. ఈ ఒప్పందంలో భాగంగా క్షేత్ర స్థాయిలో అధ్యయనం, విధాన పరమైన సూచనలు అందిస్తుంది. ఈ 10 సూత్రాలకు సంబంధించి కొత్త పద్దతులకు సిఫారసు చేస్తుంది. తదుపరి దశల్లో మిగిలిన అంశాలపై పనిచేయాలని నిర్ణయించారు. రాష్ట్రంలోని వివిధ రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు డీప్ టెక్‌ను ఇంటిగ్రేషన్ చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ఏఐ స్కిల్లింగ్, డ్రోన్ మ్యాపింగ్ ఆటో మొబైల్, మెటల్స్, స్టీల్, రేర్ ఎర్త్ మినరల్స్, సెమీకండక్టర్స్, డిఫెన్స్ లాంటి రంగాల్లో ప్రాజెక్టులు ఏపీకి వచ్చాయని అన్నారు. ఏఐ, క్వాంటం టెక్నాలజీని కూడా రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి పయ్యావుల కేశవ్, కేఆర్ఈఏ, ఐఎఫ్ఎమ్ఆర్ ప్రతినిధులు, ప్రణాళికా విభాగం అధికారులు హాజరయ్యారు.

# ఎల్‌నినోను ఎదుర్కొందాం

## ముందస్తు ప్రణాళికలతో నష్టాలను నివారిద్దాం:-మంత్రి అచ్చెన్నాయుడు




రైతుల కోసం ప్రత్యేక సమాచార సంచిక ఆవిష్కరిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ,జూన్ 22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎల్‌నినోపై రైతాంగాన్ని అప్రమత్తం చేయడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తిపై ప్రతికూల ప్రభావాలను తగ్గించేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతోందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులు, ముందస్తు ప్రణాళికలు, సాంకేతిక సూచనల ద్వారా రైతులకు అండగా నిలుస్తామని ఆయన తెలిపారు. సచివాలయంలో రైతులకు ఉపయోగపడే విధంగా వ్యవసాయ శాఖ రూపొందించిన "ఎల్‌నినోను సమర్థవంతంగా ఎదుర్కొందాం అనే ప్రత్యేక సమాచార సంచికను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వాతావరణ మార్పులు, వర్షపాతం లోపాలు, అధిక ఉష్ణోగ్రతలు వంటి ఎల్‌నినో ప్రభావాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టిందన్నారు. రాష్ట్రంలోని వివిధ వ్యవసాయ వాతావరణ మండలాలకు అనుగుణంగా పంటల ఎంపిక, ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి యాజమాన్య పద్ధతులు, నేల తేమ సంరక్షణ చర్యలు, విత్తనాల వినియోగం, పంటల సంరక్షణకు సంబంధించిన సమగ్ర సూచనలను ఈ సమాచార సంచికలో పొందుపరిచినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక సమాచార సంచిక ద్వారా రైతులు శాస్త్రీయ అవగాహన పెంపొందించుకొని, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు నిర్ణయాలు తీసుకోవడంతో పాటు నష్టాలను తగ్గించుకునే అవకాశం కలుగుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బీ. రాజశేఖర్, డైరెక్టర్ మంజీర్ జిలానీ, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చైతన్య కేంద్రాలుగా ఆలయాలు

## మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి



**సచివాలయం,జూన్ 22,ప్రభాతవార్త:** ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత దేవాదాయ ధర్మాదాయ శాఖలో విస్తృతస్థాయి సంస్కరణలు చేపట్టి ఆలయాలను ఆధ్యాత్మిక,సాంస్కృతిక, సామాజిక చైతన్య కేంద్రాలుగా తీర్చిదిద్దామని రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. రెండేళ్ళ పరిపాలన-నమ్మకం-విశ్వాసం కార్యక్రమంలో భాగంగా దేవాదాయ శాఖ రెండేళ్ళ ప్రగతి నివేదికను మీడియాకు వివరించిన ఆయన, గత ప్రభుత్వ హాయాంలో దేవాలయాలు,భక్తుల విశ్వాసాలు దెబ్బతిన్నాయని,ఎన్డీఏ ప్రభుత్వం వాటి పునరుద్దరణకు ప్రాధాన్యత ఇచ్చిందన్నారు.ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించిందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని 6,137 ఆలయాల్లో ధూపదీప నైవేధ్య పథకాన్ని అమలుచేస్తు ప్రతి నెల రూ.10వేల చొప్పున జమ చేస్తున్నామని, ఇందు కోసం ఏటా రూ.73కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. సర్వశ్రేయ నిధి ద్వారా 692ఆలయాలు పునర్నిర్మాం,అభివృద్ధికి రూ.813కోట్లతో పనులు ప్రారంభించామని వెల్లడించారు.రాష్ట్ర వ్యాప్తంగా 5వేల శ్రీవాణి భజన మందిరాల నిర్మాణ లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాదుతోందని,ఇప్పటికే 1270భజన మందిరాలకు రూ.267కోట్ల నిధులు మంజూరు చేశామని చెప్పారు.ఎస్సీ, ఎస్టీ,బిసి, గిరిజన ప్రాంతాలు,కాలనీల్లో ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందించడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యమన్నారు.తొలి శ్రీవాణి ఆలయం నెల్లూరు జిల్లా ఆత్మకూరు టిడ్కో కాలనీలో సిద్ధమైందన్నారు. ఎన్డీఏ ఎన్నికల మేనిఫెస్టోలో దేవాదాయ శాఖకు ఇచ్చిన 11హామీల్లో 10హామీలు ఇప్పటికే అమలు చేశామని మంత్రి ఆనం పేర్కొన్నారు.చెప్పిన మాట నిలబెట్టుకోవడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని,భక్తుల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే దిశగా దేవాదాయ శాఖ పనిచేస్తుందని ఆయన స్పష్టంచేశారు.

# సాయికృష్ణను క్రిమినల్ అనడంలో పవన్ ఉద్దేశమేమిటి?: అంబటి రాంబాబు



**విజయవాడ,జూన్ 22, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అదుపు తప్పి మాట్లాడుతున్నారని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. విజయవాడ సాయికృష్ణ అదృశ్యం కేసు అంశంపై పవన్ చేస్తున్న వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయని ఆక్షేపించారు. అంబటి మీడియాతో మాట్లాడుతూ ఒకవైపు ప్రభుత్వం బాధితులకు న్యాయం చేస్తామని చెబుతుందన్నారు.అదే ప్రభుత్వంలో కీలక బాధ్యతలో ఉన్న పవన్ సాయికృష్ణను ఒక క్రిమినల్ అన్నట్టు మాట్లాడుతున్నారని వ్యాఖ్యానిం చారు. ఆయనకు ఈ విషయంలో అవగాహన లేదా అన్నారు. జనసేన నేత సామినేని ఉదయభాను మాత్రం బాధితుడి ఇంటికి వెళ్లి పవన్ పంపిస్తేనే వచ్చామంటున్నారన్నారు. అసలు పవన్ ఏం చెప్పాలనుకుంటున్నారో ఆయనకే క్లారిటీ లేదన్నారు. ఈ కేసులో వాస్తవాలు బయటకు రావాలంటే సిట్ నాటకాలు ఆపి, సీబీఐ లేదా ఎన్ఐఏ చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.వైసీపీ నేతల తాటతీస్తామంటూ పవన్ చేసిన వ్యాఖ్యలపై అంబటి తీవ్రంగా స్పందించారు. "రాజ్యాంగబద్ధమైన డిప్యూటీ సీఎం పదవిలో ఉండి మాట్లాడే భాషేనా ఇది? మీ ఎమ్మెల్యే పంతం నానాజీ భాష ఎలా ఉందో చూశారా?పవన్. మీరు ఏడు జన్మలెత్తినా మమ్మల్ని ఏమీ చేయలేరు. మీ ఉడత ఊపులకు, సొల్లు కబుర్లకు ఇక్కడెవరూ భయపడరు" అని స్పష్టం చేశారు. నేను హోంమంత్రిగా లేకపోవడం మీ అదృష్టం అని పవన్ అనడం ద్వారా ప్రస్తుతం ఉన్న హోంమంత్రి అనిత సరిగ్గా పని చేయడం లేదని ఆయనే ఒప్పుకున్నట్లయిందన్నారు.అందుకే పవన్‌కు హోంమంత్రి పదవి ఇవ్వాలని తాను సీఎం చంద్రబాబును రిక్వెస్ట్ చేస్తున్నానని వ్యంగంగా మాట్లాడారు. ఒక ఘటన జరిగినప్పుడు వాస్తవాస్తవాలును విచారించి మాట్లాడాల్సిన పవన్ అన్నింటిని ఆయన కోణం చూసి మాట్లాడేస్తే సరిపోదన్నారు.సాయికృష్ణ ఆచూకిని ప్రభుత్వం వెల్లడించాలని, అతని కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు.

# శివయ్య సేవలో తెలంగాణ గవర్నర్



సోమవారం గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా

**శ్రీకాళహస్తి,జూన్ 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాల యంలో సోమవారం తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా కుటుంబసభ్యులతో కలసి ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో ప్రోటోకాల్ మేరకు ఆలయ ఇఓ బికె వెంకటేశు,శ్రీకాళహస్తి ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డిల సారథ్యంలో ఘనస్వాగతం ఏర్పాటు చేసారు. ఆలయ ప్రోటోకాల్ ఎఇఓ లోకేష్‌బాబు, ఎపిఆర్ఓ రవిలు వేదపండితులతో స్వాగతం చెప్పారు. ఆలయంలో నిర్వహించే ప్రత్యేక పూజల్లో గవర్నర్ దంపతులు పాల్గొన్నారు.

**అద్భుతమైన ఆలయం: సంప్రదాయ పూజలు: గవర్నర్**

దక్షిణ భారత దేశంలోని శివాలయాల్లో శ్రీకాళహస్తీశ్వరాలయానికి ఎంతో ప్రాశస్త్యం ఉందని ఇక్కడి ఆలయాన్ని చూసిన తాను శిల్పకళను చూసి ఆశ్చర్యపోయానని అభివర్ణించారు. ఆలయం ఎప్పుడు నిర్మించారు. శిల్పకళను ఎంతో జాగ్రత్తగా పర్యవేక్షిస్తున్నారు. ఇక్కడ పూజా విధానాలు ఏమిటి? అని అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ సంప్రదాయాలు చాలా చక్కగా ఉన్నాయని ఆలయ నిర్వహణ అద్భుతంగా ఉందని గవర్నర్ కితాబు ఇచ్చారు.ఆలయాలు మన సంప్రదాయాలకు నిలయాలని అక్కడ ధార్మికతను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో సేవా కార్యక్రమాలు కూడా చక్కగా ఉన్నాయని అభినందించారు. ఆయనతో పాటు లైజనింగ్ అధికారి విజయభారత్ రెడ్డి ఉన్నారు. స్వామి అమ్మవార్ల ప్రత్యేక అభిషేకాల్లో పాల్గొన్న గవర్నర్ కుటుంబానికి ఆలయ మర్యాలతో గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలతో పాటు తీర్థ ప్రసాదాలు,స్వామి అమ్మవార్ల చిత్రపటాలను ఇఓ బికె వెంకటేశు అందించారు. స్వాగతం పలికిన వారిలో ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి, తహశీల్దార్ టివి సుబ్రమణ్యం, ఆలయ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్.ధర్మ కర్తల మండలి సభ్యుడు వాకచర్ల గుర్రప్పశెట్టి తదితరులున్నారు.

# రొయ్యల మేత ధరల మానిటరింగ్‌కు కమిటీ

**విజయవాడ,జూన్ 22, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రొయ్యల మేత సామగ్రి ధరల మానిటరింగ్‌కు కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీలో సాంకేతిక సంస్థలు, భాగస్వామ్యదారులు ఉండనున్నారు. మత్స్య శాఖ కమిషనర్ అధ్యక్షతన మొత్తం 10 విభాగాల నుంచి ప్రతినిధులతో కమిటీ ఉండనుంది. రొయ్యల మేత ధరల నియంత్రణ, ప్రత్యామ్నాయ ఫీడ్ అందుబాటులోకి తెచ్చేలా సూచనలు చేయనుంది.

# నేడు పులివెందులకు వైసీపీ అధినేత జగన్

**విజయవాడ,జూన్ 22, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ మంగళవారం నుంచి తన సొంత నియోజకవర్గమైన పులివెందులలో మూడు రోజుల పాటు పర్యటించనున్నారు. రేపటి నుండి జూన్ 25 వరకు సాగే ఈ పర్యటనలో ఆయన స్థానిక నేతలతో సమీక్షలు జరపడంతో పాటు ప్రజలను నేరుగా కలవనున్నారు. మంగళవారం సాయంత్రానికి జగన్ పులివెందులకు చేరుకుంటారు. అక్కడ ఉన్న తన క్యాంప్ కార్యాలయంలో స్థానిక వైసీపీ నేతలు, కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజలతో ప్రత్యేకంగా సమావేశమవుతారు. ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు అక్కడికక్కడే ప్రజాదర్బార్ కూడా నిర్వహించనున్నారు.పర్యటనలో భాగంగా రెండో రోజైన జూన్ 24ఉదయం వేముల మండలం భూమయ్యగారిపల్లిలోని శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని జగన్ సందర్శించనున్నారు. ఆలయంలో జరిగే ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నానికి మళ్లీ పులివెందుల క్యాంప్ ఆఫీస్‌కు వచ్చి ప్రజలు, పార్టీ శ్రేణులతో ముఖాముఖి మాట్లాడుతారు. ఉమ్మడి కడప జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే బాధితుల అర్జీలను స్వీకరిస్తారు. అనంతరం మూడు రోజుల పర్యటన ముగించుకుని జూన్ 25వ తేదీ గురువారం ఉదయం పులివెందుల నుంచి తిరుగుపయనమవుతారు.

# సైనిక సంక్షేమ శాఖ మాజీ డైరెక్టర్ స్వర్ణ కుమారి కన్నుమూత

**విజయవాడ,జూన్ 22, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ సైనిక సంక్షేమ శాఖ మాజీ డైరెక్టర్ టి.స్వర్ణ కుమారి విజయవాడలో కన్నుమూశారు. రాష్ట్ర విభజన తర్వాత, రెండుగా విడిపోయిన ఈ శాఖ ఏపీ విభాగానికి స్వర్ణకుమారి పదేళ్లపాటు హెచ్ఓడి బాధ్యతలను నిర్వహించారు.పదవీ విరమణ తర్వాత స్థానికంగా గుంటుపల్లిలో ఆమె నివాసం ఉంటున్నారు. కొంత కాలంగా అస్వస్థతగా ఉంటున్న ఆమె, స్థానికంగా వైద్య ఆరోగ్య సేవలు పొందారు. భర్త రిటైర్డ్ బ్యాంక్ఆఫీసర్ కాగా, వారికి ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు. ఆమె అంత్యక్రియలు నిర్వహించారు. ఆమె మృతి పట్ల సీఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేసారు.

# సమస్యలకు పరిష్కారం కోసమే డయల్ యువర్ సిఎండి

## శివశంకర్ లోతేటి



**తిరుపతి,జూన్ 22ప్రభాతవార్తప్రతినిధి:** ఏస్పీడీసీఎల్ పరిధిలోని విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించాలని ఆ సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి సూచించారు. ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి డయల్ యువర్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా సంస్థ పరిధిలోని 9 జిల్లాల నుంచి 54 మంది వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను సిఎండీకి వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా నమోదయ్యే సమస్యల్ని పరిష్కరించేందుకు సంస్థ అధికారులు, సిబ్బంది ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్‌శాఖ టోల్ ఫ్రీ నంబర్లు: 1912 , 1800 425 155333కు కాల్ చేయడం,వాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం, ఎస్పీడీసీఎల్ చాట్ బోట్ ద్వారా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ ఐటి) పి. అయూబ్ ఖాన్, డైరెక్టర్ (టెక్నికల్ హెచ్ఆర్ డి) కే. గురవయ్య, డైరెక్టర్/ఫైనాన్స్ (ఎఫ్ఏసి) కె. రామ మోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు కె. ఆదిశేషయ్య, జె.రమణా దేవి, ఎం.మురళి కుమార్, ఎన్.శోభా వాలెంటీనా, ఎం. ఉమాపతి, సిహెచ్ రామచంద్ర రావు, కే. సంపత్ కుమార్, ఎస్.రమణ, జనరల్ మేనేజర్లు చక్రపాణి, జగదీష్,లత, పిఆర్ఓ తోట మధుసూదన తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## కొండ కిటకిట: వెంకన్న సర్వదర్శనానికి 18గంటలు



**తిరుమల,జూన్ 22 ప్రభాతవార్తప్రతినిధి:** వేసవి సెలవులు ముగిసినా, వారాంతం సెలవులు గడచిపోయినా శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం లక్షమంది భక్తులు సోమవారం కొండపై ఉన్నారు. ఎటుచూసినా భక్తులతో కొండ కిటకిటలాడుతోంది. సోమవారం ఉదయం 5గంటలకే తిరుమలలో భక్తులు పోటెత్తారు. ఉదయానికే తిరుమలలో వైకుంఠం-1,2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయి భక్తుల క్యూలైన్లు ఆలయం వెలుపలకు శిలాతోరణం వరకు చేరాయి. ఉదయం 6గంటల సమయానికి సాధారణ సర్వదర్శనం కోసం 18గంటలు సమయం పడుతోంది. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు మరో ఏనిమిదిగంటలు అదనపు సమయం దర్శనానికి పట్టవచ్చు. టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలందిస్తున్నారు. తమతమ మొక్కుబడులు తీర్చుకునేందుకు సామాన్యభక్తులు పెద్ద సంఖ్యలో ఏడుకొండలకు చేరుకుంటుండటంతో తిరుమల కిటకిటలాడుతోంది. వైకుంఠం కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, టీ,మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం వరకు 41వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. దర్శనం చేసుకోలేని భక్తులు అఖిలాండం వద్ద కొబ్బరి కాయలు కొట్టి వెనుదిరుగుతున్నారు.

## భోగశ్రీనివాసమూర్తికి రేపు ప్రత్యేక సహస్రకలశాభిషేకం




**తిరుమల,జూన్ 22ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవారి ఆలయంలో కొలువైన పంచబేరాలలో అత్యంత విశిష్టమైన, నిత్య అర్చనలందుకునే భోగ శ్రీనివాసమూర్తి ప్రతిష్ఠాపన దినోత్సవం 24వ తేదీన ఆలయంలో అత్యంత వైభవంగా జరగనుంది. ఆలయ గర్భాలయంలో విశేష సహస్ర కలశాభిషేకాన్ని వైభవంగా నిర్వహించేందుకు సర్వసిద్ధం చేస్తోంది. ఈ విశేష ఉత్సవానికి తిరుమల క్షేత్రంలో అన్ని ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. పల్లవ రాణి సామవై (కాడవన్ పెరుందేవి) క్రీస్తు శకం 966వ సం పత్సరంలో భోగ శ్రీనివాసమూర్తి (కౌతుకమూర్తి) వెండి విగ్రహాన్ని తిరుమలకు కానుకగా సమర్పించారు. పల్లవ రాణి ద్వారా ఆలయంలో ఈ ప్రతిష్ఠాపన జరిగిన చారిత్రక పవిత్ర దినాన్ని పురస్కరించుకుని ఏటా ఈ విశిష్ట ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ పర్వదినం సందర్భంగా బుధవారం ఉదయం తిరుమల ఆలయ గర్భాలయం నుండి దేవేరులైన శ్రీదేవి, భూదేవి సమేత మలయప్ప స్వామితో బాటు, భోగ శ్రీనివాసమూర్తిని, ఆలయ రక్షకుడైన విష్వక్సేనులవారిని అత్యంత భక్తిశ్రద్ధలతో గరుడాళ్వార్ సన్నిధికి ఊరేగింపుగా తీసుకొచ్చి ప్రత్యేక వేదికపై ఆశీనులను చేస్తారు. ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో వైదిక క్రతువులతో ఈ మహాపూజ ప్రారంభమవుతుంది.

## 29న పౌర్ణమి గరుడసేవ



**తిరుమల,జూన్ 22ప్రభాతవార్తప్రతినిధి:** పౌర్ణమి ఘడియలో పున్నమివెలుగుల్లో 29వతేదీ సోమవారం సాయంత్రం తిరుమలలో గరుడసేవ జరగనుంది. ఆ రోజు మలయప్పస్వామి గరుడ వాహనాన్ని అధిరోహించి భక్తులకు దర్శనమివ్వనున్నారు. ప్రతినెలా పౌర్ణమిరోజు గరుడసేవ టిటిడి నిర్వహిస్తోంది. భక్తుల కోరిక మేరకు విశేష ఆభరణాల అలంకృతుడై గరుడసేవ చేపట్టి భక్తులకు దర్శనం కల్పిస్తారు.

## 7,938 కిలోల మిశ్రమ బియ్యం ఇ వేలం



**తిరుమల,జూన్ 22ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు టిటిడి అనుబంధ ఆలయాలకు భక్తులు హుండీ ద్వారా సమర్పించిన బియ్యాన్ని జూలై 7వ తేదీ ఇవేలం ద్వారా విక్రయించనున్నారు. టిటిడి ఆధ్వర్యంలో 7,938 కిలోల మిశ్రమ బియ్యాన్ని (20 లాట్లు) విక్రయిస్తారు. ఇ వేలం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కొనుగోలు పోర్టల్ ద్వారా ఆక్షన్ ఐడీ నంబర్ 26120 కింద జరగనుంది.వేలంలో పాల్గొనదలచిన వారు 50వేల రూపాయలు ఇఎండీ చెల్లించాలి. వివరాలకు హెచ్‌టిటిపి://కొనుగోలు. ఎపి.జివొవి. ఇన్‌వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. అదేగాక టిటిడి వేలాల విభాగం జనరల్ మేనేజర్ కార్యాలయాన్ని 0877-2264429నంబర్‌లో సంప్రదించవచ్చు.

## ఛార్జీల దోపిడీపై ట్రాఫిక్ పోలీసుల కొరడా

### తిరుమలలో ప్రత్యేక తనిఖీలు



**తిరుమల,జూన్ 22ప్రభాతవార్తప్రతినిధి:** యాత్రికుల రద్దీతో తిరుమలకు వచ్చే భక్తులను తిరిగి తిరుపతికి వెళ్ళే వారిని నిలబెట్టి అధిక ధరలు వసూలుచేయడంపై తిరుమల పోలీసులు కొరఢా రుళిపించారు. భక్తుల ఫిర్యాదుతో సోమవారం తిరుమలలో అదనపు ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ కె. విజయ శేఖర్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిఐ హరిప్రసాద్ పర్యవేక్షణలో ట్యాక్సీ డ్రైవర్లపై తనిఖీలు చేశారు. తిరుమల నుండి తిరుపతికి ప్రయాణించే భక్తుల నుంచి నిర్ణీత బస్సు ఛార్జీల కంటే అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్న వాహనాలపై దృష్టి సారించారు. మొత్తం 42 వాహనాలను తనిఖీ చేయగా, అందులో 25 వాహనాలు భక్తుల నుంచి అధిక చార్జీలు వసూలు చేస్తున్నట్లు గుర్తించి వాహనాలను సీజ్ చేయడం జరిగింది. నిబంధనలను ఉల్లంఘించినందుకు ప్రతి వాహనానికి వెయ్యి రూపాయలు లెక్కన మొత్తం 25వేల రూపాయలు జరిమానా విధించారు. వాహన యజమానులు , డ్రైవర్లకు భక్తులతో మర్యాదగా వ్యవహరించాలని, ప్రభుత్వం సంబంధిత శాఖలు నిర్ణయించిన చార్జీల ప్రకారమే రవాణా సేవలు అందించాలని ఆదేశించారు. భక్తుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేయడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. ఇకపై ఎవరైనా భక్తుల నుంచి అధిక చార్జీలు వసూలు చేసినట్లు గుర్తించినట్లయితే, సంబంధిత వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు వాహనాలను సీజ్ చేయడం, జరిమానాలు విధించడం వంటి చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. తిరుమలకు వచ్చే భక్తులు కూడా అధిక చార్జీలు వసూలు చేసినట్లయితే వెంటనే ట్రాఫిక్ పోలీసులకు,సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

# మృత్యుంజయునికి ప్రత్యేక పూజలు



**శ్రీకాళహస్తి,జూన్ 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం మృత్యుంజయ స్వామికి ప్రత్యేక పూజలు అభిషేకాలు జరిపారు. ఆలయంలో మృత్యుంజయ స్వామికి ప్రతి సోమవారం ప్రత్యేకాభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి.సాధారణంగా వర్షాభావంతో జనం తల్లడిల్లే సమయంలోనూ,. కరువుతో తల్లడిల్లుతున్న సమయంలో ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు పూజలు నిర్వహించటం ఆనవాయితి.ఈ నేపథ్యంలో సోమవారం మృత్యుంజయస్వామికి షోడశాభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక అలంకార జరిపారు.ఈ పూజల్లో ఆలయ ఇఓ బికె వెంకటేశు పాల్గొన్నారు.

# ఓటర్ల నమోదుపై మంత్రి నారాయణ సమీక్ష

**నెల్లూరు కార్పొరేషన్, జూన్ 22 ప్రభాతవార్త :** నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ బిఎల్ఓలతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 15నుంచి వచ్చేనెల 14వరకు ఓటర్ల జాబితా నమోదు, సవరణలు ప్రక్రియ ముమ్మరంగా సాగాలని ఆదేశించారు. ఫామ్-6, 7,8చే ఓటర్ల చేర్పులు, తొలగింపులు, పేర్లుసవరణలు, ఎలాంటి లోపాలు లేకుండా చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాజకీయ పార్టీల బిఎల్ఏలతో సమన్వయం చేసుకుంటూ పారాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేసి, వచ్చేనెల 14లోపు ఖచ్చితంగా ఆన్‌లైన్‌లో ఎంటర్ చేయాలని డెడ్‌లైన్ విధించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, మేయర్ దేవరకొండ సుజాత, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, అదనపు కమిషనర్ హిమబిందు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

VMRDA VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY

"e"- Procurement Tender Notice

VMRDA invites the following tender on "e" Procurement Platform

| Sl.No. | Tender Notice No. | ECV in Rs. | Last Date & Time |
|---|---|---|---|
| 1 | 3/2026-27/ UFD / VMRDA, dt: 19-06-2026 | 6,39,624/- | 07-07-2026 by 3:30 P.M |

For details logon to www.apeprocurement.gov.in

Sd/- Metropolitan Commissioner, VMRDA

23-6Pg7exHMNWJQE.qxd:23-6Pg7exHMNWJQE.qxd 1/1/02 6:23 AM Page 1



# రెండు నెలల చిన్నారికి ప్రాణాంతకవ్యాధి

**వ్యాక్సిన్ ఖరీదు రూ.17 కోట్లు**

**బిడ్డను కాపాడుకోవడానికి**

**తల్లిదండ్రుల అవస్థ వర్ణనాతీతం**

**ఆదుకోవాలని దాతలకు వేడుకోలు**



**తాడిపత్రి(అర్బన్), జూన్ 22 ప్రభాతవార్త:** కన్నబిడ్డ పుట్టిన ఆనందం... ఆ ఇంట్లో ఇంకా రెండు నెలలు కూడా నిలవలేదు. అప్పుడే విధి ఆ కుటుంబంపై క్రూరమైన పరీక్ష పెట్టింది. ఊయల్లో హాయిగా ఆడుకోవాల్సిన పసికందు... ఇప్పుడు ఆసుపత్రి మంచంపై ప్రాణాలు కాపాడుకోవడం కోసం పోరాడుతోంది. కోట్ల మందిలో ఒక్కరికి మాత్రమే వచ్చే అరుదైన వ్యాధి ఆ చిన్నారిని పట్టిపీడిస్తోంది. బిడ్డను కాపాడుకోవాలంటే 17 కోట్ల విలువైన ఇంజక్షన్ వేయాలని వైద్యులు చెప్పడంతో ఆ తల్లిదండ్రుల కళ్లల్లో కన్నీళ్లు ఆగడం లేదు. తమ ఆశల దీపాన్ని కాపాడాలని దాతలను వేడుకుంటున్నారు. అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గం పెద్దవడుగూరు మండలం కదరగుట్టపల్లి గ్రామంలో చోటుచేసుకున్న ఈ హృదయ విదారక ఘటనపై ప్రత్యేక కథనం. ఆసుపత్రిలో వెంటిలేటర్‌పై కనిపిస్తున్న ఈ పసికందు పేరు ఇంకా సరిగా పిలవడం కూడా మొదలు కాలేదు. కానీ ఆ చిన్నారి జీవితంలో అప్పుడే పెద్ద పోరాటం మొదలైంది. పెద్దవడుగూరు మండలం కదరగుట్టపల్లికి చెందిన నవీన్‌కుమార్‌రెడ్డి, ఇందుప్రియ దంపతులకు రెండు నెలల క్రితం బాబు జన్మించాడు. కొడుకు పుట్టాడనే ఆనందంలో ఆ కుటుంబం మునిగిపోయింది. భవిష్యత్తుపై ఎన్నో కలలు కన్నారు. కానీ ఆ ఆనందం ఎక్కువ రోజులు నిలవలేదు. నెల రోజుల వయసు వచ్చినా చిన్నారి కాళ్లు సరిగా కదపకపోవడం, ఇతర పిల్లల్లా చురుకుగా లేకపోవడంతో తల్లిదండ్రులకు అనుమానం వచ్చింది. వెంటనే స్థానిక వైద్యులను సంప్రదించగా మెరుగైన పరీక్షల కోసం హైదరాబాద్‌కు వెళ్లాలని సూచించారు. డాక్టర్ల సూచనల మేరకు హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆసుపత్రికి తీసుకెళ్లిన తల్లిదండ్రులకు అక్కడ వైద్యులు ఊహించని విషయం చెప్పారు. పరీక్షల్లో చిన్నారికి స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ-ఎస్ఎంఎస్ టైప్-1 అనే అత్యంత అరుదైన జన్యుపరమైన వ్యాధి ఉన్నట్లు నిర్ధారించారు. ఈ ప్రాణాంతక వ్యాధి కారణంగా శరీరంలోని కండరాలు క్రమంగా బలహీనపడతాయి. మొదట చేతులు, కాళ్లు పనిచేయడం తగ్గిపోతుంది. ఆ తర్వాత శ్వాస తీసుకోవడానికి ఉపయోగపడే కండరాలు కూడా ప్రభావితమయ్యే ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారు. ఇప్పటికే చిన్నారి చేతులు, కాళ్లు బలహీనపడుతున్నాయని, చికిత్స ఆలస్యం అయితే పరిస్థితి మరింత విషమించే అవకాశం ఉందని వైద్యులు స్పష్టం చేశారు. అయితే ఈ వ్యాధికి ఆశాకిరణంగా ఉన్న ప్రత్యేక ఔషధ ఇంజక్షన్ ధర వింటే ఎవరికైనా గుండె భారమవుతుంది. ఆ ఒక్క ఇంజక్షన్ విలువ ఏకంగా 17 కోట్లు. రోజువారీ కష్టపడి జీవనం సాగించే ఈ కుటుంబానికి అంతటి భారీ మొత్తాన్ని సమకూర్చడం అసాధ్యంగా మారింది. ఒకవైపు కన్నబిడ్డ ప్రాణాలను కాపాడుకోవాలనే ఆవేదన... మరోవైపు కోట్ల రూపాయల వైద్య ఖర్చు. ఈ రెండింటి మధ్య ఆ తల్లిదండ్రులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఆసుపత్రి మంచంపై అచేతనంగా పడుకున్న తమ బిడ్డను చూస్తూ రోజులు గడుపుతున్నారు. ఇదే విషయాన్ని తల్లిదండ్రులు తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డికి వివరించారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితి, చికిత్సకు అవసరమైన భారీ ఖర్చు గురించి తెలుసుకున్న వారు వెంటనే స్పందించారు. రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి, చిన్నారికి అవసరమైన వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు సమాచారం.

**మా బిడ్డను కాపాడండి :** మా వల్ల అయ్యేంత వరకు ప్రయత్నిస్తున్నాం. కానీ 17 కోట్లు సమకూర్చడం మా శక్తికి మించిన విషయం. దాతలు, సేవా సంస్థలు, ప్రభుత్వాలు స్పందించి మా కుమారుడికి జీవితం ఇవ్వాలని పసికందు తల్లిదండ్రులు కోరుతున్నారు. కన్నీళ్లతో గడుస్తున్న ప్రతి క్షణం ఆ తల్లిదండ్రులకు యుగంలా మారుతోంది. తమ కుమారుడు మళ్లీ ఆరోగ్యంగా నవ్వుతూ, ఆడుకుంటూ కనిపించాలని ఆశగా ఎదురుచూస్తున్నారు.

## యువ భారత్ స్ఫూర్తి కోసం..

## డా.గజల్ శ్రీనివాస్ జెన్‌జి తెలుగు గజల్ల గానం

**విజయవాడ జూన్ 22 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రఖ్యాత గజల్ నాయకుడు (ట్రిపుల్ గిన్నీస్ ప్రపంచ రికార్డుల గ్రహీత) డా.గజల్ శ్రీనివాస్ తన గజల్ గానానికి ఓ సరికొత్త ఒరవడిని అందించే దిశగా ముందడుగు వేస్తున్నారు. గజల్ చారిటబుల్ ట్రస్ట్ మరియు విశాఖ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో జూన్ 24, 25, 6 తేదీలలో ప్రతి రోజు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, విశాఖపట్నంలోని కళాభారతి వేదికగా జెన్ జి తెలుగు గజల్ల కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. యువ భారత స్ఫూర్తిని మేల్కొలిపే లక్ష్యంతో మానవతా విలువలు , మానవ సం బంధాల పట్ల గౌరవం మరియు ప్రగతిపథంలో యువత దూసుకుపోయే దిశగా ప్రేరణనిచ్చే భావాలతో ఈ గజల్ల గానం సాగనుంది. ముఖ్యంగా నేటి తరం యువతను ఆలోచన ఆవేశం బాధ్యత సంస్కారం, సృజనాత్మక కలగలిపిన సందేశాన్ని అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విద్యాసంస్థల అధినేత పైడా కృష్ణ ప్రసాద్ కళాభారతి అధ్యక్షుడు ఎం.ఎస్.ఎన్ రాజు, కార్యదర్శి శ్రీరామదాసు, డా.గుమ్మ లూరి రామకృష్ణ ప్రసాద్ వెల్లడించారు. ఇదే స్ఫూర్తితో దేశవ్యాప్తంగా ఇలాంటి మరెన్నో సృజనాత్మక సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించే సంకల్పం ఉన్నట్లు డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు.

## ఉద్యోగుల సమస్యలపై నేడు ఏపి జేఏసీ కీలక భేటీ

**విజయవాడ, జూన్ 22 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు చాలా కాలంగా ఎదురుచూస్తున్న దీర్ఘకా లిక సమస్యలపై ప్రధానంగా ఆర్థిక సమ స్యల పరిష్కారం కోసం ఉద్యమించేందుకు ఈ నెల 23వ తేదీన మంగళవారం ఉదయం 10 గంటలకు విజయవాడ లెనిన్ సెంటర్ లోని "రెవె న్యూ భవన్‌లో" ఏపీ జేఏసీ అమరావతి లోని భాగస్వామ్య సంఘాల (డిపార్ట్మెంట్ సంఘాలు) రాష్ట్ర అధ్యక్షప్రధాన కార్యదర్శులతో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటుచేసినట్లు ఏపీ జేఏసీ అమ రావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పలిశెట్టి దామోదరరావు,ఉద్యమ కార్యా చరణకమిటీ చైర్మన్ టి.వి.ఫణిపేర్రాజు, కోశా ధికారి నాగేశ్వరరావుప్రకటనలో తెలిపారు.

# దుర్గమ్మ సన్నిధిలో సిఎస్ సాయిప్రసాద్

**ఇంద్రకీలాద్రి, జూన్ 22, ప్రభాతవార్త:** విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ వారిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ ఐఏఎస్ కుటుంబ సమేతంగా సోమవారం సాయంత్రం దర్శించుకున్నారు. ఆలయ వేద పండితులు సి.ఎస్ దంపతులకు, కుటుంబ సభ్యులకు వేదాశీర్వచనం గావించారు. ఆలయ డిప్యూటీ ఈవో కిషోర్ కుమార్, ఏఈవో బివి రెడ్డి, ధర్మకర్తలమండలి సభ్యులు ఏ.శ్రీని వాసరావు, ప్రత్యేక ఆహ్వానితులు వెలగపూడి శంకర బాబు సి.ఎస్‌కి అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాలు మరియు చిత్రపటాన్ని అందజేసారు.

**నిత్యాన్నదాన పథకానికి విరాళం:** దుర్గమ్మవారి ఆలయంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి మంగళగిరి కృష్ణాయపాలెంకు చెందిన వై జయశంకర్ కిషోర్‌బాబు, మహాలక్ష్మి దంపతులు రు.10లక్షల విరాళం సోమవారం అందించారు. కల్వకుర్తికి చెందిన తాడూరు సురేష్ కుమార్ రు.1లక్ష విరాళం తాడూరు రాఘవేంద్ర పేరిట సోమవారం అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.



# శ్రీవారి సుప్రభాతసేవ పేరుతో దోపిడీ

**60మంది భక్తుల నుండి భారీగా వసూళ్లు**

**దర్శనాలు లేకనే మోసగించిన దళారులు**



**తిరుమల,జూన్ 22ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీనివాసుడికి వేకువజామున నిర్వహించే సుప్రభాతసేవపేరుతో కొందరు దళారులు భారీగా భక్తులను నమ్మించి మోసం చేశారు. వారినుండి ఒక్కొక్కరు ద్వారా 6వేల రూపాయలు లెక్కన 60మందినుండి 3.60లక్షలు రూపాయలు వసూలుచేసి చివరకు దర్శనాలు చేయించకనే దోచుకోవడం టిటిడిని కుదిపేసింది. దీనిపై సోమవారం రాత్రి బాధిత భక్తులు టిటిడి విజిలెన్స్‌కు, తిరుమల పోలీ సులకు ఫిర్యాదు చేయడంతో వెలుగుచూసింది. గుంటూరు,హైదరాబాద్, కర్నాటకకు చెందిన కొందరు భక్తులను దళారి నిమ్మల శ్రీనివాస్ సులభంగా నమ్మించి శ్రీవారి సుప్రభాతసేవ దర్శన టిక్కెట్లు ఇప్పిస్తామని చెప్పారు. వీరి మాటలకు నమ్మిన పలు ప్రాంతాలకు చెందిన 60మంది భక్తులు ఫోన్ పే ద్వారా ఆ మొత్తాన్ని పంపారు. అయితే దళారులు టిటిడి ఉద్యోగుల సిఫార్సు లేఖల పేరుతో దర్శనాలు ఇప్పిస్తామని శ్రీనివాస్ తెలిపాడు. చివరకు అంత మొత్తంలో డబ్బులు అందుకోవడంతో అతను సెల్‌ఫోన్‌ను స్విచ్ ఆఫ్‌చేసి అందుబాటులోకి రాలేదు. దీంతో బాధి తులు 60మంది జరిగిన మోసంపై లబోదిబో మంటూ పోలీసులను ఆశ్రయించారు. బాధిత భక్తుల ఫిర్యాదుతో తిరుమల 2టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. దళారీ శ్రీనివాస్ కోసం దర్యాప్తు చేపట్టారు. సుప్రభాతసేవ పేరుతో తామంతా నమ్మి మోసపోయామని స్టేషన్ వద్ద తమ ఆవేదన వెలిబుచ్చారు. ఈ ఘటనపై తిరుమల పోలీసులు గానీ, టిటిడి విజిలెన్స్ యంత్రాంగం సోమవారం రాత్రి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. గతంలో కూడా విఐపి బ్రేక్ దర్శనం టిక్కెట్ల పేరిట భక్తులను మోసం చేసిన ఘటనలు జరిగాయని అధికారులు హెచ్చరిస్తూన్నారు.

# కాపులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**రూరల్ ఎమ్మెల్యే పంతం వ్యాఖ్యల పట్ల ఎమ్మెల్సీ తోట ఖండన**

**పంతం రాజీనామా చేస్తే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తా**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, జూన్ 22,ప్రభాతవార్త:** ఎన్నికల్లో కూటమికి చెందిన పార్టీలు కాపుల అభివృద్ధి కోసం ఎన్నో హామీలు ఇచ్చాయని వాటిలో ఏం అమలు చేశారో బహిర్గ తం చేయాలని అలాగే కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వర రావు (నానాజీ) తమపై చేసిన వ్యాఖ్యలను వైసీపీ పిఏసి సభ్యుడు, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఖండించారు. నానాజీ బాధ్యతలు చేపట్టి రెండేళ్లు పూర్తవుతుందని ఆయన రాజీనామా చేస్తే తాను కాకినాడ రూరల్ నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని తోట పేర్కొన్నారు. సోమవారం పంతం నానాజీ తనపై వ్యక్తిగతం గాను, తన స్వగృహంలో వైసీపీలోని కాపు ముఖ్య నేతలతో జరిగిన సమావేశంపై చేసిన ఆరోపణలపై తోట స్పందిస్తూ స్థానికంగా ఓ హోటల్లో విలేకరులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ ఏం మాట్లాడుతున్నాడో అర్థం కావటం లేదని మీరు ఆయన్ని కుల నాయకుడని ఆయనేమో నాకు కులం లేదు అంటూ గందరగోళం చేస్తున్నారని చెప్పారు. తనను భూ కబ్జాదారుడుగాను, దళితులకు గుండు కొట్టించిన వ్యక్తిగా నానాజీ చెప్పడం పట్ల తోట స్పందించారు. తాను భూకబ్జాదారుని కానని,ఏ స్థలాలు ఆక్రమించానో నిరూపిస్తే నానాజీకి ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయించి ఇస్తానని చెప్పారు. అలాగే దళితులు సంబంధించిన కేసులను కోర్టులో ఎదుర్కొంటున్నానని కేసులు లేకుండా బయట పడతానని చెప్పారు. తన గృహంలో సుమారు 40 ఏళ్ల రాజకీయాల్లో అను భవం ఉన్న నాయకులు హాజరైన సమావేశమును వైసీపీ కుక్కల సమావేశం అని నానాజీ చేసిన వ్యాఖ్యలకు ఖండించారు. తాను నానాజీ కంటే ఘోరంగా మాట్లాడగలనని తనకు ఆత్మ అభిమానం అడ్డు వస్తుందని తోట అన్నారు. జనసేనలో ఉన్న కాపు ప్రజాప్రతినిధులు కలిసి డిప్యూటీ సీఎం పవన్‌ను సీఎం చేయాలని డిమాండ్ చేస్తే తాను కాపు నేతగా ఎక్కువ సంతోష పడతానని తోట అన్నారు. పార్టీలు సేవలు చూసి కాదని కులం చూసే టికెట్లు ఇస్తున్నాయని కులం ఒక బలం అని తోట అన్నారు. పవన్ మాదిరిగా తమ పార్టీ అధినేత జగన్ అసభ్యకరంగా రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయలేదని తోట చెప్పారు. రాజకీయ పార్టీగా సమావేశం ఏర్పాటు చేసుకున్నామని అది జనసేనను టార్గెట్ చేసామని మీరు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. కాపుల అభివృద్ధి నిమిత్తం ఆ కార్పొరేషన్‌కు ఏడాదికి 3వేల కోట్లు ఇస్తానన్న హామీని నిలుపుకోవాలని తోట డిమాండ్ చేశారు.

# రవాణాలో భారీ సంస్కరణలు

**మహిళలకు ఉచిత ప్రయాణం, ఎలక్ట్రిక్ బస్సులతో**

**భవిష్యత్ ప్రణాళికలు: మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి**

**సచివాలయం,జూన్ 22,ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం రెండేళ్ళ పాలనలో రవాణా శాఖ, ఏపిఎస్ఆర్టీసి రంగాల్లో విస్తృత సంస్కరణలు చేపట్టి ప్రజలకు నాణ్యమైన సేవలు అందిం చామని రాష్ట్ర రవాణా,యువజన సేవల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. “రెండేళ్ళ పాలన - నమ్మకం -- విశ్వాసం” కార్యక్రమంలో భాగంగా మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి, రవాణా శాఖలో చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా వాహన్,సారథి పోర్టళ్ళ ద్వారా వాహన రిజిస్ట్రేషన్లు,బదిలీలు,పర్మిట్లు,పన్నుల చెల్లింపులు,డ్రైవింగ్ లైసెన్స్ సేవలను పూర్తిగా ఆన్‌లైన్‌లో అందుబాటులోనికి తీసుకొచ్చా మన్నారు. 80ఆర్టీఓ కేంద్రాల ద్వారా ఈ సేలు అందుతున్నాయని,22ఆటోమెటెడ్ ఫిట్‌నెస్ టెస్టింగ్ కేంద్రాలు ప్రారంభించగా మరో 5కేం ద్రాలు త్వరగా అందుబాటులోనికి వస్తాయని చెప్పారు.డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్‌లను కూడా ఆధునీకరిస్తున్నట్లు వెల్లడించారు. ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం శ్రీశక్తి పథకం కింద 2.9లక్షల మంది ఆటో యజమానులకు ఒక్కొక్కరికి రూ.15వేల చొప్పున మొత్తం రూ.436కోట్ల ఆర్థిక సాయం అందించామని తెలిపారు.దర్శిలో ఆధునిక డ్రైవర్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని,మరిన్ని కేంద్రాలను రాష్ట్రవ్యా ప్తంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఏపిఎస్ఆర్టీసి రంగంలో మహిళల కోసం అమలు చేస్తున్న శ్రీశక్తి పథకం విశేష విజయాన్ని సాధించిందన్నారు.2024ఆగష్టు 15నుంచి అమల్లోకి వచ్చిన ఈ పథకం ద్వారా 73.62కోట్ల మంది మహిళలు, బాలికలు,ట్రాన్స్‌జెండర్లు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని వినియోగిం చుకున్నారని చెప్పారు. దివ్యాంగుల కోసం దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించామని ఇప్పటికే 38.22లక్షల మంది లబ్ది పొందారని తెలిపారు.శ్రీశక్తి,దివ్యాంగ శక్తి పథమాల అమలుతో ఆర్టీసి బస్సుల ఆక్యూపెన్సీ 92శాతానికి చేరిందన్నారు. రాబోయే గోదావరి పుష్కరాలు,విశాఖపట్నం కొత్త విమానశ్రయం వంటి అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక రవాణా సేవలను అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని,గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఏసి ఎలక్ట్రిక్ బస్సులు నడపాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని మంత్రి తెలిపారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజలకు మరింత మెరుగైన రవాణా సేవలు అందిస్తామని ఆయన స్పష్టంచేశారు.




# అవినీతిని ఎత్తి చూపితే విద్యాసంస్థలపై దాడులు దారుణం

**రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగ పాలన సాగుతోంది**

**కూటమి పాలనపై ధ్వజమెత్తిన వైకాపా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు**

**నెల్లూరు,జూన్22 ప్రభాతవార్త-విద్య:** దేశవ్యాప్తంగా బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలు అవుతుంటే మన ఆంధ్రాలో మాత్రం రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు అవుతుందని, రాష్ట్రంలో డిఎస్సీ పేరుతో జరిగిన భారీ అవినీతిని వెలుగులోకి తెచ్చి కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించి నందుకే తమ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశే ఖర్‌రెడ్డి కి చెందిన కృష్ణచైతన్య కళాశాలలపై అధికారులు దాడులు చేశారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నాయకులు పేర్కొన్నారు. సోమ వారం చంద్రశేఖర్‌రెడ్డి కళాశాలలపై జరిగిన దాడుదలకు నిరసనగా రాష్ట్రంలోని వైకాపా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో నెల్లూరు నగరానికి చేరుకున్నారు. తోలుత నగరంలోని స్థానిక రాంజీ నగర్‌లోని వైకాపా నగర ఇన్‌చార్జ్, తూర్పురాయల సీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కార్యాలయనికి చేరుకున్నారు.వైకాపా జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్దన్‌రెడ్డి, ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డిల ఆధ్వర్యంలో అక్కడ నుండి స్థానిక విఆర్‌సి సెంటర్ వరకు భారీ ర్యాలీని చేపట్టారు. అనంతరం విఆర్‌సి సెంటర్‌లోని డాక్టర్‌బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివా ళులు అర్పించారు. కృష్ణచైతన్య విద్యాసంస్థలపై ప్రభుత్వ చేయించిన దాడులను వారు తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భరంగా ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతు కూటమి ప్రభుత్వ హయాంలో జరిగిన భారీ అవినీతి మెగా డిఎస్సీని బయపెట్టి నిజా నిజాలు మాట్లా దుతున్నందుకు నెల్లూరు నగరంలోని కృష్ణచైతన్య విద్యాసంస్థలకు చెందిన ఆరు కళాశాలలపై శనివారం రాత్రి ఒక్కసారిగా అధికారులు దాడులు చేయటం నీతి మాలిన రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనమన్నారు. ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మాట్లాడుతు నెల్లూరు నగరంలో 70 కి పైగా జూనియర్ కళాశాలలు ఉంటే కేవలం కృష్ణచైతన్య విద్యాసంస్థలపై దాడులు చేయటం కక్ష్యా రాజకీయాలనేని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీలు తూమాటి మాధవరావు, రవిబాబు, కల్పలతలు మాట్లాడుతు ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డికి తమ పార్టీ ఎల్లపుడు అండగా ఉంటుందన్నారు. ప్రస్తు తం రాష్ట్రంలోని 11 ఎమ్మెల్యేలు , 19మంది మ్మెల్సీలు పార్టీ నాయకులు ఒక్క పిలుపుతో నెల్లూరుకు రావటం జరిగిందన్నారు. జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్దన్‌రెడ్డి మాట్లాడుతు కూటమి ప్రభుత్వం దిగజారుడు రాజకీయాలకు ఈ ఘటన ప్రత్యక్ష్య నిదర్శనమన్నారు. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి మాట్లా డుతు ఇటువంటి దాడుదలకు తాము బయప డబోమని, రానున్న రోజుల్లో కూటమి అవకత వలకు మరింత బలంగా ప్రజల్లోకి తీసుకువెల తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ, నాయకులు,ఆనం విజయ్‌కుమారెడ్డి, పూజితా రెడ్డిలతోపాటూ రాష్ట్ర నలుమూలల నుండి వైపా కా నాయకులు, కార్యకర్తలు వచ్చి పాల్గొన్నారు.

# రైతులకు ఎరువుల కొరత ఉండదు

**అక్రమాలకు తావులేదు: వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు**

**బలవంతపు ఎరువుల విక్రయాలపై ఉక్కుపాదం**

**ప్రతి ఎరువుల బస్తాకు పూర్తి లెక్క ఉండేలా పర్యవేక్షణ**

**ఎరువుల అక్రమాలపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం: మంత్రి**

**విజయవాడ జూన్ 22, ప్రభాతవార్తప్రతినిధి:** ఖరీఫ్ 2026 వ్యవసాయ సీజన్‌కు సంబంధించి రాష్ట్రంలో ఎరువుల లభ్యత, పంపిణీ, నిల్వలు, సరఫరా పరిస్థితులపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, వివిధ ఎరువుల తయారీ సంస్థల ప్రతినిధులు, డీలర్ల సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నా యుడు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు అవసరమైన మేరకు మాత్రమే కాకుండా, అవసరానికి మించి కూడా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ముఖ్యం గా యూరియా సరఫరాలో ఎటువంటి కొరత లేకుండా అధికారులు, కంపెనీలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. యూరియా లేదా డీఏపీ కొనుగోలు చేసే రైతులకు బలవంతంగా కాంప్లెక్స్ ఎరువులు విక్రయించే ధోరణిని వెంటనే నిలిపివేయాలని మంత్రి స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన ఎరువులను మాత్రమే అందించా లని, అనవసరమైన ఉత్పత్తులను బలవంతంగా విక్రయించడం సహించబోమని హెచ్చరించారు. రైతులను ఇబ్బందులకు గురిచేసే డీలర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయడమే కాకుండా, సంబంధిత కంపెనీలపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎంఆర్పీ ధర కంటే ఎక్కువ ధరలకు యూరియా విక్రయించడం చట్టవిరుద్ధ మని పేర్కొన్న మంత్రి, రాష్ట్రవ్యా ప్తంగా అన్ని ఎరువుల డీలర్లు ఎంఆర్పీ ధరకే విక్రయాలు జరపాలని ఆదేశించారు. ఎవరైనా అధిక ధరలకు విక్రయించినట్లు తేలితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎరువుల పంపిణీలో పారదర్శకతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్న మంత్రి, యూరియా పక్కదారి పట్టకుండా ప్రత్యేక విజిలెన్స్ బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ మంజీర్ జిలానీ, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ సమాచార సేకరణ కమిటీ పరిశీలకుల నియామకం

**విజయవాడ,జూన్ 22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలోని 25 పార్లమెంటు నియోజక వర్గాలకు జనసేన పరిశీలకులను ఆ పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నియమించారు. జనసేన పార్టీ నిర్మాణ ప్రక్రియలో భాగంగా పార్టీ ఉన్నతి కోసం తొలి నుంచి తపించిన జనసేన నాయకులు, జన సైనికులు, వీర మహిళల నుంచి పార్టీ పదవుల కోసం దరఖాస్తులను తీసుకోవడానికి సమాచార సేకరణ కమిట్టీలను పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నియమించారు. ప్రతి పార్లమెంటు నియోజక వర్గానికి ఒక పరిశీలకుడిని నియమిస్తామని గతంలోనే అధ్యక్షులవారు ప్రకటించారు. ఇందులో భాగంగా 25 పార్లమెంటు నియోజక వర్గాలకు సమాచార సేకరణ కమిటీ పరిశీలకులను సోమవారం నిర్ణయించారు. వీరు ఆయా పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ నాయకులు, జన సైనికులు, వీర మహిళల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారు. వారు పార్టీలో ఏ స్థాయిలో, ఏ బాధ్యతలు తీసుకోవాలని ఆసక్తి చూపుతున్నారో వివరాలు సేకరిస్తారు. వీరికి సహాయకులుగా ముగ్గురు సీనియర్ నాయకులను, ముగ్గురు సాధకులు, 21 మంది సమన్వయకర్తలు ఉంటారు. సేకరించిన దరఖాస్తులను పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపుతారు. వాటిని అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పూర్తిగా పరిశీలించిన తరవాత తుది నిర్ణయం తీసుకుంటారు. ఈ సేకరణ కమిటీలు కేవలం పార్లమెంట్ నియోజకవర్గం స్థాయిలో పార్టీ నాయకులు, జన సైనికులు, వీర మహిళలతో సమావేశం ఏర్పాటు చేసి, దరఖాస్తులను తీసుకోవడానికి పరిమితం అవుతాయి. ఈ కమిటీలు ఈ నెల 29వ తేదీ నుంచి తమ ప్రక్రియను ప్రారంభిస్తాయి.

# రాష్ట్ర సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ బదలీ

**విజయవాడ,జూన్ 22, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ బదిలీకి కూటమి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. యువజన, అభ్యుదయ, పర్యాటక సాంస్కృతిక శాఖ పరిధి నుంచి సైన్స్, టెక్నాలజీ ఇన్నోవేషన్ శాఖకు అకాడమీని బదిలీ చేసింది. అకాడమీ సమర్థవంతమైన నిర్వహణ, మెరుగైన సమన్వయమే లక్ష్యంగా ఈ నిర్ణయాన్ని సీఎం చంద్రబాబు సర్కార్ తీసుకుంది. ఈ మేరకు జీవో ఎంఎస్ నంబర్ 73ని జారీ చేసింది. ఇందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నియమావళి2018 రెండో షెడ్యూల్‌లో సవరణలు చేసింది. తదుపరి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖలకు ఏపీ ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. తాజా ఆదేశాలతో పరిశోధన, ఆవిష్కరణలకు సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ మరింత ఊతమివ్వనుంది. శాఖల మధ్య సమన్వయం పెంపుతో అకాడమీ పని తీరు మెరుగుపడుతుందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి.

కాగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పరిపాలనా పునర్వ్యవస్థీకరణ దిశగా ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ముఖ్యంగా సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్ రంగాలకు ప్రాధాన్యం ఇస్తూ కీలక నిర్ణయాలు తీసుకుంటుంది.

# జీఓ 124 విడుదల చేసిన ప్రభుత్వం

**విజయవాడ,జూన్ 22,ప్రభాతవార్తప్రతినిధి:** జిల్లా పోలీస్ కమిషనర్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ అధికారాలను కమిషనరేట్ పునర్వ్యవస్థీకరణకు అనుగుణంగా సవరణ చేస్తూ జీవోను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసింది.జి.ఓ. ఎం.ఎస్. నెం.124, తేదీ 2206-2026ను జారీ చేస్తూ, విగిళి పోలీస్ కమిషనరేట్, విజ యవాడ పరిధిలోని 28 పోలీస్ స్టేషన్లపై కమి షనర్ ఆఫ్ పోలీస్‌కు భారతీయ నాగరిక సురక్ష సంహిత 2023 ప్రకారం ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ అధికారాలను కల్పించింది. ఈ ఉత్తర్వుల ప్రకారం కమిషనర్‌కు జిల్లా మేజిస్ట్రేట్‌కు సమానమైన అధికారాలు కూడా వర్తిస్తాయి. అదే సమయంలో పెనమలూరు, కంకిపాడు, గన్నవరం, ఆత్కూరు, ఉంగుటూరు, ఉయ్యూరు జరిగింది టౌన్, ఉయ్యూ రు రూరల్, పమిడిముక్కల, తోట్లవల్లూరు పోలీస్ స్టేషన్లు కమిషనరేట్ పరిధి నుండి తొలగించబడిన ప్రాంతాలుగా పేర్కొంది. ఈ ప్రాంతాలపై కమిషనర్ ఇకపై ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ లేదా అదనపు జిల్లా మేజిస్ట్రేట్ అధికారాలు వినియోగించరని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ ఉత్తర్వులు 22 జూన్ 2026 నుండి అమల్లోకి వచ్చినట్లుగా తెలియపరిచింది.

# ఆగి ఉన్న గూడ్స్ ట్రైన్ నుంచి యూరియా బస్తాల చోరీకి యత్నం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, జూన్ 22 ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా సామర్లకోట మండలం ఉండూరు రైల్వే గేటు వద్ద గూడ్స్ రైలులో యూరియా బస్తాల చోరీ యత్నం కలకలం రేపింది. ఆగి ఉన్న గూడ్స్ రైలును లక్ష్యంగా చేసుకున్న గుర్తుతెలియని వ్యక్తులు బోగి తాళం పగులగొట్టి యూరియా బస్తాల చోరీకి విఫలయత్నం చేశారు. కాకినాడ నుంచి విశాఖపట్నం వైపుగా రైలు వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. గూడ్స్ రైలు ఉండూరు గేటు వద్దకు రాగానే వేరే రైళ్లు వెళ్లేందుకు గేటును మూసేశారు రైల్వే సిబ్బంది. దీంతో సిగ్నల్ కోసం వేచి చూస్తుండగా.. కొందరు దుండగులు ఒక బోగి తాళం పగలగొట్టి యూరియా బస్తాలను దొంగిలించడం మెదలుపెట్టారు. ఇది గమనించిన రైలు సిబ్బంది వెంటనే ఆర్పీఎఫ్ పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులను గమనించిన దొంగలు అక్కడి నుంచి పరారయ్యారు.అనంతరం తనిఖీలు చేపట్టి సమీప పొలంలో దాచిన 60 యూరియా బస్తాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దొంగల కోసం తీవ్రంగా గాలిస్తున్నారు.

23-6Pg5.qxd:23-6Pg5.qxd 1/1/02 6:20 AM Page 1



# చక్కెర ఎగుమతులపై నిషేధం?



## బలపడుతున్న ఎల్ నినో... రుతుపవనాలు కనుమరుగు

### చెరకు ఉత్పత్తిపై గణనీయ ప్రభావం : కేంద్రం తాజా యోచన

**న్యూఢిల్లీ, జూన్ 22:** బలపడుతున్న ఎల్ నినో వాతావరణ సరళి భారతదేశ చక్కెర పరిశ్రమకు ఆందోళనలను కలిగిస్తోంది. చక్కెర ఉత్పత్తి ఒత్తిడికి గురైతే, దేశం చాలా సంవత్సరాల పాటు ప్రపంచ చక్కెర ఎగుమతి మార్కెట్‌కు దూరంగా ఉండ వచ్చని వ్యాపారులు, పరిశ్రమ అధికారులు హెచ్చరిస్తున్నారు. ప్రపంచంలో రెండవ అతిపెద్ద చక్కెర ఎగుమతిదారు అయిన భారతదేశం, పసిఫిక్ మహాసముద్రంలో ఎల్ నినో అభివృద్ధిని నిశితంగా గమనిస్తోంది. ఎల్ నినో అనేది పసిఫిక్ మహాసముద్రంలో ఆవర్తనంగా సంభవించే వేడెక్కడం వల్ల ఏర్పడే ఒక వాతావరణ దృగ్విషయం, ఇది ప్రపంచ వ్యాప్తంగా వాతావరణ సరళిని ప్రభావితం చేస్తుంది. భారతదేశంలో, ఎల్ నినో తరచుగా బలహీనమైన రుతుపవన వర్షపాతం, వేడి పరిస్థితులతో ముడిపడి ఉంటుంది, ఈ రెండూ వ్యవసాయ ఉత్పత్తిని ప్రభావితం చేయగలవు. ఈ యేడాది ఈ దృగ్విషయం జూన్‌లో ప్రారంభమైంది. దాని పెరుగుతున్న బలం, సంభావ్య తీవ్ర పరిణామాలతో ప్రపంచవ్యాప్తంగా వాతావరణ శాస్త్రవేత్తలను ఆందోళనకు గురిచేసింది.

**చెరకు పంటపై ఎల్ నినో ప్రభావం**

మధ్య, తూర్పు పసిఫిక్ మహాసముద్రంలోని కొన్ని ప్రాంతాలలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా పెరిగినప్పుడు ఎల్ నినో ఏర్పడుతుంది. ఇది భారతదేశానికి చాలా దూరంలో ఏర్పడినప్పటికీ, దేశ వార్షిక వర్షపాతంలో దాదాపు 75శాతం అందించే నైరుతి రుతుపవనాలపై ఇది ప్రభావం చూపుతుంది. పెరుగుదల కాలమంతా అధిక మొత్తంలో నీరు అవసరమయ్యే చెరకు పంటకు ఇది ప్రత్యేకంగా ముఖ్యమైనది. ప్రధాన చక్కెర ఉత్పత్తి రాష్ట్రాలలో రుతుపవన వర్షపాతం తక్కువగా ఉంటే, చెరకు దిగుబడి తగ్గి, మొత్తం చక్కెర ఉత్పత్తి కూడా పడిపోవచ్చు. పరిశ్రమ అంచనాల ప్రకారం, ఈ సీజన్‌లో భారతదేశ చక్కెరఉత్పత్తి దేశీయ డిమాండ్ కంటే తక్కువగానే ఉంటుందని భావిస్తున్నారు. ఉత్పత్తి సుమారు 27.9 మిలియన్ మెట్రిక్ టన్నులుగా అంచనా వేయగా, వార్షిక వినియోగం దాదాపు 28.5 మిలియన్ టన్నులుగా ఉంటుందని అంచనా. దేశీయ ఆహార ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడానికి సెప్టెంబర్ 30 వరకు చక్కెర ఎగుమతులను నిలిపివేసింది.

**అనూహ్యంగానే వాతావరణం**

చెరకునుండి ఇథనాల్‌ఉత్పత్తిని పెంచుతుండటంతో, ఇతర అవసరాలకు చక్కెర లభ్యత తగ్గుతుండటంతో ఈ ఆందోళనలు తలెత్తుతున్నాయి. అయితే, భవిష్యత్ సరఫరాలను నిర్ణయించడంలో వాతావరణ పరిస్థితులే అత్యంత ముఖ్యమైన అంశమని పరిశ్రమ నిపుణులు తెలిపారు. గత ఎల్ నినో సంవత్సరాలలో భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో సాధారణంకంటే తక్కువ వర్షపాతం, వ్యవసాయ అంతరాయాలు సంభవించాయి. ప్రస్తుత వాతావరణ ప్రభావం బలపడుతున్నందున, రుతుపవనాలపైనా, పంట ఉత్పత్తిపైనా దాని ప్రభావం ఎలా ఉంటుందోనని వాతావరణ శాస్త్రవేత్తలు నిశితంగా గమనిస్తున్నారు.

ఈయేడాది రుతుపవనాలు బలహీనంగా ఉంటాయని, వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉంటుందని భారత వాతావరణ శాఖ (ఐఎమ్‌డి) కూడా అంచనా వేసింది. 2026 ఎల్ నినో ఎంత బలంగా మారుతుందో కచ్చితంగా చెప్పడానికి ఇంకా సమయం ఉన్నప్పటికీ, రాబోయే నెలల్లో దాని పరిణామాలు చెరకు సాగుపై తీవ్ర ప్రభావం చూపవచ్చు. ప్రస్తుతానికి, దృష్టి అంతా పసిఫిక్ మహాసముద్రంపైనే ఉంది. అక్కడ వేడెక్కుతున్న జలాలు, భారతదేశంలోని అత్యంత ముఖ్యమైన వ్యవసాయ రంగాలలో ఒకటైన చెరకు సాగుకు వాతావరణ పరిస్థితులు మరింత సవాలుగా మారవచ్చని ముందస్తు సంకేతాలు ఇస్తున్నాయి.



# అమెరికాపై చైనా ప్రతీకారం

## 46 కంపెనీలపై నిషేధం

**బీజింగ్, జూన్ 22:** ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన అమెరికా, చైనాల మధ్య వాణిజ్య యుద్ధం మరోసారి ముదిరింది. చైనా సైన్యానికి సహకరిస్తున్నాయనే ఆరోపణలతో 80 చైనీస్ కంపెనీలను అమెరికా ఇటీవల బ్లాక్‌లిస్ట్‌లో చేర్చిన సంగతి తెలిసిందే. దీనికి ప్రతీకారం తీర్చుకుంటూ, చైనా ప్రభుత్వం ఇప్పుడు ఏకంగా 46 అమెరికన్ కంపెనీలపై నిషేధాజ్ఞలు విధించింది. రక్షణ, కీలక ఖనిజాల మైనింగ్ రంగాలకు చెందిన యుఎస్ సంస్థలను లక్ష్యంగా చేసుకుని బీజింగ్ ఈ సంచలన నిర్ణయం తీసుకుంది.

**అమెరికా కంపెనీలపై ఆంక్షల పర్వం**

జాతీయ భద్రతను కాపాడుకోవడమే లక్ష్యంగా ఈ కొత్త ఎగుమతి నియంత్రణలను విధిస్తున్నట్లు చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. అమెరికా రక్షణ విభాగంతో ఒప్పందాలు కలిగి ఉన్న ఓష్‌కోష్ డిఫెన్స్ (మిలిటరీ వాహనాల తయారీ సంస్థ), ఎవియాక్స్ వంటి 10 ప్రముఖ యుఎస్ కంపెనీలపై చైనా ఎగుమతి ఆంక్షలు విధించింది. వాషింగ్టన్ తీసుకున్న 'చైనీస్ మిలిటరీ ఎంటర్‌ప్రైజ్ లిస్ట్' నిర్ణయానికి ఇది ప్రత్యక్ష కౌంటర్ అని బీజింగ్ స్పష్టం చేసింది.

**ప్రభుత్వ కొనుగోళ్లపై పూర్తి నిషేధం**

మరోవైపు చైనా ఆర్థిక మంత్రిత్వ శాఖ మరింత దూకుడుగా వ్యవహరిస్తూ, తమ ప్రభుత్వ ఏజెన్సీలు 46 అమెరికన్ కంపెనీల నుంచి ఎలాంటి ఉత్పత్తులను కొనుగోలు చేయకూడదని ఆదేశించింది. ఈ నిషేధిత జాబితాలో లాక్‌హీడ్ మార్టిన్, రేథియాన్, బోయింగ్ రక్షణ విభాగాలు వంటి దిగ్గజ సంస్థలు ఉన్నాయి. సోమవారం నుంచే ఈ నిషేధం అమలులోకి వచ్చినట్లు అధికారులు తెలిపారు. అయితే, చైనాలో అమెరికా పెట్టుబడులతో నడుస్తున్న కంపెనీలకు ఈ కొనుగోలు ఆంక్షల నుంచి మినహాయింపు ఇచ్చారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో బీజింగ్‌లో భేటీ అయి, ఇరు దేశాల మధ్య సంబంధాలను మెరుగుపరిచేందుకు చర్చలుజరిపిన నెలరోజుల వ్యవధిలోనే ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. ఇటీవల అమెరికా విధించిన బ్లాక్‌లిస్ట్‌లో చైనాకు చెందిన ప్రముఖ టెక్నాలజీ దిగ్గజాలు అలీబాబా, బైదూలతోపాటు ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ బివైడి కూడా ఉన్నాయి. దీనికి ప్రతిచర్యగానే చైనా ఈ తాజా ఆంక్షల అస్త్రాన్ని ప్రయోగించింది.

## పిఎం బాల పురస్కార్ 2026 దరఖాస్తుల ఆహ్వానం

**న్యూఢిల్లీ, జూన్ 22:** అసాధారణ ప్రతిభ కనబరిచిన చిన్నారులను సత్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం 'ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ 2026' దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. క్రీడలు, సాహసం, సామాజిక సేవ, సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణం, కళలు అనే ఆరు విభాగాల్లో అద్భుత సాధన చేసిన బాలబాలికలు నేరుగా తమకు తాముగా లేదా ఇతరుల ద్వారా నామినేట్ చేయవచ్చు. అర్హులైన వారు జులై 31, 2026లోపుహెచ్‌టిటిపిఎస్:// ఎడబ్ల్యుఎఆర్‌డిఎస్. జిఒవి.ఇన్‌ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఖతార్‌లో భారీ అగ్నిప్రమాదం

## 18 మంది గల్లంతు.. 54 మందికి గాయాలు



**దోహా, జూన్ 22:** ఇరాన్-ఇజ్రాయెల్, అమెరికా యుద్ధ ప్రభావంతో ఇప్పటికే ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఖతార్‌కు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. దేశంలోని కీలక సహజవాయువు ఎగుమతి కేంద్రం రాస్ లాఫాన్ ఇండస్ట్రియల్ ఏరియాలో ఆదివారం రాత్రి భారీ పేలుడు సంభవించి అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో కనీసం 54 మంది గాయపడగా.. మరో 18 మంది ఆచూకీ లభించకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఇరాన్ దాడుల కారణంగా నిలిచిపోయిన కార్యకలాపాలను తిరిగి ప్రారంభించేందుకు కార్మికులు ప్రయత్నిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. యుద్ధ సమయంలో ఇరాన్ బాంబు దాడులకు గురైన తర్వాత ఖతార్‌లోని గ్యాస్ ఉత్పత్తి, ఎగుమతి వ్యవస్థలు తీవ్రఅంతరాయం, ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.

కాగా, ప్రపంచంలోనే అగ్రగామి సహజ వాయు ఉత్పత్తిదారుల్లో ఖతార్ ఒకటి. అయితే, యుద్ధం కారణంగా హార్ముజ్ జలసంధిపై ఇరాన్ ప్రభావం పెరగడంతో ఎగుమతులు నిలిచిపోయాయి. ప్రస్తుతం యుద్ధానికి శాశ్వత ముగింపు దిశగా చర్చలు కొనసాగుతున్న వేళ హార్ముజ్ జలసంధిపై ఇరాన్ తన వైఖరిని కొంతమేర మార్చుకుంది. దీంతో ఖతార్ మళ్లీ ఎగుమతి కార్యకలాపాలను ప్రారంభించే పనుల్లో నిమగ్నమైంది.

ఈ క్రమంలోనే ఆదివారం రాత్రి బర్జాన్ గ్యాస్ సప్లయి ఫెసిలిటీలో పేలుడు సంభవించినట్లు ప్రభుత్వరంగ సంస్థ ఖతార్ ఎనర్జీ వెల్లడించింది. పేలుడు అనంతరం భారీ మంటలు చెలరేగడంతో సహాయక బృందాలు రంగంలోకి దిగాయి. తొలుత కొంతమందికే గాయాలు అయ్యాయని అధికారులు ప్రకటించినప్పటికీ, కొన్ని గంటల తర్వాత ఖతార్ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. దాని ప్రకారం 54 మంది గాయపడ్డారని, 18 మంది గల్లంతయ్యారని వెల్లడించింది. అయితే, పేలుడు కారణంగా ఏర్పడిన నష్టం ఎంత మేర ఉందనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. ఈ ఘటనతో ఇప్పటికే ఒత్తిడిలో ఉన్న ప్రపంచ ఇంధన మార్కెట్లలో మరింత అనిశ్చితి నెలకొనే అవకాశం కనిపిస్తోంది. మరోవైపు ప్రమాదంపై ఖతార్ అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.

# మాస్కోపై ఉక్రెయిన్ డ్రోన్ల వర్షం

## విమానాశ్రయాలు మూత

**కీవ్, జూన్ 22:** రష్యాపై ఉక్రెయిన్ భీకర దాడులు కొనసాగిస్తోంది.మాస్కో, దానిపరిసరాల ప్రాంతాలే లక్ష్యంగా ఆదివారం వందల డ్రోన్లతో విరుచుకు పడింది. వాటిలో దాదాపు 60 డ్రోన్లను కూల్చేసినట్లు రష్యా ఎయిర్ డిఫెన్స్ అధికారులు వెల్లడించారు. దాడుల నేపథ్యంలో నగరంలోని నాలుగు విమానాశ్రయాలు మూతపడ్డాయి. క్రిమియాపై కూడా ఉక్రెయిన్ దాడులకు పాల్పడుతుండడంతో అదనపు భద్రతా చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

ముందుజాగ్రత్త చర్యగా క్రిమియాలో సోమవారం జరగాల్సిన అన్నిబహిరంగ కార్యక్రమా లను రద్దు చేశారు. సాధ్యమైనంత వరకు విద్యుత్ వినియోగాన్ని తగ్గించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు.. ఇంధన సదుపాయాలు, చమురు శుద్ధి కేంద్రాలపై కీవ్ దాడులు చేయడంతో క్రిమియా ప్రాంతంలో ఇంధన సరఫరాకు తీవ్ర అంతరాయం నెలకొంది. దీంతో నగరవ్యాప్తంగా ఉన్న పెట్రోల్ స్టేషన్లలో ప్రజలకు, ప్రభుత్వేతర సంస్థలకు ఇంధన విక్రయాలను నిలిపివేశారు.

విరామం ఇవ్వకుండా ఉక్రెయిన్ ప్రతిరోజూ వందల డ్రోన్‌లతో విరుచుకుపడుతుండడంతో మాస్కో ఉక్కిరిబిక్కిరవుతోంది. ఈ క్రమంలోనే ఉక్రెయిన్‌లోని దక్షిణ ఒడెసా ప్రాంతంపై రష్యా చేసిన ప్రతిదాడుల్లో ఒకరు మరణించగా.. ముగ్గురు గాయపడినట్లు అధికారులు వెల్లడించారు.

## అయోధ్య విరాళాలపై విచారణకు హైకోర్టు నిరాకరణ

**అలహాబాద్, జూన్ 22:** అయోధ్య రామమందిరానికి వచ్చిన విరాళాలు, కానుకల్లో అవకతవకలు జరిగాయంటూ దాఖలైన పిల్‌పై అత్యవసర విచారణకు అలహాబాద్ హైకోర్టు లక్నో బెంచ్ నిరాకరించింది. విరాళాల దుర్వినియోగం ఆరోపణలపై వెంటనే విచారణ చేపట్టాల్సిన అవసరం లేదని కోర్టు తేల్చిచెప్పింది. అయితే రామాలయ నిధుల దుర్వినియోగంపై వ్యక్తిగత విచారణ చేపట్టాలని పిటీషనర్ మోహిత్ అశోక్ అలహాబాద్ హైకోర్టులో పిల్ వేశారు. తక్షణమే ఈ కేసులో విచారణ అవసరం లేదని అలహాబాద్ హైకోర్టుకు చెందిన జస్టిస్ పంకజ్ భాటియా, అమితాబ్ కుమారి రాయ్‌తో కూడిన ధర్మాసనం అభిప్రాయపడింది. ఇప్పటికే కోర్టులో చాలా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, మిగితా కేసులను పక్కన పెట్టి, రామాలయ నిధుల కేసును విచారణ చేపట్టాల్సిన అవసరం లేదని కోర్టు చెప్పింది.లక్నో బెంచ్ ముందు సుమారు 529 కొత్త కేసులు ఉన్నాయి. దాంట్లో అయోధ్య కేసు 393 సీరియల్ నెంబర్‌గా ఉంది. లక్నో బెంచ్ చాలా కేసులను డీల్ చేస్తోందని, ఇప్పుడు అయోధ్య కేసును త్వరిత గతిన విచారించాల్సిన అవసరం లేదని కోర్టు పేర్కొన్నది. అయోధ్య ఆలయం నిర్మాణం కోసం సేకరించిన విరాళాలను దుర్వినియోగం చేసిన కేసులో ఇప్పటికే రాష్ట్రప్రభుత్వం దర్యాప్తు చేపట్టిందని అలహాబాద్ హైకోర్టు బెంచ్ పేర్కొన్నది. రామమందిరానికి అందిన విరాళాల్లో గోల్‌మాల్ జరిగిందనే ఆరోపణలపై ఇప్పటికే సిట్ దర్యాప్తు కొనసాగుతోంది. ఈ వ్యవహారంలో సిట్ అధికారులు పలువురిని విచారించారు. పూర్తి విచారణ తర్వాతే ఈ వివాదంపై అసలు వాస్తవాలు వెలుగులోకి రానున్నాయి.

# 'నీట్' రీ ఎగ్జామ్‌లో నకి'లీల'లు!



## బీహార్‌లో 24 మంది అరెస్టు

### నీట్‌పై అదంతా ఫేక్ ప్రచారం: ఎన్‌టిఎ

**న్యూఢిల్లీ, జూన్ 22:** నీట్ రీటెస్ట్‌లో అవకతవకలు బయటపడ్డాయి. అభ్యర్థులకు బదులు కొందరు మెడికల్, నర్సింగ్ విద్యార్థులు నీట్ పరీక్ష రాశారు. పరీక్షా కేంద్రాల్లోని బయోమెట్రిక్ ఉద్యోగులు వీరికి సహకరించినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. దీంతో ఈ ముఠాకు చెందిన 24 మందిని అరెస్ట్ చేశారు. బీహార్‌లోని పాట్నా మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో మూడవ సంవత్సరం ఎంబిబిఎస్ చదువుతున్న మయాంక్ కశ్యప్ అనే మెడికల్ విద్యార్థి, నీట్ అభ్యర్థికి బదులు పరీక్ష రాసేందుకు హసన్‌పూర్ హైస్కూల్ పరీక్షా కేంద్రానికి చేరుకున్నాడు. బయోమెట్రిక్ సంస్థ ఉద్యోగిగా నమ్మించి లోనికి ప్రవేశించాడు. కాగా, పరీక్షా నిర్వాహకులు అనుమానించడంతో తొలుత మయాంక్ కశ్యప్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి సమాచారం ఆధారంగా లఖీసరాయ్‌లోని కెఆర్‌కె హయ్యర్ సెకండరీ స్కూల్, కేంద్రీయ విద్యాలయాలలో ఏర్పాటు చేసిన ఎగ్జామ్ సెంటర్స్‌పై పోలీసులు రైడ్ చేశారు. దీంతో అసలు అభ్యర్థులకు బదులుగా పరీక్షలు రాస్తున్న ప్రాక్సీ నెట్‌వర్క్ గుట్టురట్టయ్యింది. వైద్య, నర్సింగ్ విద్యార్థుల ప్రమేయం ఉన్నట్లు దర్యాప్తులో తేలింది.

దీంతో అసలు అభ్యర్థులకు బదులు పరీక్షలు రాసిన బనారస్ హిందూ విశ్వవిద్యాలయం నర్సింగ్ విద్యార్థిని పూనమ్ కుమారి, ఎయిమ్స్ రాయ్‌బరేలీ విద్యార్థి సౌరభ్ ఝా, ఢిల్లీలోని షాదారా మెడికల్ కాలేజీలో ఇంటర్న్‌గా పనిచేస్తున్న అమన్ అగర్వాల్, నలంద మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ నర్సింగ్ విద్యార్థి సంజీత్, అతడి సోదరుడు, ఏడుగురు అసలు అభ్యర్థులు, బయోమెట్రిక్ సంస్థకు చెందిన 14 మంది ఉద్యోగులతో సహా మొత్తం 24 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు.

**చాట్‌జిపిటితో నకిలీ నీట్ పేపర్స్ అమ్మిన లా స్టూడెంట్ అరెస్ట్:**

ఒక లా స్టూడెంట్ చాట్‌జిపిటి, ఎఐ ద్వారా నకిలీ నీట్ ప్రశ్నాపత్రాలు తయారు చేశాడు. ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రచారంద్వారా రూ.50,రూ.100కువాటిని అమ్మాడు. పసిగట్టిన పోలీసులు అతడ్ని అరెస్ట్ చేశారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఈ సంఘటన జరిగింది. లసూడియా ప్రాంతానికి చెందిన అక్షయ్ మాల్వియా, ఇండోర్‌లోని ఒక లా కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతున్నాడు. పాత ప్రశ్నాపత్రాలు, స్టడీ మెటీరియల్‌ను ఉపయోగించి చాట్‌జిపిటి, ఏఐ ద్వారా నకిలీ నీట్ పేపర్స్‌ను తయారు చేశాడు. ఒక ఇన్‌స్టాగ్రామ్ ఖాతా తెరిచాడు. నీట్ పేపర్ లీకైనట్లు అందులో ప్రచారం చేశాడు. రూ.50 నుంచి వంద వరకు వాటిని విక్రయించాడు. కాగా, నీట్ పేపర్ల యాక్సెస్ కోసం ఆన్‌లైన్‌లో చెల్లింపులు చేయాల్సిన ఒక లింక్‌ను తన ప్రొఫైల్‌లో అక్షయ్ ఉంచాడు. సుమారు 20 మందికిపైగా విద్యార్థులు యుపిఐ, ఇతర ఆన్‌లైన్ పద్ధతుల ద్వారా చెల్లింపులుచేసి వాటిని కొనుగోలుచేసినట్లు పోలీసులు గుర్తించారు. రాజస్థాన్‌లోని కోటా పోలీసుల నిఘా సమాచారంతో ఇండోర్ పోలీసులు స్పందించారు. శనివారం రాత్రి అతడ్ని అరెస్ట్ చేశారు. నీట్ యుజి 2026 రీటెస్ట్ ప్రశ్నాపత్రం లీక్ అయిందంటూ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న వీడియోను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) తీవ్రంగా ఖండించింది. ఆ వీడియో పూర్తిగా కల్పితమని, అందులోని వాదనలు అవాస్తవమని స్పష్టంచేసింది. ఇటువంటి తప్పుడు ప్రచారాలను విద్యా ర్థులు, తల్లిదండ్రులు నమ్మవద్దని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసింది.మే నెలలో జరిగిన పరీక్షపై పేపర్ లీక్ ఆరోపణలు రావడంతో, దానిని రద్దు చేసి జూన్ 21న నీట్ రీఎగ్జామ్‌ను తిరిగి నిర్వహించారు. అయితే, పరీక్ష జరిగిన మరుసటి రోజే పేపర్ లీక్ అయిందంటూ ఒక వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది. దీనిపై ఎన్టీఏ వెంటనే స్పందిస్తూ, "అత్యంత పటిష్ఠమైన భద్రత, నిఘా మధ్య పరీక్షను విజయవంతంగా పూర్తి చేశాం. వైరల్ అవుతున్న ఆ వీడియో నకిలీది" అని ప్రకటనలో పేర్కొంది. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పిఐబి) ఫ్యాక్ట్‌చెక్ విభాగం కూడా ఈ వీడియోను నిశితంగా పరిశీలించి, అందులో పలు వ్యత్యాసాలు ఉన్నాయని వెల్లడించింది. ముఖ్యంగా, ప్రశ్నపత్రాల ప్యాకెట్‌లో తప్పనిసరిగా ఉండాల్సిన ఓఎంఆర్ ఆన్సర్ షీట్ ఆ వీడియోలో లేకపోవడాన్ని గుర్తించింది. పరీక్షకు ముందు ప్రశ్నపత్రాలు బయటకు వచ్చే ఆస్కారమే లేదని స్పష్టం చేసింది.

## కేన్సర్ రోగిపై ముగ్గురు పోలీసుల లైంగిక దాడి

**న్యూఢిల్లీ, జూన్ 22:** హర్యానాలో దారుణం జరిగింది. కురుక్షేత్ర జిల్లా లద్వాలో బోన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న 30 ఏళ్ల బ్యాంక్ ఉద్యోగిపై ముగ్గురు పోలీసులు లైంగిక దాడికి పాల్పడ్డారు. జూన్ 17 రాత్రి బైక్‌పై వెళ్తుండగా ఆపి మొబైల్ లాక్కొని స్టేషన్‌కు తీసుకెళ్లారు. తాను క్యాన్సర్ రోగిని అని.. చికిత్స తీసుకుంటున్నానని చెప్పినా పోలీసులు సదరు యువకుడిపై కనికరం చూపించలేదు. కీమోథెరపీ తర్వాత శరీరంపై వెంట్రుకలు ఊడిపోతే.. కాళ్లపై వెంట్రుకలు లేకపోతే అమ్మాయిల స్మూత్‌గాఉన్నావంటూ లైంగిక దాడికి పాల్పడ్డారు. పోలీసుల దుశ్చర్య తర్వాత ఇంటికెళ్లిన యువకుడికి మరుసటిరోజు రక్తస్రావం జరగడంతో కుటుంబసభ్యులకు విషయంచెప్పాడు. ఘటన తర్వాత ఆరోగ్య పరిస్థితి విషమించడంతో తొలుత లద్వా కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించారు. పరిస్థితి మరింత విషమంగా ఉండటంతో లోక్ నాయక్ జయప్రకాశ్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా, వైద్య పరీక్షలు నిర్వహించి యువకుడి కాలు విరిగిందని, లైంగిక దాడి జరిగిందని వైద్యులు నిర్ధారించారు. దీంతో అఘాయిత్యానికి ఒడిగట్టిన ఏఎస్సైలు సంజీవ్ కుమార్, రాజేందర్ కుమార్, హోంగార్డు సుమిత్‌లపై కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ చంద్రమోహన్ తెలిపారు.

# నటుడు ప్రకాష్‌రాజ్‌కు నాన్‌బెయిల్‌బుల్ వారంట్



**బెంగళూరు, జూన్ 22:** ప్రముఖ నటుడు, సామాజిక రాజకీయ విమర్శకుడు ప్రకాష్ రాజ్ చుట్టూ వివాదం నెలకుంది. ఒకే వ్యక్తికి ఒకటి కంటే ఎక్కువ ఓటరు గుర్తింపు కార్డులు ఉండకూడదనే ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించారనే కేసులో ఆయనకు గట్టి షాక్ తగిలింది. బెంగళూరులోని 48వ ఎసిజెఎం కోర్టు శనివారం ప్రకాష్ రాజ్‌పై నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తూ సంచలన ఆదేశాలు ఇచ్చింది. వివరాల్లోకి వెళితే... ప్రకాష్‌రాజ్‌కు ఒకే సమయంలో నాలుగు వేర్వేరు ప్రాంతాల్లో ఓటరు గుర్తింపు కార్డులు ఉన్నాయంటూ 2019లో దిలీప్ కుమార్ అనే న్యాయవాది బెంగళూరు హాలసూరు గేట్ పోలీస్ స్టేషన్‌లో తొలిసారి ఫిర్యాదు చేశారు. కర్ణాటక, తెలంగాణ, తమిళనాడుతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోనూ ఆయనకు ఓటు హక్కు ఉందని, ఇది ముమ్మాటికీ ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం చట్టవిరుద్ధమని పిటిషనర్ పేర్కొన్నారు.

ఈ అక్రమ ఓట్ల వ్యవహారంపై బృహత్ బెంగళూరు మహానగర పాలిక (బిబిఎంపి) సంస్థ అధికారులకు, కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినా ఎలాంటి స్పందన లేకపోవడంతో సదరు న్యాయవాది ఏకంగా కోర్టును ఆశ్రయించారు. ఈ ప్రైవేట్ పిటిషన్‌ను స్వీకరించిన న్యాయస్థానం గత కొన్ని విచారణలుగా కోర్టుకు స్వయంగా హాజరుకావాలంటూ ప్రకాష్‌రాజ్‌కు సమన్లు జారీ చేసింది. అయితే, కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ ప్రకాశ్ రాజ్ వరుసగా కోర్టు విచారణలకు గైర్హాజరవుతూ వచ్చారు. కోర్టు సమన్లను లైట్ తీసుకోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన న్యాయమూర్తి, ఈసారి ఆయనకు ఎలాంటి బెయిల్ దొరకకుండా నేరుగా నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేశారు. దీంతో పోలీసులు ఆయనను అరెస్ట్ చేసి కోర్టు ముందు ప్రవేశపెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# సంక్షిప్త వార్తలు

## సిఎం విజయ్ బర్త్ డే.. బంగారు ఉంగరాలు పంపిణీ

**చెన్నై, జూన్ 22:** తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర మంత్రి శ్రీనాథ్ నవజాత శిశువులకు బంగారు ఉంగరాలను పంచడం వైరల్‌గా మారింది. విజయ్ పుట్టిన రోజున తూత్తుకుడి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరుగురు శిశువులు జన్మించినట్లు తెలుసుకున్న మంత్రి తన సొంత ఖర్చులతో ప్రత్యేకంగా తయారు చేయించిన బంగారు ఉంగరాలను బహూకరించారు. సిఎం పుట్టినరోజు నాడే తమ పిల్లలు పుట్టటం, అదే సమయంలో ఊహించని విధంగా మంత్రి బంగారు కానుక అందడంతో ఆయా కుటుంబాల్లో సంతోషం విరిసింది.

## కర్ణాటకలో కొత్త పార్టీ ప్రకటించిన కన్నడ నటుడు



**బెంగళూరు, జూన్ 22:** సరికొత్త పొలిటికల్ పార్టీ పెట్టబోతున్నట్లు కన్నడ నటుడు చేతన్ అహింసా ప్రకటించారు. కర్ణాటకలో ప్రస్తుతం ఉన్న రాజకీయ సమీకరణాలను మార్చేందుకే అవినీతి రహిత రాజకీయ పార్టీని నిర్మించి తాను రాజకీయాల్లోకి వస్తున్నట్టు తెలిపారు. 2028 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోని మొత్తం నియోజక వర్గాల్లో పోటీ చేయబోతున్నట్లు ప్రకటించారు. ఆ దినగలు, మైనా చిత్రాల్లో చేతన్ నటించారు. గత కొన్నేళ్లుగా చేతన్.. కుల వివక్ష, సామాజిక న్యాయం, రాజ్యాంగ హక్కులపై పోరాడుతున్నారు.

## షిండే గూటికి చేరిన ఆరుగురు ఉద్ధవ్ ఠాక్రే ఎంపిలు

**ముంబై, జూన్ 22:** మహారాష్ట్ర రాజకీయాల్లో భారీ కుదుపు చోటుచేసుకుంది. మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన పార్టీకి చెందిన 9 మంది లోక్‌సభ ఎంపీలలో ఆరుగురు (6) రెబల్ ఎంపీలు సోమవారం అధికారికంగా డిప్యూటీ సిఎం ఏకనాథ్ షిండే నేతృత్వంలోని శివసేనలో చేరారు. ముంబైలోని వైబి చవాన్ సెంటర్ డిప్యూటీ సిఎం ఏకనాథ్ షిండే సమక్షంలో విలేకరుల సమావేశంలో నిర్వహించి పార్టీ మారుతున్నట్లు ఆరుగురు ఎంపిలు అధికారికంగా ప్రకటించారు. ఈ పరిణామంతో షిండే వర్గం చేపట్టిన 'ఆపరేషన్ టైగర్' వందశాతం విజయవంతమైందని సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ ప్రకటించారు. నియోజకవర్గాల అభివృద్ధి నిధుల కొరత, పార్టీ నేత సంజయ్ రౌత్ చేసిన వ్యక్తిగత దూషణల వల్లే తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎంపిలు వెల్లడించారు.

## బ్రహ్మోస్ కొనుగోలుపై యుఎఇతో ఒప్పందం




**న్యూఢిల్లీ, జూన్ 22:** బ్రహ్మోస్ క్షి పణులు, ఆకాశ్‌తీర్ వైమానిక రక్షణ వ్యవస్థల కొనుగోలుపై భారత్‌తో యుఎఇ వేగంగా చర్చలు జరుపుతోంది. ఇరాన్ దాడుల నేపథ్యంలో తన రక్షణ వ్యవస్థను బలోపేతం చేసుకోవడానికి యుఎఇ ఈ నిర్ణయం తీసుకుంది. రష్యా భాగస్వామ్యంతో అభివృద్ధి చేసిన బ్రహ్మోస్ ఎగుమతికి మాస్కో అనుమతి అవసర మైనా, ఇరు దేశాల సంబంధాల వల్ల ఇది సులభం కానుంది. ఈ ఒప్పందం కుదిరితే ప్రపంచ రక్షణ ఎగుమతుల్లో భారత్ స్థానం మరింత బలపడుతుంది.

## మూడో రోజూ కాక్రోచ్ పార్టీ ధర్నా



**న్యూఢిల్లీ, జూన్ 22:** నీట్ పేపర్ లీక్‌కు బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్రప్రదాన్ రాజీనామా చేయాలని కాక్రోచ్ జనతా పార్టీ ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర ధర్నా చేస్తోంది. మూడు రోజులుగా చేస్తున్న తమ ప్రొటెస్ట్‌ను అడ్డుకోవాలని ప్రభుత్వం చూస్తోందని ఈ క్రమంలో జంతర్ మంతర్ దగ్గర నీటి సరఫరా ఆపేశారని, రెస్ట్ రూమ్‌లకు నీళ్లు లేకుండా చేశారని ఆ పార్టీ చీఫ్ అభిజీత్ దీప్కే ఆరోపించారు. జంతర్ మంతర్ వద్దకు వస్తున్న నిరసనకారులను ఆధార్‌కార్డు చూపించాలని పోలీసులు అడుగు తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న బైక్
# ఇద్దరు యువకులు దుర్మరణం



మృతి చెందిన యువకులు(ఫైల్)

**పలాస (వజ్రపుకొత్తూరు), జూన్ 22 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలంలోని చిన్న తామాడపేట సమీపంలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. బైక్ అదుపు తప్పి రహదారి పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీకొన డంతో ఈ విషాదం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గోపీనాథపురం గ్రామానికి చెందిన కర్ని కోదండరావు (28), గర్తంవానిపేట గ్రామానికి చెందిన గర్తం మణి కంఠ (33) కలిసి సైనూరు గ్రామంలో జరుగుతున్న అమ్మవారి ఉత్సవాలకు హాజరయ్యారు. ఉత్సవాలను దర్శించుకుని అర్ధరాత్రి సమయంలో స్వగ్రామాలకు తిరిగి బయలుదేరారు. ఈ క్రమంలో చిన్న తామా డపేట సమీపానికి చేరుకోగానే వారు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం ఒక్కసారిగా అదుపు తప్పింది. వేగంగా వెళ్తున్న బైక్ రహదారి పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో ఇద్దరూ తీవ్రంగా గాయపడి మృతి చెందినట్లు తెలుస్తోంది. అర్ధరాత్రి సమయంలో కావడంతో విషయం ఎవరికీ తెలియలేదు. అనంతరం అటుగా వెళ్తున్న స్థానికులు ప్రమాదాన్ని గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న వజ్రపు కొత్తూరు పోలీసులు మృతదేహాలను పరిశీలించి పంచనామా నిర్వహించారు. ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పలాస ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలిం చారు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు బంధువులు ఆస్పత్రికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు. యువకుల అకాల మరణంతో గోపీనాథపురం, గర్తంవానిపేట గ్రామాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## వెల్లలచెరువు వద్ద రోడ్డు ప్రమాదం
# లారీని ఢీకొట్టిన ఆటో: ముగ్గురు మృతి
### ఐదుగురికి తీవ్ర గాయాలు




**అద్దంకి, జూన్ 22, ప్రభాతవార్త :** ప్రకాశం జిల్లా సంతమాగులూరు మండలం, వెల్లలచెరువు - కామేపల్లి గ్రామాల మధ్య పేరేచర్ల- కర్నూల్ రాష్ట్ర రహదారిపై సోమవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో అక్కడికక్కడే ముగ్గురు మృతిచెందగా, 6గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను నరసరావుపేటలోని వివిధ వైద్యశాలకు తరలించారు. అందిన వివరాలు ప్రకారం పల్నాడు జిల్లా శావల్యాపురం మండలం, వెల్పూరు గ్రామానికి చెందిన 9మంది ఫిరంగిపురం మండలం, సంక్రాంతిపాడు గ్రామంలో దశదిన కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఆటోలో బయలుదేరారు. వెల్లలచెరువు సమీపంలో వీరహనుమాన్ గ్రానైట్ ఫ్యాక్టరీలో నుండి లారీ రోడ్డుపైకి వస్తూ వినుకొండ వైపుకు మలుపు తిరుగుతున్న సమయంలో ఎదురుగా వస్తున్న ఈ ఆటో లారీని ఢీకొట్టింది. ఈ సంఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న వెల్పూరు గ్రామానికి చెందిన దావులూరి ఏడుకొండలు(50), ముంద్రు రవణమ్మ(52), ఎలవర్తి సుబ్బులు అక్కడికక్కడే మృతి చెందారు. ఇది ఇలా వుండగా ఈ సంఘటనలో గాయపడిన ముంద్రు సుబ్బాయమ్మ, గుత్తి సుబ్బా యమ్మ, ముంద్రు వెంకటరామాయ్యలను నరసరావుపేటలోని ఏషియన్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. అదే విధంగా బోయిపాటి అనురాధ, బోయపాటి లక్ష్మీదేవమ్మలను నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. దోమ చినయోగమ్మ స్వల్ప గాయాలతో చికిత్స అనంతరం గ్రామానికి తరలించారు. ఆటో డ్రైవర్ కుంకలగుంట మీరావలి ప్రమాదం నుండి సురక్షితంగాబయట పడ్డాడు. ఈ ప్రమాదంలో ఆటో పూర్తిగా ధ్వం సం అయ్యింది. ప్రమాద సంఘటన సమాచార తెలుసుకున్న వెంటనే సంతమాగులూరు సి.ఐ. శేషగిరిరావు, ఎస్.ఐ. పట్టాభిరామయ్యలు ఉన్నతాధికారుల సమావేశం కొరకు దర్శిలో వుండగా, ఎఎస్ఐ శ్రీనివాసరావు, హెడ్కానిస్టేబుల్ వెంకటేశ్వర్లును, సిబ్బందిని అప్రమత్తం చేసి, సంఘటనా స్థలానికి పంపించి, అధికారులు కూడ హూటాహూటిన చేరుకొని, సంఘటనా స్థలాన్ని పరిశీలించి, నరసరావుపేటలో వివిధ వైద్యశాలలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి, దరాప్తు చేస్తున్నారు. మృతదే హాలను పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. వెల్పూరు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# యువకుడు దారుణ హత్య
### హంతకులపై కేసు నమోదు చేయాలని మృతుని కుటుంబీకులు రిమ్స్ వద్ద ఆందోళన



**సంతనూతలపాడు, జూన్ 22, ప్రభాతవార్త:** సంతనూతలపాడు మండలం మంగమూరు గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి స్థానిక అంబేద్కర్ నగర్‌కు చెందిన పిల్లి అశోక్(30)ను అదే కాలనీకి చెందిన ఐదుగురు వ్యక్తులు కత్తులతో దాడి చేసి హత్య చేసినట్లు వెలుగులోకి వచ్చింది. మృతి చెందిన పిల్లి అశోక్‌కు తల్లి, భార్య, సంవత్సరం వయసు గల అమ్మాయి ఉన్నారు. ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.శేషగిరి రావు, సంతనూతలపాడు ఎస్సై వేజెండ్ల అజయ్‌బాబు, పోలీసు సిబ్బంది హత్య ప్రాంతాన్ని సందర్శించి విచారించారు. సోమవారం హత్యకు గురైన అశోక్ మృతదేహాన్ని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. అయితే ఒంగోలు రిమ్స వద్ద హత్యకు గురైన అశోక్ కుటుంబీకులు ఆందోళన చేపట్టారు. మంగమూరు అంబేద్కర్ నగర్‌లోని పెయ్యాల సతీష్, అల్లడి చందు, ఆలూరి సంతోష్, మరొక ఇద్దరు కలిపి తమ కుమారుని కత్తులతో పొడిచి హత్య చేశారని మృతుడు తల్లి సుశీల ఈ మేరకు వాపోయారు. అంతే కాకుండా గ్రామానికి చెందిన కంకణాల మధు ముందసులో భాగంగా క్రికెట్ ఆడి ఇంటికి వచ్చిన తమ కుమారుడు అశోక్‌ను ఆదివారంరాత్రి తమ ఇంటి నుండి బయటకు తీసుకువెళ్లి పథకం ప్రకారం హత్య చేయించారని హత్యకు గురైన అశోక్ తల్లి సుశీల, మేనమామ దార్ల కోటేశ్వరరావు, అశోక్ భార్య, కుటుంబీకులు ఈ మేరకు వాపోయారు. వాస్తవ విషయాలు పోలీసు దర్యాప్తులో వెలుగులోకి రానున్నాయి. మృతుని భార్య ఫిర్యాదు మేరకు ఎస్సై అజయ్‌బాబు కేసు నమోదు చేసు కుని దర్యాప్తు చేస్తున్నారు.




## యోగాంధ్ర రాష్ట్ర స్థాయి విజేతను అభినందించిన ఎస్పీ

**అనంతపురం క్రైమ్, జూన్ 22 ప్రభాతవార్త:** 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర-2026 కార్యక్రమంలో అనం తపురం జిల్లా యోగ క్రీడాకారుడు, డిస్ట్రిక్ట్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ అనంతపురంలో విధు లు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ ఎం.చలపతి విశిష్ట ప్రతిభ కనబరిచారు. రాష్ట్ర స్థాయిలో విజయం సాధించిన ఆయనను జిల్లా ఎస్పీ జగదీష్ అభినందించారు. ఈ నెల 15, 16 తేదీలలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగా పోటీలలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన ఈయన జూన్ 18, 19 తేదీలలో విజయవాడ సమీపంలోని గుంటుపల్లి డాన్ బాస్కో ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి యోగాంధ్ర పోటీలలో పాల్గొని సీనియర్ విభాగం సోలో యోగాసన పోటీల్లో తృతీయ స్థానం కైవసం చేసుకున్నారు. గత సంవత్సరం యోగాంధ్ర-2025 పోటీలలో కూడా పాల్గొని తన ప్రతిభను చాటుకున్నారు. అలాగే 2025 సంవత్సరంలో విశాఖపట్నంలో ప్రధాని మోదీ సమక్షంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రధాన కార్యక్రమంలో యోగా ప్రోటోకాల్ ప్రదర్శనలో పాల్గొనడం విశేషం. ఈయన యోగా రంగంలో విశేష సేవలు అందిస్తూ, పోలీస్ శాఖ నిర్వహించే వివిధ యోగా పోటీలలో పాల్గొని ఉన్నతాధికారుల ప్రశంసలు పొందుతున్నారు. రాష్ట్ర స్థాయిలో విజయం సాధించిన అనంతరం జూన్ 21న విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రధాన కార్యక్రమంలో ఆయనకు ప్రత్యేక స్థానం కల్పించారు. సీ ఎం, యోగా గురువు బాబా రాందేవ్, మంత్రుల సమక్షంలో నిర్వహించిన యోగా ప్రోటోకాల్ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం లభించింది. ఈ సందర్భంగా మంత్రులు స్వయంగా విజేతలను అభినందించి వారి ప్రతిభను కొనియాడారు.

## కౌన్సెలింగ్‌కు వెళుతూ గాయపడిన తేజస్విని

**సత్యవేడు, జూన్ 22 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా సత్యవేడు మండలం మాధనపాళెంకు చెందిన ఆర్.తేజస్విని పదో తరగతిలో 573 మార్కులతో మెరిసింది. పేద కుటుంబం నుంచి వచ్చినా పట్టుదలతో చదివి ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో సీటు సాధించింది. తమ బిడ్డ జీవితం మారబోతోందన్న ఆనందంతో తల్లిదండ్రులు ఈ నెల 22న కౌన్సిలింగ్‌కు బయలుదేరారు. కానీ



సోమవారం వేకువ జామున రాజంపేట సమీపంలోని పుల్లంపేట వద్ద వారి బస్సును లారీ ఢీకొనడంతో ఆ కలల ప్రయాణం ఆగిపో యింది. ఈ ప్రమాదంలో తేజస్వినికి రెండు చేతి వేళ్లు తెగిపోగా, కాలికి తీవ్ర గాయమైంది. తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో నొప్పితో విలవిల లాడుతూ చికిత్స పొందుతోంది. ఆమెతో పాటు వెళ్లిన తల్లిదం డ్రులు కూడా గాయాలతో ఆస్పత్రి పాలయ్యారు. ఈ రోజు కౌన్సిలింగ్‌కు ఎలా వెళ్తాను ? నా చదువు ఏమైపో తుంది.? అని కన్నీటితో ప్రశ్నిస్తోంది తేజస్విని. సర్టిఫికెట్లు పట్టుకుని కాలేజీ గేటు దాటాల్సిన ఆ చిన్నారి, ఈ రోజు ఆస్పత్రి బెడ్‌పై నిస్సహాయంగా పడి ఉంది.

## బాధ్యతలు స్వీకరించిన డా.హనుమంతు పురుషోత్తం

**విజయవాడ జూన్ 22 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సైన్స్, టెక్నాలజీ ఇన్నోవేషన్ శాఖ నూతన కార్యదర్శిగా డా.హ నుమంతు పురుషోత్తం సోమవారం సచివాలయంలో 5వ బ్లాక్‌లో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇన్ ఛార్జ్ హోదాలో బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించడం జరిగింది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్‌ను డా.హనుమంతు పురుషోత్తం మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పురుషోత్తంకు సీఎస్ అభినందనలు తెలిపారు. శాస్త్రవేత్తగా ఆవిష్కరణల ప్రోత్సాహకునిగా, విద్యావేత్తగా మరియు పరిపాలనాధికారిగా సైన్స్ టెక్నాలజీ ఇన్నోవేషన్ పరిశోధన మరియు అభివృద్ధి మేధో సంపత్తి హక్కులు సాంకేతిక పరిజ్ఞాన బదిలీ మరియు సంస్థాగత అభివృద్ధి రంగాలలో దాదాపు 4 దశాబ్దాల అపార అనుభవాన్ని ఆయన కలిగి ఉన్నారు. దేశంలోని ప్రముఖ జాతీయ సంస్థల్లో కీలక నాయకత్వ బాధ్యతలు నిర్వహిస్తూ భారతదేశ విజ్ఞాన సాంకేతిక మరియు ఆవిష్కరణ వ్యవస్థ బలోపేతానికి ఆయన ఎంతగానో కృషి చేశారు. ప్రస్తుతం సైన్స్ టెక్నాలజీ ఇన్నోవేషన్ శాఖ సెక్రటరీగా బాధ్యతలు స్వీరించడానికి ముందు డా.పురుషోత్తం కేంద్ర ప్రస్తుత విజ్ఞాన మరియు సాంకేతిక మంత్రిత్వ శాఖ పరిధిలోని నేషనల్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కు చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేశారు.

## ఆవుల చంద్రశేఖర్‌కు అంతర్జాతీయ అవార్డు
### 26న బ్రిటన్ పార్లమెంట్ హాల్‌లో ప్రదానం

**విజయవాడ, జూన్ 22,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఔషధ మొక్కలు, సుగంధ ద్రవ్యాల బోర్డు (ఏపీఎంఏపీ) ముఖ్య కార్యనిర్వహణాధికారి (సిఈఓ) ఆవుల చంద్రశేఖర్ కృషికి అంతర్జాతీయ అవార్డు దక్కింది. "భారతీయ ఆయుర్వేద శాస్త్రం వ్యవసాయ సాంకేతికత" అనే ప్రధాన శీర్షికతో 50 పరిశోధనా గ్రంథాలను స్వల్పకాల వ్యవధిలో ఆయన వెలువరించారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న "వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్" సంస్థ చంద్రశేఖర్ కృషిని గుర్తించి, అంతర్జాతీయ అవార్డుకు ఎంపికజేసింది. లండన్ నగరంలోని బ్రిటన్ పార్లమెంట్ హాల్ లో ఈ నెల 26వ తేదీ జరిగే ప్రత్యేకసభలో ఆవుల చంద్రశేఖర్ కు అవార్డును ప్రదానం చేయనున్నారు. "ది ఇండియన్ ఆయుర్వేద సైన్స్ అగ్రి టెక్నాలజీ" అనే శీర్షికతో, 44 వ్యాధులకు సంబంధించిన 729 ఔషధ మొక్కలు, నివారణలతో కూడిన 50 పుస్తకాలను పూర్తి చేయడం ఒక ముఖ్యమైన రికార్డుగా లండన్ సంస్థ ప్రశంసించింది. ఈ 50 పుస్తకాలన్నీ సహజ నివారణలు, వ్యవసాయ సాంకేతికత, మార్కెటింగ్, వర్గీకరణ, విలువ జోడింపు మొదలైనవాటిని శాస్త్రీయ పద్ధతిలో వివరిస్తాయని పేర్కొంది.



ఆవుల చంద్రశేఖర్ కృషికి అంతర్జాతీయ అవార్డు దక్కడం పట్ల పలువురు ప్రముఖులు ప్రత్యేకంగా అభినందిం చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీశాఖలో డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ హోదా కలిగిన చంద్ర శేఖర్ ను ఏపీఎంఏపీ సిఈఓగా నియమిస్తూ 2025 మార్చి 28 న రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఏడాది డిసెంబర్ 31 వరకూ ఆయన సేవలను పొడిగిస్తూ 2026 ఏప్రిల్ 6 న కొనసా గింపు జిఓ వెలువడింది. బాధ్యతలు స్వీకరించిన తర్వాత, 28మార్చి 2025 నుండి విదేశీ సేవల నిబంధనలు, షరతులపై ఏపీఎంఏపీబీ ముఖ్య కార్యనిర్వహణాధికారిగా డిప్యూటేషన్‌పై పనిచేస్తున్నారు.

## మనోజ్ పరమహంసకు డి.సిఎం పవన్ అభినందనలు

**విజయవాడ,జూన్ 22, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ ఛాయాగ్రాహకులు మనోజ్ పరమహంస చెన్నైలోని ప్రముఖ ఫిల్మ్ ఇన్స్టిట్యూట్ ఎం.జి.ఆర్. ప్రభుత్వ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఛైర్మన్‌గా తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం నియమించడం సంతోషదాయకమని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 'ఎక్స్' వేదిక అభినందించారు.ఆయనకు నా హృదయపూర్వక అభినందనలు. మనోజ్ పరమహంస ఛాయాగ్రాహకుడిగా తెలుగు, తమిళ చిత్రాలకు పని చేశారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానం, సినిమా రూపకల్పన, నిర్మాణ శైలులపై అవగాహన ఉన్న సాంకేతిక నిపుణుడాయన. చెన్నైలో ఉన్న ఈ ఇన్స్టిట్యూట్ నుంచే అన్నయ్య చిరంజీవి రజనీకాంత్, సుహాసిని, నాజర్ రాజేంద్ర ప్రసాద్‌లాంటి అగ్రశ్రేణి నటులు, పి.సి.శ్రీరామ్, పి.ఎస్.నివాస్ లాంటి సాంకేతిక నిపుణులు వచ్చారు. మనోజ్ పరమహంస నేతృత్వంలోనూ ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణులు రావాలని ఆకాంక్షిస్తున్నా అన్నారు.

## నిజ జీవితంలోనే అద్భుతంగా నటిస్తున్న పవన్
### సీనియర్ న్యాయవాది జడ శ్రవణ్ కుమార్

**విజయవాడ,జూన్ 22,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై జై భీమ్ భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ హావభావాలు, ఆయన మాట్లాడుతున్న విధానంపై సోషల్ మీడియాలో విపరీతంగా మీమ్స్, ట్రోల్స్ వస్తున్నాయని ఎద్దేవా చేశారు. 'ఈ శతాబ్దపు మోస్ట్ కామిక్ పర్సన్ పవన్ కళ్యాణ్. ఆయన సినిమాల్లో కంటే నిజ జీవితంలోనే అత్యంత అద్భుతంగా నటిస్తున్నారు. పదిమందిలో మాట్లాడుతున్నామనే కనీస బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారు. పవన్ ఉప ముఖ్యమంత్రి కాకుండా ఉంటే, మీడియాతో మాట్లాడుతూ ఆయన మాటలకు నా పీఏ కూడా స్పందించడు. అసలు ఆయన వెంట ఒక సామాజిక వర్గం కళ్లు మూసుకుని ఎలా నడుస్తుందో నాకు ఇప్పటికీ అర్థం కావడం లేదు' అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.రేపిన సుగాలి ప్రీతి కేసును పవన్ డీల్ చేస్తున్న తీరుపై ఆయన న్యాయ అంశాలను లేవనెత్తారు. 'సుగాలి ప్రీతి అసలు ఏ సంవత్సరంలో చనిపోయిందో కూడా కనీస అవగాహన లేకుండా పవన్ మాట్లాడుతున్నారు. 2019 వరకు రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వమే అధికారంలో ఉందని, మరి దానిపై పవన్ కళ్యాణ్ ఎందుకు నోరు మెదపరని శ్రవణ్ కుమార్ నిలదీశారు.



## శివయ్యనుదర్శించుకున్న గోవా మాజీ మంత్రి దిగంబర్‌కామత్

**శ్రీకాళహస్తి,జూన్ 22 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరా లయంలో స్వయంభువుగా వెలసిన వాయులింగేశ్వరుని సోమవారం భక్తి శ్రద్ధలతో గోవా మాజీ మంత్రి దిగంబర్ కామంత్ కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు.ఆయనకు ప్రోటోకాల్‌మేరకు స్వాగతంను ఆలయ ఇఓ బికె వెంకటేశు ఏర్పాటు చేసారు. దక్షిణ గోపురం వద్ద ఆలయకు ఆలయ మర్యాదలతో ప్రోటోకాల్ ఎఇఓ లోకేష్,ఎపిఆర్ఓ రవిలు వేదపండితులతో ప్రత్యేక ఆహ్వానం పలికారు. దిగంబర్ కామత్ గతంలో కూడా వాయులింగేశ్వరుని దర్శించుకున్నారు. పూజలు జరిపించుకున్నారు. ఆలయంలో స్వామి అమ్మవార్ల ఆలయ అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు.స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ఆయనకు మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు ఏర్పాటు చేసారు.మాజీ మంత్రికి ఇఓ బికె వవెంకటేశు స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దిగంబర్ కామత్‌మాట్లాడుతూ తాను గతంలో కూడా శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని దర్శించు కున్నానని కానీ అప్పటికి ఇప్పటికి ఎంతో అభివృద్ధి మార్పులు చేర్పులు చోటు చేసుకు న్నాయని సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తున్నారని అభిప్రాయపడ్డారు. ఏర్పాట్లను ఆలయ ఇన్సెపెక్టర్ వెంకటస్వామి బిజెపి నాయకుడు చందూ రాయల్ పర్యవేక్షించారు.



## వైభవంగా బారాషహీద్ దర్గా ఫెస్టివల్ కమిటీ ప్రమాణం
### దర్గా అభివృద్ధికి 5 కోట్లు కేటాయించిన సీఎం చంద్రబాబు
### కూటమి పాలనలో మళ్లీ మంచి రోజులు: మంత్రి నారాయణ

**నెల్లూరు, జూన్ 22, ప్రభాతవార్త - వైద్యం:** నగరంలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం బారాషహీద్ దర్గా ఫెస్టివల్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం మంత్రి నారాయణ, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ సమక్షంలో అత్యంత వైభవంగా జరిగింది. ముందుగా బారాషహీద్‌ల సమాధులను దర్శించిన మంత్రి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం దర్గా అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు దర్గా కోసం ఐదు కోట్ల రూపాయలు కేటాయించారని మంత్రి నారాయణ తెలిపారు. గతంలో 2014లో నారాయణ మంత్రిగా ఉన్నప్పుడే స్వర్ణాల చెరువు ఘాట్లు, మరుగుదొడ్లు, రూ.20 కోట్లతో కన్వెన్షన్ సెంటర్ వంటి పనులకు పునాది పడిందని వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ గుర్తుచేశారు. దర్గాకు తాను 30 ఏళ్లుగా భక్తుడినని, గత ప్రభుత్వ హయాంలో దర్గా అభివృద్ధి కోసం పోరాడానని ఎమ్మెల్యే కోటంరెడ్డి పేర్కొన్నారు. తన హయాంలో ఈద్గా, ముఖద్వారాలు నిర్మించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. రాబోయే రొట్టెల పండుగలో భక్తుల సంఖ్య 14 లక్షలకు పైగా పెరిగే అవకాశం ఉన్నందున, పారిశుధ్యానికి పెద్దపీట వేస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులంతా సమన్వయంతో అద్భుతమైన ఏర్పాట్లు చేయాలని, దర్గా సంపూర్ణ సర్వతోముఖాభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తామని నేతలు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, మేయర్ సుజాతా అశోక్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, స్థానిక టిడిపి ముఖ్య నేతలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పుల్లంపేటవద్ద బస్సును ఢీకొన్న లారీ
# ఇద్దరు మృతి: 16 మందికి తీవ్రగాయాలు

**పుల్లంపేట(తిరుపతి జిల్లా), జూన్ 22 ప్రభాతవార్త :** కడప చెన్నై జాతీయ రహదారిపై ఆదివారం అర్ధరాత్రి సమయంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మరణించగా మరి కొందరు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే తిరుపతి నుంచి కడపకు వెళుతున్న సూపర్ లగ్జరీ బస్సును కడప జిల్లా ఎర్రగుంట్ల నుంచి సిమెంట్ లోడ్‌తో చెన్నైకి వెళ్తున్న లారీ పుల్లంపేట హెచ్.పీగ్యాస్ గోడౌన్ దగ్గర సమీపంలోకి రాగానే ఎదురుగా వస్తున్న సూపర్ లగ్జరీ బస్సును వేగంగా ఢీకొనడంతో ఘోర ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో 30 మంది ప్రయాణికులు ఉన్నారు. అందులో 16 మందికి తీవ్ర గాయాలయ్యాయి.గాయపడిన వారిని రైల్వే కోడూరు రూరల్ సీఐ డి.శ్రీనివాసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను అంబులెన్స్‌తో పాటు పోలీస్ వాహనంలలో రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం కొందరిని కడప రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో సంఘటన స్థలంలోనే రాజంపేటకు చెందిన పునీత్ సాయి అనే





సంవత్సరం వయసు గల బాలుడు అక్కడికక్కడే మృతిచెందగా, యశస్విత (16) కడప రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. తిరుపతి నుంచి బయలుదేరిన ఆర్టీసీ బస్సు అర్ధరాత్రి సమయంలో పుల్లంపేటలోని మనోహర్ కేఫ్ దగ్గర బస్సును ఆపి, టీ తాగిన డ్రైవర్ బస్సు కదిలిన నిమిషంలోనే ఈ ఘోర దుర్ఘటన జరిగింది. ఎర్రగుంట్ల నుంచి సిమెంట్ లోడుతో వస్తున్న లారీ ఓవర్ స్పీడ్ తో సూపర్ లగ్జరీ బస్సును డ్రైవర్ భాగాన చివర వరకు గుద్దుకొని పోవడంతో బస్సులోని ఒకరికి చెయ్యి తెగి పడిపోయింది. మరొకరి కాలు తెగిపడి రోడ్డుపై పడిపోవడంతో నెత్తురోడిన రోడ్డు బాధిత రోదనలో మిన్నలుంటాయి.

సంఘటన జరిగిన వెంటనే సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాసులు తమ సిబ్బందితో యాక్సిడెంట్ జరిగిన ప్రదేశానికి చేరుకుని క్షతగాత్రులను రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పుల్లంపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మురళీమోహాన్, రాజేంద్రప్రసాద్‌లకు మంత్రి లోకేష్ సత్కారం
### నేడు పద్మశ్రీ అవార్డులు స్వీకరించనున్న కథానాయకులు

**విజయవాడ,జూన్ 22,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ సినీనటులు, పద్మశ్రీ అవార్డు గ్రహీతలు మాగంటి మురళీమోహన్, రాజేంద్రప్రసాద్ లను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఘనంగా సత్కరించారు. ఇటీవల కేంద్రం ప్రకటించిన 2026 పద్మ అవార్డుల ప్రదానోత్సవం మంగళవారం న్యూఢిల్లీలో జరగనుంది. రాజేంద్రప్రసాద్,మురళీమోహన్‌లు తెలుగు చలనచిత్రరంగంలో 50ఏళ్ళుగా తమకంటూ గుర్తింపును పొందారు.తెలుగులో హాస్యరస ప్రధాన చిత్రాల్లో రాజేంద్ర ప్రసాద్ కథానాయకునిగా 200లకు చిత్రాల్లో నటించారు.ప్రస్తుతం పాత్రోచిత నటునిగా ఉన్నారు.మురళీమోహన్ హీరోగా,సపోర్టింగ్ యాక్టర్‌గా ప్రసిద్దులు,పలు చిత్రాలు నిర్మించారు.వారికి ప్రభుత్వం పద్మశ్రీ అవార్డులను ప్రకటించింది.ఈ అవార్డులను స్వీకరించేందుకు డిల్లీకి వచ్చిన మురళీ మోహన్, రాజేంద్రప్రసాద్ లను మంత్రి లోకేష్ కలుసుకొని జ్ఞాపికలతో సత్కరించారు. వందలాది సినిమాల్లో నటించి, తెలుగు సినిమా రంగానికే వన్నెతెచ్చిన ఇద్దరు సీనియర్ నటులకు ఒకేసారి పద్మశ్రీ అవార్డులు రావడం రాష్ట్రానికే గర్వకారణమని కొనియాడారు. ఈ సందర్భంగా విశ్వ విఖ్యాత నటసర్వభౌమ స్వర్గీయ



పద్మశ్రీ అవార్డులను అందుకోబోతున్న మురళీమోహాన్,రాజేంద్రప్రసాద్‌లతో ఐటి మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రి రామ్మోహననాయుడు

నందమూరి తారక రామారావు తో తమకు గల సాన్నిహిత్యాన్ని ఇద్దరూ నెమరువేసుకున్నారు. భవిష్యత్తులోనూ తెలుగు కళామతల్లికి సీనియర్ నటులు సేవలందించాలని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, పలువురు పార్లమెంటు సభ్యులు కూడా మురళీమోహాన్, రాజేంద్రప్రసాద్ లను సన్మానించారు.

# జీవీఎంసీ కమిషనర్‌గా ఏడాది పూర్తి..

## అభివృద్ధి ప్రయాణాన్ని గుర్తుచేసుకున్న కేతన్ గార్గ్



**విశాఖపట్నం, జూన్ 22, ప్రభాతవార్త :**

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ (జీవీఎంసీ) కమిషనర్‌గా ఏడాది పదవీకాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా కమిషనర్ కేతన్ గార్గ్ తన అనుభవాలను అధికారులతో పంచుకున్నారు. జీవీఎంసీ కమిషనర్‌గా గడిచిన సంవత్సరం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని పేర్కొంటూ, నగర అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాల విజయానికి అధికారుల సమిష్టి కృషే కారణమని అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో కమిషనర్‌కు జీవీఎంసీ ఉన్నతాధికారులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేతన్ గార్గ్, విశాఖ నగరాన్ని పరిశుభ్రమైన, సౌకర్యవంతమైన మహానగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేశామని చెప్పారు (తరువాయి 8వ పేజీలో)



## ప్రతి ఓటు పట్ల

# అప్రమత్తంగా ఉండాలి...

### సర్ పై భీమిలి నియోజకవర్గ టీడీపీ మండల, వార్డు ముఖ్య నాయకులతో గంటా సమీక్ష

**విశాఖపట్నం, జూన్ 22 ప్రభాత వార్త**

ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్.) పట్ల ప్రతి ఒక్క కార్యకర్త అప్రమత్తంగా ఉండాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని మండల, వార్డు అధ్యక్ష, కార్యదర్శులు, ముఖ్య నాయకులతో వివిధ అంశాలపై సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొంగ ఓట్లు ఉంచాలన్న వైసీపీ నాయకుల ప్రయత్నాలను అడ్డుకోవాలని, అదే సమయంలో నిజమైన ఓటు తీసేయకుండా జాగ్రత్త పడాలన్నారు. ప్రతి ఓటు ఎంత ముఖ్యమో చెబుతూ.. 1989 ఎన్నికల్లో 9 ఓట్లతో అనకాపల్లి ఎంపీగా పెతకంశెట్టి అప్పలనరసింహం ఓటమి, ఇటీవల తమిళనాడు ఎన్నికల్లో ఎమ్మెల్యే ఒకే ఒక్క ఓటుతో సాధించిన గెలుపును ఉదహరించారు. సక్రమంగా పని చేయని బి.ఎల్.ఓ.ల గురించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానన్నారు.

**30 న మెగా జాబ్ మేళా**

ఈనెల 30 న పీఎం పాలెం సాంకేతిక ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా గురించి గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని గంటా కోరారు. భీమిలిలో ఐటీ, టూరిజం, హౌసింగ్ తదితర ప్రాజెక్టులు రానున్న నేపథ్యంలో ఉద్యోగ కల్పనపై యువతలో చాలా అంచనాలున్నాయని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగాల కోసం అడుగుతున్న వారందరూ మెగా జాబ్ మేళా అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రధానమైన అన్ని కంపెనీలు ఈ మేళాలో పాల్గొంటున్నాయని వెల్లడించారు. పార్టీ తరఫున అందరూ తమ ప్రాంతాలకు చెందిన యువతకు మేళా గురించి తెలియజేయాలని అన్నారు.

**2 ఏళ్ల విజయాన్ని ఇంటింటికీ చెప్పాలి**

రెండేళ్ల కూటమి ప్రభుత్వ అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రతి ఇంటికి వివరించాలని గంటా అన్నారు. 45 రోజుల పాటు ఇంటింటికీ తిరిగి కరపత్రాలు ఇవ్వడంతో పాటు సాధించిన విజయాలు తెలియజేయాలన్నారు. ఈ నెల 25 న భీమిలి మండలం అన్నవరం గ్రామం నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని చెప్పారు. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ ఈ ఇంటింటి ప్రచారం గురించి కాన్ఫరెన్స్ కాల్స్ లో పార్టీ శ్రేణులను (తరువాయి 8వ పేజీలో)

## ఏఐ వైద్య సేవలకు

# ప్రపంచ బ్యాంక్ ప్రశంసలు

### కేజీహెచ్, ఆంధ్ర మెడికల్ కాలేజీ పర్యటనలో వరల్డ్ బ్యాంక్ ఉపాధ్యక్షుడు జోహన్నెస్ జుట్ ప్రశంసలు

**విశాఖపట్నం, జూన్ 22, ప్రభాతవార్త :**

విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ హాస్పిటల్ (కేజీహెచ్), ఆంధ్ర మెడికల్ కాలేజీని ప్రపంచ బ్యాంక్ దక్షిణాసియా ప్రాంత ఉపాధ్యక్షుడు జోహన్నెస్ జుట్ సోమవారం సందర్శించారు. ఈ పర్యటనలో రాష్ట్ర సెకండరీ హెల్త్ డైరెక్టర్ కె.వి.ఎన్. చక్రధర్ బాబు, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ కె. పద్మావతి, ప్రపంచ బ్యాంక్ హెల్త్ టీమ్ ప్రతినిధి అమిత్ నాగరాజ్, విశాఖపట్నం జాయింట్ కలెక్టర్, అదనపు జిల్లా మేజిస్ట్రేట్ గొబ్బిళ్ళ విద్యాధరి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి. జగదీశ్వరరావు, కేజీహెచ్ అడ్మినిస్ట్రేటర్ బి.వి. రమణ, డిప్యూటీ సూపరింటెండెంట్, డా. డి. రాధకృష్ణన్, డి. సీఎస్ ఆర్ ఎంఓ .డాక్టర్ కుమార్, డి. సి. హెచ్ ఎస్.డాక్టర్ నరేంద్ర సింగ్, అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ బి. కిరణ్ కుమార్ ఇతర జిల్లా అధికారులు, మంత్రిత్వ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్ర మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.ఎస్.ఎమ్. సంధ్యా దేవి అతిథులకు స్వాగతం పలికి, ఆంధ్ర మెడికల్ కాలేజీ, కేజీహెచ్ శతాబ్ద కాల చరిత్ర, వైద్య సేవలు, వైద్య విద్య, పరిశోధన రంగాల్లో సాధించిన విజయాలు,



ఆధునిక వైద్య రంగంలో తీసుకొచ్చిన వినూత్న ఆవిష్కరణలను వివరించారు. అనంతరం పీడియాట్రిక్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ బి.ఎస్. చక్రవర్తి, గైనకాలజీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ఉషా ప్రసాద్ గారు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎ ఐ ) ఆధారంగా గర్భిణీ స్త్రీలలో ప్రసవానికి ముందు శిశువుల ఆరోగ్య పరిస్థితి, గుండె వేగాన్ని డిజిటల్ ఫీటల్ మానిటరింగ్ ద్వారా ఎలా పర్యవేక్షిస్తున్నారో ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సాంకేతికత ద్వారా పుట్టబోయే బిడ్డకు ప్రమాద సూచనలు ఉంటే ముందుగానే గుర్తించి తక్షణ చికిత్స అందించడం ద్వారా శిశువును సురక్షితంగా కాపాడవచ్చని తెలిపారు.



అంతేకాకుండా, ఈ పరికరాలను నిపుణులైన వైద్యులు అందుబాటులో లేని మారుమూల ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తే, అక్కడ పనిచేస్తున్న ఏఎన్ఎంలు, నర్సింగ్ సిబ్బంది లేదా ఇతర ఆరోగ్య సిబ్బంది పరీక్షల వివరాలను వెంటనే నిపుణులకు పంపించి వారి సూచనల మేరకు అత్యవసర వైద్య సహాయం అందించవచ్చని వివరించారు. దీనివల్ల శిశు మరణాల రేటు,తో పాటు మాతృ మరణాల రేటును కూడా గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈ అంశంపై నిర్వహించిన పరిశోధనకు ఇటీవల మెడ్‌టెక్ ఇన్నోవేషన్ విభాగంలో ప్రత్యేక ప్రశంసలు లభించాయని, ఆ వివరాలను కూడా ప్రపంచ బ్యాంక్ బృందానికి వివరించారు. ఈ వినూత్న కార్యక్రమాల గురించి తెలుసుకున్న ప్రపంచ బ్యాంక్ (తరువాయి 8వ పేజీలో)

## నేడు విశాఖలో ఏపీ శాసనసభ

# పిటిషన్స్ కమిటీ పర్యటన

**విశాఖపట్నం, జూన్ 22, ప్రభాతవార్త :**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్స్ కమిటీ మంగళవారం విశాఖపట్నం జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ తెలిపారు. కమిటీ 23న ఉదయం 10 గంటలకు కమిటీ వివిధ శాఖల అధికారులతో కలెక్టరేట్ మీటింగు హాలులో సమావేశమై ప్రజా పిటిషన్లకు సంబంధించిన అంశాలపై సమీక్ష నిర్వహించనుందని పేర్కొన్నారు. ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ శాఖకు సంబంధించిన ఏపీఐఐసీ భూవివాదాలు, గాజువాక అపారెల్ పార్క్, పునరావాస కుటుంబాలకు ప్లాట్ల కేటాయింపు తదితర అంశాలపై చర్చ సాగనుందన్నారు.

అనంతరం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖకు సంబంధించిన టిడిఆర్ ఆస్తులు, రోడ్డు విస్తరణ, భూసేకరణ పరిహారం అంశాలపై సమీక్ష ఉంటుందని చెప్పారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన 22-ఏ జాబితా, గృహ స్థలాల క్రమబద్ధీకరణ, నిషేధిత ఆస్తుల జాబితా నుంచి భూముల తొలగింపు అంశాలపై కూడా కమిటీ చర్చించనున్నట్లు స్పష్టం చేశారు. అదేవిధంగా గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు చేసిన పలు ఫిర్యాదుల మేరకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ శాఖ పరిధిలో జెట్టి నిర్మాణం, జి.ఓ.ఎం.ఎస్. నెం.26 అమలు అంశాలపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకోనుం దని పేర్కొంటూ తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు. ఇదిలా ఉండగా చైరపర్సన్ కె. రఘురామ కృష్ణరాజు అధ్యక్షతన గల పిటిషన్ల కమిటీలో సభ్యులు గంటా శ్రీనివాసరావు, గురజాల జగన్మోహన్, కొణతాల రామకృష్ణ, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు మంగళవారం జరిగే సమావేశానికి హాజరుకానున్నట్లు అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర షెడ్యూల్ ప్రకటించారు.

# వర్షాల ముప్పుపై జీవీఎంసీ అప్రమత్తం..

**విశాఖపట్నం, జూన్ 22, ప్రభాతవార్త :**

వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో నగరంలో కాలువలు పొంగిపొర్లకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ అధికారులను ఆదేశించారు. కాలువల్లో పేరుకుపోయిన పూడిక, చెత్తాచెదారాన్ని వెంటనే తొలగించి వర్షపు నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని సూచించారు.

సోమవారం తూర్పు జోన్‌లోని 21వ వార్డు పార్క్ హోటల్ జంక్షన్ వద్ద ఇటీవల వర్షాలకు కాలువ ఓవర్‌ఫ్లో అయిన ప్రాంతాన్ని కమిషనర్ పరిశీలించారు. అనంతరం 18వ వార్డు అప్పుఘర్ ప్రాంతంలోని లుంబినీ పార్క్ నుంచి సమతా కాలేజీ వరకు పారిశుద్ధ్య పనులు, ఆక్రమణలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు.

పార్క్ హోటల్ జంక్షన్ వద్ద కాలువలు పొంగడానికి కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్న కమిషనర్, పూడిక తొలగింపు పనులు వెంటనే చేపట్టాలని, కాలువల వద్ద గ్రేడింగ్‌లు ఏర్పాటు చేయాలని, ఆక్రమణలను తొలగించాలని ఆదేశించారు.



### కాలువలు పొంగితే అధికారులపై చర్యలు


పరిశీలనలో భాగంగా అప్పుఘర్‌లో ఓ బియ్యం దుకాణం ముందు పెద్దఎత్తున చెత్త పేరుకుపోయినట్లు గుర్తించిన కమిషనర్, దుకాణ యజమానికి రూ.10 వేల జరిమానా విధించారు. అంతేకాకుండా ఆ చెత్తను తొలగించి తిరిగి దుకాణంలోనే వేయిస్తూ "రిటర్న్ గిఫ్ట్"గా హెచ్చరిక జారీ చేశారు. ఇకపై దుకాణాల ముందు చెత్త కనిపిస్తే సీజ్ చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రతి దుకాణం ముందు మూడు డస్ట్‌బిన్లు ఏర్పాటు చేసి జీవీఎంసీ చెత్త సేకరణ వాహనాలకు వ్యర్థాలను అప్పగించాలని దుకాణదారులకు సూచించారు. ప్రధాన రహదారులపై ఉన్న ఆక్రమణలను తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

నగర పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణ విషయంలో రాజీ లేకుండా పనిచేయాలని, పారిశుధ్య కార్మికుల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని కమిషనర్ కేతన్ గార్గ్ అధికారులకు స్పష్టం చేశారు.

## విశాఖ అభివృద్ధిపై ఫోకస్..

# పోర్టు చైర్మన్‌తో ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రత్యేక భేటీ

**విశాఖపట్నం, జూన్ 22, ప్రభాతవార్త :**



విశాఖపట్నం పోర్ట్ అథారిటీ నూతన చైర్మన్ జేఎస్ బింద్రా (ఐఆర్‌టీఎస్) ను సోమవారం విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల పోర్ట్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బింద్రాకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దక్షిణ నియోజకవర్గంలో నెలకొన్న పలు అభివృద్ధి అవసరాలు, మౌలిక సదుపాయాల అంశాలను ఎమ్మెల్యే చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గ అభివృద్ధికి పోర్ట్ నుంచి అవసరమైన సహకారం అందించాలని కోరారు. అలాగే నగరంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలపై ఇరువురు విస్తృతంగా చర్చించారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా పోర్ట్--ప్రజాప్రతినిధుల సమన్వయంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని అభిప్రాయపడ్డారు.

## 28న పల్స్ పోలియో కార్యక్రమాన్ని

# విజయవంతం చేయాలి



- ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి
- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

**విశాఖపట్నం, జూన్ 22, ప్రభాత వార్త :**

జిల్లాలో ఈ నెల 28వ తేదీన నిర్వహించనున్న జాతీయ పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశించారు. ఐదేళ్లలోపు ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా ప్రతి ఒక్కరికీ పోలియో చుక్కలు వేయించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. పల్స్ పోలియో కార్యక్రమం ఏర్పాట్లపై సోమవారం వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ 28న బూత్‌ల ద్వారా పోలియో చుక్కలు వేయాలని, అనంతరం జూన్ 29, 30 తేదీల్లో ఇంటింటి సందర్శనల ద్వారా మిగిలిపోయిన చిన్నారులను గుర్తించి పోలియో చుక్కలు వేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 0-5 సంవత్సరాల వయస్సు గల 1,89,712 మంది చిన్నారులను లక్ష్యంగా నిర్ధారించినట్లు తెలిపారు. కార్యక్రమం నిర్వహణ కోసం జిల్లావ్యాప్తంగా 1,062 పోలియో బూత్‌లు, 62 ట్రాన్సిట్ బూత్‌లు, 94 మొబైల్ బూత్‌లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఇంటింటి సర్వే కోసం 2,004 ప్రత్యేక బృందాలు, 4,518 మంది వ్యాక్సినేటర్లు, 120 మంది సూపర్‌వైజర్లు విధులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మండల స్థాయిలో టాస్క్ ఫోర్స్ సమావేశాలు నిర్వహించి, విద్యాశాఖ సిబ్బంది సహకారంతో 0-5 ఏళ్ల పిల్లలను గుర్తించి బూత్‌లకు వచ్చేలా చర్యలు చేపట్టాలని జడ్పీ సీఈఓను ఆదేశించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లు బూత్‌ల నిర్వహణతో పాటు గృహ సందర్శన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేలా చూడాలని ఐసీడీఎస్ అధికారులకు సూచించారు. కార్యక్రమం నిరంతరాయంగా జరిగేలా విద్యుత్ శాఖ అధికారులు (తరువాయి 8వ పేజీలో)

## ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను

# పక్కాగా చేపట్టండి



### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్

**విశాఖపట్నం, జూన్ 22, ప్రభాతవార్త :**

ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (Special Intensive Revision - SIR) కార్యక్రమంలో భాగంగా సేకరిస్తున్న ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను అత్యంత కచ్చితత్వంతో, వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఓటర్ల వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రతి ఫారాన్ని పరిశీలించి డిజిటలైజ్ చేయాలని సూచించారు. కలెక్టరేట్ మీటింగు హాలులో సోమవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ బీఎల్వోలు, బీల్యేలు నియామక ప్రక్రియ, ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ, డిజిటలైజేషన్ పురోగతిపై సమీక్షించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫారాల పంపిణీ, సేకరణ ప్రక్రియపై ఈఆర్వోలు, ఏఈఆర్వోలు ప్రత్యేక దృష్టి సారించాలని, జోనల్ కమిషనర్లు నిరంతరం పర్యవేక్షిస్తూ బీఎల్వోలు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సేకరించిన ఫారాలను ఆలస్యం లేకుండా డిజిటలైజ్ చేసి సంబంధిత పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా సవరణ విధుల్లో నిమగ్నమైన బీఎల్వోలకు ఇతర పనులు అప్పగించకుండా ఈ విధులకే పరిమితం చేయాలని పేర్కొన్నారు. ప్రక్రియ వేగవంతంగా పూర్తయ్యేందుకు ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం పెంచాలని, క్షేత్రస్థాయిలో ఓటర్ల గుర్తింపు ప్రక్రియలో పౌరసరఫరాల శాఖ సిబ్బంది, స్థానిక బూత్ స్థాయి ఏజెంట్ల సహకారాన్ని వినియోగించుకోవాలని సూచించారు. మరణించినవారు, వలస వెళ్లిన వారు, తప్పుగా నమోదైన ఓటర్లు, తొలగిపోయిన ఓట్లు, ఇతర పోలింగ్ కేంద్రాలకు మారిన ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో సేకరించి వెంటనే పోర్టల్ లో నమోదు చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను తక్షణమే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, తదుపరి సమీక్ష నాటికి ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, డీఆర్వో విశ్వేశ్వరనాయుడు, ఆర్డీవోలు దిలీప్ చక్రవర్తి, సంగీత్ మాథుర్, ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, ఎన్నికల సెల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని

# వృద్ధుడి దుర్మరణం

- బుచ్చిరాజుపాలెంలో విషాదం..
- ఘటనాస్థలంలోనే ప్రాణాలు కోల్పోయిన పాదచారుడు



**విశాఖపట్నం, జూన్ 22, ప్రభాతవార్త:**

బుచ్చిరాజుపాలెం యూనియన్ బ్యాంక్ సమీపంలో ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధుడు దుర్మరణం చెందాడు. ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలైన ఆయన ఘటనాస్థలంలోనే మృతి చెందారు. పోలీసుల వివరాల ప్రకారం, భీమునిపట్నం మండలం సత్యనారాయణపేట -తగరపువలస ప్రాంతానికి చెందిన దండు సుబ్బరాజు (69) తన భార్యతో కలిసి బుచ్చిరాజుపాలెంలోని బంధువుల ఇంటికి వచ్చాడు. అనంతరం తిరిగి తగరపువలస వెళ్లేందుకు గవరవీధి నుంచి (తరువాయి 8వ పేజీలో)

## గిరి ప్రదక్షిణ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం



సింహాచలం, జూన్ 22, ప్రభాత వార్త

గిరి ప్రదక్షిణ మహోత్సవాన్ని పురస్కరించుకొని భక్తులకు ఎటు వంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహిం చాలని ఆలయ కార్యనిర్వహణ ాధికారి జల్లేపల్లి వెంకట్రావు అధికారులను ఆదేశించారు. సోమవారం దేవస్థానం పరిపాలనా భవనంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో గిరి ప్రదక్షిణ సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లు, వివిధ విభాగాల బాధ్యతలు, భక్తుల సౌకర్యాలు, భద్రతా చర్యలు, పారిశుధ్యం, తాగునీరు, వైద్య సేవలు, విద్యుత్, రవాణా తదితర అంశాలపై కార్యనిర్వహణాధికారి సమగ్రంగా చర్చించారు. ప్రతి విభాగానికి కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి గిరి ప్రదక్షిణను విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్‌డీసీ మధులత, డీఈఓ సింగం రాధ, ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బండారు రాంబాబు, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షణ అధికారులు, సీనియర్ సహాయకులు, జూనియర్ సహాయకులు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు. గిరి ప్రదక్షిణకు సంబంధించిన విధులు, బాధ్యతలపై వారికి దిశానిర్దేశం చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు 120 ఫిర్యాదులు



విశాఖపట్నం, జూన్ 22 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 120 ఫిర్యాదులు వచ్చాయి. ప్రతీ సోమవారం నగర పోలీసు కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహిస్తున్న ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ డా.శంఖబ్రత భాగ్చి ప్రత్యక్షముగా నగర పోలీసు సమావేశమందిరం నందు ఉండి, నగర సబ్-డివిజన్ ఏ.సి.పి లు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనీ, ఫిర్యాదులు స్వీకరించారు. జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 120 మంది ఫిర్యాదుదారులు వచ్చి తమ తమ సమస్యలను రాతపూర్వకంగా పోలీసు కమిషనర్ కి అందజేసినారు. సిపి ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదిదారులతో స్వయముగా మాట్లాడి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించవలసినదిగా ఆదేశాలు ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

## జీవీఎంసీ కమిషనర్‌గా ఏడాది పూర్తి..

(7వ పేజీ తరువాయి)

ప్రభుత్వ ఆదేశాల మేరకు జీవీఎంసీని 8 జోన్ల నుంచి 10 జోన్లుగా పునర్వ్యవస్థీకరించి, ప్రజలకు మరింత చేరువయ్యేలా పరిపాలనను బలోపేతం చేశామని తెలిపారు. ప్రాజెక్ట్ సారథి, ఆపరేషన్ లంగ్స్, ఈట్ రైట్ క్యాంపెయిన్, షీ టీమ్స్ వంటి వినూత్న కార్యక్రమాలతో పాటు నగర మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించామని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రూ.1,500 కోట్ల నిధుల సాధన, అంతర్జాతీయ విమానాశ్రయ అనుసంధాన రహదారుల అభివృద్ధి, 88 కిలోమీటర్ల రోడ్ల అభివృద్ధి, బ్లూమ్‌బర్గ్ మేయర్స్ ఛాలెంజ్-2025 అవార్డు సాధన వంటి అంశాలను నగర అభివృద్ధిలో కీలక మైలురాళ్లుగా అభివర్ణించారు.

మహిళల కోసం వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లు, మురికివాడల అభివృద్ధి, స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ జోన్లు, బీఆర్‌టీఎస్ కారిడార్‌లో ఈ-ఆర్టీఎస్, సైక్లింగ్ ట్రాకులు, హెరిటేజ్ వాకింగ్ ట్రాకుల వంటి ప్రాజెక్టులు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించే దిశగా చేపట్టిన ముఖ్య కార్యక్రమాలని తెలిపారు. భవిష్యత్తులోనూ 'స్వచ్ఛ విశాఖ' లక్ష్యంతో మరింత సమర్థవంతంగా పనిచేస్తామని, నగర అభివృద్ధికి జీవీఎంసీ సిబ్బంది, అధికారుల సహకారం కీలకమని కేతన్ గార్గ్ అన్నారు.

## ఎన్ఐసీ అధికారి పాషా సేవలు ప్రశంసనీయం

### బదిలీ నేపథ్యంలో సత్కరించిన జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్



విశాఖపట్నం, జూన్ 22 (ప్రభాత వార్త):

విశాఖపట్నం జిల్లాలో రెండు దశాబ్దాలపాటు సమర్థవంతంగా సేవలందించిన నేషనల్ ఇన్ఫ ర్మాటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ) అధికారి ఎస్.హెచ్. పాషా సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అన్నారు. ఇటీవల పాషా హైదరాబాద్‌లోని సౌత్ రీజినల్ హెడ్ ఆఫీసుకు బదిలీ కావడంతో సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆయనను సత్కరించారు. జిల్లాలో సమాచార సాంకేతిక సేవల విస్తరణ, ఈ-గవర్నెన్స్ వ్యవస్థల సమర్థ నిర్వహణ, ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ఆయన అందించిన సేవలను కలెక్టర్ ప్రత్యేకంగా కొనియాడారు. జిల్లాలో విధులు నిర్వహించిన కాలంలో పాషా అంకితభావంతో పనిచేస్తూ వివిధ శాఖలకు సాంకేతిక సహకారం అందించారని, పరిపాలనా వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి ఎం. విశ్వేశ్వరనాయుడు, ప్రోటోకాల్ విభాగం అధికారులు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాషాను సత్కరించి అభినందించారు. కొత్త బాధ్యతల్లో కూడా ఇదే స్థాయి నిబద్ధతతో సేవలందించి మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు డిప్యూటీ కలెక్టర్లు, కలెక్టరేట్‌కు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మితిమీరిన వేగానికి 'టైర్ల' బ్రేక్

- పాత గాజువాకలో నిరోధక సామాగ్రి ప్రారంభం
- ప్రమాదాల నివారణకే ప్రాధాన్యం -ఏడీసీపీ ప్రవీణ్‌కుమార్




గాజువాక,జూన్ 22,ప్రభాతవార్త :

జాతీయ రహదారిపై వాహనాల మితిమీరిన వేగాన్ని నియంత్రించి, రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ట్రాఫిక్ పోలీసులు సరికొత్త నిరోధక సామాగ్రిని అందుబాటులోకి తెచ్చారు. పాత గాజువాక జంక్షన్‌లోని పోలీస్ అవుట్ పోస్ట్ (ఓపీ) వద్ద సోమవారం సాయంత్రం వాహన వేగ నిరోధక సామాగ్రి (25 టైర్ల సెట్లను) ట్రాఫిక్ ఏడీసీపీ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్-2 ఏసీపీ జి.భవ్యారెడ్డి కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వాహనాల వేగం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న బ్లాక్‌స్పాట్‌లను గుర్తించి అక్కడ ఈ టైర్ సెట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రాథమికంగా వీటిని శ్రీనగర్, బీహెచ్‌పీవీ జంక్షన్, నాతయ్యపాలెం, షీలానగర్ తదితర ప్రాంతాల్లో అమర్చనున్నట్లు వివరించారు. వాహనదారులు వేగ పరిమితిని పాటించి ప్రమాదాల నివారణకు పోలీసులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో గాజువాక ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ షేక్ హుస్సేన్, ట్రాఫిక్ సోల్జర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐ వైద్య సేవలకు ప్రపంచ బ్యాంక్ ప్రశంసలు

(7వ పేజీ తరువాయి)

ప్రతినిధులు బృందం కేజీహెచ్ వైద్యులు చేస్తున్న కృషిని ప్రత్యేకంగా అభినందించారు.

తదుపరి కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ. వాణి, ప్రసూతి,గైనకాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ సౌమిని, ప్రొఫెసర్ డాక్టర్ శైలజా కలిసి గర్భాశయ క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించే సరికొత్త ఏఐ డయాగ్నోస్టిక్స్ సాంకేతికతపై ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సాంకేతికత పనితీరును చూసి ప్రపంచ బ్యాంక్ బృందం ఎంతో ఆసక్తి కనబరిచి, ఈ వినూత్న ప్రయత్నాన్ని ప్రత్యేకంగా అభినందించింది.

**లైవ్ డెమో కు ముగ్ధలైన వరల్డ్ బ్యాంకు హెల్త్ టీమ్ అధికారులు.**

ప్రజెంటేషన్ల అనంతరం అధికారుల బృందం నేరుగా గైనకాలజీ విభాగంలోని లేబర్ రూమ్ కాంప్లెక్స్, మెటర్నల్ ఐసీయూను సందర్శించింది. అక్కడ ప్రస్తుతం వినియోగంలో ఉన్న ఏఐ ఆధారిత డిజిటల్ ఫీటల్ మానిటరింగ్ వ్యవస్థ, రియల్ టైమ్ అలర్ట్ సిస్టమ్, ఏఐ డయాగ్నోస్టిక్ పరికరాల పనితీరును స్వయంగా పరిశీలించారు. వైద్య సేవల్లో డిజిటల్ టెక్నాలజీ, కృత్రిమ మేధస్సును వినియోగిస్తున్న తీరుపై ప్రపంచ బ్యాంక్ ఉపాధ్యక్షుడు జోహన్నెస్ జుట్ సంతృప్తి వ్యక్తం చేశారు. కేజీహెచ్ ఆంధ్ర మెడికల్ కాలేజీలో అమలవుతున్న ఈ వినూత్న కార్యక్రమాలు ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలుస్తాయని అయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా కేజీహెచ్ పరిపాలనా విభాగాన్ని, ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్న ఆంధ్ర మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.ఎస్.ఎమ్. సంధ్యా దేవి, కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ. వాణి, ప్రసూతి, గైనకాలజీ, పీడియాట్రిక్స్ విభాగాల వైద్య బృందాలను ప్రత్యేకంగా అభినందించి, వారి సేవలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీహెచ్, ఆంధ్ర మెడికల్ కాలేజీ అధ్యాపకులు, వైద్యులు, అధికారులు, మంత్రిత్వ శాఖ సిబ్బంది మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# 'తెలుగు మా' 3వ వార్షికోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

**కళాకారుల సంక్షేమానికి 'తెలుగు మా' కృషి అభినందనీయం: నటుడు సత్యప్రకాశ్**




విశాఖపట్నం, జూన్ 22, ప్రభాతవార్త :

తెలుగు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (తెలుగు మా) 3వ వార్షికోత్సవ పోస్టర్‌ను ప్రముఖ నటుడు, దర్శకుడు సత్యప్రకాశ్ శనివారం నగరంలోని మేఘాలయ హోటల్‌లో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్‌చార్జ్ ఎం. కృష్ణకిషోర్ సంస్థ చేపడుతున్న కళాకారుల సంక్షేమ కార్యక్రమాలను సత్యప్రకాశ్‌కు వివరించారు. రాష్ట్రంలోని కళాకారుల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం తెలుగు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని సత్యప్రకాశ్ పేర్కొన్నారు. కళాకారుల అభ్యున్నతికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.

అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. పూతి వెంకటరెడ్డి మాట్లాడుతూ, జూన్ 27న విజయవాడలోని బాలోత్సవ్ భవన్‌లో సాయంత్రం 4 గంటల నుంచి 8 గంటల వరకు 'తెలుగు మా' 3వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక కార్యదర్శి వై. రాజశేఖర్, అసోసియేషన్ ప్రతినిధులు ఈశ్వర్, రాజు, శేఖర్, సాయి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి జీవీఎంసీ కట్టుబాటు

**పీజీఆర్ఎస్‌లో 107 వినతులు స్వీకరణ..**

**ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశం**



విశాఖపట్నం, జూన్ 22, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జీవీఎంసీకి మొత్తం 107 వినతులు అందినట్లు కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కమిషనర్లు డి.వి. రమణమూర్తి, ఎస్.ఎస్. వర్మలతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు సమర్పించిన వినతులు, ఫిర్యాదులను సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి నిర్ణీత గడువులో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి వారం ఒకే సమస్యపై ప్రజలు తిరిగి ఫిర్యాదు చేసే పరిస్థితి రాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.

అందిన ఫిర్యాదుల్లో అత్యధికంగా పట్టణ ప్రణాళిక విభాగానికి 53, ఇంజినీరింగ్ విభాగానికి 25, రెవెన్యూ విభాగానికి 21 ఫిర్యాదులు వచ్చాయి. జోన్‌ల వారీగా ఈస్ట్ జోన్‌లో 27, నార్త్ జోన్‌లో 26, సౌత్ జోన్‌లో 16, మధురవాడ జోన్‌లో 13 వినతులు నమోదయ్యాయి. పురమిత్ర, పీజీఆర్ఎస్ పోర్టళ్లలో పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వాటి పరిష్కారాన్ని వేగవంతం చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. అలాగే ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు జోనల్ కమిషనర్లు, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడం ద్వారా ప్రభుత్వంపై విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ నత్తనడకన..

**బీఎల్వోల తీరుపై విమర్శలు**

**ఓటరు నమోదు, ధృవీకరణ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని దాసరి శ్రీనివాస్ డిమాండ్**



విశాఖపట్నం, జూన్ 22, ప్రభాతవార్త :

25 సంవత్సరాల తర్వాత చేపట్టిన ప్రత్యేక ఓటరు నమోదు, ధృవీకరణ (సర్) కార్యక్రమం ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దాసరి శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమం ప్రారంభమై పది రోజులు గడిచినా ఇప్పటికీ పలు బూత్‌ల పరిధిలో ప్రక్రియ మొదలుకాలేదని ఆయన పేర్కొన్నారు.

ప్రతి ఇంటికి బీఎల్వోలు వెళ్లి ముద్రిత ఫారాలు అందజేయడంతో పాటు కుటుంబ సభ్యుల వివరాలు సేకరించడం, పాత ఓటర్ల వివరాలను ధృవీకరించడం, కొత్త ఫోటోలు తీసుకోవడం, అవసరమైన పత్రాలను పరిశీలించడం వంటి పనులు చేయాల్సి ఉన్నప్పటికీ, ఆరో వార్డు పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో ఇప్పటివరకు ఒక్క ఇంటికీ బీఎల్వోలు వెళ్లలేదని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యంగా తీసుకుంటున్నట్లు కనిపిస్తోందని ఆయన విమర్శించారు. ఓటరు జాబితా ప్రక్షాళన ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా జరిగేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అర్హత లేని ఓటర్లను జాబితా నుంచి తొలగించడంతో పాటు, కొత్తగా 18 ఏళ్లు పూర్తి చేసుకున్న యువతకు ఓటు హక్కు కల్పించేలా ఇంటింటి ధృవీకరణ కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని దాసరి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి పునాది కావడంతో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు.

## ప్రతి ఓటు పట్ల అప్రమత్తంగా ఉండాలి

(7వ పేజీ తరువాయి)

కార్మోముఖుల్ని చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రతి గ్రామంలో రోజూ 30 ఇళ్లకు వెళ్లి, రెండేళ్ల పాలనపై వారి అభిప్రాయాలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, పార్టీ నేతలు చిక్కాల విజయ్ బాబు, కసిరెడ్డి దామోదరరావు, పిల్లా వెంకట్రావు, తాత్రాజు అప్పారావు, సరగడ అప్పారావు, కోరాడ రమణ, గాడు చిన్ని కుమారి లక్ష్మి, తమ్మిన సూరిబాబు, జీరు సత్యం, గొలగాని నరేంద్ర, పాసి నరసింగరావు, నాగోతి సత్యనారాయణ, గరే గుర్నాథ్, కానూరు అచ్యుతరావు, చెట్టుపల్లి సన్యాసిరావు, పంచదార్ల శ్రీనివాస్, మన్యాల సోంబాబు, లొడగల అప్పారావు, కురుమిన లీలావతి, మామిడి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## 28న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

(7వ పేజీ తరువాయి)

చర్యలు తీసుకోవాలని, పాఠశాలలను పోలియో బూత్‌ల ఏర్పాటుకు అందుబాటులో ఉంచడంతో పాటు ఉపాధ్యాయులను కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పాఠశాలల ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. అవసరమైన 2,09,653 బీవోపీవీ డోసులు అందుబాటులో ఉంచడంతో పాటు 49 కోల్డ్ చైన్ యూనిట్ల ద్వారా వ్యాక్సిన్ నిల్వ, సరఫరా వ్యవస్థను సమర్థంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. వివిధ మాధ్యమాల ద్వారా ప్రజల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని జిల్లా ప్రజా సంబంధాల అధికారిని ఆదేశించారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శుల ద్వారా గోడలపై వ్రాతలు, చాటింపులు నిర్వహించాలని సూచించారు. ఆర్టీసీ బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లలో ట్రాన్సిట్ బూత్‌లు ఏర్పాటు చేసి ప్రయాణంలో ఉన్న చిన్నారులకు కూడా పోలియో చుక్కలు వేయాలని ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు, వైద్యాధికారులు పాల్గన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధుడి దుర్మరణం

(7వ పేజీ తరువాయి) బయలుదేరి, యూనియన్ బ్యాంక్ సమీపంలో ఆటో కోసం రోడ్డు పక్కన వేచి ఉండగా ప్రమాదం జరిగింది. కే.కోట పాడు నుంచి గాజువాక వైపు వెళ్తున్న 55డీ ఆర్టీసీ బస్సు అదుపుతప్పి సుబ్బరాజును బలం గా ఢీకొట్టింది. బస్సు కొంతదూరం ఈడ్చు కెళ్లడంతో ఆయన తీవ్ర రక్తస్రావానికి గురై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న కంచరపాలెం, ఎయిర్‌పోర్ట్ ట్రాఫిక్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు. ప్రమాదం కారణంగా కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలగగా, పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్లే ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని పోలీసులు తెలి పారు. మృతుడు తగరపువలసలో కొబ్బరి తోట లో గుమస్తాగా పనిచేస్తున్నాడు. ఆయనకు భార్య వెంకటలక్ష్మి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు ఎయిర్‌పోర్ట్ సీఐ శంకరనారా యణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సైకిల్‌పై కార్యాలయానికి వచ్చిన జీవీఎంసీ కమిషనర్

**ప్రతి సోమవారం 'సైక్లింగ్ డే'గా పాటిద్దాం..**

**గ్రీన్ వైజాగ్ లక్ష్యానికి ప్రజల సహకారం అవసరం: కేతన్ గార్గ్**

విశాఖపట్నం, జూన్ 22, ప్రభాతవార్త :

పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ, ఇంధన పొదుపు, ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యాలతో జీవీఎంసీ చేపట్టిన "సైక్లింగ్ డే" కార్యక్రమానికి జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ స్వయంగా ఆదర్శంగా నిలిచారు. సోమవారం ఉదయం తన అధికారిక నివాసం నుంచి జీవీఎంసీ ప్రధాన కార్యాలయం వరకు సైకిల్‌పై ప్రయాణించి విధులకు హాజరయ్యారు. కమిషనర్‌తో పాటు పలువురు జీవీఎంసీ అధికారులు, సిబ్బంది కూడా సైకిళ్లపై కార్యాలయానికి చేరుకుని కార్యక్రమానికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కేతన్ గార్గ్ మాట్లాడుతూ, ప్రతి సోమవారాన్ని స్వచ్ఛందంగా 'సైక్లింగ్ డే'గా పాటించాలని జీవీఎంసీ నిర్ణయించిందన్నారు.

# ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణపై ఆర్టీసీ డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ

**రోడ్డు భద్రత, కొత్త టెక్నాలజీపై అవగాహన కల్పించిన రీజినల్ మేనేజర్ అప్పలనాయుడు**




విశాఖపట్నం, జూన్ 22, ప్రభాతవార్త :

త్వరలో నగరంలో ప్రవేశపెట్టనున్న ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణ, రోడ్డు భద్రతా ప్రమాణాలపై ఆర్టీసీ డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని ఏపీఎస్‌ఆర్టీసీ విశాఖ రీజినల్ మేనేజర్ బి. అప్పలనాయుడు నిర్వహించారు. గాజువాక డిపోలో జరిగిన ఈ అవగాహన సదస్సులో వివిధ డిపోల నుంచి వచ్చిన సుమారు 40 మంది డ్రైవర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ నగర ట్రాఫిక్ పరిస్థితుల్లో హెవీ వాహనాలను నడిపేటప్పుడు డ్రైవర్లు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా బస్ స్టాప్‌ల వద్ద ప్రయాణికులను ఎక్కించే, దించే సమయంలో ముందు భాగం, ఎడమవైపు కార్నర్‌లపై ప్రత్యేక దృష్టి పెట్టి వాహనాలను నడపాలని తెలిపారు. ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు.

రానున్న ఎలక్ట్రిక్ బస్సుల్లో అమర్చిన ఆధునిక ప్యానెల్ బోర్డులు, డిజిటల్ వ్యవస్థలు, భద్రతా ఫీచర్ల వినియోగంపై డ్రైవర్లకు సవివరంగా అవగాహన కల్పించారు. కొత్త టెక్నాలజీకి అనుగుణంగా డ్రైవర్లు నైపుణ్యాలు పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

పర్యావరణ పరిరక్షణలో భాగంగా నగరంలో కాలుష్య నియంత్రణకు ఎలక్ట్రిక్ బస్సులు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అలాగే బస్ స్టేషన్లలో తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేందుకు ప్రత్యేక డస్ట్‌బిన్లు ఏర్పాటు చేసి ప్రయాణికుల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.

ఈ శిక్షణా కార్యక్రమాలు గాజువాక, సింహాచలం సహా ఇతర డిపోలలో కూడా నిరంతరంగా నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు.

కార్యక్రమంలో గాజువాక డిపో మేనేజర్ మల్లేశ్వరరావు, అసిస్టెంట్ మేనేజర్ తులసి, అసిస్టెంట్ ఇంజనీర్ ప్రసాద్, సూపర్‌వైజర్లు, చీఫ్ డ్రైవింగ్ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# షిల్లాంగ్‌లో జాతీయ పెన్‌కాక్ సిలాట్ పోటీలకు విశాఖ విద్యార్థి ఎంపిక



**విశాఖపట్నం, జూన్ 22, ప్రభాతవార్త:** ఈ ఏడాది జులై 5నుండి 8వ తేదీ వరకు మేఘాలయ రాజధాని షిల్లాంగ్ లోని జిమ్నాజియం హాల్లో జరుగు 14వ సీనియర్ నేషనల్ పెన్ కాక్ సిలాట్ ఛాంపియన్ షిప్ 2026-27 పోటీలకు విశాఖపట్నం విద్యార్థి అల్లాడ లిఖిల్ కైలాస్ రాజ్ ఎంపికయ్యాడు. స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో బీసీఏ తృతీయ సంవత్సరం చదువుతున్న కైలాస రాజ్ ఇటీవల ఒంగోలులో జరిగిన పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించాడు.సౌత్ జోన్ పోటీల్లో గోల్డ్ మెడల్ దక్కించుకున్నాడు. కైలాస్ రాజ్ తండ్రి అల్లాడ శివరాం ప్రసాద్ లీలామహల్ ఏరియాలో చిరు వ్యాపారి. 65- 70 కేజీల విభాగంలో కైలాష్ రాజ్ ఈ పోటీల్లో పాల్గొంటున్నాడు. చేతులు కాళ్లతోనే ప్రత్యర్థితో పోటీ పడి గెలవాలి.రామాయణంలో వాలి- సుగ్రీవుల మధ్య జరిగిన యుద్ధాన్ని ఇండోనేషియా అభివృద్ధి చేసి పెన్ కాక్ సలాట్ గా నామకరణం చేసింది ప్రస్తుతం ఏషియన్ గేమ్స్ లో ఈ పోటీలను గుర్తించారు.భారత ప్రధాని నరేంద్ర మోడీకి ఈ పోటీలు అంటే అమిత ఇష్టం. ఈ జాతీయ పోటీలకు ఎంపికైన అల్లాడ లిఖిల్ కైలాష్ రాజ్ ను పెన్ కాక్ సిలాట్ అసోసియేషన్ అఫ్ విశాఖపట్నం జిల్లా కార్యదర్శి ఎం వెంకటరావు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.

# జిల్లా యోగ విజేత పి ఎస్ ఎస్ మహాలక్ష్మిని సన్మానం చేసిన పోర్టు స్టేడియం వాకర్స్



**విశాఖపట్నం, జూన్ 22, ప్రభాతవార్త:** ఇటీవలే స్వర్ణభారతి స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి యోగా పోటీలలో మొదటి స్థానం సాధించి, అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం నాడు విశాఖ కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ చేతులమీదుగా అవార్డు అందుకున్న పి ఎస్ ఎస్ మహాలక్ష్మి(సునీత) ను అక్కయ్యపాలెం పోర్టు స్టేడియంలో పోర్టు స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగ గురువు అప్పలరాజు ఆమెను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ జిల్లా స్థాయిలో మొదటి స్థానం కైవసం చేసుకున్న పి ఎస్ ఎస్ మహాలక్ష్మి(సునీత) మన యోగ సభ్యులు కావడం విశేషం అని అన్నారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు అప్పలరాజు, అసోసియేషన్ అధ్యక్షులు ఎస్. ప్రసాదరావు, కార్యదర్శి జి పి ఆర్ విఠల్, ఉపాధ్యక్షులు ఎస్.జగ్గ అప్పారావు , డి పి దొర, ట్రెజరర్ ఆర్ కృష్ణారావు, సంయుక్త కార్యదర్శి దుర్గా ప్రసాద్ , ఎక్జిక్యూటివ్ కమిటీ సభ్యులు మరియు వాకర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యదర్శి జి పి ఆర్ విఠల్ ఆధ్వర్యంలో రాగి జావా పంపిణీ చేశారు

# ప్రతి ఒక్కరూ 'సర్' లో ఓటు నమోదు చేసుకోవాలి

**భాజపా కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు**



**గాజువాక,జూన్ 22,ప్రభాతవార్త :** అర్హులైన ప్రతి ఒక్కరూ 'సర్' (ఓటరు జాబితా ప్రత్యేక సవరణ)లో భాగంగా తమ ఓటును తప్పని సరిగా నమోదు చేసుకోవాలని బీజేపీ గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు (కేఎన్ఆర్) పిలుపునిచ్చారు. నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఆయన పలు ప్రాంతాల్లో ఓటర్ల నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా నాతయ్య పాలెం 69వ వార్డు పోలింగ్ బూత్ నెంబర్ 150లో ప్రభుత్వ బిఎల్ఓ జ్యోతితో కలిసి, బీజేపీ సీనియర్ నాయకులు, బిఎల్ఏ-2 గోపిశెట్టి నరసింహమూర్తి ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ నరసింగరావు మాట్లాడుతూ.. నియోజకవర్గవ్యాప్తంగా ప్రభుత్వ బీఎల్ఓలతో కలిసి తమ పార్టీ బీఎల్ఏ-2 ప్రతినిధులు చురుగ్గా పాల్గొంటున్నా రని, ప్రతి ఇంటినీ సందర్శించి ఓటు నమోదు ఫారాలను అందజేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉప సభాపతిని కలిసిన బీజేపీ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు



**విశాఖపట్నం, జూన్ 22 ప్రభాత వార్త :** నగరానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ శాసన సభ గౌరవ ఉపసభాపతి (డిప్యూటీ స్పీకర్), పిటిషన్స్ కమిటీ చైర్మన్, కె.రఘురామ కృష్ణంరాజు విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే, బీజేపీ ఫ్లోర్ లీడర్, పిటిషన్స్ కమిటీ సభ్యులు పి.విష్ణుకుమార్ రాజు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించనున్న పిటిషన్స్ కమిటీ సమావేశా నికి ముఖ్యంగా గడ్డా పోరంబోకు భూములు, 22-A భూముల సమస్యలు, గాజువాక ప్రాంతంలోని భూ వివాదాలు, ప్రజలకు సంబంధించిన ఇతర పెండింగ్ సమస్యలపై సమావేశంలో సమగ్రంగా చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు, మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, కొనతాల రామకృష్ణ తదితరులు పాల్గొని ఆయా అంశాలపై చర్చిస్తారు. ఎమ్మెల్యే బీజేపీ ఫ్లోర్ లీడర్ పి. విష్ణుకుమార్ రాజు డిప్యూటీ స్పీకర్ కె.రఘురామ కృష్ణంరాజును శాలువా కప్పి సత్కరించి విశాఖపట్నం విచ్చేసినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# గంభీరం రిజర్వాయర్‌లో మునిగి ఎంబిఏ విద్యార్థి మృతి

- మరో ఇద్దరు సురక్షితం
- గంభీరంలో అలముకున్న విషాద ఛాయలు





**ఆనందపురం, జూన్ 22, ప్రభాతవార్త:** సూర్యోదయం అందాలను ఆస్వాదించేందుకు స్నేహితులతో కలిసి వెళ్లిన ఓ యువకుడు ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఆనందంగా ప్రారంభమైన ఒక ఉదయం క్షణాల్లోనే విషాదంగా మారడం స్థానికులను కలచి వేసింది. పోలీసుల వివరాల ప్రకారం, ఎంబిఏ చదువుతున్న గొట్టుముక్కల శ్రీధర చక్రవర్తి (28) తన స్నేహితులైన జి.ప్రశాంత్, శౌవిక్ చౌదురితో కలిసి సోమవారం తెల్లవారుజామున సుమారు 4-30 గంటలకు గంభీరం రిజర్వాయర్ వద్దకు వెళ్లారు. అనంతరం ముగ్గురూ ఈత కొట్టేందుకు నీటిలోకి దిగారు. ఈతలో నైపుణ్యం ఉన్నప్పటికీ, శ్రీధర చక్రవర్తి కొంత దూరం వెళ్లిన తర్వాత నీటి లోతు ఒక్కసారిగా పెరగడంతో మునిగిపోయాడు. మిగతా ఇద్దరు స్నేహితులు సురక్షితంగా ఒడ్డుకు చేరుకొని చూడగా శ్రీధర చక్రవర్తి జాడ కనిపించలేదు. దీంతో వారు స్థానికులు సాయం తో పోలీస్ లకు సమా చారం అందించారు. దుర్ఘటన విషయం తెలుసుకున్న మృతుడి తండ్రి గొట్టుముక్కల మధు జగన్నాధరాజు పోలీస్ లకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విపత్తు నిర్వహణ బృందం, పోలీసులు సంఘట నా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. అనంతరం శ్రీధర చక్రవర్తి మృతదేహాన్ని రిజర్వాయర్ నుంచి వెలికి తీసి భీమిలి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

మృతుడి తండ్రి గొట్టుముక్కల మధు జగన్నాధ రాజు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో కెమికల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. తన కుమారుడి మృతిపై తనకు ఎలాంటి అనుమానం లేదని పేర్కొంటూ సంఘటనపై విచారణ జరిపి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని అప్పగించాలని పోలీసులను కోరారు.

ఆ మేరకు ఆనందపురం సీఐ సీహెచ్. వాసు నాయుడు కేసు నమోదు చేసి, తదుపరి దర్యాప్తును ఎస్ఐ ఎం. హరీష్‌కు అప్పగించారు. శవ పంచనామా, పోస్టుమార్టం ప్రక్రియలు పూర్తయిన అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ ఘటనతో శ్రీధర కుటుంబంలో విషాద ఛాయలు అలుముకోగా, బంధుమిత్రులు, స్నేహితులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. రిజర్వాయర్లు, చెరువులు వంటి లోతైన నీటి ప్రాంతాల్లో తగిన జాగ్రత్తలు పాటించాలని స్థానికులు సూచిస్తున్నారు.

# పీజీఆర్ఎస్ వినతుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

- ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్
- వివిధ సమస్యలపై 313 వినతులు సమర్పించిన ప్రజలు



**విశాఖపట్నం, జూన్ 22, ప్రభాత వార్త:** పీజీఆర్ఎస్ వేదికగా ప్రజల నుంచి వచ్చే వినతులకు సత్వర పరిష్కారం చూపాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఆయన ఈ మేరకు మాట్లాడారు. ప్రజలు సమర్పించిన ప్రతి అర్జీని కలెక్టర్ స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులకు అందజేశారు. ప్రతి వినతిని అధికారులు సానుభూతితో పరిశీలించి నిర్దేశిత గడువులోపు పరిష్కారం అందించాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు జాప్యానికి తావివ్వకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలకు సంతృప్తికరమైన పరిష్కారం అందించే దిశగా చర్యలు చేపట్టాలని, పెండింగ్‌లో ఉన్న అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

**వివిధ సమస్యలపై 313 వినతులు అందజేత**

జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన పీజీఆర్ఎస్ కు ప్రజలు వివిధ సమస్యలపై మొత్తం 313 వినతులు సమర్పించారు. శాఖల వారీగా ప్రజలు సమర్పించిన వినతుల్లో రెవెన్యూ శాఖకు 17, జీవీఎంసీకి 74, పోలీసు శాఖకు 19, ఇతర శాఖలకు 203 వినతులు అందాయి. జిల్లా కలెక్టర్‌తో పాటు, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, ఆర్డీవో ఎం. విశ్వేశ్వరనాయుడు, ఏడీసీ సత్యవేణి, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి శేషశైలజ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అన్ని విభాగాల జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అక్కిరెడ్డిపాలెంలో తాగునీటి సమస్యను పరిష్కరించండి

- కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్‌కు మళ్లీ వినతి
- వైకాపా రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గుడివాడ లతీష్



**గాజువాక,జూన్ 22,ప్రభాతవార్త :** గాజువాక 68వ వార్డు అక్కిరెడ్డిపాలెం రైల్వే ట్రాక్ పరిసర ప్రాంతాల్లోని పేద కుటుంబాలకు తాగునీటి కనెక్షన్లను వెంటనే పునరుద్ధరించాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గుడివాడ లతీష్ కోరారు. ఈ మేరకు ఆయన జిల్లా కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్‌కు ప్రజాసమస్యల పరిస్కార వేదికలో భాగంగా సోమవారం మరోసారి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా లతీష్ మాట్లాడుతూ.. గత 40 ఏళ్లుగా ఇక్కడ నివసిస్తున్న సుమారు 150 పేద కుటుంబాలకు చెందిన తాగునీటి కనెక్షన్లను ఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండా తొలగించడం దారుణమన్నారు. దీనివల్ల మహిళలు, చిన్నారులు, వృద్ధులు నీటి కోసం తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు వారాల క్రితమే ఈ సమస్యపై అధికారులకు విన్నవించినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు.

ఇక్కడ ఎలాంటి ప్రభుత్వ ప్రాజెక్టులు లేకపోయినా కనీస పౌర సౌకర్యాన్ని దూరం చేయడం అన్యాయమన్నారు. అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని తొలగించిన కనెక్షన్లను పునరుద్ధరించి, నిరంతరాయంగా నీటి సరఫరా జరిగేలా చూడాలని లతీష్ డిమాండ్ చేశారు.

# ప్రజలకు అందించే సేవల్లో నాణ్యత, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలి

- అప్పుడే ప్రజల నుంచి సానుకూల అభిప్రాయం పెరుగుతుంది
- పాజిటివ్ పబ్లిక్ పర్సప్షన్ పై జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి



**విశాఖపట్నం, జూన్ 22 ప్రభాత వార్త :** ప్రభుత్వ శాఖలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో సానుకూల అభిప్రాయాన్ని మరింత పెంచేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో వివిధ శాఖల పనితీరు, ప్రజాభిప్రాయ సర్వే ఫలితాలను ఆమె పరిశీలించారు. జిల్లాస్థాయిలో నిర్వహించిన తాజా ప్రజాభిప్రాయ సర్వే నివేదికలను విశ్లేషించిన ఆమె, పలు శాఖలు గణనీయమైన పురోగతి సాధించాయని పేర్కొన్నారు. 12 శాఖల పరిధిలోని సేవలపై చేపట్టిన సర్వేలో ఆరు శాఖలు మెరుగైన స్థితిలో ఉన్నాయని పేర్కొంటూ సంబంధిత విభాగాల అధికారులను ఆమె అభినందించారు. మిగిలిన ఆరు విభాగాల పరిధిలో సేవలను మరింత విస్తరించి ప్రజల్లో సానుకూల పెరిగేలా సేవలను అందించాలని సూచించారు. రెవెన్యూ, డీఆర్‌డీఏ, ఎస్.హెచ్.జి. సెర్ప్ కార్యక్రమంపై సానుకూలతను ఆమె ప్రస్తావించారు. అలాగే సివిల్ సప్లైస్, ఆర్వోఆర్ సర్వేపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలంటే అధికారులు క్షేత్రస్థాయిలో సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించాలని పేర్కొన్నారు. ప్రజలు అందించే అభిప్రాయాలు, ఫిర్యాదులను అధికారులు సానుకూలంగా స్వీకరించి సేవల నాణ్యతను నిరంతరం మెరుగుపర్చాలని సూచించారు. ప్రతి శాఖ తమ పనితీరును నిరంతరం సమీక్షించుకొని ప్రజల సంతృప్తి స్థాయిని పెంచే చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వెలగపూడి జన్మదిన వేడుకల్లో పలు సేవా కార్యక్రమాలు





**ఆరిలోవ, జూన్ 22, ప్రభాతవార్త** తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు జన్మదినం సందర్భంగా సోమవారం 10,11,12,13వ వార్డులో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. 13వ వార్డులో వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు, శ్రీమహాలక్ష్మి ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిధిగా వెలగపూడి యువ నాయకులు వెలగపూడి ప్రతాపరుద్ర విచ్చేసి వార్డు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మధ్య కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం వార్డులో ఉన్నటువంటి శానిటరీ సిబ్బందికి, అంగన్వాడి పిల్లలకు, వృద్ధులకు స్వీట్లు, పండ్లు, బిస్కెట్లు, ఫ్రూట్ జ్యూస్, పలక, బలపం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ, వార్డు ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి, మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి, ప్రధాన కార్యదర్శి కర్రి మణి, సీనియర్ నాయకులు యల్లమిల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు. 12వ వార్డు పెదగదిలి జంక్షన్ లో జిల్లా ఎస్సీ ఎస్టీ సెల్ అధ్యక్షులు బుడుమూరి గోవింద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గాడి సత్యం, పోతిన భరత్, బాదరు బాలరాజు, దువ్వి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

10వ వార్డులో... వార్డు మాజీ కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మీ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఆదర్శ్ నగర్ గవర్నమెంట్ స్కూల్లో ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ వారు చేపట్టిన, స్కూల్ పిల్లలకు యూనిఫామ్స్, బుక్స్, షూస్, బ్యాగ్, బెల్టు పిల్లలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, ప్రధాన కార్యదర్శి వేముల వెంకట్రావు, క్లస్టర్ ఇంచార్జి మద్దిల రాజేష్ తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 11వ వార్డులో పార్టీ నాయకులు కాకి గంగరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు నిర్వహించారు. 400 మంది స్కూల్ విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు అందజేశారు. అనంతరం శివాలయంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# మార్కులు తక్కువ వచ్చాయని గడ్డి మందు తాగి ఇంటర్ విద్యార్థి మృతి



**పద్మనాభం, జూన్ 22, ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్ లో తక్కువ మార్కులు వచ్చాయని మనస్థాపం చెందిన విద్యార్థి గడ్డిమందు తాగి సోమవారం మృతి చెందినట్లు సి ఐ సిహెచ్ శ్రీధర్ చెప్పారు. ఈ సంఘటనపై ఆయన అందించిన వివరాలు ప్రకారం తునిపాలెం గ్రామానికి చెందిన బుగత రాకేష్ భీమశింగు బాలాజి కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు.

అయితే ఇటీవల వచ్చిన సప్లమెంటరీ ఇంటర్ ఫలితాలలో తక్కువ మార్కులు వచ్చాయని మనస్తాపం చెందిన రాకేష రెండు రోజుల కిందట గ్రామ సమీపంలో ఉన్న మామిడితోటలో గడ్డిమందు తాగాడు.

ఇది తెలిసిన బందువులు విజయనగరం మహారాజా ప్రభుత్వ ఆసుపత్రికి 108 వాహనంలో తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ రాకేష్ మృతి చెందినట్లు పోలీసులు చెప్పారు. తండ్రి ఆదినారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

# ఏయూ సైన్స్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ ఆర్‌డి రత్నరాజుకు ఘన నివాళి



**పద్మనాభం, జూన్ 22,ప్రభాతవార్త:** ఏయూ సైన్స్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్, పద్మనాభం మండలంలో కృష్ణాపురంలో ఉన్న స్ప్రింగ్ ఫీల్డ్ పాఠశాల వ్యవస్థాపకులు ఆర్ డి రత్నరాజు అనారోగ్యంతో విశాఖపట్నంలో ఉన్న సొంత నివాసంలో మృతి చెందారు.విశాఖపట్నం నుండి తీసుకొచ్చిన రత్నరాజు పార్థీవ దేహాన్ని ప్రజలు సందర్శనార్థం పద్మనాభం స్ప్రింగ్ ఫీల్డ్ పాఠశాల వద్ద సోమవారం ఉంచారు.దీంతో పూర్వ విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, ప్రజలు సందర్శించి నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయనతో ఉన్న అనుందాన్ని చెప్పుకొని కన్నీటిపర్యంతమయ్యారు. అయితే రత్నరాజు పద్మనాభం,భీమిలి ప్రాంతాలలో పాఠశాలలు నెలకొల్పి పేద, మద్యతరగతి పిల్లలకు ఇంగ్లీషు మీడియం పరిచయం చేసిన ఘనత రత్నరాజుకే దక్కుతుంది. అలాగే ఈ ప్రాంతాలలో పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించారు.

# ఇసుకలపాలెంలోనే ఐదు తరగతులు నిర్వహించాలని గ్రామస్థులు ధర్నా



**పద్మనాభం,జూన్ 22, ప్రభాతవార్త :** మండలంలో ఇసుకలపాలెం గ్రామంలో ఉన్న ప్రాధమిక పాఠశాలలో ఐదు తరగతులు నిర్వహించాలని సోమవారం ఇసుకలపాలెం, పద్మనాభం గ్రామ నాయకులు పాఠశాల వద్ద ధర్నా నిర్వహించారు. తమ పాఠశాలను పద్మనాభం పాఠశాలలో విలీనం చేసి తమ పిల్లలను అవస్థలకు గురిచేయకూడదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ పిల్లలకు మద్యాహ్నం భోజనం కల్పించి, పుస్తకాలు, యూనిఫారాలను పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేసారు. ఇసుకలపాలెంలో ఐదు తరగతులను కొనసాగిం చకపోతే సహించేది లేదని వారు హెచ్చరించారు. ఎస్ఎంసి తీర్మానం లేకుండా తమ పాఠశాలను పద్మనాభంలో ఎలా విలీనం చేశారని వారు ప్రశ్నించారు. ఇరుగ్రామాల నాయకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా తొలేళ్ళు నేడు కుంచుమంబ పండగ



**మాధవధార, జూన్ 22, ప్రభాతవార్త** మాధవధార గ్రామ ప్రజల దేవత శ్రీ కుంచుమంబ పండగ సందర్భంగా సోమవారం తొలేళ్ళు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామ పూజారు కాంచరన వరదరాజులు, జగదీశ్, ప్రసాద్ లు అమ్మ వారి ప్రతిమాలు అమ్మవారి ఆలయం నుంచి వేడుకగా గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగ శతకంపొట్టు లో ఏర్పాటు చేసిన గుడిసెలో ప్రతిష్ట చేశారు. మంగళవారం ఉదయం పూజలు అనంతము అమ్మ వారి దర్శనం కు భక్తులను అనుమతి ఇస్తారు. ఈ కార్యక్రమం లో పండగ కమిటీచైర్మన్ సనపల. వరప్రసాద్, గ్రామ పెద్దలు పూజారి. మధుసూదన రావు, కె. సూర్యనారాయణ, సభ్యులు కే. రమేష్ కుమార్, ఉమాపతి, ఉదయ్ కుమార్ తదితరులు పాలుగోన్నారు.


Form No.3
(See Regulation-15 (1)(a)]/16(3)

**DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM**
Ground & 1st floor, 31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

**Case No: OA/1043/2019**

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

**Union Bank of India (Andhra Bank)**
Vs
**M/s Anant Promoters & Fincon Pvt Ltd, Rep by its director Chandrakant Nangella and others**

To,
D6. **Sushila Devi Agarwala, Wife Of Late Sri Chiranjeevi Lal Agarwal**, D.No.4-69-27, Main Road, Lawson's Bay Colony, Peda Waltair, Visakhapatnam, Andhra Pradesh-530017.
D7. **Sanjiv Agarwal Son Of Late Sri Chiranjeevi Lal Agarwal**, D.No.4-69-27, Main Road, Lawson's Bay Colony, Peda Waltair, Visakhapatnam, Andhra Pradesh-530017.
D8. **Rajiv Agarwal Son Of Late Sri Chiranjeevi Lal Agarwal**, D.No.4-69-27, Main Road, Lawson's Bay Colony, Peda Waltair, Visakhapatnam, Andhra Pradesh-530017.

**SUMMONS BY PAPER PUBLICATION**

**WHEREAS, OA/1043/2019 is listed before the Hon'ble Presiding Officer/Registrar on 14-07-2026.**

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/ notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.6,05,88,193-36 Ps/-** (application along with copies of documents etc. annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:-
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties an assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties:
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/ or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on **14.07.2026 at 10:30 A.M**, failing the application shall be heard and decided in your absence.

**Given under my hand and the seal of this Tribunal on this date: 19-06-2026**

**Signature of the Officer**
**Authorised to issue summons**




## 25 న చోడవరంలో మెగా జాబ్ మేళా

### గోడ పత్రికను ఆవిష్కరించిన జాయింట్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్



**అనకాపల్లి, జూన్ 22, (ప్రభాత వార్త) :**

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా జూన్ 25న (గురువారం) ఉదయం 9 గంటలకు గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ , చోడవరం , అనకాపల్లి జిల్లా నందు సుమారు 15 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. ఈ మేరకు జాయింట్ కలెక్టర్ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మెగా జాబ్ మేళా గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ మెగా జాబ్ మేళాకు సుమారుగా 15 బహుళ జాతీయ కంపెనీలు 1500 ఖాళీలతో హాజరవుతున్నాయని, ఈ ఇంటర్వ్యూ లకు పదవ తరగతి, ఐ టి ఐ, డిప్లొమా, డిగ్రీ , పి జి వరకు చదువుకొని 18 నుండి 35 సంవత్సరముల వయస్సు గల యువతీ, యువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ, యువకులు రిఫరెన్స్ నెంబర్‌తో పాటుగా ఎక్కువ రెజ్యూమ్‌లు, ఆదార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు జెరాక్స్ లతో ఉదయం 9 గంటలకు జాబ్‌మేళా జరుగు ప్రదేశానికి హాజరు కాగలరు. మరిన్ని వివరములకు 9494791935 ఫోన్ నంబర్లను సంప్రదించగలరని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి జిల్లా అధికారి పి. రోహిణి, ఎంప్లాయ్మెంట్ అధికారిని మనోహరిని, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నునపర్తిలో జనసేనలోకి భారీ చేరికలు

### ఉత్తరాంధ్ర కన్వీనర్ సుందర్ సతీష్ కుమార్ సమక్షంలో 100 మంది కార్యకర్తల చేరిక



**( అచ్చుతాపురం, జూన్ 22, ప్రభాతవార్త ):**

మండలం నునపర్తి గ్రామంలో సోమవారం జనసేన పార్టీ బలోపేతానికి ఊతమిచ్చే విధంగా భారీ స్థాయిలో చేరికలు జరిగాయి. ఉత్తరాంధ్ర జనసేన పార్టీ కన్వీనర్ సుందర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన 10 కుటుంబాలు జనసేన పార్టీలో చేరాయి. పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సమస్యలపై జనసేన చేస్తున్న పోరాటానికి ఆకర్షితులై తాము జనసేనలో చేరినట్లు కార్యకర్తలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు చిన్నోడు, ఐటి రాంబాబు, ఐదు కొండలరావు తదితరులు జనసేన కండువాలు కప్పుకొని పార్టీలో చేరారు. నునపర్తి గ్రామ జనసేన నాయకులు వెన్నెల అప్పలనాయుడు, గ్రామ మాజీ సర్పంచ్ చుక్క అనురాధ ప్రోత్సాహంతో గ్రామానికి చెందిన సుమారు 100 మంది కార్యకర్తలు జనసేనలో చేరడం విశేషం. పార్టీలో చేరిన వారిని సుందర్ సతీష్ కుమార్ హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతించారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు సేవ చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో జనసేనను గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేస్తామని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు బయలుపూడి రామదాసు, వార్డు సభ్యులు నాయుడు, చుక్క కృష్ణ, శిరపు రమణ, రెడ్డి రాజేష్, పైల అప్పారావు, వరి నరసింహారాజు, కాకినాడ కనకేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు వి.ఎం.ఆర్.డి.ఏ జోనల్ కార్యాలయంలో ప్రజాదర్బార్

### వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్

**అనకాపల్లి ,జూన్ 22, ప్రభాత వార్త):**

వి ఎమ్ ఆర్ డిఎ కి సంబంధించి ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమం నేడు అనకాపల్లి వి ఎమ్ ఆర్ డి ఎ జోనల్ కార్యాలయంలో నిర్వహించటం జరుగుతోందని వి ఎమ్ ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రిగా బాధ్యతలను చేపట్టిన వెంటనే సామాన్య ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రవేశపెట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఇప్పటివరకు దిగ్విజయంగా వి.ఎం.ఆర్.డి.ఏ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించడం జరుగుతోందన్నారు. అయితే మొట్టమొదటిసారిగా విశాఖపట్నం వెలుపల అనకాపల్లి జిల్లా రావుగోపాలరావు కళాక్షేత్రంలో ఉన్న వి ఎం ఆర్ డి ఏ జోనల్ ఆఫీసులో స్వయంగా పాల్గొని ప్రజల నుంచి కేవలం వి.ఎం.ఆర్.డి.ఏ సమస్యలపై అర్జీలను స్వీకరించటం జరుగుతుందని తెలిపారు. అనకాపల్లి సమీప ప్రాంత ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రణవ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ఏఎంఏఎల్ కళాశాలలో మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు

**అనకాపల్లి, జూన్ 22, (ప్రభాతవార్త):**



సీడ్ ఆర్గనైజేషన్ సంస్థ ఆధ్వర్యంలో కళాశాలలో మాదక ద్రవ్యాల వినియోగం , విద్యార్థి దశలో వస్తున్న మార్పులు అనే విషయం పై సంస్థ నిర్వాహకులు సూర్యప్రకాష్‌రావు వారి సభ్యులు విద్యార్థులకు సోమవారం అవగాహన కల్పించారు. విద్యార్థి దశలో చక్కగా చదువుకొని మంచి భవిష్యత్తును ఏర్పాటు చేసుకొనే వయస్సులో అనేకమంది మాదక ద్రవ్యాలకు బానిసై వారి విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సత్యానంద సాగర్ మాట్లాడుతూ విద్యార్థులు అంతా ఎటువంటి మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా సమాజంలో ప్రతి ఒక్కరిని వాటి పట్ల ఆకర్షితులు కాకుండా ఉండేటట్లు అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఇంటర్మీడియట్ కో ఆర్డినేటర్ సింహాద్రి నాయుడు, ఇంగ్లీష్ లెక్చరర్ సుధాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూకాంబికకు 73 గ్రాముల నామం బొట్టు బహూకరణ



**అనకాపల్లి, జూన్ 22, (ప్రభాత వార్త):**

ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెంలో వెలసిన శ్రీ నూకాంబిక అమ్మవారికి దేవస్థానంలో సోమవారం విశాఖపట్నం వాస్తవ్యులు సూర్య ట్రావెల్స్ అధినేత శెట్టిపల్లి సుబ్బారావు చైతన్య స్రవంతి దంపతులు అమ్మవారికి ఎర్ర పొడులతో కూడిన నామం బొట్టు సుమారుగా 73 గ్రాముల బంగారం చేయించి సోమవారం దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహాయం కమిషనర్ యాళ్ళశ్రీధర్లకు అందజేశారు. కార్యక్రమంలోఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్ పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు ,మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడ్రాజు, యర్రవరపు సంతోషి కుమారి నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుదారులకు 7 రోజుల్లో న్యాయం జరగాలి

**అనకాపల్లి, జూన్ 22 (ప్రభాత వార్త):**



బాధితుల ముఖంలో నవ్వే పోలీసు వ్యవస్థకు అసలైన కొలమానమని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా స్పష్టం చేశారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి భారీగా బాధితులు తరలివచ్చారు. ఎస్పీ స్వయంగా బాధితులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సోమవారం జరిగిన వేదికలో మొత్తం 60 ఫిర్యాదులను భూ తగాదాలు, ఆస్తి గొడవలు, ఆర్థిక మోసాలు, భార్యాభర్తల వేధింపులు, గృహ కలహాలు శాంతిభద్రతలు, పౌర సమస్యలు ఉన్నాయి. ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ, అక్కడికక్కడే సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి కఠిన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఫిర్యాదుపై గరిష్టంగా వారం రోజుల్లోపు విచారణ పూర్తి చేసి బాధితుడికి న్యాయం చేయాలని ఆదేశించారు. ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా, కేవలం నిజాల ఆధారంగా పారదర్శకంగా దర్యాప్తు జరగాలని సూచించారు. స్టేషన్‌లో కేసు ఏ దశలో ఉందో బాధితులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ వారిలో నమ్మకం నింపాలన్నారు. విచారణ ముగిసిన వెంటనే తీసుకున్న చర్యలపై పూర్తి నివేదికను జిల్లా కార్యాలయానికి పంపాలి. ముఖ్యంగా మహిళల రక్షణ, భద్రత విషయంలో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదు. మహిళలను, సామాన్యులను మోసగించే వారిపై చట్టపరంగా ఉక్కుపాదం మోపుతాం. బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి తమ సమస్యలను తెలియజేయవచ్చు. మీకు అండగా నిలవడానికి జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు. జిల్లా అదనపు ఎస్పీ ఎల్. మోహన రావు, ఎస్సై శ్రీనివాస రావు, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సుల పై ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక తనిఖీలు




**అనకాపల్లి , జూన్ 22, (ప్రభాత వార్త):**

అనకాపల్లి పట్టణ పరిధిలోని ఎన్‌టీఆర్ జంక్షన్ వద్ద మోటారు వాహనాల తనిఖీ అధికారి లీలా ప్రసాద తో కలిసి అనకాపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం. వెంకట నారాయణ ఆధ్వర్యంలో సోమవారం పాఠశాల బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల బస్సుల ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, డ్రైవింగ్ లైసెన్సులు, ఫైర్ ఎక్విప్‌మెంట్ (అగ్నిమాపక పరికరాలు), ఫస్ట్ ఎయిడ్ కిట్లు, అత్యవసర నిష్క్రమణ ద్వారాలు, విద్యార్థుల భద్రతకు సంబంధించిన ఇతర ప్రమాణాలు పరిశీలించారు. బస్సులలో ప్రయాణిస్తున్న విద్యార్థుల భద్రతా ఏర్పాట్లు, డ్రైవర్లు సిబ్బంది నిబంధనల పాటింపు అంశాలను తనిఖీ చేశారు. పాఠశాల బస్సుల డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటిస్తూ, విద్యార్థుల రవాణాలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని అవగాహన కల్పించారు. విద్యార్థుల సురక్షిత ప్రయాణం లక్ష్యంగా ఇటువంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అనకాపల్లి ట్రాఫిక్ సీఐ వెంకటనారాయణ తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలి

**అనకాపల్లి, జూన్ 22 , (ప్రభాత వార్త):**



ప్రజా సమస్యల పరిష్కార వేదిక పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ లో వచ్చిన అర్జీలను పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, పునరావృతం కాని విధంగా సంతృప్తి కరమైన, నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన అర్జీదారుల సమస్యలను వింటూ, అర్జీలను స్వీకరిస్తూ, సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్, జిల్లా రెవెన్యూ అధికారి వై శ్రీనివాసరావు, జడ్పీ డిప్యూటీ సీఈఓ వినతుల స్వీకరించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై 135 అర్జీలు అందాయి. అదేవిధంగా రెవెన్యూ క్లినిక్ కు 172 వినతులు అందాయి. కార్యక్రమంలో వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు.

## సర్ కార్యక్రమంలో బూత్ కన్వీనర్లు భాగస్వామ్యం కావాలి



**గొలుగొండ, జూన్ 22, ప్రభాతవార్త:**

ప్రస్తుతం గ్రామాల్లో జరుగుతున్న సర్ సర్వేలో ప్రతి బూత్ కన్వీనర్ భాగస్వామ్యంగా పనిచేయాలని టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ కొల్లు రాంబాబు పిలుపునిచ్చారు. క్లస్టర్ పరిధిలో చీడిగుమ్మల, గుండుపాల పంచాయతీల్లో నిర్వహిస్తున్న సర్ సర్వేలో పాల్గొని నువ్వే నిర్వహణను పరిశీలించారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు సర్వేలో పాల్గొని అధికారులు అందించే పత్రాన్ని పూర్తిచేసి సరైన ఆధారాలతో తిరిగి సమర్పించాలని సూచించారు. ప్రతి బూత్ పరిధిలో సమర్థవంతమైన సర్వే జరగాలని ఇందుకు కన్వీనర్లు కూడా వారికి సహకరించాలన్నారు. ప్రతి ఓటరు కూడా తమ ఓటు హక్కు నిర్ధారించుకొని సమయం అని అన్నారు. ఈ సర్వే ద్వారా చనిపోయిన ఓట్లు తొలగింపు, కొత్త ఓట్లు చేర్చే విధంగా గుర్తింపు, వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న ఓటు హక్కు తొలగింపు తోపాటు అనేక అంశాలను పరిగణలోకి తీసుకుంటారని ఆయన అన్నారు. కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జి లు రవి వర్మ , పిఎసిఎస్ అధ్యక్షులు వేమిరెడ్డి సత్యనారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి గోవింద, గుండుపాల టీడీపీ పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ, మాజీ సర్పంచ్ చిన్నారావు, గుండుపాల, చీడిగుమ్మల బూత్ కన్వీనర్ లు, భూత్ ఇన్చార్జులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు చాలా పవిత్రమైంది

### మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్

**అనకాపల్లి, జూన్ 22, (ప్రభాతవార్త):**



భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగం కల్పించిన హక్కుల్లో ఓటు చాలా పవిత్రమైనదని మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు. కేంద్ర రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించి శాసనాలు చేసే హక్కును కల్పించేది ఓటని తెలిపారు. సోమవారం ఉదయం 81వ వార్డులో బూత్ నెంబర్ 219 ఉమెన్స్ కాలేజీ రోడ్లో ఓట్లు వెరిఫికేషన్ చేస్తున్న బిఎల్ఓ బి ఎల్ ఎ తో కలిసి ఇంటింటికి వెళ్లి ఓటర్లతో 2002లో ఓట్లు కలిగి ఉన్నారా 2024లో ఓట్లు వేశారా ఓటర్లను అడిగి తెలుసుకున్నారని కొత్తగా పెళ్లయిన వారు, 18 సంవత్సరాలు నిండిన వారు, చనిపోయిన వారు, అద్దెకు ఉండి వేరే ప్రాంతానికి వెళ్ళిన వారు వివరాలను ప్రతి ఇంటిలో అడిగి తెలుసుకునే తగిన సూచనలు చేశామని నాగ జగదీష్ అన్నారు. కార్యక్రమంలో బూత్ ఏజెంట్ శివ అప్పారావు, బిఎల్ఓ సరోజిని, పెంటకోట శివరాం పాల్గొన్నారు.

## పాయకరావుపేటలో ఎస్ఐఆర్ సమగ్ర సవరణ కార్యక్రమం



**పాయకరావుపేట, జూన్ 22, ప్రభాత వార్త :**

రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు పాయకరావుపేటలో (ఎస్ ఐ ఆర్) ఓటర్ల జాబితా సర్వేలో భాగంగా 70, 71, 72,73, బూత్ లలో టిడిపి నేతలు విస్తృత పర్యటన చేశారు ఈ సర్వేలో భాగంగా రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దిరెడ్డి చిట్టిబాబు, పట్టణ పార్టీ అధ్యక్షుడు యాళ్ల వరహాలు బాబు, కొత్త ఓటర్ల చేర్పుల కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించడం జరిగింది. బిఎల్వోలు, టిడిపి సీనియర్ నాయకులు గుంటూరు శ్రీనివాసరావు, జూ రెడ్డి ప్రసాద్, మండల తెలుగు యువత అధ్యక్షుడు గొల్లపల్లి నాగు, రాజాన ఆది, చెరుకూరి పేర్రాజు, దేవ్ వినోద్, బి ఎల్ ఓ అధికారులు వరహాలు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమంపై అవగాహన : తహశీల్దార్

**ఎలమంచిలి, జూన్ 22, ప్రభాతవార్త:**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఎస్ఐఆర్' ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా అత్యంత పారదర్శకంగా పూర్తి చేయాలని తహశీల్దార్ కే. వరహాలరావు అధికారులను ఆదేశించారు. సోమవారం మండలంలోని పద్మనాభరాజుపేట, ఏటికొప్పాక గ్రామాల్లో జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని ఆయన స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటర్ల వివరాలను అధికారులు, సిబ్బంది ఇంటింటికీ వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని సూచించారు. ఎన్రోల్మెంట్ ఫారాలను పూరించే సమయంలో తప్పులు దొర్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అనంతరం వాటిని సంబంధిత బూత్ స్థాయి అధికారులకు అందజేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఈ ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతంగా ముగించాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం స్వయంగా ఏటికొప్పాక గ్రామంలో ప్రజలకు ఎస్ఐఆర్ పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పేట సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా వినోద్‌బాబు బాధ్యతల స్వీకరణ



**పాయకరావుపేట, జూన్ 22, ప్రభాత వార్త:**

పాయకరావుపేట పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా ఎం.వినోద్ బాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. చింతపల్లి సీఐగా పనిచేస్తున్న వినోద్ బాబు బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా పనిచేసిన శంకర్రావు విధుల్లో చేరిన కొద్ది రోజులకే అనివార్య కారణాల వల్ల విశాఖ రేంజ్ అధికారులు ఆయన్ని వీఆర్ కు పంపించడంతో ఇక్కడ ఆ పోస్ట్ ఖాళీగా ఉండడంతో ఈ మేరకు సీఐగా వినోద్ బాబును నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వినోద్‌బాబు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యతను ఇస్తానన్నారు. మహిళలు సహ బాలికల రక్షణపై ప్రత్యేక దృష్టి సారించనట్లు కొత్తగా బాధ్యతలు చేపట్టిన సిఐ తెలిపారు.

## అచ్చుతాపురం మండలంలో పాన్‌షాపుల తనిఖీలు

**( అచ్చుతాపురం, జూన్ 22, ప్రభాతవార్త ):**



అచ్చుతాపురం సీఐ చంద్రశేఖర్ ఆదేశాల మేరకు సోమవారం ఎస్ఐ పోషణ ఆధ్వర్యంలో పూడిమడక, కొండకర్ల గ్రామాల్లోని పాఠశాలలు, కళాశాలల పరిసర ప్రాంతాల్లో ఉన్న పాన్‌షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల సమీపంలో సిగరెట్ ప్యాకెట్లు, గుట్కా ప్యాకెట్లు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. నిబంధనలు ఉల్లంఘించిన దుకాణదారులపై సీఓటీపీఏ చట్టం కింద కేసులు నమోదు చేసి జరిమానాలు విధించినట్లు పోలీసులు తెలిపారు.

## మత్తుకు దూరం.. లక్ష్యం వైపు పయనం!

### 'నషా ముక్త్ భారత్ అభియాన్'.. విద్యార్థినులకు ఎస్సై సావిత్రి దిశానిర్దేశం

**ఎలమంచిలి, జూన్ 22, ప్రభాతవార్త:**



యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని, మహిళల భద్రత పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పట్టణ ఎస్సై సావిత్రి పిలుపునిచ్చారు. మత్తు రహిత భారతదేశం లక్ష్యంగా చేపట్టిన 'నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా పట్టణములోని తులసీ నగర్ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం ఎస్సై సావిత్రి ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సావిత్రి విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగిస్తూ మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే తీవ్రమైన దుష్ప్రభావాలు, తలెత్తే శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలపై వివరించారు. విద్యార్థి దశ నుంచే చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, వాటి బారిన పడితే బంగారు భవిష్యత్తు నాశనమవుతుందని ఆమె హెచ్చరించారు. చదువుపైనే పూర్తి ఏకాగ్రత పెట్టి తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. మరోవైపు, ప్రస్తుత సమాజంలో మహిళలు, బాలికలపై జరుగుతున్న నేరాలు, మోసాలపై విద్యార్థినులను అప్రమత్తం చేశారు. ఆకతాయిల వేధింపులు ఎదురైతే ఏమాత్రం భయపడకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని స్పష్టం చేశారు. ఆపద సమయంలో పోలీసులను ఏ విధంగా ఆశ్రయించాలి, అత్యవసర సమయాల్లో సహాయక నెంబర్లకు ఫోన్ చేయడం వంటి విషయాలపై దిశానిర్దేశం చేశారు. చట్టాలు మహిళలకు ఏ విధంగా రక్షణగా నిలుస్తాయో వివరించి విద్యార్థినుల్లో మనోధైర్యాన్ని నింపారు. సందర్భంగా జీవితంలో ఎప్పటికీ మత్తు పదార్థాలకు బానిసలం కాబోమని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని, అలాగే తమ భద్రత పట్ల పూర్తి అవగాహనతో ఉంటామని విద్యార్థినులందరిచేత ఎస్సై సావిత్రి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రత్యేక బడి బస్సులు కల్పించాలి : ఎస్ఎఫ్ఐ



**ఎలమంచిలి, జూన్ 22, ప్రభాతవార్త:**

రోజురోజుకూ పెరుగుతున్న ఆర్టీసీ బస్సుల రద్దీతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సౌకర్యార్థం తక్షణమే ప్రత్యేక బడి బస్సులను ఏర్పాటు చేయాలని స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న రవాణా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ప్రతినిధి బృందం సోమవారం స్థానిక తహసిల్దార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం. బాలాజీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని అమలు చేస్తున్న నాటి నుంచి సాధారణ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ విపరీతంగా పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బస్సులు కిక్కిరిసిపోతుండటంతో విద్యార్థులు ప్రతిరోజూ సకాలంలో పాఠశాలలు, కళాశాలలకు చేరుకోలేకపోతున్నారని, దీనివల్ల వారి విద్యాభ్యాసం తీవ్రంగా దెబ్బతింటోందని, తరగతులు కోల్పోవాల్సి వస్తోందన్నారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం అరకొరగా కొన్ని ప్రత్యేక బడి బస్సులను కేటాయించినప్పటికీ, వాటిలో కూడా ఇతర సాధారణ ప్రయాణికులు ఎక్కుతుండటంతో విద్యార్థులకు కనీసం నిలబడటానికి కూడా చోటు దొరకడం లేదని బాలాజీ మండిపడ్డారు. బస్సు లోపల చోటు లేకపోవడంతో చేసేది లేక విద్యార్థులు ఫుట్‌బోర్డులపై వేలాడుతూ అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణించాల్సి వస్తోందని, ఏ క్షణాన ఎలాంటి ప్రమాదం ముంచుకొస్తుందోనని తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. ఈ బస్సుల కొరత, రద్దీ సమస్యపై గతంలోనే పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రాలు సమర్పించినప్పటికీ వారిలో కనీస చలనం లేదని, ఇప్పటివరకు ఎలాంటి శాశ్వత పరిష్కారం చూపలేదని ఎస్ఎఫ్ఐ నాయకులు అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మణికంఠ, జనార్ధన, అరవింద్, ఏ జయరాజ్, ఎస్ ఫిలిప్ రాజ్, వర్మ, శ్రీను పాల్గొన్నారు.

## రైతన్న మీకోసం వారోత్సవాలు



**ఎలమంచిలి , జూన్ 22, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా రైతన్న వారోత్సవాలు కార్యక్రమం ఈనెల 22 నుంచి 27వ తారీకు వరకు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి పొలిమేర మోహన్ రావు తెలియజేశారు . ఈ వారోత్సవాలను ఉద్దేశించి మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రములలో అన్ని గ్రామాలలో ప్రస్తుతం వ్యవసాయ పద్ధతులు ద్వారా ఎల్ నినో మరియు ఏ పిఏ ఐఎంఎస్ యాప్ ద్వారా ఎరువుల విక్రయాలను ప్రజల దృష్టిలో అర్థమయ్యే విధంగా ప్రోత్సహించాలని ఈ వారోత్సవాలను ఇంటింటికి రైతులకు తెలియజేసేలా ఖరీఫ్ సీజన్లో విత్తనాలు ప్రాముఖ్యత వివరించాలనీ తెలియజేశారు. విత్తనములు అన్ని రైతు సేవా కేంద్రంలో ఉన్నాయని తెలియజేస్తూ అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ నగదు జమ అవ్వని రైతులు వారి యొక్క ఆధార్ మరియు పాస్ పుస్తకాలు 1బి రైతుసేవకేంద్రప్రదేశ్ సిబ్బందికి లేదా వ్యవసాయ అధికారి కార్యాలయానికి సమర్పించినట్లయితే రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అప్లోడ్ చేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు అరుణ మల్ల బాబురావు ,రాపేటి శ్రీను ,రైతులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు

**( అచ్చుతాపురం, జూన్ 22 ,ప్రభాతవార్త ):**

అచ్చుతాపురం మండలంలో మద్యం సేవించి వాహనాలు నడిపిస్తున్న వారిపై పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. అచ్చుతాపురం సీఐ చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహణలో ఇద్దరిపై కేసులు నమోదు చేశారు. అలాగే బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న మరో వ్యక్తిపై ఓపెన్ డ్రింకింగ్ కేసు నమోదు చేసి జరిమానా విధించినట్లు తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సీఐ సూచించారు.

## కుల రాజకీయాలు చేస్తున్న వైసిపి : జనసేన



**అనకాపల్లి, జూన్ 22, (ప్రభాత వార్త):**

కుల రాజకీయాలు చేస్తూ విభేదాలు సృష్టించేందుకు వైసిపి నేతలు కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని జనసేన పార్టీ నాయకులు ఆరోపించారు. మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆదేశాల మేరకు స్థానిక జనసేన పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల రామచంద్రపురంలో వైసీపీ నాయకులు నిర్వహించిన సమావేశం, అలాగే కృష్ణలంకలో జరిగిన సాయికృష్ణ ఘటనపై వైసీపీ చేస్తున్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్చుకోలేక వైసీపీ నాయకత్వం ప్రజల్లో కుల విభేదాలు రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. సమావేశంలో అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ అధికార ప్రతినిధి దూలం గోపి, గవర కార్పొరేషన్ డైరెక్టర్ విల్లూరి హరికృష్ణ, హేమగిరి సత్యనారాయణ స్వామి దేవస్థానం చైర్మన్ అప్పికొండ గణేష్, ఎంపీటీసీ చదరం నాగేశ్వరరావు, గంగుపాం జగదీశ్, చంద్రావతి, లక్ష్మీనారాయణ, దాడి బుజ్జి (జగన్నాథ స్వామి దేవస్థానం చైర్మన్), సేనాపతి రవి, బోండా లక్ష్మీనారాయణ, కాండ్రేగుల ఉమా, చంద్రావతి, తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్ ఎర్రవరంలో సర్ సర్వే



**గొలుగొండ, జూన్ 22, ప్రభాతవార్త:**

ఎర్రవరంలో సర్ సర్వే కార్క్రమంలో భాగంగా ఓటర్ గుర్తించే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఓటర్ తమ వివరాలను తెలియజేస్తూ తగిన పత్రాలతో ప్రతి ఓటర్ నుంచి సర్వే పత్రాలు పూర్తి చేస్తున్నారు కార్యక్రమాన్ని రెస్టించార్జ్ కొల్లు రాంబాబు పరిశీలించారు. బూత్ స్థాయిలో ఇంకా సర్వే నిర్వహించాలని ఇందుకు బూత్ కన్వీనర్లు సర్వే అధికారులతో పాల్గొని వారికి సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు భీమిరెడ్డి సత్యనారాయణ,చీడిగొమ్మల పార్టీ ప్రెసిడెంట్ అయిన కామిరెడ్డి గోవింద, ఎర్రవరం తెలుగుదేశం పార్టీ సభ్యులు నాగేశ్వరరావు,బిఎల్వోలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



### పాయకరావుపేట ఎక్సైజ్ సిఐ శ్రీనివాసు

**పాయకరావుపేట రూరల్, జూన్ 22 , ప్రభాతవార్త :**

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పాయకరావుపేట ఎక్సైజ్ సిఐ జి శ్రీనివాసు పేర్కొన్నారు. సోమవారం శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అనుబంద సంస్థ స్పేసెస్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అయన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసు మాట్లాడుతూ... డ్రగ్స్ కేవలం వ్యక్తుల ఆరోగ్యం మాత్రమే కాకుండా, వారి కుటుంబాలు రోడ్డున పడటం మరియు నేరాల సంఖ్య పెరగడానికి ముఖ్య కారణమన్నారు. మాదకద్రవ్యాలకు యువత ఆకర్షణ కావద్దని తెలిపారు. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలు కలిగి ఉండటం, అక్రమ రవాణా చేయడం, వినియోగించడం వంటి దుష్పరిణామాలు చట్ట పరిమాణాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్పేసెస్ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పెనుగొండ సుబ్బారావు, ఎస్ఐ కె మురళీ మోహనరావు, హెడ్ కానిస్టేబుళ్ళు నాయుడు బాబు, రమణ, కానిస్టేబుల్ డి నాగ శంకరం, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ప్రకృతి వ్యవసాయం రైతన్నకు ఎంతో ఉపయోగం

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు



పాడేరు,జూన్22,ప్రభాతవార్త:

రైతన్న సేవలో భాగంగా ప్రకృతి వ్యవసాయం కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు లాంఛనంగా సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం భాగంగా పాడేరు పట్టణం లోచలిపుట్టు,గుడివాడ, గడికాలని గ్రామాల్లో సుబ్బారావు ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పలు రకాల పంటల విత్తనాలు రైతులు వినియోగించుకోవాలన్నారు.అందులో ప్రధానంగా పుష్ప జాతికి (చెందిన,మినుములు పెసర్లు), నూనె జాతికి చెందిన (నువ్వులు, ఆముదం, వేరుశనగ,) సుగంధ ద్రవ్యాల జాతి (ధనియాలు, మెంతులు,)అనేక రకాలైనటువంటి విత్తనాలు పెంపు విధానం గా ప్రకృతి వ్యవసాయం చేయాలని రైతులకు రాష్ట్ర కార్యదర్శి సుబ్బారావు అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయం చేయటం వల్ల మనిషి ఆరోగ్యాలు దృఢంగా ఎటువంటి వ్యాధులు బారిన పడకుండా ఉంటుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో టిడిపి రామారావు, ఏపిఎం భాస్కర్, అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీనివాస్, అగ్రికల్చర్ అసిస్టెంట్ రంజిత్, హార్టికల్చర్ అసిస్టెంట్ లక్ష్మీ కొండమ్మ ఆయా గ్రామాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాలో కల్తీ ఆహారం నియంత్రించాలి

### జాయింట్ కలెక్టర్‌కి జనతా వారధి బృందం వినతిపత్రం



పాడేరు, జూన్22, ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లా లోని 11 మండలాల్లో కల్తీ ఆహారాన్ని నియంత్రించాలని అల్లూరి జిల్లా జనతా వారధి బృందం సోమవారం కలెక్టరేట్ లో జాయింట్ కలెక్టర్ తిరుమని శ్రీపూజకు వినతిపత్రం అందజేశారు. అనంతరం జనతా వారధి జిల్లా కన్వీనర్ బేతల కేజియా రాణి, కో- కన్వీనర్ పాంగి మత్స్య కొండబాబు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు జనతా వారధిలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ కి పలు అంశాల పై కి వినతి పత్రం అందజేశామని అన్నారు. అందులో ముఖ్యంగా జిల్లా లోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, కళాశాలు, ప్రయివేట్ వసతి గృహాల్లో, కిరాణా దుకాణాల్లో, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లలో నిత్యం ఆహార పదార్థాల పై పర్యవేక్షణ చెయ్యాలని, హోటల్స్ మాంసం దుకాణాల్లో నిల్వ ఆహారం, మాంసం పై ప్రత్యేక తనిఖీలు చేయటంతో పాటు హోటల్ లలో తనిఖీలు నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఫుడ్ విధానం చూడాలని, అలాగే ఆహార నాణ్యత, తనిఖీ శాఖలో రాష్ట్ర వ్యాప్తంగా కాలిగా పున్నా పోస్టుల భర్తీ, జిల్లా లో ఫుడ్ ల్యాబ్ ఏర్పాటు, ప్రజా పిర్యాదుల కొరకు 24/7 పని చేసే విధంగా టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు వంటి అంశాలపై వినతి పత్రం అందించగా జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళతాం అని తెలిపారని అన్నారు. జనతా వారధి కో కన్వీనర్ బీ మౌనిక , బీజేపీ ఎస్టీ ఎమ్ ఆర్ పాడేరు నియోజకవర్గం ఇంచార్జి సల్ల రామకృష్ణ , బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్బారావు ,యువ మోర్చా జిల్లా అధ్యక్షులు మినుములు గోపాల పాత్రుడు ,మహిళ మోర్చా జిల్లా కార్యదర్శి సీత పాల్గొన్నారు.

## ఘనంగా పుష్పశ్రీవాణి జన్మదిన వేడుకలు



హుకుంపేట, జూన్ 22,ప్రభాత వార్త:

మాజీ ఉప ముఖ్యమంత్రి శ్రీమతి పాముల పుష్ప-శ్రీవాణి జన్మదినాన్ని పురస్కరించుకుని డాక్టర్ వైయస్సార్ -- టీఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ తేడబరికి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో హుకుంపేటలో ఘనంగా జన్మదిన వేడుకలతో పాటు, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. జాతీయ రహదారి 516 పక్కన సుమారు 200 మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటుకున్నారు .అనంతరం హుకుంపేట హైవే వద్ద సుమారు 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించి మానవత్వాన్ని చాటారు. ఈ సందర్భంగా డాక్టర్ తేడబరికి సురేష్ కుమార్ మాట్లాడుతూ, "సమాజ సేవ, పర్యావరణ పరిరక్షణ, నిరుపేదల సంక్షేమం అనే మూడు లక్ష్యాలతో ట్రస్ట్ నిరంతరం పనిచేస్తోంది. పుష్పశ్రీవాణి జన్మదినాన్ని సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణతో పాటు ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం ద్వారా పుష్పశ్రీవాణి జన్మదినాన్ని అర్థవంతంగా నిర్వహించిన డాక్టర్ తేడబరికి సురేష్ కుమార్ మరియు ట్రస్ట్ సభ్యులను స్థానిక ప్రజలు అభినందించారు. మాజీ ఎస్టీ కమిషన్ మెంబర్ ల్లి సురేష్ గారు,ఉమ్మడి విశాఖ జిల్లా ఎస్టీ సెల్ అధికార ప్రతినిధి శెట్టి అప్పాలు గారు మరియు జీ మాడుగుల మాజీ ఎంపీపీ మత్యరాస వెంకట గంగ రాజు గారు,అరకు దురియా ఆనంద్ ఎంపీటీసీ, వీ.బీ ప్రేమ్ కుమార్ కాంట్రాక్టర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ ప్రవేశానికి..

### తొలివిడత వెబ్ కౌన్సిలింగ్ షెడ్యూల్డ్ విడుదల

పాడేరు,జూన్22,ప్రభాతవార్త:

రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలో 2026- 2027 విద్య సంవత్సరం ప్రవేశాలకు సంబంధించి తొలివిడత వెబ్ కౌన్సిలింగ్ షెడ్యూల్ విడుదల అయినట్లు పాడేరు జి యం ఆర్ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ యం. హరిబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలిసెట్ అర్హత పొందిన విద్యార్థులు జూన్ 24 నుండి 30వరకు ఆన్లైన్ ద్వారా సర్టిఫికెట్ వెరిఫికేషన్ తో పాటు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాల్సి ఉం టుందన్నారు ఆన్లైన్ లో ధ్రువపత్రాలు ప్రధీకరించబడని లేదా వివరాలలో మార్పులు అవసరమైన విద్యార్థులు జూన్ 25 నుండి జూలై 1 వ తేదీ వరకు సమీప హెల్ప్ లైన్ సెంటర్లలో సర్టిఫికేట్ వెరిఫికేషన్ చేయించు కోవాలని ఆయన సూచించారు. అర్హత గల విద్యార్థులు జూన్ 29 నుండి జూలై 3 వ తేదీ వరకు వెబ్ ఆప్షన్ నమోదు చేసుకోవాలని ఇప్పటికే నమోదు చేసిన ఆప్షన్లలో మార్పులు చేసుకోవడానికి జూలై 4 వ తేదీ న అవకాశం కల్పించబడం జరిగింది అలాగే పాలిటెక్నిక్ సీట్ల కేటాయింపు జూలై 6 వ తేదీన సమ్మతం విడుదల కానున్నాయి, సీట్లు పొందిన విద్యార్థులు జూలై 7 నుండి 10 వరకు ఆన్లైన్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేసి కేటాయించిన కళాశాలలో ప్రత్యక్షంగా రిపోర్ట్ చేయాలని సూచించారు, బిసి,ఓసి విద్యార్థులు కౌన్సిలింగ్ కోసం 700, ఎస్సి, ఎస్టి విద్యార్థులు 250 ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలని ఆయన కోరారు. పూర్తి సమాచారం కోసం 8500101012, 9877156038, 9490491157 నంబర్లకు సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోరారు.

## 2వ మండల సర్వసభ్య సమావేశం

గూడెం కొత్తవీధి, జూన్ 22, (ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జూలై 2వ తేదీన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు గూడెం కొత్తవీధి మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమణబాబు ఒక ప్రకటనలో అధికారికంగా వెల్లడించారు. ఈ సమావేశానికి మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు (సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ), అలాగే వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు అందరూ తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉంటుందని, నిర్దేశిత సమయానికి హాజరుకావాలని ఎంపీడీవో స్పష్టం చేశారు.

## ఆధునిక పద్ధతులతో వ్యవసాయ రంగంలో పురోగతి సాధించాలి



హుకుంపేట, జూన్ 22,ప్రభాత వార్త:

ఆధునిక పద్ధతుల ద్వారా వ్యవసాయ రంగంలో గిరిజన రైతులు పురోగతి సాధించాలని ఏ.పీ.ఎం, ఐ.పి.పి.డి, రఘో ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం బాలపట్టి గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఏపీఎంఎస్ యాప్‌ను ఉపయో గించి వ్యవసాయంలో పంటల జాగ్రత్తలు పండించే పద్ధతులను తెలుసుకోవాలన్నారు. అలాగే నీటిని బిందు సేద్యం ద్వారా మొక్కలకు నేరుగా అందించే ఆధునిక పద్ధతులను నేర్చుకుని వ్యవసాయం మరింత అభివృద్ధి చేసుకోవాలన్నారు. అదే కాకుండా వ్యవసాయ రంగంలో తుంపర్ల వ్యవసాయం అనేది నీటి ప్రతి చుక్కను మొక్కపైన పంపించే తుంపర్లలా వాడే విధానం అని ఈ సూక్ష్మ సేద్యం పద్ధతి నీటిని ఆదా చేయడమే కాకుండా పంట భూములను ఇసుక నేలలను ఎంతగా ఉపయోగపడుతుందని కావున గిరిజన రైతులు ప్రభుత్వం రాయితీలు పై అందిస్తున్న పైపులైన్లు వ్యవసాయ పరికరాలు తీసుకుని వ్యవసాయ రంగంలో అధిక దిగుబడులు సాధిస్తూ ఆర్థికంగా ఎదగాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కే ,సుధాకర్, గ్రామ రైతులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 1/70 భూ బదలాయింపు చట్టం పరిరక్షణకై సమిష్టిగా ఉద్యమించాలి

### జిల్లా అధ్యక్షుడు మసాడ ఈశ్వరరావు




పాడేరు,జూన్ 22,ప్రభాతవార్త:

గిరిజన ప్రాంతాల భూములు, హక్కులను పరిరక్షించే 1/70 చట్టాన్ని రద్దు చేయాలని సుప్రీంకోర్టులో 1700 మంది గిరిజనేతరులు దాఖలు చేసిన కేసులను ఆదివాసి సమాజం తీవ్రంగా ఖండిస్తున్నదని అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మసాడ ఈశ్వరరావు పేర్కొన్నారు.పాడేరు కాఫీ గెస్ట్ హౌస్‌లో అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మసాడ ఈశ్వరరావు ,ప్రధాన కార్యదర్శి ముఖి శేషాద్రి ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడిన మసాడ ఈశ్వరరావు, గిరిజనుల హక్కులు, భూముల రక్షణ కోసం అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, ఉద్యోగ సంఘాలు, నిరుద్యోగ సంఘాలు, విద్యార్థ! సంఘాలు ఆదివాసి సమాజం మొత్తం అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.గిరిజన ప్రాంతాల ప్రత్యేక హక్కులను కాపాడేందుకు అందరూ ఐక్యంగా పోరాడాలని, 1/70 చట్ట పరిరక్షణకు సమిష్టి కార్యాచరణ అవసరమని సమావేశంలో అభిప్రాయపడ్డారు.. సమావేశంలో అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం, బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పాంగి రాజారావు, బీజేపీ సీనియర్ నాయకులు కురుస ఉమామహేశ్వరరావు, ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రావుల జగన్మోహన్, పలాసీ కృష్ణారావు, గిరిజన ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు కుడుముల కాంతారావు, డిఎల్ఓ సంఘం నాయకులు కిముడు కొత్తయ్య, గిరిజన సంఘాల సలహాదారులు లకే వెంకటరమణదొర, జిల్లా మహిళా కార్యదర్శి శెట్టి శాంతకుమారి, గిడ్డి వరలక్ష్మి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు సీహెచ్ సతీష్, కోశాధికారి వలసనయిని కొండలరావు, సెక్రటరీ సీహెచ్ యువరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ మఠం వెంకటరమణ నాయుడు, ఉపాధ్యక్షులు దాగర దేములు, సెక్రటరీ సాగేని కోటిబాబు, మండల ప్రధాన కార్యదర్శి సీహెచ్ మధుబాబు, అరకు మండల అధ్యక్షుడు పి. ఆనందం, ప్రధాన కార్యదర్శి త్రినాథ్, జాయింట్ సెక్రటరీ జానీ సింహాచలం, ప్రధాన కార్యదర్శి రేయాల రామకృష్ణ, గిరిజన ఉద్యోగుల సంఘం సీనియర్ నాయకులు ముఖి రామకృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నుంచి కల్వర్టు నిర్మాణానికి అభ్యర్థన

### కల్వర్టు నిర్మాణానికి ఐదు లక్షల జిల్లా పరిషత్ నిధులు మంజూరు

### శంకుస్థాపన చేసిన ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్పర్సన్ సుభద్ర



ముంచంగిపుట్టు, జూన్ 22, (ప్రభాతవార్త):

సుజన కోట పంచాయతీ తోటపుట్టు గ్రామం పూర్తిగా పిపిటిజీల నివాసం ఉండే తండా. ఈ గ్రామానికి ఇప్పటి వరకు సరైన రహదారి లేక ఇబ్బందులు పడుతున్నామని ఆ గ్రామస్తులంతా ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర దృష్టికి తీసుకొచ్చారు. దానికంటే ముందు ఆ గ్రామానికి కనీసం వాహనాల రాకపోకలు జరగాలంటే కల్వర్టు నిర్మాణం చేపట్టాలని అప్పుడే అది సాధ్యమవుతుందని ఆమె దృష్టికి తెచ్చారు. వెంటనే ఆమె స్పందించి జిల్లా పరిషత్ నుంచి కల్వర్టు నిర్మాణానికి ఐదు లక్షల మంజూరు చేశారు. దీని నిర్మాణ పనులకు సోమవారం ఆమె కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సుభద్ర మాట్లాడుతూ తోటాపుట్టు అనేది పూర్తిగా పివిటిజీ గ్రామం అని ఆ గ్రామానికి ప్రభుత్వం గృహాలు మంజూరు చేసిందని కానీ ఆ ఇంటి నిర్మాణానికి అవసరమైన మెటీరియల్ తీసుకెళ్లేందుకు సరిగ్గా రోడ్డు లేదన్నారు. రోడ్డు లేక ఇప్పటి వరకు ఆ గ్రామంలో ఒక ఇంటి నిర్మాణం కూడా జరగలేదన్నారు. ఈ నేపథ్యంలో ఆ గ్రామస్తులు ఉన్న రోడ్డుపైనైనా మెటీరియల్ తీసుకెళ్లేందుకు సహకారం అందించాలని కోరునట్లు తెలిపారు. అందులో భాగంగా ఓ కల్వర్టు నిర్మాణం జరిగితే తమ గ్రామానికి మెటీరియల్ వస్తుందని తన దృష్టికి తీసుకు రావడంతో వెంటనే జిల్లా పరిషత్తు నుంచి ఐదు లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. సోమవారం ఈ కల్వర్టు నిర్మాణానికి గ్రామస్తులతో కలిసి శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు.

**వెంటనే రోడ్డు నిర్మించండి**

గ్రామంలో సుమారు 80 నుంచి 100 కుటుంబాల నివాసం ఉన్నాయని ఇప్పటివరకు రోడ్డు లేకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ గ్రామానికి రహదారి నిర్మాణానికి కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రహదారి లేక ప్రజల పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించాలని ఆమె అన్నారు.

**పాడేరు ఐటీడీఏ పిఓను కలిసిన సుభద్ర**

ఆ గ్రామానికి రహదారి మంజూరు చేయాలని పాడేరు ఐటిడిఏ పీవో ఆదిత్య వర్మ ను సుభద్ర కోరారు. కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన అనంతరం పాడేరులో పిఓను కలిసి సమస్యను వివరించారు. ఈ విషయంపై పిఓ సానుకూలంగా స్పందించారని ఆమె తెలిపారు. కల్వర్టు నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జె సి ఎస్ కోఆర్డినేటర్ అరబీరు జగబంధు , సుజన కోట తాజా మాజీ సర్పంచ్ వెంగడ రమేష్ , మండల పార్టీ అధ్యక్షులు పాంగి పద్మా రెడ్డి , స్థానిక ఎంపీటీసీ శ్రీమతి మజ్జి సుబ్బలక్ష్మి, దామోదరం, వైఎస్ఆర్సిపి పంచాయతీ ఉపాధ్యక్షులు శ్రీ సీసా రాధాకృష్ణ,, నాయుడు, డొంబు, నారాయణ గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నకిలీ ఎస్టీ కుల ధృవీకరణ పత్రాలపై చర్యలు తీసుకోవాలి

### తహసీల్దార్ కు పేసా , గిరిజన నాయకుల వినతి



గూడెం కొత్తవీధి, జూన్ 22, (ప్రభాతవార్త):

మండలంలో నకిలీ ఎస్టీ కుల ధృవీకరణ పత్రాలతో ఉద్యోగాలు పొందుతూ, గిరిజనుల హక్కులను హరిస్తున్న వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆల్ ఇండియా ఆదివాసి స్వయంపాలన సాధనా సమితి ఉపాధ్యక్షుడు మడపల సోమేశ్ కుమార్ ఆధ్వర్యంలో పేసా మండల అధ్యక్షుడు కొర్ర బలరాం, ఎంపీటీసీ బుజ్జిబాబు తహసీల్దార్ హెచ్. అన్నాజీరావుకు సోమవారం వినతిపత్రం సమర్పించారు. మండలంలోని పలువురు గిరిజనేతరులు నకిలీ ఎస్టీ కుల ధృవీకరణ పత్రాలను ఉపయోగించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు,ఉద్యోగాలు పొందడమే కాకుండా, 1/70 చట్టాన్ని ఉల్లంఘిస్తూ గిరిజన భూములను కొనుగోలు చేస్తున్నారని వారు ఆరోపించారు. దీంతో నిజమైన గిరిజనులకు ఉద్యోగాలు, విద్యా అవకాశాలు దూరమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొద్దీ సంవత్సరాలుగా జిల్లాలో నకిలీ ఎస్టీ సర్టిఫికెట్ల వినియోగం పెరిగిందని, కొందరు గిరిజన రిజర్వేషన్ పేరిట పదవులు అనుభవిస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా గిరిజనేతరులు ప్రభుత్వ భూములను, అడవులను ఆక్రమించడమే కాకుండా, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో గూడెంకొత్తవీధి మండలంలో అనుమానిత నకిలీ ఎస్టీ ధృవీకరణ పత్రాలున్న వారిపై ప్రతి పంచాయతీలో పేసా గ్రామసభలు పెట్టి సమగ్ర విచారణ చేపట్టి, వారి కుల ధృవీకరణ పత్రాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నకిలీ సర్టిఫికెట్లతో పొందిన ఉద్యోగాలను రద్దు చేసి, సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు.సుప్రీంకోర్టు తీర్పులు, ప్రభుత్వ ఉత్తర్వులు, భారతీయ న్యాయసంహితలోని నిబంధనల ప్రకారం నకిలీ కుల ధృవీకరణ పత్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలని గిరిజన నాయకులు కోరారు. ఈ అంశంపై తక్షణ చర్యలు తీసుకుని గిరిజనులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. పేసా మండల ప్రధాన కార్యదర్శి మాదిరి చంటిబాబు, కోశాధికారి లకే రామచంద్రుడు, పేసా గ్రామ సభ సభ్యులు కే. రవి,వి. జగన్రావు, యువకులు సాగిన లక్ష్మణరావు , తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ ఆదేశాలతో అక్రమ నిర్మాణాల తొలగింపు



గూడెం కొత్తవీధి,జూన్ 22 (ప్రభాతవార్త):

పెదవలసలో చెరువు గర్భంలోని ప్రభుత్వ భూమిపై అక్రమంగా చేపట్టిన నివాస గృహాల నిర్మాణాలను రెవెన్యూ అధికారులు తొలగించారు. గ్రామంలోని చెరువు గర్భంలో ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించి గతంలో కొందరు నివాస గృహాలను నిర్మించగా, అధికారులు వాటిని తొలగించారు. అయితే, అదే స్థలంలో మళ్లీ కొందరు గిరిజనేతరులు అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నట్లు అధికారుల దృష్టికి రావడంతో జీకేవీధి తహసీల్దార్ హెచ్. అన్నాజీరావు వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.తహసీల్దార్ ఆదేశాల మేరకు మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బాలమజ్జి,పెదవలస గ్రామ రెవెన్యూ అధికారి (వీఆర్వో) సత్యమణితో పాటు రెవెన్యూ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని అక్రమ నిర్మాణాలను తొలగించారు.ప్రభుత్వ భూములు, చెరువుల గర్భాలను ఆక్రమించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని అధికారులు హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు కంకిపాటి మోహన్ గాంధీ, పెసా కమిటీ ఉపాధ్యక్షుడు కంకిపాటి సాయికిశోర్, గిరిబాబు తదితరులతో పాటు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని అధికారులకు సహకరించారు.

## వైఎస్ఆర్సిపి కార్యకర్త కుటుంబానికి జడ్పీ చైర్‌పర్సన్ పరామర్శ



ముంచంగిపుట్టు, జూన్ 22, (ప్రభాతవార్త):

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం సుజనకోట పంచాయతీ తోటపుట్టు గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుటుంబాన్ని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర పార్టీ శ్రేణులతో కలిసి సోమవారం పరామర్శించారు. ఆ గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్త పూజారి నాగేశ్వరరావు భార్య పన్నో (28) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ విషయం ఈ నేపథ్యంలో సుభద్ర సోమవారం నాగేశ్వరావును వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ధైర్యంగా ఉండాలని చెప్పారు.నాగేశ్వరావు పరామర్శించిన కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జె సి ఎస్ కోఆర్డినేటర్ అరబీరు జగబంధు , సుజన కోట తాజా మాజీ సర్పంచ్ వెంగడ రమేష్, మండల పార్టీ అధ్యక్షులు పాంగి పద్మా రెడ్డి , స్థానిక ఎంపీటీసీ శ్రీమతి మజ్జి సుబ్బలక్ష్మి , దామోదరం, వైఎస్ఆర్సిపి పంచాయతీ ఉపాధ్యక్షులు శ్రీ సీసా రాధాకృష్ణ , నాయుడు, డొంబు, నారాయణ ఉన్నారు.

## రైతు రుణాలు, బీమా సేవలపై యూనియన్ బ్యాంక్ అవగాహన సదస్సు



గూడెంకొత్తవీధి,జూన్ 22 (ప్రభాతవార్త):

మండలంలోని జర్రెల పంచాయతీ పరిధిలోని జర్రెల సచివాలయ ప్రాంగణంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రైతులు, గ్రామస్థులకు బ్యాంకింగ్ సేవలు, రైతు రుణాలు, బీమా పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు రుణ మేళాతో పాటు గ్రామంలో కొత్తగా బ్యాంకింగ్ కరస్పాండెంట్ (బీసీ) పాయింట్ ఏర్పాటు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను బ్యాంకు అధికారులు వివరించారు. రైతులు పంటల సాగు కోసం అధిక వడ్డీకి ప్రైవేట్ దళారులను ఆశ్రయించి మోసపోకుండా బ్యాంకులు అందిస్తున్న పంట రుణాలను వినియోగించుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన' కింద కేవలం రూ.20 ప్రీమియంతో ప్రమాద బీమా పొందవచ్చని, ప్రమాదవశాత్తు మరణించినా లేదా శాశ్వత వైకల్యం సంభవించినా రూ.2 లక్షల వరకు బీమా సౌకర్యం లభిస్తుందని తెలిపారు. అదేవిధంగా, సాధారణ మరణ బీమా పథకాల కింద కూడా తక్కువ ప్రీమియంతో బీమా రక్షణ పొందవచ్చని వివరించారు. పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బ్యాంకు అధికారులు సూచించారు. గుర్తుతెలియని వ్యక్తులకు ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం పిన్ నంబర్లు వెల్లడించరాదని, సైబర్ మోసాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని గ్రామస్థులకు అవగాహన కల్పించారు. యూనియన్ బ్యాంక్ మేనేజర్ కే. గౌతమ్ కుమార్, బ్యాంక్ బీసీ మండిబి మహేష్, జర్రెల ఎంపీటీసీ అడపా లోవలక్ష్మి, మాజీ సర్పంచ్ అడపా విజయకుమారి, పెసా కమిటీ సభ్యులు జర్త రాజారావు, రీమల గోపాలరావు, వ్యవసాయ సహాయకుడు ఎస్. మాధవ్, వెటర్నరీ అసిస్టెంట్ అడపా విష్ణుమూర్తి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రైతులకు వాతావరణ మార్పుల ప్రభావంపై అవగాహన

కొయ్యూరు, జూన్ 22, ప్రభాతవార్త:

వాతావరణ మార్పుల ప్రభావంపై రైతులు కచ్చితంగా అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయాధికారి శివరామ ప్రసాద్ అభిప్రాయపడ్డారు. ఈనెల 22 నుంచి 27 వరకు నిర్వహించ తలపెట్టిన రైతన్న మీకోసం ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని ఆడాకుల, చీడిపాలెం, ఎం.మాకవరం పంచాయతీల పరిధి గ్రామాలలో వ్యవసాయ శాఖ మండల అధికారి శివరామ ప్రసాద్ నేతృత్వంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ- ఎల్ నీనో ప్రభావ పరిస్థితులపై రైతులు అవగాహన కలిగి ఉండి, నివారణ చర్యలపై కూడా సన్నద్ధత కలిగి ఉండాలని సూచించారు. ఎరువుల ఆన్లైన్ పంపిణీ వ్యవస్థ, సమతుల్య వినియోగంపై రైతులకు వివరించారు. పలసాయ దిగుబడి పెంచేందుకు, ఆదాయ వృద్ధి పెంచేందుకు రైతులు నూతన వ్యవసాయ పద్ధతులను పాటించాలని సూచించారు. ఈ మూడు పంచాయతీలకు చెందిన రైతులు, స్థానిక వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పాడేరు ఘాట్‌లో నాలుగు గంటల పాటు ట్రాఫిక్ జామ్

### ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు



పాడేరు,జూన్22,ప్రభాతవార్త:

పాడేరు ఘాట్ లో ఏనుగురాయి మలుపు వద్ద మైదాన ప్రాంతం నుంచి పాడేరు వస్తున్న భారీ లారీ పాడేరు నుంచి మైదాన ప్రాంతానికి వెళుతున్న భారీ లారీలు ఏనుగు రాయి మలుపు వద్ద నిలిచిపోయాయి.దీంతో ఘాట్ వాహనాలు రాకపోకలు కిలోమీటర్లు మేరకు స్తంభించుకు పోయాయి.సోమవారం ఉదయం8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఘాట్ వాహన రాకపోకలు నిలిచి పోయాయి.ఘాటే లో సుమారు నాలుగు గంటల వరకు ట్రాఫిక్ జామ్ అయింది.దీంతో వాహన చోదకులు,ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.అత్యవస పనులు నిమిత్తం బాటు దేరిన వాహన చోదకులుప్రయా ఆకులు ట్రాఫిక్ జామ్ లో ఇరుక్కు పోవడంతో ఎటు వెళ్లలేని పరిస్థితుల్లో అక్కడే ఉండవలసి వచ్చింది.పాడేరు ఘాట్ లో భారీ వాహనాలు రావటం వలన ఎప్పటికప్పుడు ఘాట్ తరుచు ట్రాఫిక్ జామ్ అవుతూ ప్రయాణికులను ఇబ్బందులు గురిచేస్తున్నారు. బారీ లు వస్తున్నా ఆ లారీకి సరిపడే లోడు కాకుండా కెపాసిటీకి మించిన లోడు ఘాట్ లో రావడంతో ఘాట్ మలుపుల వద్ద,అప్ ల వద్ద బారీ లారీలు ఆగిపోతూ తరుచు ట్రాఫిక్ జామ్ అవటంతో ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం పాడేరు ఘాట్‌లో భారీ వాహనాలకు అనుమతులు ఇవ్వకుండా నియంత్రిస్తే తప్పా ఈ సమస్యకు పరిష్కారం ఉగ్గదని లేదంటే అత్యవసర సమయాల్లో ట్రాఫిక్ జామ్ అయి ఏదైనా ప్రాణ నష్టం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారంటూ ప్రశ్నిస్తున్నారు.

## అన్ని ప్రాథమిక పాఠశాలల్లో ఆరవ తరగతి సీట్లు పెంచాలి

### ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద విద్యార్థుల తల్లిదండ్రుల నిరసన




ముంచంగిపుట్టు ,జూన్ 22, (ప్రభాతవార్త):

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గల అన్ని ప్రాథమిక పాఠశాలలో ఆరోవ తరగతి సీట్లు పెంచాలని విద్యార్థులకు అనుగుణంగా కొత్త పాఠశాల మంజూరు చేయాలని కోరుతూ ఎంపిడిఓ కార్యాలయం వద్ద సోమవారం ఎంపీడీవో సమావేశం మందిరంలో జరుగుతున్న పీ జీ ఆర్ ఎస్ కార్యక్రమం జరుగుతున్న సమయంలోఆదివాసి గిరిజన సంఘం నేతలతో కలిసి విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులతో కలిసి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం నేతలు కొర్రా త్రినాధ్,ఎంఎం శ్రీను మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల విద్య పూర్తి చేసి ఆరవ తరగతి జాయినింగ్ నిమిత్తం మండలంలో ఉన్న అన్ని పాఠశాలలో తిరిగిన ప్రభుత్వం ఆదేశం ప్రకారం సీట్లు భర్తీ అయిందని,అదనంగా జాయినింగ్ చేయుటకు అవకాశం లేదని సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తిరస్కరిస్తున్నారని, తిరిగి, తిరిగి అలిసిపోయి గిరిజన సంఘంనీ సంప్రదిస్తే విద్యార్థులు, విద్యార్థుల తల్లి తండ్రులతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఈ విషయంపై స్పందించిన మండల అభివృద్ధి అధికారి కె.ధర్మారావు సమక్షంలో గిరిజన సంక్షేమ శాఖ సహాయ అధికారి స్వర్ణ లత తో చర్చించి సమస్యను వెంటనే పరిష్కరించాలని గిరిజన సంక్షేమ శాఖ సహాయక అధికారిని స్వర్ణలత కు సూచించడంతో స్పందించిన ఆమె వెంటనే వివిధ పాఠశాల హెచ్ఎం లకు వచ్చిన ప్రతి విద్యార్థికి అడ్మిషన్ ఇవ్వాలని దరఖాస్తుల్లో సంతకం చేసి పంపించి జాయినింగ్ చేయించడం జరిగిందన్నారు. తమ అభ్యర్థనను మన్నించి సమస్యను పరిష్కరించిన, అధికారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా విద్యార్థుల సంఖ్య ప్రతి ఏడాది పెరుగుతున్నందున బాలిక,బాలురలకు కొత్త పాఠశాలలు మంజూరు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు, కార్యక్రమంలో ఆదివాసీ మహిళ సంఘం కార్యదర్శి ఎస్.ఈశ్వరి,విద్యార్థుల తల్లి తండ్రులు సుందర్,భవాని శంకర్,శుక్రన , తదితరులు పాల్గొన్నారు.


## మారుమూల జెర్రిగొందిలో మెడికల్ క్యాంపు



కొయ్యూరు, జూన్ 22, ప్రభాతవార్త :

మండలంలోని యు. చీడిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మారుమూల జెర్రిగొంది గ్రామంలో వైద్యాధికారి డా. హేమంత్ ఆధ్వర్యంలో సోమవారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపులో పాల్గొన్న 62మంది గిరిజనులకు పలు వ్యాధులకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డా. హేమంత్ మాట్లాడుతూ- ప్రస్తుత వర్షాకాల వాతావరణ పరిస్థితుల దృష్ట్యా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచి చల్లార్చిన మంచినీటిని త్రాగాలని, జ్వరాలు సోకితే వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ ఈ ఓ గంగరాజు, హెల్ది విజయలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ శివ, ఎల్.టి. జె.ఆనంద్, అంగన్వాడీ కార్యకర్త, స్థానిక ఆశా వర్కర్ పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో 'రైతన్న మీకోసం'



గూడెం కొత్తవీధి, జూన్ 22, (ప్రభాతవార్త):

మండలంలోని 17 రైతు సేవా కేంద్రాల పరిధిలో జూన్ 22 నుంచి 27వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో 'రైతన్న మీకోసం' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి డి. గిరిబాబు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది నుంచి ఎరువుల పంపిణీని ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారా చేపట్టనున్నట్లు రైతులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. యాప్ వినియోగ విధానం, ఎరువుల పంపిణీ విధానంపై రైతులకు వివరించనున్నట్లు చెప్పారు. అదేవిధంగా ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉండే అవకాశముందని శాస్త్రవేత్తలు సూచించిన నేపథ్యంలో, అందుకు అనుగుణంగా పంటల మార్పిడి చేపట్టాలని రైతులకు సూచించనున్నట్లు తెలిపారు.సోమవారం దారకొండ, గాలికొండ, గుమ్మరేవుల, మొండిగడ్డ, సంకాడ, దామనపల్లి, రేం తాడ, జర్రెల గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వ్యవసాయ అధికారి వివరించారు.

## రైతులకు వాతావరణ మార్పుల ప్రభావంపై అవగాహన



కొయ్యూరు, జూన్ 22, ప్రభాతవార్త:

వాతావరణ మార్పుల ప్రభావంపై రైతులు కచ్చితంగా అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయాధికారి శివరామ ప్రసాద్ అభిప్రాయపడ్డారు. ఈనెల 22 నుంచి 27 వరకు నిర్వహించ తలపెట్టిన రైతన్న మీకోసం ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆడాకుల, చీడిపాలెం, ఎం.మాక వరం పంచాయతీల పరిధి గ్రామాలలో వ్యవసాయ శాఖ మండల అధికారి శివరామ ప్రసాద్ నేతృత్వంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఈ మూడు పంచాయతీలకు చెందిన రైతులు, స్థానిక వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

vsp12:vsp12.qxd 22-06-2026 22:07 Page 1



## టీడీపీ కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షల బీమా చెక్కు అందజేత



**కశింకోట, జూన్ 22, ప్రభాతవార్త:**

ప్రమాదంలో మరణించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త ముత్తా శ్రీకాంత్ కుటుంబానికి రూ.5 లక్షల బీమా చెక్కును సోమవారం మండల టీడీపీ అధ్యక్షుడు గొంతిన శ్రీనివాసరావు అందజేశారు. మండలంలోని తాళ్లపాలెం గ్రామానికి చెందిన ముత్తా శ్రీకాంత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబానికి గొంతిన శ్రీనివాసరావు, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర,డిసిఎంఎస్ చైర్మన్ కొట్ని బాలాజీలు బీమా చెక్కును అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కార్యకర్తలకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, అనకాపల్లి టీడీపీ నియోజకవర్గ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణలు అండగా నిలుస్తున్నారని అన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని విధంగా తెదేపా కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేశామన్నారు. ప్రాణాలు పణంగా పెట్టి పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ, నేతలు, నాయకులు అండగా ఉంటారన్నారు.గ్రామ టీడీపీ అధ్యక్షుడు, అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ ఉల్లింగల రమేష్ తన సొంత నిధులతో కార్యకర్తలకు సభ్యత్వంతో కూడిన భీమా చెల్లించడం అందరికీ ఆదర్శం అన్నారు.రమేష్ సొంత నిధులతో మంచి కార్యక్రమం చేయడం పట్ల రమేష్‌ను శ్రీనివాసరావు అభినందించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మళ్ళ బాబు, తిర్రి చిరంజీవి, సిదిరెడ్డి సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యత కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ



**కసింకోట, జూన్ 22, ప్రభాతవార్త:**

పరవాడ పాలెం గ్రామానికి చెందిన దేవర శివ మరణించడంతో శివ కుటుంబ సభ్యులకు పెద్ద కార్యం సందర్భంగా లిఉగ్గిని గంగు నాయుడు సేవా సంఘం ఆధ్వర్యంలో వారి కుటుంబానికి 5500/ రూపాయలు విలువైన, 75 కేజీలు బియ్యం, నెల రోజులు సరిపడా కిరాణా సరుకులు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో ఉగ్గిని గంగు నాయుడు సేవా సంఘం ప్రతిదనిధులు ఉగ్గిని రమణ మూర్తి, ఉగ్గిని నాయుడు బాబు, గ్రామ పెద్దలు బలిజి ముసిలి నాయుడు, గొంతిని గంగాధర్, పరవాడ చిన రమణ, గొంతిని ఈశ్వరరావు, రెడ్డి గణేష్, కృప, సేనాపతి శ్రీను, కడిమి శ్రీను, ఏదిరి నాయుడు, కలగా గంగాధర్, సేనాపతి కృష్ణ, బర్నికాల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమం పై ఎర్రవరం 25వ పోలింగ్ బూత్ ప్రజలకు అవగాహన



**ఎలమంచిలి, జూన్ 22, ప్రభాతవార్త:**

మున్సిపాలిటీ పరిధిలోని పట్టణంలోని ఎర్రవరం 25వ పోలింగ్ బూత్ పరిధిలో ఓటర్లకు ఎస్ఐఆర్ కార్యక్రమం పై అవగాహన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు, క్లస్టర్ ఇంచార్జ్ కరణం రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు ఓటర్లకు ఎస్ఐఆర్ కార్యక్రమంలో పూర్తిస్థాయిలో సమాచారాన్ని ఇవ్వాలని బి ఎల్ వోలు పూర్తిస్థాయిలో సమాచారాన్ని సేకరించాలని తెలిపారు. టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ కరణం రవికుమార్ పోలింగ్ బూత్ పరిధిలో ఉన్న ఓటర్లు కు ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు తమ ఓటును పొందే విధంగా బిఎల్ఓ లకు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో బి ఎల్ ఓ లు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు



**( అచ్చుతాపురం, జూన్ 22, ప్రభాతవార్త ):**

అచ్చుతాపురం మండలంలో మద్యం సేవించి వాహనాలు నడిపిస్తున్న వారిపై పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. అచ్చుతాపురం సీఐ చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహణలో ఇద్దరిపై కేసులు నమోదు చేశారు. అలాగే బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న మరో వ్యక్తిపై ఓపెన్ డ్రింకింగ్ కేసు నమోదు చేసి జరిమానా విధించినట్లు తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సీఐ సూచించారు.

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



**( అచ్చుతాపురం, జూన్ 22, ప్రభాతవార్త ):**

అచ్చుతాపురం రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా సోమవారం సీఐ చంద్రశేఖర్, ఎస్ఐ సుధాకర్ సాయంత్రం 6.30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు తిమ్మరాజుపేట జంక్షన్‌లో పోలీసులు ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడుతున్న వ్యక్తులు ఎలమంచిలి గౌరవ న్యాయస్థానంలో హాజరై ఒక్కొక్కరు రూ.10 వేల చొప్పున జరిమానాలు చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు. తనిఖీల్లో భాగంగా హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, అతివేగంగా వాహనాలు నడపడం, వాహనాలకు సంబంధిత పత్రాలు లేకపోవడం వంటి ఉల్లంఘనలపై కూడా కేసులు నమోదు చేసి, అక్కడికక్కడే ఆన్‌లైన్‌లో జరిమానాలు వసూలు చేస్తున్నట్లు తెలిపారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా ప్రయాణించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని సీఐ చంద్రశేఖర్ హెచ్చరించారు.

## నేడు అనకాపల్లి జోనల్ కార్యాలయంలో విఎంఆర్డిఏ ప్రజాదర్బార్



**అనకాపల్లి, జూన్ 22 ప్రభాతవార్త:**

వి ఎం ఆర్ డి ఎ కి సంబంధించి ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమం ఈ నెల 23 న (మంగళవారం) అనకాపల్లి వి ఎం ఆర్ డి ఎ జోనల్ కార్యాలయంలో నిర్వహించటం జరుగుతోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రిగా బాధ్యతలను చేపట్టిన వెంటనే సామాన్య ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రవేశపెట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఇప్పటివరకు దిగ్విజయంగా విఎంఆర్డిఏ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించడం జరుగుతోంది. అయితే మొట్టమొదటిసారి గా విశాఖపట్నం వెలుపల అన కాపల్లి రావుగోపాలరావు కళాక్షేత్రంలో ఉన్న విఎంఆర్డిఏ జోనల్ ఆఫీసులో చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ స్వయంగా పాల్గొని ప్రజల నుంచి కేవలం విఎంఆర్డిఏ కి సంబంధించిన సమస్యలపై అర్జీలను స్వీకరించటం జరుగుతుంది. అనకాపల్లి సమీప ప్రాంత ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ఒక ప్రకటనలో తెలియజేశారు

## మాదకద్రవ్య రహిత సమాజ స్థాపనకు అంతా కృషి చేయాలి

### ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాసు



**పాయకరావుపేట, జూన్ 22, ప్రభాతవార్త :**

మాదకద్రవ్య రహిత సమాజ స్థాపనకు యువత కృషి చేయాలని స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాసు పిలుపునిచ్చారు.డ్రగ్ ఫ్రీ అవగాహన కార్యక్రమంలో భాగంగాసోమవారం ఆయన ఎక్సైజ్ సిబ్బందితో కలిసి ఇక్కడ గల శ్రీప్రకాష్ విద్యాసంస్థలో ఆ కళాశాల విద్యార్థులతో మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలు, దీనివలన యువత ఏ విధంగా నష్టపోతున్నారో అనను అంశంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగాప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాసు మాట్లాడుతూ మాదక ద్రవ్యం వినియోగం వల్ల సామాజిక,ఆరోగ్య ఆర్థికపరంగా కలిగే నష్టాలను గురించి వివరించారు. ప్రధానంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, స్నేహితుల ఒత్తిడికి లోనుకాకుండా తమ లక్ష్యాల సాధనపై దృష్టి సారించాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తి జీవితాన్నే కాకుండా కుటుంబం సహా సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని ఉద్బోధించారు.డ్రగ్స్ వినియోగం సహా అక్రమ రవాణాపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని చెబుతూ ఆయన ప్రజలు కూడా దీనికి సంబంధించిన సమాచారాన్ని పాయకరావుపేటలో గలఎక్సైజ్ స్టేషన్ కు తెలియజేసినట్లయితే అందుకు బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో భాగంగా ప్రొహిబిషన్, ఎక్సైజ్ సిఐ జి శ్రీనివాస్ మాదక ద్రవ్యర హిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సహా అధ్యాపక సిబ్బంది, ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్ఐ, కె.మురళి మోహనరావు,హెడ్ కానిస్టేబుల్ లు నాయుడు బాబు,కానిస్టేబుల్లు బి.రమణ, డి.నాగశంక్రరావు, తదితరులు పాల్గొన్నారు.

## 27 వరకు రైతన్న మీకోసం కార్యక్రమం

### మండల వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ



**ముంచంగిపుట్టు, జూన్ 22, (ప్రభాతవార్త):**

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో ఈనెల 22 నుండి 27వ తేదీ వరకు ఆరు రోజులపాటు రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి గీరడ. మురళీకృష్ణ తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాలలో( రైతు సేవ కేంద్రం పరిధిలో గల అన్ని గ్రామాల్లో) రైతులకు రానున్న ఖరీఫ్ పంట సూచనలు సలహాలు ఇవ్వటం జరుగుతుందని. అదే విధంగా ప్రస్తుత వాతావరణ మార్పుల దృష్ట్యా కొంచెం వర్షాలు తగ్గే సూచనలు ఏలినో ప్రభావం వలన ఉండ వచ్చు కనుక రైతులు వరి పంటకి ఎక్కువ నీరు నిల్వ ఉండే ప్రాంతాలు అయితే తప్ప వెయ్య కూడదని. ఎక్కువ ఆరు తడి పంటలైన రాగులు సామలు పొలం గట్లంపైన కందులు వేసుకోవాల్సి ఉంటుందన్నారు. రైతులకు రాగులు వరి (90 శాతం రాయితీ పై ఇప్పటికి అందరికీ అన్ని గ్రామాల్లో పంపిణీ పూర్తి చేయటం జరిగిందని. ఏపీ ఏఐఎంఎస్ అప్ నందు ఫార్మర్ అప్ రైతులు మొబైల్ నందు డౌన్లోడ్ చేయించటం జరిగిందని,వాటిఉపయోగాలు రైతులు వివరించటం జరిగిందని.ఎరువులు తగ్గించుకుని ప్రకృతి సేద్యం ( జీవామృతం, ఘన జీవామృతం) వంటి కాషాయాల, తయారు చేసే పద్ధతులు రైతులకు వివరించటం జరిగిందని. ఇప్పటికీ పిఎండిఎస్( తొలకరి వర్షాలకు ముందే) నవ ధాన్యాలు రైతులు చేత వేయించటం జరిగిందన్నారు. ఇవే కాకుండా పచ్చ రొట్ట విత్తనాలు జనుము జీలిగ పిల్లి పెసర సుమారు 4700 కేజీల వరకు రైతుకౌబ్( 90 శాతం రాయితీ పై పంపిణీ చెయ్యటం జరిగిందన్నారు.గంజాయి సాగుకు రైతులను దూరంగా ఉంచేందుకు ప్రత్యమయ పంటల వైపు వాళ్ళని ఉత్సాహ పరచటం జరిగిందని ఆయన తెలిపారు.వారికి రాగులు వరి ( 90 శాతం రాయితీ పై పంపిణీ చెయ్యటం ) జరిగిందని. అదే విధంగా ఉద్యాన పంటల వైపు ఎఫ్ పి ఓ గ్రూపులను ఏర్పరిచి అవకాడో రాంబూటన్ వంటి మొక్కలు రాయితీ పై ఇవ్వటం జరుగుతుందని. సోమవారం "రైతన్న మీకోసం " కార్యక్రమ అన్ని రైతు సేవ కేంద్రాల పరిధిలో నిర్వహించడం జరిగిందన్నారు. కిలగాడ పంచాయతీ తరిగెడ గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమ చెయ్యటం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వి ఏ ఏ నరేమని, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రాజు, సుబ్బారావు, రైతులు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

## పత్రికలలో బడానేతలు .. ప్రజల్లో స్థానిక కార్యకర్తలు



**కొయ్యూరు, జూన్ 22, ప్రభాతవార్త:**

తమ తమ రాజకీయ పార్టీ బలోపేతం కోసం స్థానిక కార్యకర్తలతో పాటు స్థానిక పంచాయతీ స్థాయి నేతలు ఆరాట పడుతుంటే, వారి కష్టాన్ని క్రెడిట్ చోరీ చేస్తూ వివిధ రాజకీయ పార్టీలకు చెందిన బడానేతలు పత్రికా ప్రకటనలతో ఆడంబరానికి పోతున్నట్టు స్థానికంగా విమర్శలు వినబడుతు న్నాయి. మండలంలో అధికార టిడిపి, ప్రతిపక్ష వైసిపి లతోపాటు జనసేన, బిజెపి, సిపిఐ, సిపిఎం, భారత్ ఆదివాసి పార్టీలు తమ తమ ఉనికిని చాటుకునే దిశగా ప్రయాణిస్తున్నాయి. అయితే ఈ ప్రయాణంలో స్థానిక పంచాయితీ స్థాయి నేతలు, కార్యకర్తలే కీలక పాత్ర పోషిస్తూ, నిత్యం స్థానిక ప్రజల్లో ఉంటూ, వారి సమస్యలు వింటూ, వారి సాధకబాధకాల్లో పాలుపంచుకుంటూ తమ తమ పార్టీల బలోపేతానికి కృషి చేస్తుండగా, మరోవైపు ఆ బలోపేతం తమ వల్లే జరిగినట్టు బడా నేతలు పత్రికలలో ప్రచారాలకు పోతున్నారు. దీనిపై మండలంలోని వివిధ పంచాయతీలలో స్థానిక ప్రజలు విడ్డూరంగా చర్చించుకోవడం కనిపించింది. స్థానిక నేతలు తమ తమ రాజకీయ పార్టీల ఉనికి కోసం పాటుపడుతుంటే, కొంతమంది బడా నేతలు మాత్రం తమ ఉనికి కోసం పాకులాడుతున్నట్టు కనిపిస్తోందని స్థానికులు విమర్శిస్తున్నారు. మండల కేంద్రంలో ఎంతోమంది బడా రాజకీయ నేతలు ఉన్నప్పటికీ నేటికీ మండలంలో ప్రధాన సమస్యలైన కాకరపాడు నుండి కొయ్యూరు వరకు డబుల్ రోడ్డు, మండల కేంద్రంలో గ్యాస్ గోడౌన్ వంటి వాటిని సాధించడంలో మాత్రం పూర్తిగా వెనకబడినట్టు స్థానికులు విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో రానున్న స్థానిక, పంచాయతీ ఎన్నికల గెలుపు, ఓటములు స్థానిక నేతల, కార్యకర్తల పైనే ఆధారపడి ఉంటుంది తప్పా, బడా నేతలంతా దమ్మిలేనని గ్రామాలలో విమర్శలు వినబడుతున్నాయి.

## అంబటి రాంబాబు పద్ధతి మార్చుకో : చైర్మన్ గంగులయ్య



**పాడేరు,జూన్22,ప్రభాతవార్త:**

వైసిపి నాయకుడు మాజీమంత్రి అంబటి రాంబాబు ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను టార్గెట్ చేసి వ్యాఖ్యానించడం పట్ల జానపద కళలు, సృజనాత్మకత అకాడమీ చైర్మన్ వంపూరు గంగులయ్య ఘాటుగా స్పందించారు.వైసిపి నాయకుడు పద్ధతి మార్చుకోవాలని లేని పక్షంలో ప్రజలు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.అధికారం కోల్పోయిన తర్వాత వైసీపీ నాయకులు ప్రజలను మళ్లీ మోసం చేసేందుకు అసత్య ప్రచారాలు చేస్తున్నారనీ చైర్మన్ ఆరోపించారు. ప్రజా తీర్పును గౌరవించకుండా కొందరు వైసీపీ నేతలు కుట్రపూరిత రాజకీయాలకు తెరలేపుతున్నారని, తప్పుడు ఆరోపణలు చేసి రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నిస్తున్నారని గంగులయ్య విమ ర్శించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం పనిచేస్తుంటే, ప్రజల్లో అపోహలు సృష్టించే ప్రయత్నం జరుగుతోం దని ఆయన అన్నారు. ప్రజలు ఇప్పటికే వాస్తవాలను గుర్తించారని, మాయమాటలు చెప్పి మరోసారి ప్రజలను తప్పుదోవ పట్టించడం సాధ్యం కాదని గంగులయ్య స్పష్టం చేశారు. విమర్శలు వాస్తవాల ఆధారంగా ఉండాలని, రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు మానుకోవాలని ఆయన హితవు పలికారు.

## కాలం చెల్లిన వస్తువులు, తినుబండాలను విక్రయించరాదు

### జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ



**పాడేరు,జూన్22, ప్రభాతవార్త:**

గడువు తీరిన ఆహార పదార్థాలు,తినుబండారాలు, వస్తువులను అమ్మకం చేసి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడే వారిపై చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ ఒక ప్రకటనలో తెలిపారు. పాడేరు మండలం లోచలిపుట్టు గ్రామంలో శ్రీ మోదమాంబ పాఠశాల సమీపంలో ఉన్న శ్రీ దుర్గ మోదమాంబ కిరాణా షాపులో గడువు ముగిసిన,నకిలీ ఆహార పదార్థాలను బహిరంగంగా అమ్ముతున్నట్లు తల్లిదండ్రులు, స్థానికులు వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేయగా ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఆమె కాలం చెల్లిన బింగో చిప్స్, చాక్లెట్లు, బిస్కెట్లు వంటి పిల్లలకు ఇష్టమైన చిరుతిళ్లు, ఇతర రకరకాల ప్యాక్ చేసిన ఆహార పదార్థాలు గుర్తించారు. దుకాణం పాఠశాలకు ఆనుకొని ఉండటం ప్రతిరోజూ వందలాది మంది చిన్న పిల్లలు ఈ వస్తువులను కొనుగోలు చేసి నకిలీ ఉత్పత్తులను తినడం వారి ఆరోగ్యానికి తీవ్రమైన ప్రమాదాన్ని కలిగిస్తుందని, తీవ్రమైన ఫుడ్ పాయిజనింగ్ సంఘటనలకు, దీర్ఘకాలిక అనారోగ్యానికి దారి తీసే పరిస్థితులు ఏర్పడుతుందని, షాపులో వస్తువులను పర్యవేక్షణ చేసి, దుకాణ యజమానుదారుని పై చర్యలు తీసుకోవాలని ఫుడ్ సేఫ్టీ, పంచాయతీ అధికారులను ఆదేశించారు.

## ఇద్దరు చిన్నారులు మృతితో బొడ్డగొందిలో ప్రత్యేక వైద్యశిబిరం



**పాడేరు,జూన్22,ప్రభాతవార్త:**

పెదబయలు మండలంలో కుంతుర్ల పంచాయతీ బొడ్డ గొంది లో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు చిన్నారులు అంగురి జీవన్ రాజ్ (7), అంగురి మేరి (9) పచ్చకామెర్లు తో రెండు రోజులు వ్యవధిలో మృత్యువాత పడ్డారు. చిన్నారులకు పాడరా మందు.. ఆర్ఎంపీ వైద్యులు చికిత్సలతో కారణంగా మృతి చెందినట్టు తెలుస్తోంది.ఈ సమాచారం తెలుసుకున్న పెదబయలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్ ఎం డి శ్యాంసుందర్ బొడ్డగొంది సందర్శించారు.గ్రామంలో వ్యాధులకు సంబందించి ఇంటింటా వెళ్లి ఆరా తీశారు. గ్రామంలో సుమారు 40 మందికి డా నిఖిల్ ఆధ్వర్యంలో వైద్యాపరీక్షలు నిర్వహించి వర్షాకాలం కావడంతో కాచిన నీటిని సేవించాలని,మామిడి పండ్లు, పనస పళ్ళు దూరంగా ఉండాలని పరిసరాలు పరిశుభ్రత పాటించాలని నాటు వైద్యం ఆర్ ఎం పి వైద్యానికి మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు గ్రామంలో 70 మందికి రక్త నాలాలు సేకరించి పరీక్షలు చేపించడం జరిగిందని గ్రామంలో జ్వరాలు లేవని నిర్ధారణ చేసారు. కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి సత్యప్రసాద్ ,తదితరులు పాల్గొన్నారు.

## నార్త్ జోన్ పీజీఆర్ఎస్‌కు 8 ఫిర్యాదులు

**మాధవధార,జూన్22:**

జీవీఎంసీ నార్త్ జోన్ ఆఫీసులో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కు 8 వినతులు వచ్చాయి.ఈ వినతులను జోనల్ కమీషనర్ బొడ్డేపల్లి రాము పరిశీలించి లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకొని వినతులు స్వీకరించారు.వీటిలో యూసిడి -2, టౌన్ ప్లానింగ్ -4,ఇంజనీరింగ్ -2 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జోనల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## విమల విద్యాలయాన్ని ప్రభుత్వమే నడపాలి

### -కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్న ఎమ్మెల్యే పల్లా

### -కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన మొల్లి పెంటిరాజు



**గాజువాక, జూన్ 22,ప్రభాతవార్త :**

ఉక్కు నిర్వాసిత కాలనీల్లోని పేద ప్రజలు, కాంట్రాక్ట్ కార్మికుల పిల్లలకు ఉచిత విద్యనందిస్తున్న పెదగంట్యాడ (బీసీ రోడ్డు) 'విశాఖ విమల విద్యాలయం'ను ప్రభుత్వపరంగా నడిపించేందుకు కృషి చేస్తామని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. గత 40 ఏళ్లుగా విశాఖ స్టీల్‌ప్లాంట్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ పాఠశాలను వచ్చే ఏడాది నుంచి నిలిపివేయాలని యాజమాన్యం నిర్ణయించడంతో, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు ఎమ్మెల్యేను కలిసి విన్నవించారు. ఈ నేపథ్యంలో పాఠశాలను ప్రభుత్వమే స్వాధీనం చేసుకుని నడిపించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ మొల్లి పెంటిరాజు ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల బృందం సోమవారం జిల్లా కలెక్టర్ అభిషక్త్ కిషోర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఇటీవల ఉక్కునగరం విమల విద్యాలయాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఎంపీ భరత్ సహకారంతో ప్రభుత్వ పాఠశాలగా మార్చేందుకు తీసుకున్న చర్యల తరహాలోనే, పెదగంట్యాడ పాఠశాల సమస్యను కూడా మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. కలెక్టర్ స్పందిస్తూ సమస్య పరిష్కారానికి సానుకూలంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్కారు భూమి.. కబ్జాదారుల పాలు!

### -ములగాడ తహసీల్దార్‌పై 'చైతన్య యువజన పార్టీ' తీవ్ర ఆరోపణలు

### -కలెక్టరేట్ గ్రీవెన్స్‌లో ఓలేసి ప్రసాదరావు ఫిర్యాదు



**గాజువాక,జూన్ 22,ప్రభాతవార్త :**

ప్రభుత్వ భూములను కాపాడటంలో ములగాడ మండల రెవెన్యూ అధికారి తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని, ఆక్రమణదారులతో చేతులు కలిపి కోట్ల విలువైన సర్కారు స్థలాలను దారదత్తం చేస్తున్నారని భారతీయ చైతన్య యువజన పార్టీ నాయకుడు ఓలేసి ప్రసాదరావు తీవ్ర ఆరోపణలు చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, ఆర్ డి ఓ దిలీప్ చక్రవర్తి లకు ఒక వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఓలేసి ప్రసాదరావు మాట్లాడుతూ, ములగాడ మండల పరిధిలో గతంలో ఏ అధికారి చేయనంతటి అవినీతికి ప్రస్తుత తహసీల్దార్ పాల్పడుతున్నారని మండిపడ్డారు. బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ప్రభుత్వ భూములను ఒక్కొక్కటిగా మాయం చేస్తూ, కబ్జాదారుల నుంచి లక్షలాది రూపాయలు మింగేసి ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టుకున్నారని ఆరోపించారు.

**రూ. 10.కోట్ల భూములు కబ్జా!.**

మండల పరిధిలో జరుగుతున్న భూ దోపిడీ వివరాలను ఆయన ఈ సందర్భంగా బయటపెట్టారు. జీవీఎంసీ 58 వ వార్డ్ ములగాడమండలం సచివాలయం 1086323 పరిధిలోని సర్వే నెంబర్ 21/5లో ఉన్న దాదాపు రూ. 10 కోట్ల విలువైన 10 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాదారుల పాలైందని పేర్కొన్నారు.జీవీఎంసీ 59 వ వార్డ్ న్యూ ఎక్స్‌సర్వీస్‌మెన్ కాలనీ సచివాలయం 1086330 పరిధిలోని సర్వే నెంబర్ 55లో గల సుమారు 1000 గజాల (విలువ రూ. 50 లక్షలు) ప్రభుత్వ స్థలాన్ని అక్రమంగా ఆక్రమించేశారని వివరించారు.ఈ అక్రమాలపై మీడియాలో పుంఖానుపుంఖాలుగా కథనాలు వస్తున్నా, ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినా స్థానిక ఎంఆర్ఓ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక ఉన్న గుట్టు ఏమిటని ఆయన ప్రశ్నించారు. పై కబ్జాలు కు కొమ్ము కాస్తూ సుమారు 20లక్షలు నొక్కేసారని ఆరోపించారు. ప్రస్తుత అధికారి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఆయన ఆస్తులపై సమగ్ర విచారణ జరిపితే మరిన్ని నమ్మలేని నిజాలు బయటపడతాయన్నారు. కోట్ల విలువైన ఈ భూములపై జిల్లా కలెక్టర్, ఆర్డీఓతో పాటు ఏసీబీ ప్రత్యేక దృష్టి సారించి, భావితరాల అవసరాలకు ఉపయోగపడే ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని ఓలేసి ప్రసాదరావు డిమాండ్ చేశారు.

## 62వ వార్డులో ప్రపంచ బ్యాంకు వైస్ ప్రెసిడెంట్ జోహన్నెస్ జుట్ సందర్శన



**గాజువాక, జూన్ 22, ప్రభాతవార్త :**

ప్రపంచ బ్యాంకు దక్షిణాసియా ప్రాంత వైస్ ప్రెసిడెంట్ జోహన్నెస్ జుట్ సోమవారం విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో పర్యటించారు. జీవీఎంసీ 62వ వార్డు త్రినాధపురం పరిధిలోని మోడల్ స్కూల్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్శన సందర్భంగా పాఠశాలలోని మౌలిక వసతులు, డిజిటల్ విద్యా విధానం, విద్యార్థులకు అందుతున్న విద్యా ప్రమాణాలను ఆయన పరిశీలించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో ముచ్చటించి విద్యాబోధన తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహాయంతో చేపడుతున్న పలు మానవ వనరుల అభివృద్ధి, విద్యా రంగ ప్రాజెక్టుల పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించడంలో భాగంగానే ఈ పర్యటన సాగినట్లు సమాచారం. కార్యక్రమంలో వార్డ్ టీడీపీ అధ్యక్షులు మజ్జి మాలినాయుడు,పాఠశాల సిబ్బంది, స్థానిక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు నిత్యావసరాలు అందజేత



**విశాఖపట్నం జూన్ 22 ప్రభాతవార్త**

అక్కయ్యపాలెం జీవీఎంసీ హై స్కూల్ ప్రక్కనగల కోన కుంచయ్య చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయ ప్రాంగణంలో కోన కుంచయ్య చారిటబుల్ ట్రస్ట్ తరఫున సేవా కార్యక్రమాలలో భాగంగా కోన మహాలక్ష్మి అమ్మగారి 3వ వర్ధంతి సందర్భంగా జీవీఎంసీ స్కూల్ పరిధిలో వీధులు శుభ్రం చేసేవారికి మరియు వాచ్మాన్లుగా పనిచేసేవారికి నిరుపేదలకు మొత్తం వంద మందికి 50 వేల రూపాయల విలువచేసే నిత్యావసర సరుకులతో పాటు మధ్యాహ్నం భోజన సదుపాయం కల్పించడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని కోన కుంచయ్య చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు ప్రేమ పాఠశాలల కరస్పాండెంట్ కోన జగదీశ్వరరావు నిర్వహించగా , ట్రస్ట్ సభ్యులు కోన కృష్ణ కుమారి , కోన మురళీ కృష్ణ , కోన లక్ష్మి , క్రిష్ణ కళ్యాణి , కుషాల్ కార్తిక్ , కుసుమేష్ కేశవ్ , రవికుమార్ , తదితరులు పాల్గొన్నారు.

## ధ్యాన కేంద్రంలో యోగా దినోత్సవం




**గాజువాక, జూన్ 22, ప్రభాతవార్త :**

గాజువాక స్వతంత్రనగర్‌లోని శ్రీ వినాయక పిరమిడ్ ధ్యాన కేంద్రంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బ్రహ్మర్షి పితామహ పత్రీజీ ఆశీస్సులతో, జయలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి 76వ వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు, భీమనేని వంశీ కిరణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వంశీ కిరణ్ మాట్లాడుతూ.. యోగా సాధన వల్ల ఒత్తిడి, ఆందోళనలు తగ్గి మానసిక ప్రశాంతత లభిస్తుందని, శరీరాన్ని దృఢంగా ఉంచేందుకు తోడ్పడుతుందని అన్నారు. దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరికీ ధ్యానం, యోగా ఎంతో అవసరమని కార్పొరేటర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. అనంతరం యోగా మాస్టర్ అప్పలనాయుడు ఆధ్వర్యంలో పలు ఆసనాలు వేయించారు. కార్యక్రమంలో యోగా మాస్టర్లు రమేష్, శ్రీనివాస్, ప్రతినిధులు పీఎస్ఎన్ మూర్తి, జీఎస్ఎన్ మూర్తి, సుకన్య, అప్పలరాజు, లక్ష్మి తదితర పిరమిడ్ మాస్టర్లు పాల్గొన్నారు.

## పేద రోగులకు వరం సీఎంఆర్ఎఫ్ : ఎమ్మెల్యే

**కవిటి, జూన్ 22, ప్రభాతవార్త :**



పేద రోగులకు వరం సీఎంఆరఎఫ్ అంటూ ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. మండలం కవిటి పంచాయతీ రామయ్యపుట్టగ గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నియోజవర్గానికి చెందిన 12 మంది రోగులకు సుమారు 13 లక్షల రూపాయల సీఎంఆరఎఫ్ నిధులను చెక్కుల రూపంలో అందించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీతో పాటు సీఎంఆరఎఫ్ నిధులను కూడా అధిక మొత్తంలో అందించే ఘనత కూటమి ప్రభుత్వాన్నిదని అన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బెందాళం రమేష్, పెద్దలు పొల్లాయి లక్ష్మణమూర్తి, పోలాయి కృష్ణ, పోల్లాయి సింహాచలం, ఏఎంసీ డైరెక్టర్ పి.ఢిల్లమ్మ, టి.దశరథ రామమూర్తి, టి.మోహన్ రావు, పోల్లాయి హరి, పి.దుర్యోధన, పి.డొంబురు, ఈ.గోపాల్‌తోపాటు పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

### తిరుమలలో వెంకన్న స్వామిని దర్శించుకున్న టిడిపి అధికార ప్రతినిధి జయశ్రీ దంపతులు



**వీరఘట్టం, జూన్ 22, ప్రభాతవార్త :**

నియోజకవర్గంలో ప్రజలందరూ సుభిక్షంగా, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ తిరుమలలోని శ్రీ వేంకటేశ్వర స్వామిని వేడుకున్నారు తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంటు మహిళా అధికార ప్రతినిధి ముగిది జయశ్రీ, అప్పలనాయుడు దంపతులు. వీరు సోమవారం తిరుమలలో స్వామివారిని ప్రత్యేకంగా విఐపి బ్రేక్ దర్శనంలో దర్శించుకున్నారు. నియోజకవర్గంలోని ప్రజలు, కర్షకులు, మహిళలు, బడుగు బలహీన వర్గాలు ప్రజలందరూ కూటమి ప్రభుత్వ హయాంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చల్లగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు వారు తెలిపారు. వారందరికీ ప్రభుత్వ పథకాలు అందేటట్లు, భవిష్యత్తులో కూటమి ప్రభుత్వమే హవా కొనసాగించే విధంగా దేవుడుని వేడుకున్నామని, అలాగే భవిష్యత్తులో నియోజకవర్గం ఇన్‌చార్జ్ పడాల భూదేవి ఎన్నో పదవులు అలంకరించాలని స్వామివారిని ప్రత్యేకంగా వేడుకున్నట్లు వారు తెలిపారు.

### విజయనగరం దగ్గర రోడ్డు ప్రమాదం..

## తాతతోపాటు మనవడు మృతి

### కంచిలి గ్రామంలో విషాద ఛాయలు



**కంచిలి, జూన్ 22, ప్రభాతవార్త:**

విజయనగరం జిల్లా భోగాపురం మండలం పోలిపల్లి జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో కంచిలికి చెందిన తాత, మనవడు మృత్యువాత పడ్డారు. సుమారు 40 సంవత్సరాల క్రితం లారీ రేడియేటర్ మెకానిక్ పనులు చేస్తూ రాజమండ్రి నుంచి కంచిలి వచ్చి పాత జాతీయ రహదారిపై మన్యాల సూరిబాబు భార్య లక్ష్మితో నివాసం ఏర్పరచుకున్నారు. ఆయనకు ముగ్గురు కుమార్తెలు. తరువాత బైపాస్ రోడ్డు రావడంతో వ్యాపారాలు లేక కంచిలి రైల్వే స్టేషన్ వద్ద చెప్పులు దుకాణం వ్యాపారం చేసుకున్నాడు. కొద్ది రోజులు గడిచాక కుమార్తెలకు వివాహం చేశాడు. సాఫీగా సాగుతున్న జీవితంలో కొద్దిరోజుల క్రితం సూరిబాబుకు అనారోగ్యం తోడవడంతో విశాఖపట్నంలో చికిత్సలు పొందుతున్నాడు. సోమవారం సూరిబాబు భార్య లక్ష్మితో కలిసి తన రెండవ అల్లుడు రాపాక కిషోర్, కుమార్తె రాపాక ఉమామహేశ్వరి, 18 నెలల వయసుగల మనవడు సాత్విక్ పెద్ద కుమార్తె కూతురు నేహాతో కలిసి అల్లుడు కారులో విశాఖపట్నం ప్రయాణిస్తుండగా మార్గమధ్యంలో కారు అదుపుతప్పి పక్క రోడ్డులో వస్తున్న లారీని ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న సూరిబాబు, మనవుడు సాత్విక్ అక్కడికక్కడే మరణించారు. మిగతా వాళ్ళకు కూడా బలమైన గాయాలైనట్లు తెలుస్తోంది. సూరిబాబు కంచిలిలో ప్రతి ఒక్కరితో ఎంతో సరదాగా గడిపేవారిని ప్రతి ఒక్కరికి మర్యాదతో మాట్లాడుతుంటే వారిని పలువురు పేర్కొన్నారు. సూరిబాబు, మనుమడు మృతి చెందడంతో అందరూ కన్నీటి పర్యంతమవుతున్నారు.

## బెల్లుపడ వరదగట్టు నిర్మాణానికి రూ.70 లక్షలు



**ఇచ్ఛాపురం, జూన్ 22, ప్రభాతవార్త:**

బెల్లుపడ బహుదా వరద గట్టు (రక్షణ గోడ) నిర్మాణానికి 70 లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయి. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ బాబు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కలెక్టర్ ప్రజా దర్బార్ గ్రీవెన్స్‌లో బెల్లుపడ రక్షణ గోడ (వరదగట్టు) నిర్మించమని జిల్లా తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మాజీ కౌన్సిలర్, అన్నా క్యాంటీన్ చైర్మన్ ఆశి లీలారాణి వినతిపత్రం అందజేశారు. ఇటీవల కలెక్టర్‌కి ఇచ్చిన దరఖాస్తుకి స్పందించి 70 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు మంజూరు పత్రం నీటిపారుదల శాఖ జేఈ మధుసూదన్ పాణిగ్రహి అందజేశారు. వర్క్ ఇన్‌స్పెక్టర్ వరహాల రాజు పాల్గొన్నారు. నిధులు మంజూరు చేసినందుకు అశోక్‌బాబుకి ఇచ్ఛాపురం ప్రజలు తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

## మాదకద్రవ్యాలు వద్దు... విద్యే ముద్దు

**వీరఘట్టం, జూన్ 22, ప్రభాతవార్త:**



మాదకద్రవ్యాలు వద్దు విద్యే ముద్దు అనే నినాదంతో విద్యార్థులు విద్య నభ్యసించాలని స్థానిక ఎస్సై షణ్ముఖరావు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని గంగంపేట గిరిజన ఆశ్రమం పాఠశాలలో 'నశా ముక్త భారత్ సప్తాహ' కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, వాటి వల్ల వ్యక్తిగత, కుటుంబ మరియు సామాజిక జీవితాలపై పడి ప్రతికూల ప్రభావాల గురించి అవగాహన కల్పించారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. అలాగే డ్రగ్స్, గంజాయి, మద్యం మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం చట్టరీత్యా నేరమని, వాటి అక్రమ రవాణా మరియు వినియోగాన్ని అరికట్టేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎవరైనా మాదక ద్రవ్యాల విక్రయం లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి, సమాజాన్ని మత్తు పదార్థాల రహితంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయ సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

## బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం : కూన



**ఆమదాలవలస, జూన్ 22, (ప్రభాతవార్త):**

నియోజకవర్గంలో పొందూరు మండలం తానేం గ్రామనకి చెందిన పట్టా ప్రభాకర్ లబ్ధిదారుని కుటుంబానికి సోమవారం రూ.2.28 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఎమ్మెల్యే కూన రవికుమార్ ఇంటికి వెళ్లి అందజేశారు. వైద్య ఖర్చులకోసం ముఖ్యమంత్రి సహాయ నిధి అందించాలని ప్రభాకర్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే రవికుమార్‌కు విన్నవించుకున్నారు. వారి విన్నపాన్ని ఎమ్మెల్యే ముఖ్యమంత్రి కార్యాలయానికి అందించారు. ఈ దరఖాస్తులు పరిశీలించిన ముఖ్యమంత్రి కార్యాలయం సహాయనిధి మంజూరు చేశారు. సీఎం సహాయనిధి చెక్కులను వైద్య చికిత్స నిమిత్తం ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని అన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తుందన్నారు. మండల పార్టీ నాయకులు చిగురుపల్లి రామ్మోహన్‌రావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 8వ వార్డ్ బి.ఆర్ నగర్‌కు రూ.2 కోట్లు 73 లక్షలు మంజూరు

**ఆమదాలవలస, జూన్ 22, (ప్రభాతవార్త) :**



పురపాలక సంఘంలో 8వ వార్డు బి ఆర్ నగర్ ఏరియాలో ఉన్న అన్ని వీధులలో సీసీ కాలువలు నిర్మించుటకు సుమారు రూ.2కోట్ల 74 లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీలో 8వ వార్డులో నాణ్యత ప్రమాణాలతో సిసి కాలువలు నిర్మించాలని అధికారులకు కోరారు. ఈ నిధులు విడుదలకు సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పురపాలక శాఖ మంత్రి పి.నారాయణకు ఎమ్మెల్యే రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## హెల్మెట్ ధరించడం ప్రతి ఒక్కరి బాధ్యత

**కోటబొమ్మాళి, జూన్ 22 ప్రభాతవార్త:**

మండలం సౌడం గ్రామంలో ఎస్ ఎస్ ఎస్ నిజ స్నేహితులు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ అధినేత తమ్మినేని రవికుమార్ నేతృత్వంలో 20 హెల్మెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కే.శ్రీనివాసరావు, ఎసఐ సత్యనారాయణ, జయవర్ధన్ ముఖ్య అతిథులుగా హాజరై వారి చేతుల మీదుగా వాహనదారులకు హెల్మెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.

## సీతంపేట ఐటిడిఏ పీజీఆర్ఎస్‌కు 53 వినతులు

**సీతంపేట, జూన్ 22, ప్రభాతవార్త:**



సీతంపేట ఐటిడీఏ ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాలకొండ నియోజకవర్గం శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణ హాజరై గిరిజన ప్రజల నుంచి 53 వినతులు స్వీకరించారు. కొండాడ గ్రామానికి చెందిన సవర వెంకయ్య పవర్ వీడర్ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. గొట్టిపల్లి గ్రామానికి చెందిన నిమ్మక రామకృష్ణ గొట్టిపల్లి ఆశ్రమ పాఠశాలలో పదో తరగతిని కొనసాగించాలని, కొత్తగూడ గ్రామానికి చెందిన తురకన్న గ్రామానికి రోడ్డు సదుపాయం కల్పించాలని, రసూల్ పేట గ్రామానికి చెందిన సవర చిన్నారావు రచ్చబండ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. గొయిది గ్రామానికి చెందిన సవర రామారావు మంచినీటి కొళాయి మంజూరు చేయాలని, సిలగాం గ్రామానికి చెందిన చంద్రరావు ఉపాధి హామీ ద్వారా ఫారం ఫౌండ్ మంజూరు చేయాలని, కారిగూడ గ్రామానికి చెందిన ఆరిక రైకన్న మినీ ట్రాక్టర్ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పీహెచఓ వెంకట గణేష్, వ్యవసాయ శాఖ ఏడి రత్నకుమారి ఏవో వాహిని, డిఈ నాగభూషణ్, డిప్యూటీ డిఇఓ పాలక నారాయడు. తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గర్భాన సత్తిబాబు, పాలకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ బిడ్డక సంధ్యారాణి వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## దొంగను పట్టుకొన్న పోలీసులు

## చోరీ చేసిన 13 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

**పలాస, జూన్ 22, ప్రభాతవార్త:**

జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఇటీవల దొంగతనానికి గురైన 13 ద్విచక్ర వాహనాలను కాశీబుగ్గ పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు అడిషనల్ ఎస్పీ పి.శ్రీనివాసరావు సోమవారం సాయంత్రం కాశీబుగ్గలో జరిగిన మీడియా సమావేశంలో తెలిపారు. పలాస మండలం కంబిరిగాం జంక్షన్ వద్ద కాశీబుగ్గ సీఐ రామకృష్ణ తన సిబ్బందితో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా పెదంచల గ్రామానికి చెందిన నాతమిరి రఘునాదన్(31) దొంగతనం చేసిన ఓ వాహనంతో పట్టుబడ్డాడు. అనంతరం తనదైన శైలిలో పోలీసులు విచారణ చేపట్టగా, వివిధ ప్రాంతాలలో దొంగతనానికి పాల్పడిన 12 వాహనాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కాగా ఇతనిపై గతంలో 18 దొంగతనం కేసులు ఉన్నాయన్నారు. ఈ కేసులో ప్రతిభ చూపించిన సిఐ రామకృష్ణతో పాటు ఎస్సైలు సునీల్, నరసింహమూర్తి, సిబ్బందికి త్వరలో రివార్డులు అందజేస్తామన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**పలాస, జూన్ 22, ప్రభాతవార్త:**

పలాస పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. స్థానికుల వివరాల ప్రకారం మున్సిపల్ వీధికి చెందిన కుమ్మరి రామారావు అనే వ్యక్తి రోడ్డుపై వెళ్తుండగా అక్కడ ఆగి ఉన్న మున్సిపల్ ట్రాక్టర్‌ను ఢీకొన్నాడు. ప్రమాదాన్ని గమనించిన సమీపంలోని ఆటో యూనియన్ సభ్యులు వెంటనే స్పందించి తీవ్రంగా గాయపడిన రామారావును చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన మృతి చెందినట్లు సమాచారం. ఈ ఘటన విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టారు. రామారావు మృతితో ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. స్థానికులు కూడా ఈ ఘటనపై ఆవేదన వ్యక్తం. చేశారు. ఈ ఘటనపై కాశీబుగ్గ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు సేకరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఓల్టేజీ సమస్యను పరిష్కరించాలి

### ఆవేదన వ్యక్తం చేసిన బుచ్చంపేట గ్రామస్తులు

**రాజాం, జూన్ 22, ప్రభాతవార్త:**



రాజాం మండలం బుచ్చంపేట గ్రామంలో ఏర్పడిన విద్యుత్ లో ఓల్టేజీ సమస్యను తక్షణం పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. విద్యుత్ కనెక్షన్లు పెరగడంతో లో ఓల్టేజీ సమస్య బాగా పెరగిందని పేర్కొన్నారు. దీంతో ఇళ్లలోని విద్యుత్ ఉపకరణాలు కొన్ని కాలిపోతుండగా, మరి కొన్ని అసలు పని చేయడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయంపై విద్యుత్ అధికారులకు చాలా సార్లు తెలిపినా పట్టించుకోవడం లేదని తెలిపారు. ఎక్కడా లో ఓల్టేజీ సమస్య రానివ్వమని చెబుతున్న అధికారులు ఇక్కడ మాత్రం ఎందుకు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే విద్యుత్ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి వోల్టేజ్ సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



## శ్మశానానికి ప్రహరీ మంజూరు చేయాలి

**కంచిలి, జూన్ 22 ప్రభాతవార్త :**

కంచిలి పంచాయతీ పరిధి గొల్ల కంచిలి వద్ద గల స్మశానంకు ప్రహరీ మంజూరు చేయాలని పలువురు కోరుతున్నారు. ఎన్నో దశాబ్దాలుగా ప్రహరీ లేని స్మశానంలో దహన సంస్కారం చేసేటప్పుడు చుట్టుపక్కల వారికి చాలా ఇబ్బందులు కలుగుతున్నాయని, శవాలు కాలేటప్పుడు రాకపోకలు సాగించే ప్రజలకు స్మశానం వైపు చూస్తే భయాందోళన కలుగుతుందని పలువురు పేర్కొంటున్నారు. ఎన్నోసార్లు ఈ స్మశాన వాటికకు ప్రహరీ మంజూరు చేయాలని అధికారులకు కోరినా.. పట్టించుకోవడం లేదని పంచాయతీ ప్రజలు పేర్కొంటున్నారు.

## మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన

**ఇచ్ఛాపురం, జూన్ 22 ప్రభాతవార్త:**




స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణ అధ్యక్షతన మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా అనే కార్యక్రమంపై విద్యార్థిని విద్యార్థులకు సోమవారం అవగాహన నిర్వహించారు. కార్యక్రమంలో ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ బి.మధుకుమార్, ఎస్సై ఎన్.కృష్ణారావులు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు బానిస కావడం వలన యువత బలైపోతున్నారని, శారీరక, మానసిక రుగ్మతలు పాలై జీవితం అంధకారం చేసుకుంటున్నారని తెలిపారు. ఎన్‌డిపిఎస్ చట్టం ప్రకారం డ్రగ్స్ అమ్మడం, వాడటం నేరమని ఎన్‌సిబి డ్రగ్స్ అరికట్టడానికి ప్రయత్నిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాసరావు, దుర్యోధన, శివకుమార్, రాజేంద్రకుమార్, భగవతి, బృందావనం, రాధ, ఎన్.ఎస్.ఎస్. పీఓ సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటల సాగు ద్వారా అధిక ఆదాయం



**కోటబొమ్మాళి, జూన్ 22, ప్రభాతవార్త:**

ఖరీఫ్‌లో రైతులు సాగు చేస్తున్న వరి పంటకు ప్రత్యామ్నాయ పంటలు ద్వారా రైతులకు తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం వస్తుందని టెక్కలి వ్యవసాయ సహాయ సంచాలకులు కె.జగన్మోహన్‌రావు రైతులకు వివరించారు. ఆయన సోమవారం మండలం చిట్టేవలస, నిమ్మాడ గ్రామాల్లో రైతన్న మీ కోసం అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో రైతులు వరి పంటలో దీర్ఘకాలిక రకాలు కాకుండా స్వల్ప మరియు మధ్యస్థ కాలపరిమిత రకాలు సాగు చేసుకోవాలని, ప్రకృతి వ్యవసాయ పద్దతులు ద్వారా భూసారం పెంచుకోవడం ద్వారా నేలలో తీమను నిల్వ ఉంచడం వలన కరువు పరిస్థితులను అధిగమించవచ్చని రైతులకు వివరించారు. రైతులకు ఏపీఏఐయంఎస్ 2.0 యాప్ ద్వారా ఖరీఫ్‌కు కావాల్సిన యూరియ, డీఏపీలను రైతులకు అందజేయడం జరుగుతుందని రైతులు ఈ యాప్‌లో నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. అలాగే అధిక యూరియా వాడకం వలన కలిగే అనార్థలను రైతులకు వివరించారు. ఏవో ఎస్.గోవిందరావు, వీఏఏలు టి.శ్రావణి, వి.బాలక్రిష్ణ, రైతులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

**కంచిలి, జూన్ 22 ప్రభాతవార్త**



కంచిలి మండలం, కేశరపడ పంచాయతీ గ్రామానికి చెందిన మెండ హేమావతి మాతృమూర్తి కీశే రవాడ లక్ష్మమ్మ (70) ఇటీవ అనారోగ్యంతో మృతి చెందారు. అలాగే చిన్నకొజ్జిరియా పంచాయతీ, చంద్రుపుట్టుగ గ్రామానికి చెందిన చెత్తా భువన్ (60) ఇటీవ కిడ్నీ వ్యాధితో పోరాడుతూ మృతి చెందారు. పెద్ద శ్రీరాంపురం పంచాయతీకి చెందిన దుద్ది విశ్వనాథం మాతృమూర్తి దుద్ది హేమలత (55) ఇటీవ గుండె సమస్యతో స్వర్గప్రాప్తి పొందారు. వారి చిత్రపటాలకు నివాళులు అర్పించారు. ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ దుర్గాసి ధర్మారావు, రాష్ట్ర వైఎస్సార్‌సీపీ చేనేత విభాగ ప్రధానకార్యదర్శి కొనపల సురేష్, నియోజకవర్గ పంచాయతీ రాజ్ విభాగ అధ్యక్షులు పలికిల జయరాం, మండల వైసీపీ యువజన విభాగ అధ్యక్షులు మడ్డు అభి యాదవ్, సీనియర్ సోషల్ మీడియా పర్సన్ డొక్కర హేమరాజు, స్థానిక సర్పంచ్ ప్రతినిధి కప్పల యుగంధర్, మాజీ వైస్ సర్పంచ్ చెత్తా మదనయ్య,వైసీపీ నాయకులు తలగాన భాస్కర్ రావు, పత్రి చిరంజీవి, స్థానిక పెద్దలు, యువకులు ఉన్నారు.

# శ్రీకాకుళం వార్త



## పల్స్ పోలియోపై అవగాహన సదస్సు

**జలుమూరు, జూన్ 22, ప్రభాతవార్త**



మండలంలోని జలుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జూన్ 28న పల్స్ పోలియోపై సోమవారం అవగాహన సదస్సు ను నిర్వహించి నట్లు వైద్యాధికారి సుజాత పేర్కొన్నారు. పల్స్ పోలియో చుక్కలను ప్రభుత్వ పాఠశాలల్లోనూ, అంగన్వాడీ కేంద్రాలలోనూ, బస్టాండ్‌లోను, రైల్వే స్టేషన్‌లోనూ వేస్తున్నట్లు వైద్యాధికారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమస్త ఎంపీడీవో బంట్రోతు చిన్నమ్మడు అధ్యక్షతన గురువిల్లి సుజాత, అహల్య వైద్యాధికారులు కొన్ని సూచన చేశారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి తేదీ28న పోలియో చుక్కలు వేస్తున్నట్లు తెలిపారు. ప్రయాణంలో ఉన్నవారికి బస్టాండ్ ల్లో,రైల్వే స్టేషన్లో పోలియో చుక్కల కేంద్రమును ఏర్పాటు చేయబడునవి. ఇటుక బట్టీలు కట్టడాలు, వ్యవసాయ కూలీలు, సంతలలో, మురికి వాడలలో రాళ్లు కొట్టే పిల్లలకు కూడా మొబైల్ టీం ద్వారా పోలియో చుక్కలు వేస్తున్నట్లు తెలిపారు. 18 టీమ్స్ ద్వారా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బమ్మిడి మాధవరావు, సిహెచఓ పద్మావతి, హెచ్ ఎస్ చిన్న రాజులు, హెచ్ ఏ చిన్నారావు, శ్రీనివాసరావు, ఎమ్మెల్ హెచ్పిఎస్, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నిధుల దుర్వినియోగంపై బహిరంగ విచారణ చేపట్టాలి



### -వైసీపీ నాయకులు డిమాండ్

**రణస్థలం, జూన్ 22, ప్రభాతవార్త :**

పారిశ్రామికవాడ పైడిభీమవరం పంచాయతీకి చెందిన సాదారణ నిధులు దుర్వినియోగానికి పాల్పడిన సూత్రధారులు, పాత్రధారులపై జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు బహిరంగ విచారణ జరపాలని పైడిభీమవరం పంచాయతీకి చెందిన వైసీపీ నాయకులు, మాజీ సర్పంచ్ లంకలపల్లి ప్రసాద్(సివిల్ ప్రసాద్),ఎంపీటీసీలు మునగాల దుర్గారావు, ఆకుల శ్రీనివాసరావు, వార్డు మెంబర్లు చిన్నా, శ్రీను సోమవారం డిమాండ్ చేశారు. పైడిభీమవరం పంచాయతీకి చెందిన సాధారణ నిధుల దుర్వినియోగంపై వారు సోమవారం పైడిభీమవరంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. పైడిభీమవరం పంచాయతీలో గత ఏడాది మే నెల నాటికి సుమారు 9.50 కోట్లు రూపాయలు సాదారణ నిధులు నిల్వ ఉండగా, ఆ నిధులను ఎటువంటి నిబంధనలు పాటించకుండా ప్రైవేటు వ్యక్తుల ఖాతాలో పలుమార్లు జమ చేసుకొని సమారు 7.50 కోట్లు రూపాయలు దుర్వినియోగం చేశారని, దుర్వినియోగమైన సాధారణ నిధులపై బహిరంగ విచారణ చేపట్టి అందుకు భాద్యులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాడమే కాకుండా,దుర్వినియోగమైన నిధులను వారి నుండి రికవరీ చేసి, తిరిగి పంచాయతీ ఖాతాలో జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ భారీ నిధుల గోల్‌మాల్‌పై సోమవారం "వార్త" దినపత్రికలో ప్రత్యేక కథనం ప్రచురితం కావడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

## రికార్డులు స్వాధీనం చేసుకున్న డిప్యూటీ ఎంపీడీఓ

**రణస్థలం, జూన్ 22 ప్రభాతవార్త**

మండలంలోని పారిశ్రామికవాడ పైడిభీమవరం పంచాయతీకి చెందిన రూ7.50 కోట్లు సాధారణ నిధులు దుర్వినియోగం కావడంతో సోమవారం రణస్థలం డిప్యూటీ ఎంపీడీఓ ప్రసాదరావు అందుకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. రికార్డులను పరిశీలించి జిల్లా అధికారికి నివేదిక సమర్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. నిధుల దుర్వినియోగంపై "వార్త " దినపత్రికలో ప్రత్యేక కథనం ప్రచురితం కావడం గమనార్హం.

## గిరిజన రైతుల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

**సీతంపేట, జూన్ 22, ప్రభాతవార్త :**



గిరిజన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో ప్రభుత్వం మత్స్యకారులకు గిరిజన రైతులకు వ్యవసాయ యంత్రాలను స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ పంపిణీ చేశారు. సోమవారం ఐటీడీఏ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో సంప్రదాయ వ్యవసాయం నుంచి ఆధునిక వ్యవసాయ విధానాల వైపు రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. వ్యవసాయంలో యాంత్రీకరణ పెరగడం ద్వారా సాగు వ్యయాలు తగ్గడంతో పాటు ఉత్పాదకత కూడా పెరుగుతుందని తెలిపారు. అలాగే, ఏజెన్సీ ప్రాంతాల్లో జీవనాధారంగా చేపల వేటపై ఆధారపడుతున్న గిరిజన మత్స్యకారులకు ఆధునిక సదుపాయాలు కల్పించడం వారి ఆదాయాన్ని గణనీయంగా పెంచడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. చేపలను తాజాగా వినియోగదారులకు చేరవేయడానికి ఐస్ బాక్స్‌లు, రవాణా సౌకర్యం కోసం టీవీఎస్ ఎక్సెల్ వాహనాలు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఉద్యానవనాల అధికారి వెంకట గణేష్, జిల్లా మత్స్యశాఖ అధికారి సంతోష్, ఏవో సునీల్, అగ్రికల్చర్ ఏడి రత్న కుమారి, ఏవో వాహిని, గర్భాన సత్తిబాబు. ఇమరక పవన్ బిడ్డిక సంధ్యారాణి. చందరావు ప్రసాదరావు స్థానిక ప్రజా ప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పంటలకు అధిక ఎరువుల వాడకం అనర్థమే

### -కలివరంలో రైతన్న మీకోసం కార్యక్రమం : ఏవో మోహన్ రావు



**ఆమదాలవలస, జూన్ 22, (ప్రభాతవార్త) :**

పంటలకు అధిక ఎరువుల వాడకం వలన దిగుబడులపై ప్రభావం చూపుతోందని మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు తెలిపారు. మండలంలో కలివరం రైతు సేవ కేంద్రం పరిధిలో తమ్మయ్యపేట గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రైతులకు ఎల్నినో ప్రభావం గురించి, ఎల్నినో ను ఎదుర్కొనే పంటలు సాగు గురించి వివరించారు. రైతులందరికీ ఏపీ ఎయిమ్స్ యాప్ ద్వారా ఎరువులు పంపిణీ జరుగుతుందని తెలియజేశారు. రైతులందరూ సాగు చేసిన పంటలు వివరాలు రైతు సేవ కేంద్రం వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు. పంటలకు అధికంగా యూరియా వాడటం వలన కలిగే నష్టాలను వివరించారు. పొటాష్ వాడటం వలన గింజ నాణ్యత, అధిక మిల్లింగ్ క్వాలిటీ వస్తుందని తెలియజేశారు. మెట్ట ప్రాంతాల్లో వరి పంట కాకుండా అపరాలు, ఉద్యానవన పంటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బి.సత్యం, ఎంపీడీవో మెట్ట వైకుంఠరావు, విఏఏ సువ్వారి రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.

## పంటల మార్పిడిపై రైతులకు అవగాహన

**మెళియాపుట్టి, జూన్ 22 ప్రభాతవార్త:**



మెళియాపుట్టి మండలంలో 21 రైతు సేవ కేంద్రాల పరిధిలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మెళియాపుట్టి మండలం జోడూరు రైతు సేవ కేంద్ర పరిధిలో మారేడుకోట గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, పిఎసిఎస్ చైర్మన్ సలాన మోహన్ రావు పాల్గొన్నారు. ఏపీఎయిమ్స్ ద్వారా రైతులకు యూరియా మరియు డిఏపి అందించడం జరుగుతుందని తెలియజేశారు. తమకు అవసరమైన ఎరువులను రైతులు పండిస్తున్న పంట మరియు విస్తీర్ణం బట్టి అందించడం జరుగుతుందని తెలియజేశారు. యూరియా డిఎపి కొనుగోలు చేయటానికి ముందు రైతు వివరాలను సరి చూసుకొని ఏవైనా మార్పులు చేర్పులు ఉంటే చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పల్లవి మండల టిడిపి అధ్యక్షులు నంబల వెంకట్రావు, రాజు, బసవ పరమేశ్వర్ రెడ్డి ,మాజీ సర్పంచ్ శ్రీను, మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.



## సంతబొమ్మాళిలో రైతన్నా.. మీకోసం

**సంతబొమ్మాళి, జూన్ 22 ప్రభాతవార్త:**

రైతుల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా ప్రతిష్టాత్మకంగా అమలు జేస్తున్న అన్నదాత సుఖీభవ, పి ఎం కిసాన్ వంటి పథకాల పట్ల సమగ్ర అవగాహనకై రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నామని మండల వ్యవసాయాధికారి రాళ్లపేట అప్పారావు తెలిపారు. సంతబొమ్మాళి పి.ఏ. సి.ఎస్ చైర్మన్ కూచెట్టి కాంతారావు మాట్లాడుతూ పథకాల పట్ల అవగాహనకు రైతు చెంతకు వెళ్లడం శుభపరిణామం అన్నారు. ఎం.పి.డి.ఓ జయంత్ ప్రసాద్ మాట్లాడుతూ కార్యక్రమం మండలంలోని అన్ని గ్రామాల్లో జరుపుతామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి గొండు శ్రీధర్, వి.ఏ.ఏ కూన శశిభూషణరావు , స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మెండ అప్పారావు, పప్పు కృష్ణ, అభ్యుదయ రైతులు కుసుమురు లక్ష్మణరావు, శేఖర్, సాంబమూర్తి, చిన్నారావు పాల్గొన్నారు.

23 - 6Pg9th cheli.qxd:23 - 6Pg9th cheli.qxd 1/1/02 6:24 AM Page 1





## బేబీ బ్లూస్ నిర్లక్ష్యం చేయవద్దు

మన జీవితాల్లోకి పిల్లలు తెచ్చే ఆనందం ఎక్కువే. అయితే, ఈ క్రమంలో తల్లిలో ఏర్పడే శారీరక, మానసిక మార్పులు బేబీ బ్లూస్‌కి కారణమవుతాయి. అంటే, తెలియని ఆందోళన, కుంగుబాటు, సైకోసిస్ లాంటి సమస్యలెన్నో వారిని ఉక్కిరిబిక్కిరి చేయడం, ప్రపంచ వ్యాప్తంగా 10 శాతం గర్భిణులు, 13 శాతం బాలింతలు ఇటువంటి మానసిక సమస్యలు బారిన పడుతున్నట్లు తాజా లాన్సెట్ రిపోర్టు నివేదించింది. అభివృద్ధి చెందిన దేశాల్లోనూ 5 నుంచి 25 శాతం తల్లుల ఆత్మహత్యలకు కారణం ఇదేనట. సుమారు 85 శాతం మహిళల్లో ఈ లక్షణాలు కనిపిస్తు న్నాయట. అయితే, అందులో 70 శ్రాతం మంది వాటిని గుర్తించలేక బయటకు చెప్పలేకపోతు న్నారట. దీని ప్రభావం బిడ్డ ఆరోగ్యంపైన పడడంతో పాటు, తల్లీబిడ్డ మధ్య బంధం ఏర్పడ డంలోనూ సమస్యలు ఎదుం˘వుతున్నాయట. దీర్ఘకాలంలో ఇది పిల్లలపై శారీరకంగా, మానసికంగా, భావోద్వేగాల పరంగానూ ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే ఆ సమయంలో తల్లికి తగిన సహకారం అందిస్తూ మానసిక ఆరోగ్యానికి తోడ్పడాల్సిన అవసరం కుటుంబ సభ్యులపై ఉంటుంది. అందుకోసం ఇలాంటి సమస్యలేమైనా ఉంటే వాటి గురించి బహిరంగంగా చర్చించడం, అవగాహన కలిగించడం, మొదట్లోనే గుర్తించి చికిత్స చేయించడం లాంటివి చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. అప్పుడే తల్లీబిడ్డా ఆరోగ్యంగా ఉంటారు.

## మొండి మరకలు మాయం !

మనం తయారుచేసే ప్రతి కూరలోనూ పసుపు వేయడం సహజం. ఈ క్రమంలో కొన్నాళ్లకు ఆ పాత్ర లోపలి వైపు పసుపు పచ్చగా మారిపోవడం, మెరుపు కోల్పోవడం.. వంటివి గమనిస్తుంటాం. ఇక ఈ మరకలు స్టీల్ స్క్రబ్బర్‌తో ఎంత రుద్దినా ఓ పట్టాన వదలవు. మరి ఇలాంటి మొండి మరకల్ని తొలగిం చాలంటే కొన్ని చిట్కాలు ఉపయోగపడతాయి. ◷ రెండు కప్పుల నీటికి, పావు కప్పు గ్లిజరిన్, మరో పావు కప్పు లిక్విడ్ సోప్‌ను జతచేసి మిశ్రమంగా తయారుచేసుకోవాలి. ఇందులో ఒక క్లాత్ ముంచి. దాంతో పసుపు మరకల ఉన్న పాత్ర లోపలి భాగంలో ఈ మిశ్రమాన్ని పూయాలి. పావుగంట తర్వాత డిష్‌వాషింగ్ లిక్విడ్‌తో ఒకసారి రుద్ది వేడి నీటితో శుభ్రం చేస్తే మరకవదలిపోతుంది. ◷. నిమ్మలోని ఆమ్ల గుణాలకు ఎలాంటి మరకనైనా తొలగించే శక్తి ఉంటుంది. అందుకే దీన్ని సహజ క్లీనర్‌గా పరిగణిస్తాం. వేడినీళ్లలో కొంచెం నిమ్మరసం కలిపి ఆ మిశ్రమాన్ని పసుపు మరక ఉన్న పాత్రలో నింపాలి. రాత్రంతా అలాగే ఉంచి ఉదయాన్నే అన్ని గిన్నెలతో పాటు సాధారణంగా శుభ్రం చేస్తే సరిపోతుంది.ఇక్కడ నిమ్మ రసానికి బదులు వెనిగర్ కూడా వాడచ్చు. ◷ బేకింగ్ సోడాలో కొద్దికొద్దిగా నీళ్లు పోస్తూ పేస్ట్‌లా తయారుచేసుకోవాలి. దీన్ని పసుపు మరకలున్న పాత్ర లోపలి వైపు పూయాలి. అరగంట తర్వాత స్క్రబ్బర్‌తో రుద్ది సాధారణ డిష్ వాష్ లిక్విడ్‌తో శుభ్రం చేస్తే మరక వదిలి పోతుంది. ◷ హైడ్రో జన్ పెరాక్సైడ్‌తోనూ పాత్రలపై పడిన పసుపు మరకల్ని తొలగించచ్చు. ఈ క్రమంలో మరక ఉన్న చోట కొన్ని చుక్కల ఈ ద్రావణాన్ని వేసి.. పావుగంట పాటు పక్కన పెట్టేయాలి. ఆపై సాధారణంగా కడిగేస్తే ఫలితం ఉంటుంది. ◷ పసుపు మరకలున్న పాత్రల్లో బ్లీచ్-నీళ్లు కలిపి తయారుచేసిన ద్రావణాన్ని నింపాలి. కొన్ని నిమిషాల తర్వాత స్క్రబ్బర్‌తో రుద్ది కడిగేస్తే సరిపోతుంది. ↖ పాత్రపై పడిన పసుపు మరకను తొలగించ డానికి టూత్ పేస్ట్‌ని కూడా ఉపయో గించచ్చు. ఈ క్రమంలో కొద్దిగా పేస్ట్‌ను మరక ఉన్న చోట మందంగా పూయాలి. అరగంట తర్వాత పొడి క్లాత్‌తో రుద్ది సాధారణ డిష్‌వాషింగ్ లిక్విడ్‌తో శుభ్రం చేయచ్చు. ◷ రెండు వంతులవేడి నీటికి ఒక వంతు వెనిగర్ లేదా బ్లీచ్‌ని కలిపి ఈ మిశ్రమాన్ని పసుపు మరక ఉన్న పాత్రలో నింపాలి. రాత్రంతా అలాగే వదిలేసి ఉదయాన్నే సాధారణ సోప్‌తో కడిగేస్తే ఫలితం ఉంటుంది. ఈ చిట్కా గ్లాస్, సెరామిక్.. వంటి పాత్రలకూ వర్తిస్తుంది. ◻



## మీలో మీరేనా ఐనా.. మంచిదే !!





ఇతరులతో మాట కలిపి సంభాషణా చాతుర్యంతో స్నేహం బంధాన్ని పెంచు కుంటే ఎంత లాభమో మనలో మనం మాట్లాడుకుంటూ స్వయం చోదకత సాధిస్తే కూడా అంతే లాభమంటున్నారు పరిశోధ కులు. 'స్వీయ సంభాషణను' వింతగా చూడటం కానీ అధిక్షేపించడం కానీ తగదంటున్నారు పరిశోధకులు మరచిపోతామనుకున్న విషయాలను గుర్తు చేసుకుంటూ తమలో తాము గట్టిగా మాట్లాడుకుంటున్న సందర్భాలు ఉంటే కంగారు పడాల్సిన అవసరమేమీ లేదు. అది కూడా వారి మంచికేనట. అదేమీ వింత అలవాటు కాదు. మీ మెదడు పనితీరులో ఇది సహజమైన భాగంగా గుర్తించండి. ఇలా మీతో మీరు మాట్లాడుకోవడం 'ఏకాగ్రత'ను పెంచుతుం దని తెలుసుకోండి. మనసులో ఆలోచించు కోవడమా, దానిని తలచు కోవడమూ మీకు మంచిదే. చూసిన వాళ్లో, విన్న వాళ్లో ఏదైనా అనుకుంటారని వెనుకంజ వేయద్దు సుమీ! బ్రిటన్‌లోని బాంగోర్ యూనివర్సిటీకి చెందిన సైకాలజిస్టులు నిర్వహించిన పరిశోధనలో కొన్ని ఆసక్తికర విషయాలను వెలుగులోకి తెచ్చారు. ఇదొక ప్రత్యక్ష ప్రయోగాత్మక పరిశోధన అన్నమాట. సమర్థంగా మనం చెప్పు కొన్న మాటలను మనమే వినడం వల్ల మన మెదడు ఆ సూచనలను మరింత స్పష్టంగా చురుకుగా స్వీకరిస్తుందని పరిశోధకులు అంచనా. అయ్యో! ఫోన్ ఎక్కడ పెట్టానో, నా మతిమండ.. అనుకుంటూనే తాను అంతక్రితం ఎక్కెడెక్కడ తిరిగారో ఎవరెవరితో మాట్లాడినదీ గుర్తుకు తెచ్చుకుంటారు. అదేదో రుగ్మతకు సంకేతం అనుకునేరు. అదే కాదు. అలా అనుకుంటూ వెతుక్కుంటే మంచిదేనని ఈ అధ్యయనం చెబుతోంది. అంటే మాటల రూపంలో మెదడుకు సంకేతం ఇవ్వడం వల్ల కళ్ల దృష్టి కూడా ఆ వస్తువు పైనే ఎక్కువగా కేంద్రీకృతమవుతుందని పరిశోధకులు గుర్తించారు. అందుకే ఏదైనా వస్తువు కోసం వెతుకుతున్నప్పుడు 'మీలో మీరే' మాట్లాడు కోవడం సహజమే కాదు ప్రయోజనకరమే. ఒకవేళ ఇలాంటి అలవాట్లున్నా చిన్నతనంలోనే అలవాటవుతాయి కనుక పెద్దగా కంగారు పడనక్కర్లేదు. మనసు బాహ్యాంతరాళం లోంచి పుట్టే ఆలోచనలను మనమేమీ నియంత్రించలేం. అయినా దానిన వలన ప్రయోజనమే కనుక స్వాగతించాల్సిందే. ఒక్కొక్కప్పుడు వంటగదు లోంచి మాటలు వినబడితే ఎవరు? ఏమిటి? ఎవరూ లేకుండానే నా ఇల్లాలు 'తనలో తానే' మాట్లాడుకుంటోందేమిటని భర్త మహాశయుడు అనుకోవడం కూడా కద్దు. అది కూడా 'పని'లో భాగమేనని సరిపెట్టుకుకోవాల్సిందే. రెండు నుంచి ఏడు సంవత్సరాల మధ్య పిల్లల్లో ఇలాంటి అలవాటు ఎక్కువగా కనపిస్తుందని పరిశోధనలు చెబుతున్నాయి. ఈ అల వాటున్న వారిలో స్వీయ నిర్ణయాలు తీసుకోవడంలో పనుల సంపూర్తి, భావోద్వేగాలను నియంత్రణలో ఎంతగానో సాయపడు తుంది. వయసు పెరిగే కొద్దీ ఈ స్వీయ సంభాషణ మనసును వేగవతంగా పనిచేయిస్తుంది. కనుక అలవాటు స్వీటు. స్వీటుగానే ధ్వనిస్తుంది. దీంతో భావోద్వేగ ఒత్తిడి కొంత తగ్గడమే కాదు పరిస్థితిని మరింత చక్కగా అంచనా వేయగలుగుతుంది. ◻

## ప్రాయశ్చిత్తం

పూర్వం సత్యవర్ష మహర్షి అనే జ్ఞాని అరణ్యంలో కుటీరం ఏర్పరచుకుని, వేద పాఠాలు నేర్చేవాడు. ఒకసారి ఓ శిష్యుడు 'గురుదేవా! ఎంతోకాలంగా నన్నొక సంశయం పట్టిపీడిస్తోంది. దాన్ని తీర్చాల్సిందిగా ప్రార్థిస్తున్నాను అంటూ చేతులు జోడించాడు. ఏమిటో చెప్పమన్నారాయన. అయ్యా! దేవేంద్రుడిది తేజోమయమైన దివ్యదేహం. అహల్యది మట్టితో కూడినది. ఈ రెండు దేహాలకూ సాంగత్యం కుదరదు కదా! మరీ దీన్నెలా అర్థం చేసుకోవాలి? అనడిగాడు. నాయనా! అహల్య భావపరమైన మోహానికి పాల్పడింది. అందువల్ల భర్త శపించాడు. సంవత్సరాల తరబడి ఆమె ఆకలిదప్పులు లేని ఒక శిలామూర్తిగా ఉండిపోయింది. అలా ప్రాయశ్చిత్తం చేసుకోవడం వల్ల తన మానసిక దోషాన్ని సంపూర్ణంగా ప్రక్షాళన చేసుకుంది. అది చాలక. పరమ పావనమైన శ్రీరామచంద్రుడి పాదస్పర్శకూ నోచుకుంది. అందువల్లే ఆమె కడిగిన ముత్యంలా ప్రకాశించింది. పతివ్రతా శిరోమణుల్లో తొలి స్థానం అందుకుని పూజ్యురాలయ్యింది. కేవలం మానసిక దోషానికే అంత ప్రాయశ్చిత్తం చేసుకున్నదంటే.. ఇక మనలాంటి సామాన్యులు ఎంత అప్రమత్తంగా ఉండాలో ఎన్ని జాగ్రత్తలు తీసుకోవాలో అహల్యగాథ తెలియచేస్తుంది అంటూ వివరించాడు సత్యవర్ష మహర్షి. ◻

## రోజుకో అరటి పండు బహు చక్కగా !



ఏడాది పొడవునా దొరికేదీ, ఎంతగానో మేలు చేసేది ఏదంటే.. అది కచ్చితంగా అరటిపండే ఈ పండు తినడం వల్ల ఎన్నెన్ని ప్రయోజనాలున్నాయో చూడండి. పొటాషియం, మెగ్నీషి యం, మాంగనీస్, రిబోఫ్లేవిన్ ఫొలేట్, కాపర్, పీచు, బి 6, సి-విటమిన్లతో ఇది మంచి పోషకాహారం. తిన్న ఆహారాన్ని త్వరగా జీర్ణం చేస్తుంది రక్తపోటును అదుపులో ఉంచుతుంది. గుండె జబ్బులను రానివ్వదు. మనసుకు ఆహ్లాదం కలిగిస్తుంది. జ్ఞాపకశక్తిని పెంచుతుంది. ఇందులోని యంటీ ఆక్సిడెంట్స్ నొప్పి, వాపులను తగ్గించి.. మొత్తంగా శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. హార్మోన్లను క్రమబద్ధం చేస్తుంది. అరటిపండు మూత్ర పిండాల్లో సమస్యలను నివారిస్తుంది. వ్యాయామం చేసిన తర్వాత ఒక అరటిపండు తినడం అలవాటు చేసు కుంటే నీరసం తగ్గి, తక్షణ శక్తి వస్తుంది. ఇంత మేలు చేసే అరటిపండు ఎంతో రుచిగా కూడా ఉంటుంది. కనుక ఇష్టంగానే తినేయొచ్చు. దీన్ని ఓట్‌మీల్, మిల్క్‌షేక్, స్మూథీ, సలాడ్స్‌లోనూ వేసుకోవచ్చు. స్వీట్లు చేయొచ్చు. ఇన్ని లాభాలున్నప్ప టికీ అలుర్జీలు, ఉబ్బసం, సైనస్ లాంటి ఇబ్బందులేమైనా ఉండి బాధపడుతుంటే మాత్రం అరటిపండుకు అరగించొద్దు! .

## కలబందతో మొటిమలకు చెక్ !



చర్మానికి చల్లదనాన్ని అందించడమే కాదు. మోముపై ఏర్పడిన మొటిమలు, మచ్చల్ని తగ్గించడం లోనూ కలబందను మించిన ఔషధం మరొకటి లేదని చెప్పడంలో సందేహం లేదు అందుకే దీన్ని వివిధ రకాల సౌందర్య ఉత్పత్తుల తయారీలో ఉపయోగిస్తుంటారు. ఈ క్రమంలో కలబందతో పాటు ఇంట్లో లభించే కొన్ని పదార్థాలను కలిపి ఫేస్‌ప్యాక్ ఎలా తయారు చేసుకోవాలి మూడు టేబుల్‌స్పూన్ల కలబంద గుజ్జుకు రెండు టేబుల్‌స్పూన్ల పసుపు, రెండు టేబుల్‌స్పూన్ల రోజ్‌వాటర్ కలిపి మిక్సీ పట్టుకోవాలి. ఇందులో టేబుల్‌స్పూన్ శెనగపిండి వేసి మరోసారి మిక్సీ పట్టుకోవాలి. అవసరమైతే ఇందులో మరికొంత రోజ్‌వాటర్ లేదంటే శనగపిండి వేసుకొని పేస్ట్‌లాగా చేసుకోవలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసుకొని 20 నిమిషాల పాటు ఉంచి ఆపై గోరువెచ్చటి నీళ్లతో శుభ్రం చేసు కోవాలి. ఇలా తరచూ చేయడం వల్ల మొటిమల సమస్యను ఇట్టే తగ్గించుకోవచ్చును.

## 'టీఎఫ్ సిసి షార్ట్ ఫిలిం ఫెస్టివల్ అవార్డ్



'టీఎఫ్ సీసీ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ అవార్డ్స్ 2026' ప్రధానోత్సవ కార్యక్రమం.. ఎంట్రీలు పంపిన వారిలో చాలా టాలెంట్ ఉంది, వారికి ఇండస్ట్రీలో అవకాశాలు కల్పించేందుకు ప్రయత్నిస్తాం టీఎఫ్ సీసీ ఛైర్మన్ డా.ప్రతాని రామకృష్ణ గౌడ్.."టీఎఫ్ సీసీ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ అవార్డ్స్ 2026" ప్రధానోత్సవ కార్యక్రమం ఆదివారం హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఛైర్మన్ డా. ప్రతాని రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జ్యూరీ ఛైర్ పర్సన్ ఇంద్రజ పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వచ్చే ఏడాది నుంచి మొదటి బహుమతి లక్ష రూపాయలు అందిస్తామని డా. ప్రతాని రామకృష్ణగౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎఫ్ సీసీ ఛైర్మన్ డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడి 12ఏళ్లైన సందర్భంగా "టీఎఫ్ సీసీ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ అవార్డ్స్ 2026'నిర్వహించాలని ముందుకొచ్చాం. అవార్డ్స్ ప్రకటించిన 15 రోజుల్లోనే విజయవంతంగా కార్యక్రమం నిర్వహించగలిగాం. దాదాపు 60కి పైగా ఎంట్రీలు వచ్చాయి. జ్యూరీ ఛైర్ పర్సన్ ఇంద్రజ గారు ఎంట్రీలను శ్రద్ధగా పరిశీలించి, ప్రతి షార్ట్ ఫిలింను చూసి విజేతలను ఎంపిక చేశారు. జ్యూరీ ఛైర్ పర్సన్ ఇంద్రజ మాట్లాడుతూ కొత్త టాలెంట్ ను ఎంకరేజ్ చేయాలని మంచి ఉద్దేశంతో రామకృష్ణ గౌడ్ గారు "టీఎఫ్ సీసీ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ అవార్డ్స్ 2026" కార్యక్రమం చేపట్టారు. . అలాంటి వ్యక్తి చేస్తున్న కార్యక్రమం కాబట్టి నేను జ్యూరీ ఛైర్ పర్సన్ గా ఉండేందుకు ముందుకొచ్చాను. సినిమా అనేది మీ కల, మీరు కోరుకునే భవిష్యత్తు. అందుకే జాగ్రత్తగా ప్రతి ఎంట్రీని పరిశీలించి అవార్డ్స్‌కు ఎంపిక చేశాం. . ఇది చాలా పెద్ద బాధ్యతగా ఫీలయ్యాను. మీరు పెట్టుకున్న ఆశలు ఎంత విలువైనవో నాకు తెలుసు. నేను టీవీ కార్యక్రమాలు చేస్తున్నప్పుడు కూడా వారి టాలెంట్ చూసి సర్ ప్రైజ్ అయ్యాను.ఎస్ బీఐ బ్యాంక్‌బోర్డ్ మెంబర్ నరసింహ మాట్లాడుతూ తెలంగాణ ఫిలించాంబర్ స్థాపించి ఎంతోమంది స్థానిక కళాకారులను, సాంకేతిక నిపుణులను రామకృష్ణ గౌడ్ ప్రోత్సహిస్తున్నారు. ఈ "టీఎఫ్ సీసీ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ అవార్డ్స్ 2026" కార్యక్రమం ద్వారా యంగ్ టాలెంట్ కు అవకాశాలు కల్పించే ప్రయత్నం చేయడం అభినందనీయం అన్నారు.

## హనుమాన్ 3డి ట్రైలర్ లాంచ్



హనుమాన్ 3డి మీ అందరినీ ఎంతగానో అలరిస్తుందని ఆశిస్తున్నాను. మళ్లీ థియేటర్లలో 3డీలో చూడటానికి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను: సూపర్ హీరో తేజ సజ్జసూపర్ హీరో తేజ సజ్జ సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ హనుమాన్. ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్ పై కె.నిరంజన్ రెడ్డి నిర్మించిన ఈ సినిమా 2024లో విడుదలై రికార్డ్ బ్రేకింగ్ కలెక్షన్స్‌తో పాన్ ఇండియా ఘన విజయాన్ని సాధించింది. ఈ చిత్రాన్ని జూన్ 25న 3డీలో గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగామేకర్స్ 3డీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహిం చారు. హనుమాన్ 3డీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ మాట్లాడుతూ.. ఈ వేడుకకు విచ్చేసిన మా నిర్మాతలు నిరంజన్‌రెడ్డి , చైతన్య రెడ్డి చాలా ప్యాషనేట్‌గా తెలుగు ప్రేక్షకులకు కొత్త టెక్నాలజీ తో మంచి సినిమా చూపించాలని భావించి హనుమాన్ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పుడు హనుమాన్ 3డి రూపంలో వస్తోంది. దయచేసి మీరందరూ జూన్ 25న థియేటర్లకు వచ్చి సినిమా చూడండి. సూపర్ హీరో తేజ సజ్జ మాట్లాడుతూ.. నేను కూడా మీతో పాటు ఇప్పుడే మొదటిసారి ఈ 3డి ట్రైలర్‌ను చూశాను. నిరంజన్, చైతన్య ఎంతో కష్టపడి దీనిని సిద్ధం చేశారు. నిర్మాత నిరంజన్‌రెడ్డి మాట్లా డుతూ.. మా ఈవెంట్‌కు వచ్చిన సాయిదుర్గ తేజ్ గారికి ధన్యవాదాలు. మీరు హనుమాన్ సినిమా ను 2డిలో ఎంతగా ఆస్వాదిం చారో, 3డిలో కూడా అంతే అద్భుతంగా ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నాను. నిర్మాత చైతన్యరెడ్డి మాట్లా డుతూ.. హనుమాన్ చిత్రానికి ప్రేక్షకులు అందించిన అపార మైన ఆదరణకు ప్రతిగా మేమేం చేయగలమని ఆలోచించి, 3డిలో విడుదల చేయాలని నిర్ణయించుకున్నాం.

## తెర

## యంగ్ టాలెంటెడ్‌తో 'దీవాన'



సెన్సార్ పేరుతో మా క్రియేటివిటీని, మా సినిమా కలను చంపుతున్నారు డైరెక్టర్ శ్రీకాంత్ సంగిశెట్టి.. మా సినిమాలో ముద్దు సీన్స్ లేవు, వయలెంట్ సీన్స్ లేవు. అయినా తి సర్టిఫికెట్ ఇచ్చారు ప్రొడ్యూసర్ వాసుదేవ్ కొప్పినేని.. సరైన సమయంలో సెన్సార్ సర్టిఫికెట్ రాకపోవడం వల్లే "దీవాన' ప్రీమియర్స్ వేయలేకపోయాం హీరో హర్షిత్ రెడ్డి..=యంగ్ టాలెంటెడ్ హీరో హర్షిత్ రెడ్డి నటించిన కొత్త సినిమా "దీవాన". ఈ చిత్రాన్ని అర్వ మీడియా, వీ స్టూడియోస్ బ్యానర్ పై వాసుదేవ్ కొప్పినేని, శ్రీదేవి కార్యంపూడి నిర్మించారు. నటుడు జీవన్ కుమార్ మాట్లాడుతూ ఈ చిత్రంలో నేనొక ఇంపార్టెంట్ రోల్ చేశాను. డైరెక్టర్ శ్రీకాంత్ ఈ సినిమాలోని ప్రతి క్యారెక్టర్ ను బాగా డిజైన్ చేశారు. మ్యూజిక్ డైరెక్టర్ ఈశ్వర్ చంద్ మాట్లాడుతూ దీవాన సినిమా మా ఇరవై ఏళ్ల కల. ఈ రోజు సినిమా చూసి ఎప్పుడో కలిసిన పాత ఫ్రెండ్స్ కూడా ఫోన్స్ చేసి మాట్లాడుతున్నారు. నటి ఝాన్సీ మాట్లాడుతూ దీవాన సినిమాకు ప్రతి థియేటర్ నుంచి సూపర్బ్ రెస్పాన్స్ వస్తోంది. నేను థియేటర్ లో సినిమా చూశాను. గొప్ప ఫీలింగ్ కలిగింది. ప్రొడ్యూసర్ వాసుదేవ్ కొప్పినేని మాట్లాడుతూ ఈ రోజు నాలో చాలా మిక్స్డ్ ఎమోషన్స్ కలుగుతున్నాయి. మంచి సినిమా చేశారంటూ అప్రిషియేషన్స్ తో ఫోన్ కాల్స్ ఆగడం లేదు. ప్రొడ్యూసర్ శ్రీదేవి కార్యంపూడి మాట్లాడుతూ మా మూవీ ప్రీమియర్స్ పడినప్పటి నుంచి ప్రతి ఒక్కరూ సినిమా చాలా బాగుందంటూ అప్రిషియేట్ చేస్తున్నారు. భ్రమరాంభ థియేటర్ పక్కనే మా ఇల్లు. అక్కడ మా మూవీ షో జరుగుతుంటే ప్రేక్షకుల రెస్పాన్స్ మా ఇంటికి వినిపిస్తోంది. డైరెక్టర్ శ్రీకాంత్ సంగిశెట్టి మాట్లాడుతూ తెలుగు ఆడియెన్స్ అభిరుచి మీద నాకు పూర్తిగా నమ్మకం ఉంది. దీవాన సినిమా ఆగదు. శతదినోత్సవం దాకా వెళ్తుంది. మన ప్రేక్షకులు మంచి చిత్రాన్ని తప్పకుండా ఆదరిస్తారు.హీరో హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ మేమొక గొప్ప చిత్రం చేశామని గర్వంగా చెబుతున్నాను. ఈ సినిమా చూస్తే లవ్ అనే కాన్సెప్ట్ తో ఇప్పటి యూత్ లవ్ లో పడతారు. మేము ఒక రియల్ లైఫ్‌ను సినిమాలో చూపించాం. సినిమా చూసి చాలా మంది మెసేజ్ లు పంపుతున్నారు.

## 'ఎల్ జి బీ టీ ఏ లీగల్ బ్యాటిల్' సక్సెస్ మీట్



దర్శకుడు పి.సునీల్ కుమార్ రెడ్డి మంచి ప్రయత్నాన్ని అభినందించిన అతిథులు.. సామాజిక ఇతివృత్తాల నేపథ్యంలో చిత్రాలను రూపొందించే దర్శకుడు పి సునీల్ కుమార్ రవదరెడ్డి శ్రావ్య ఫిల్మ్స్ బ్యానర్ పై సుభాష్ చక్రవర్తి సహ నిర్మాతగా గే, ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల జీవితాల మీద తీసిన కోర్ట్ రూమ్ డ్రామా ఎల్ జి బీ టీ ఏ లీగల్ బ్యాటిల్. ఈ చిత్రంలో ఎల్ శ్రీరామ్, ఎస్తర్ నార్రోన్హ, రాజు ఖేర్, ఆనంద చక్రపాణి , ప్రీతీ నిగమ్ తో పాటు రియల్ ట్రాన్స్‌జెండర్ యాక్టర్స్ ప్రధాన పాత్రలు పోషించారు. నటుడు ఆనంద చక్రపాణి మాట్లాడుతూ ఎన్నో రకాల సినిమాలు వస్తుంటాయి కానీ ఇలాంటి కథతో సినిమా చేయాలంటే ధైర్యం ఉండాలి. మనం చాలా సమస్యల్ని మనకెందుకు అని చూసీ చూడనట్లు వ్యవహారిస్తుంటాం. గే కమ్యూనిస్ట్ యాక్టివిస్ట్ విష్ణు మాట్లాడుతూ మా సినిమా ప్రదర్శితమవుతున్న థియే టర్స్‌లో హౌస్ ఫుల్స్ బోర్డ్స్ చూడటం సంతోషంగా ఉంది. సునీల్ కుమార్ రెడ్డిగారు ఒక మంచి విషయాన్ని ప్రేక్షకులకు, సొసైటీకి చెప్పాలని అనుకున్న ఉద్దేశం నెరవేరిందని అనిపిస్తోంది. తెలంగాణ స్టేట్ ట్రాన్స్ జెండర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లైలా మాట్లా డుతూ "ఎల్ జి బీ టీ ఏ లీగల్ బ్యాటిల్" సినిమాను ఆదరిస్తున్న ప్రేక్షకులకు థ్యాంక్స్ చెబుతున్నాం. నేను ఈ సినిమాలో భాగమవడం సంతోషంగా ఉంది. నటుడు వంశీకృష్ణ మాట్లాడుతూ ఎన్నో సినిమాల ఈవెంట్స్ చూసేందుకు ఇక్కడికి వచ్చినవాడిని. ఇప్పుడు మా సినిమా ఈవెంట్ లో నేను ఈ వేదిక మీద నిల్చుని మాట్లాడటం గర్వంగా ఉంది

## 'ఒక్కడు' 26న రీ రిలీజ్



ఈ నెల 26న రీ రిలీజ్ కు సిద్ధమైన మహేష్ బాబు "ఒక్కడు" ఎక్సైటింగ్‌గా ఫీల్ అవుతున్న దర్శకుడు గుణశేఖర్..సుమంత్ ఆర్ట్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై ఎమ్మెస్ రాజు నిర్మాతగా ప్రముఖ దర్శకుడు గుణశేఖర్ దర్శకత్వంలో 2003లో మహేష్ బాబు హీరోగా ప్రేక్షకులకు ముందుకు వచ్చిన చిత్రం ఒక్కడు. సుమారు 23 సంవత్స రాల తర్వాత ఆంధ్ర, తెలంగాణతో పాటు భారతదేశవ్యాప్తంగా 4రీలో తెలుగులో విడుదలవుతుంది. మహేష్‌బాబు కమ ర్షియల్ యాస్పెక్ట్స్‌లో కర్నూలు కొండారెడ్డి బురుజు అంటే ఒక్కడు సినిమా అన్నట్లు ఒక మార్క్ సృష్టించి ఇండస్ట్రీ అంతా షేక్ చేసే విధంగా అద్భుతమైన విజయం సాధించిన ఈ చిత్రం రాధా మాధవి ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్ సమర్పణలో రామకృష్ణచే జూన్ 26వ రీ రిలీజ్ కానుంది. గుణశేఖర్ కెరియర్ లో అలాగే మహేష్ బాబు కెరియర్ లో ఒక మైల్ స్టోన్‌గా నిలిచిన ఈ చిత్రం ప్రేక్షకులందరికీ మరోసారి అలరించేందుకు రానుంది. భూమిక చావ్లా హీరోయిన్గా నటించిన చిత్రంలో ప్రకాష్‌రాజ్ విలన్ పాత్రలో నటించారు. ముఖేష్ రిషి, తెలంగాణ శకుంతల, అజయ్, గీత, ధర్మవరపు సుబ్రహ్మణ్యం, రాజన్, అచ్యుత్ తదితరులు కీలకపాత్రను పోషించారు.

## 'ది రెడ్ బ్యాగ్' టీజర్ లాంచ్ ఈవెంట్



మెమరీ మేకర్స్ బ్యానర్ మీద హరికృష్ణ సోమిశెట్టి నిర్మాణంలో రవి కుమార్ సీరపు తెరకెక్కించిన చిత్రం˘ది రెడ్ బ్యాగ్. ఈ సినిమాలో కబీర్ సింగ్, ప్రసాద్ బెహరా, రాధ్య, మోనిక, స్నేహ సింగ్, ఆకాంక్ష, ఈషాన్ శంకర్, అవినాష్ బాదల్, భార్గవి, రాశీ తదితరులు ముఖ్య పాత్రలను పోషించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన ప్రతీ కంటెంట్ సినిమాపై ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేశాయి. ఆదివారం నాడు ది రెడ్ బ్యాగ్ టీజర్‌ను ఏపీ ఇండస్ట్రీస్, కామర్స్, ఫుడ్ ప్రాసెసింగ్ మినిస్టర్ టీజీ భరత్ రిలీజ్ చేశారు. ఈ మేరకు నిర్వహించిన టీజర్ లాంఛ్ ఈవెంట్‌లో మంత్రి టిజి భరత్ మాట్లాడుతూ.. 'ది రెడ్ బ్యాగ్' టీజర్ అద్భుతంగా ఉంది. మా కర్నూలు నుంచి వచ్చిన హరి గారు తీసిన ఈ చిత్రం పెద్ద విజయం సాధించాలి. మా రెడ్ బుక్ గురించి ఇండియా వ్యాప్తంగా తెలుసు. అలానే ఈ 'ది రెడ్ బ్యాగ్' మూవీ కూడా ఇండియా అంతా సౌండ్ చేయాలి. కర్నూలులోనే అత్యధిక భాగంగా షూటింగ్ చేశారు. ప్రముఖ దర్శకుడు నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. .. 'ది రెడ్ బ్యాగ్' టీజర్ లాంచ్‌కు వచ్చిన టీజీ భరత్‌కి ధన్యవాదాలు. ఇలాంటి వినూత్న చిత్రాలు తప్పకుండా విజయవంతం అవ్వాలి. దర్శకుడు రవి కుమార్ సీరపు మాట్లాడుతూ.. 'ది రైడ్ బ్యాగ్' చిత్రం లైఫ్ టైం ఇంపాక్ట్ చూపిస్తుంది. ఈ మూవీ చూసిన తరువాత మీరు ఎక్కడ రెడ్ బ్యాగ్‌ని చూసినా మా ˘ది రెడ్ బ్యాగ్ సినిమా గుర్తుకు వస్తుంది. నిర్మాత హరికృష్ణ సోమిశెట్టి మాట్లాడుతూ..'ది రెడ్ బ్యాగ్' సినిమాకి సపోర్ట్ చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మూవీ చాలా బాగా వచ్చింది. టీజర్ అందరికీ నచ్చే ఉంటుందని భావిస్తున్నాను.˘ం సాధించాలి. మా రెడ్ బుక్ గురించి ఇండియా వ్యాప్తంగా తెలుసు. అలానే ఈ 'ది రెడ్ బ్యాగ్' మూవీ కూడా ఇండియా అంతా సౌండ్ చేయాలి. కర్నూలులోనే అత్యధిక భాగంగా షూటింగ్ చేశారు .ప్రముఖ దర్శకుడు నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. .. 'ది రెడ్ బ్యాగ్' టీజర్ లాంచ్‌కు వచ్చిన టీజీ భరత్‌కి ధన్యవాదాలు. ఇలాంటి వినూత్న చిత్రాలు తప్పకుండా విజయవంతం అవ్వాలి.

23vzm15:23vzm15.qxd 22-06-2026 23:54 Page 1



## సమతుల్య ఎరువుల వినియోగం ప్రయోజనకరం

### వ్యవసాయ శాఖ జెడి రామారావు



నెల్లిమర్ల, జూన్ 22, ప్రభాతవార్త :

సమతుల్య ఎరువులు వినియోగం వలన రైతులు అధిక ప్రయోజనాలు పొందవచ్చని జిల్లా వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు వి టి రామారావు అన్నారు. మండలంలోని కొండవెలగాడ గ్రామంలో మండల వ్యవసాయ అధికారి శ్రీ లక్ష్మీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన "రైతన్నా మీకోసం" ఇంటింటి ప్రచార కార్యక్రమంలో రామారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో రామారావు పాల్గొని రైతులకు పలు ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఎల్-నినో ప్రభావానికి ముందస్తు సన్నద్ధత, దాని ప్రభావాన్ని తగ్గించేందుకు చేపట్టవలసిన చర్యలు, అలాగే పి ఎం డి ఎస్ కిట్ల వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలు గురించి వివరించారు. అదేవిధంగా ఎరువుల పంపిణీలో అమలులో ఉన్న ఆన్‌లైన్ విధానం, సమతుల్య ఎరువుల వినియోగం వల్ల భూసారం పెరగడం, పంటల దిగుబడి మెరుగుపడడం వంటి ప్రయోజనాలను రైతులకు వివరించారు.పంటల వైవిధ్యీకరణ ద్వారా రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా వివిధ పంటలను సాగు చేయడం వల్ల ఆదాయం పెరగడంతో పాటు స్థిరమైన లాభాలు పొందవచ్చని అన్నారు. మండల వ్యవసాయ అధికారిని శ్రీలక్ష్మితో పాటు వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## డప్పు కళాకారుల ప్రదర్శన ద్వారా అవగాహన : టౌన్ సీఐ



సాలూరు, జూన్ 22, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు"నషా ముక్త్ భారత్ అభియాన్" ప్రోగ్రాంలో భాగంగా పట్టణ శివాలయం రోడ్ లో ఉన్న కళ్యాణ మండపంలో మాదక ద్రవ్యాల నివార ణపై టౌన్ సీఐ అప్పలనాయుడు అవగాహన నిర్వహించారు.సోమవారం ఈ కార్యక్రమంలో విశాఖపట్నంకు చెందిన సతీష్ కుమార్ సాంస్కృతిక బృందం పాటలు, డప్పుల ప్రదర్శనలు నిర్వహిస్తూ విద్యార్థులు,యువత ఇంకా ప్రజలకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై పలుజాగ్రత్తలు పాటించాలని సృజనాత్మక కల్పించారు. అలాగే జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,ఇంకా అదనపు ఎస్పీ వెంకటేశ్వరరావు అలాగే ఏఎస్పీ మనీషా రెడ్డి పర్యవేక్షణలో ఈ ప్రోగ్రాం నిర్వహించామని టౌన్ సీఐతెలిపారు.పట్టణ.ఎస్.ఐ.అనిల్ కుమార్,పోలీస్ సిబ్బంది, సత్యసాయి కాలేజీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సారా తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులు అరెస్ట్



కురుపాం, జూన్ 22, ప్రభాతవార్త :

నాటు సారా అక్రముగా తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకొని అరెస్ట్ చేసినట్లే కురుపాం సబ్ ఇన్స్పెక్టర్ పి నారాయణ రావు సోమవారం తెలిపారు.కురుపాం పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా నాటు సారా రవాణా చేస్తున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు నిఘా నిర్వహించి, మీసాల శ్రీకాంత్ అనే నిందితుడిని మూలిగూడ జంక్షన్ వద్ద పట్టుకొని నిందితుని వద్ద నుండి 40 లీటర్ల నాటు సారా, సారా రవాణాకు ఉపయోగించిన ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని అన్నారు.. ఈ మేరకు కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి దర్యాప్తు చేస్తున్నామనిన్నారు దర్యాప్తులో భాగంగా ఈ నేరంలో ప్రమేయం ఉన్న మరో ఇద్దరు నిందితుల వెలగాడ చిన్న రాయుడు, మీసాల దిలీప్‌ను గుర్తించి, అరెస్ట చేశామన్నారు. అరెస్టు చేసిన ముగ్గురు నిందితులను న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా, వారికి రిమాండ్ విధించినట్లు తెలిపారు.అక్రమ మద్యం తయారీ, నిల్వ, రవాణా విక్రయాలపై జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు కొనసాగిస్తోందని, ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని కురుపాం పోలీసులు హెచ్చరించారు.

## 7, 8, 9 తరగతుల్లో ఖాళీ సీట్ల భర్తీకి ప్రవేశ పరీక్ష



భోగాపురం, జూన్ 22, ప్రభాతవార్త :

పీఎం శ్రీ ఏపీ మోడల్ స్కూల్, భోగాపురంలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను 7, 8, 9 తరగతులలో ఖాళీ అయిన సీట్ల భర్తీకి ప్రవేశ పరీక్ష 24-06-2026 (బుధవారం) ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు పాఠశాల ఆవరణలో నిర్వహించబడునని ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పార్వతి తెలిపారు. - 7వ తరగతి -- 3 సీట్లు - 8వ తరగతి -- 2 సీట్లు- 9వ తరగతి -- 1 సీటు, ఈ ఖాళీ సీట్లను ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరూ తప్పనిసరిగా పరీక్షకు హాజరు కావలెను.- 7వ తరగతి -- 47 దరఖాస్తులు- 8వ తరగతి -- 38 దరఖాస్తులు- 9వ తరగతి -- 23 దరఖాస్తులు అందినవి. సీట్ల భర్తీ ప్రక్రియలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్థానికత (లోకల్), మెరిట్ మరియు రోస్టర్ విధానాలను పరిగణనలోకి తీసుకొని ఎంపికలు నిర్వహించబడతాయని ఆమె తెలిపారు.అభ్యర్థులు తమ హాల్ టికెట్లను ఆన్‌లైన్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకుని తీసుకురావచ్చును. హాల్ టికెట్ అందుబాటులో లేని అభ్యర్థులకు పరీక్షా కేంద్రంలో కూడా హాల్ టికెట్లు అందజేయబడతాయి.అర్హులైన అభ్యర్థులు నిర్ణీత తేదీ, సమయాలకు పరీక్షా కేంద్రానికి హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పార్వతి కోరారు.

## మనోళ్లు తాగడంలో ధీరులే ..



శృంగవరపుకోట, జూన్ 22, ప్రభాతవార్త:

గడచిన వేసవి కాలంలో ఏప్రిల్,మే,జూన్ నెలల్లో మండే ఎండలు సూర్యుడు తాండవం మనం చూసే ఉన్నాం ఇంకా అప్పుడప్పుడు చూస్తునే ఉన్నాం.అయితే సూర్యుడు ప్రతాపం కొంత మందికి తగిలితే మరికొంత మంది మందు బాబులకు మాత్రం ఎటువంటి సూర్యుడు ప్రతాపం తగిలేటట్టు కనపడలేదు. ఎందుకంటే మద్యం మత్తులో పూర్తిగా మునిగిపోయినట్లు తెలుస్తోంది.అసలు విషయానికొస్తే మూడు నెలలు కాలంలో వైన్స్ ద్వారా 195.60కోట్లు,బీర్లు ద్వారా 54.17కోట్లు ఆదాయం వచ్చిందని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనాధుడు తెలిపారు.మరి దీని బట్టి చూస్తే జిల్లాలో మందు బాబులు వేసవిలో ప్రభుత్వానికి ఎంత ఆదాయం ఇచ్చారో అర్థమవుతుంది.ఏదైనా తాగడంలో మనోళ్లు దీరులే అన్పిస్తుంది.

## ప్రమాదాలు జరగకుండా వాహనాలు నడపాలి : ఎస్సై



దత్తిరాజేరు, జూన్ 22, ప్రభాత వార్త :

రోడ్డుప్రమాదాలు.బారిన పడకుండా వాహనాల నడపాలని ఎస్సై ప్రయోగమూర్తి అన్నారు సోమవారం ఎస్ బూర్జువలసలో ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు ఆటో నడిపేటప్పుడు ఎక్కువ మంది ప్రయాణికులను ఎక్కించరాదన్నారు డ్రైవర్ పక్కన ఎవర్ని కూర్చుని పెట్టకూడదన్నారు సెల్ఫోన్‌లో మాట్లాడుతుండగా ఆటో నడప రాదన్నారు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు రోడ్ మలుపుల వద్ద సిగ్నల్ లైట్ ఆన్ చేసి నెమ్మదిగా ఆటోని నడపాలన్నారు ఆటోకు సంబంధించిన అనుమతి పత్రాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఆయనవెంట కానిస్టేబుల్ పైడితల్లి ఉన్నారు.

## రైతులకు సబ్సిడీ పై విత్తనాలు పంపిణీ



లక్క వరపు కోట, జూన్ 22 (ప్రభాత వార్త ):

మండలం లోని రైతులకు ప్రభుత్వం ఖరీఫ్ సీషన్ కి సంబందించి సబ్సిడీ పై అందిస్తున్న విత్తనాల పంపిణీ కార్యక్రమం సోమవారం ఎంపీడీఓ కార్యాలయం లో మండల వ్యవసాయ అధికారి హరి కృష్ణ అధ్యకతన జరిగింది ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా పాల్గొన్న ఏ ఎం సి చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు మండల టీడీపీ పార్టీ ప్రెసిడెంట్ కరెడ్ల ఈశ్వరరావు లు విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు ఈ సందర్బంగా కరీఫ్ సీషన్ లో సాధారణ రైతులకు అలాగే కౌలు రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు పై అవగాహనా ఏ ఓ హరి కృష్ణ కల్పించారు అలాగే వాతావరణ కేంద్రం తెలిపిన ఎలినినో ప్రభావం వ్యవసాయం పై ఏ విదంగా వుంటుంది వివరించారు ఎపి ఐ ఎం ఎస్ (కార్డు )ద్వారా ఎరువులు పంపిణీ ఏ విధముగా చేస్తారో వివరించారు అన్ని రైతు భరోసా కేంద్రాలలో లభించే విత్తనాలు వాటి ధరలు పై రైతులకు వివరించారు ఈ సందర్బంగా మాజీ జడ్పీటీసీ టీడీపీ పార్టీ ప్రెసిడెంట్ కరెడ్ల ఈశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమము కోసం ఎన్నో పదకాలు ప్రవేశ పెట్టడము జరిగింది అని రైతును రైతు కష్టం ని గుర్తించి వారి కోసం నిరంతరం ఆలోచన చేసేది నాటి టీడీపీ ప్రభుత్వం అలాగే నేటి కూటమి ప్రభుత్వం మాత్రమే అని అన్నారు కార్యక్రమం లో డి టి టి రమేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నెల్లిమర్ల నియోజకవర్గంలో చురుగ్గా 'సర్' ప్రక్రియ



నెల్లిమర్ల, జూన్ 22, ప్రభాతవార్త:

నెల్లిమర్ల నియోజకవర్గంలో ఓటరు జాబితా ప్రత్యేక విస్తృత సవరణ ( సర్) కార్యక్రమం చురుగ్గా సాగుతున్నదని నెల్లిమర్ల నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి ఆశయ్య అన్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఎప్పటికే వాటర్ నమోదు ఫారాలను పంపిణీ చేయడం జరిగిందని వివరించారు. నెల్లిమర్ల మండలంలో 58400, పూసపాటిరేగ మండలంలో 55284, డెంకాడ మండలంలో 35695, భోగాపురం మండలంలో 41, 703 వరసి నియోజకవర్గ మొత్తం మీద 1,91,082 ఓటరు నమోదు దరఖాస్తులు పంపిణీ చేసినట్లు వివరించారు. వీటిలో ఎంతవరకు 1565 ఫారాలను డిజిటలైజేషన్ చేసినట్లు తెలిపారు. నియోజకవర్గ ఎన్నికల విభాగం డిప్యూటీ తాసిల్దారు కీర్తన నెల్లిమర్ల మండలంలో అన్ని గ్రామాల్లోని పర్యటిస్తు సర్ కార్యక్రమం అమలు తీరుపై ఆరా తీశారు. గ్రామాల్లో ఎన్యుమినేటర్లకు పలు సూచనలు సలహాలు అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సత్తిబాబు, మధుపాడులో టిడిపి నాయకుడు నల్లం శ్రీనివాసరావు, జరజాపు పేటలో ఎం.ఎం నాయుడు , తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా సమీక్షలో భాగస్వాములు కావాలి



నెల్లిమర్ల, జూన్ 22, ప్రభాతవార్త:

ఓటరు నమోదు, గత ఓటరు జాబితా పై పునః సమీక్ష ( సర్) కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు అయి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పూసపాటిరేగ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, జనసేన పార్టీ నాయకుడు ఎం. ఎం. నాయుడు సూచించారు. ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఆదేశాల మేరకు నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధిలోని జర్జాపుపేటలో 17వ బూత్ నంబర్, 19వ వార్డులో బి ఎల్ ఓ సౌజన్యతో కలిసి సోమవారం ఆయన ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వారు ఇంటింటికీ తిరిగి ప్రజలకు ఓటరు దరఖాస్తు ఫారం నింపే విధానంపై స్వయంగా అవగాహన కల్పించారు. ఓటరు నమోదుకు అవసరమైన పత్రాలు, ఫారం సరిగ్గా నింపే పద్ధతి, ఎడమచేతి వైపు లేదా కుడిచేతి వైపు బాక్సులలో సరైన గుర్తు వేయు విధానం వంటి అన్ని విషయాలను సమగ్రంగా వివరించారు.ప్రజలకు వారి ప్రజాస్వామ్య హక్కును ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు చేసుకుని, ప్రజాస్వామ్య పండుగలో పాలుపంచుకోవాలని నాయుడు సూచించారు.

## మాదక ద్రవ్యాల వినియోగం, నష్టంపై అవగాహన



పాచిపెంట, జూన్ 22, ప్రభాతవార్త:

మాదక ద్రవ్యాలు వినియోగం వల్ల నష్టాలను సాలూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి రామకృష్ణ విద్యార్థులకు అవగాహన కల్పించారు. మండలంలో పి కోనవలస ప్రభుత్వ జూనియర్ ట్రైబల్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు.సాలూరు రూరల్ సీఐ పీ రామకృష్ణ , పాచిపెంట ఎస్ఐ ఎల్ అర్జున్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వలన దుష్ఫలితాలను కలిగే నష్టాల పైన క్షుణ్ణంగా విద్యార్థులకు వివరించారు. నశముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. అలాగే విద్యార్థులు మాధక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. మాదక ద్రవ్యాల సమాచారం తెలిస్తే తెలియజేయాలని కోరారు. మన మండలాన్ని, జిల్లాని, రాష్ట్రాన్ని, దేశాన్ని డ్రగ్స్ రహితం తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యల సమాచారం తెలుస్తే పోలీసులకు తెలియజేయా కోరారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



రామభద్రపురం, జూన్ 22, ప్రభాత వార్త :


రైతులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని టీడీపీ రాష్ట్ర విభాగం నాయకులు కనిమెరక శంకరరావు తెలిపారు. మండల పరిధిలోని బూసాయవలస రైతు సేవా కేంద్రంలో సోమవారం రైతులకు వరి విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే రైతులందరికి అన్నదాతా సుఖీభవ పథకం కింద రూ.7వేలు మొదటి విడతయగా జమచేశారని తెలిపారు. అలాగే రైతులకు రాయితీపై వరి విత్తనాలు, వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట వేస్తుం దన్నారు. మండల వ్యవసాయాధికారి అమరా శివ మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో వరి విత్తనాలు క్వింటాకు వెయ్యి రూపాయల సబ్సిడీ అందిస్తున్నామని, స్ప్రింకర్లు, డ్రిప్ ఇరిగేషన్కు రాయితీ కల్పిస్తున్నామని, ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ ఇన్చార్జ్ గంట సాయి, వ్యవసాయ విస్తరణాధికారి బి.రాజశేఖర్, జి. శరత్, రైతులు కేతిరెడ్డి వేణు మనకు పాపారావు శంకర్రావు పాల్గొన్నారు.

## అర్బన్ రైతుసేవా కేంద్రంలో రైతన్న మీకోసం : ఏఓ శిరీషా

సాలూరు, జూన్ 22, ప్రభాతవార్త :

సాలూరు మండలం కూర్మరాజుపేట అర్బన్ రైతుసేవా కేంద్రంలో సోమవారం ఏఓ శిరీషా ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు.ఆమె మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రైతన్న మీకోసం వారోత్సవాల్లో భాగంగా ఈ ప్రోగ్రాం చేస్తున్నామన్నారు.దీని ద్వారా రైతులకు సంక్షేమపథకాలు ఇంకా సాంకేతిక సమాచారాన్ని అలాగే మీ వ్యవసాయశాఖ సేవలు నేరుగా అందుతాయన్నారు. అంతేకాకుండా సహాయ వ్యవసాయ సంచాలకులు జి.సత్యవతి రైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించడమే కాకుండా అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకాల వివరాలు క్షుణ్ణంగా వివరించారు.వ్యవసాయ శాఖ,సిబ్బంది,రైతుసేవా కేంద్రం సిబ్బంది ఇంకా రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## గురువు కుటుంబానికి శిష్యులు ఆర్థిక చేయూత



గరివిడి, జూన్ 22,ప్రభాత వార్త:

తమకు పాఠాలు చెప్పి తమ ఉన్నతికి పాటుపడి ఇటీవల తనువు చాలించిన గవిడి సత్యం అనే ఉపాధ్యాయుని కుటుంబానికి ఆయన వద్ద పాఠాలు నేర్చిన శిష్యులు 11,500 రూపాయలు ఆర్థిక సాయాన్ని అందించి తమ గురు భక్తిని చాటుకున్నారు. మండలం లోని కోడూరు కి చెందిన గవిడి సత్యం అనే ఉపాధ్యాయులు మానసిక స్థితి సరిలేక పూర్తి స్థాయిలో బడిలో కొనసాగక దీర్ఘ కాలిక శలవు లోనే జీవితానికి శలవు తీసుకున్నారు. పేదరికం తోనే ఆయన జీవితాన్ని ముగించారు.అయితే తన తమ్ముడు సత్యం ఆకలి తీర్చినప్పటికీ జీవిత చరమాంకం లో మాస్టారు గానే కన్నుమూశారు. అన్న ఆకలి తీర్చి పూర్తిగా చితిక పోయిన ఆ కుటుంబానికి శిష్యులు ఆర్థిక సాయాన్ని అందించి చేదోడు గా నిలిచారు.1989--90 మధ్య పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు, సత్యం వద్ద పాఠాలు నేర్చిన కుప్పిలి సత్యనారాయణ, కల్లూరి నతానియల్ కోడూరు గ్రామ స్తులతో కలసి పైకాన్ని అందించారు. సత్యం తమ్ముడుని ఓదార్చారు.

## ఇఎఫ్‌ల డిజిటలైజేషన్ వేగవంతం చేయండి : కలెక్టర్



విజయనగరం, జూన్ 22 ,ప్రభాతవార్త

ఓటర్ల జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ ఎన్యుమరేషన్ ఫారాల (ఇఎఫ్) పంపిణీని వెంటనే పూర్తి చేసి, వాటిని తిరిగి తీసుకొనే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. ఫారాల పంపిణీ ఇప్పటివరకు సుమారు 88 శాతం పూర్తి అయ్యిందని, నిర్ణీత గడువు 22వ తేదీలోగా మిగిలిన ఫారాల పంపిణీని పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అదేవిధంగా వాటిని తిరిగి తీసుకొనే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో కలెక్టరేట్ నుంచి సోమవారం నిర్వహించిన ఆన్ లైన్ సమావేశంలో, ఎస్ఐఆర్ ప్రక్రియపై కలెక్టర్ సమీక్షించారు.ఫారాలను తిరిగి తీసుకొనే ప్రక్రియలో భాగంగా చేపట్టాల్సిన వివిధ దశలను ఈ సందర్భంగా వివరించారు. ఇంటింటికీ వెళ్లి ఇఎఫ్‌లతో పాటు, కలర్ ఫొటో, ఆధార్ జెరాక్స్ కాపీ, సెల్ నంబర్లను తీసుకోవాలని చెప్పారు. వీటిని ఏరోజుకారోజు యాప్‌లో డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు. డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేసాక, ఆ ఫారాలను తహసీల్దార్‌కు అందజేయాలని, వారు పోలింగ్ కేంద్రం వారీగా విడదీసి ఉంచాలని సూచించారు. ఇళ్లకు వెళ్లినప్పుడు ఓటర్లు లేని పక్షంలో, ఆ విషయాన్ని నమోదు చేసి, తప్పనిసరిగా గ్రామ పెద్దలు, బిఎల్ఏల సంతకాలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్, డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు, జిల్లా అధికారులు, ఆన్‌లైన్ ద్వారా ఆర్‌డిఓలు, తాహసీల్దార్లు పాల్గొన్నారు

విజయనగరం పార్వతీపురం మన్యం 25 వార్త

## సానుకూలత పెరగాలి...స్థానం మెరుగుపడాలి



విజయనగరం, జూన్ 22, ప్రభాతవార్త:

ప్రభుత్వం అందిస్తున్న సేవల పట్ల ప్రజా సానుకూలతను పెంచాలని, అదేవిధంగా జిల్లా ర్యాంకును మెరుగుపర్చేందుకు కృషి చేయాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారం, ఐవిఆర్ఎస్ కాల్స్, ప్రభుత్వ పథకాల అమల్లో ప్రజా సానుకూలత, ఎలక్షన్ ఫారాల పంపిణీ తదితర అంశాలపై కలెక్టరేట్‌లో సోమవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సానుకూలత విషయంలో వెనుకబడ్డ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించకపోవడం, సమీక్షలు నిర్వహించకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఆయా శాఖలు అందిస్తున్న సేవల్లో అట్టడుగు స్థానాల్లో ఉన్న మండలాలు, క్షేత్రస్థాయి అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పర్యటించని వారిపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు సూచించారు. పిజిఆర్ఎస్ ధరఖాస్తులకు సంబంధించి ఎట్టిపరిస్థితిలోనూ నిర్ణీత గడువు దాటకూడదని స్పష్టం చేశారు. ఐవిఆర్ఎస్ సర్వేలో అంతగా సానుకూలత వ్యక్తం కాని ప్రభుత్వ శాఖలపై కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రజల్లో అవగాహనా లోపం వల్ల కూడా ఒక్కోసారి తప్పుడు సమాధానం ఇవ్వడం జరుగుతుందని, అందువల్ల అవగాహన పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజల సంతృప్త స్థాయిని పెంచడంపై ఆయా శాఖల ఉన్నతాధికారులు దృష్టిసారించాలని కలెక్టర్ కోరారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్, డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు, జిల్లా అధికారులు, ఆన్‌లైన్ ద్వారా ఆర్‌డిఓలు, తాహసీల్దార్లు, ఎంపిడిఓలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంటీఎస్ టీచర్స్ సమస్యలపై చిన్న శ్రీనుకి ఫిర్యాదు



విజయనగరం, జూన్ 22, ప్రభాతవార్త:

ఎంటీఎస్ టీచర్స్ కౌన్సిలింగ్ ప్రక్రియలో క్యాటగిరి-1 ఓపెన్ వెకెన్సీలు విడుదల చేయకపోవడంతో అనేక మంది ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సంబంధిత టీచర్ ప్రతినిధులు గౌరవ విజయనగరం జిల్లా జడ్పీ చైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)కి జిల్లా పరిషత్ కార్యాలయం వారి ఛాంబర్‌లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కౌన్సిలింగ్ ప్రక్రియలో స్పష్టత లేకపోవడం వల్ల అర్హత కలిగిన టీచర్లకు న్యాయం జరగడం లేదని, వెంటనే సంబంధిత శాఖ అధికారులు జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.టీచర్ల సమస్యను వినిన చిన్న శ్రీను , దీనిపై సమగ్రంగా పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులకు అన్యాయం జరగకుండా న్యాయబద్ధమైన విధంగా కౌన్సిలింగ్ ప్రక్రియ కొనసాగాలని ఆయన పేర్కొన్నారు.

## పేదరికం లేని సమాజమే లక్ష్యం : ఎమ్మెల్యే




విజయనగరం, జూన్ 22, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పేదరికం లేని సమాజమే లక్ష్యంగా ప్రవేశపెట్టిన పి-4 (ఆరోగ్యం-ఆనందం-ఐశ్వర్యం) విధానంలో భాగంగా శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు దత్తత తీసుకున్న మలిచెర్ల (సుంకరిపేట) గ్రామంలోన్నిగ్రామ పాఠశాల విద్యార్థుల కోసం "కెరీర్ అవేర్నెస్" కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు గారు విద్యార్థులతో మాట్లాడి వారు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి కావలసిన విషయాలపై అవగాహన కల్పించడం జరిగింది. పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు.

## ఘనంగా కూటమి ప్రభుత్వం రెండేళ్ల విజయోత్సవ సభ



బొబ్బిలి, జూన్ 22, ప్రభాతవార్త,:

కూటమి రెండేళ్ల విజయోత్సవ సభను ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే బేబీనాయన కూటమి ప్రభుత్వం ఏర్పడి విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా లికూటమి రెండేళ్ల విజయోత్సవ సభను బొబ్బిలి నియోజకవర్గం హెడ్ క్వార్టర్లో గౌరవ శాసన సభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విజయనగరం జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి వేమకోటి గిరిబాబు గారు, బీజేపీ నాయకులు పెంట స్వామినాయుడు గారు, బొబ్బిలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ గిరడ అప్పలస్వామి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను గురించి వివరించారు.బుడా చైర్మన్ మరియు మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు గారు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తున్నదని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మన రాష్ట్రానికి జరిగిన అన్యాయం ఇంకే రాష్ట్రానికి జరగలేదని, వైసీపీ వాళ్ళు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారని మండిపడ్డారు.. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగపరుచుకోకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు.. కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే బురద జల్లడమే పనిగా పెట్టుకుని రెండేళ్ళుగా అదే పనిలో వైసీపీ వారు ఉన్నారని అన్నారు.. గౌరవ ఎమ్మెల్యే బేబీనాయన మన నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్నారని, మనమందరం వారికి సహకరిస్తే ఇంకా అభివృద్ధి చెయ్యగలరని తెలిపారు.. ఎంతో మంది సీనియర్లు ఉన్నప్పటికీ రాష్ట్ర స్థాయిలో 9వ స్థానంలో నిలిచారని వారిని ప్రశంసించారు.ఎమ్మెల్యే బేబీనాయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం ఆర్థిక సంక్షోభం నుండి అభివృద్ధి, సంక్షేమ దిశగా పయనిస్తోందని పేర్కొన్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, స్త్రీశక్తి వంటి పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతోందని వివరించారు.. సంక్షేమం - అభివృద్ధి రెండు కళ్లుగా ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ సాగునీటి ప్రాజెక్టులు, విద్య, వైద్యం, మౌలిక వసతుల రంగాల్లో వేగంగా పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.. 2019-24 మధ్య ఆర్థిక ఉగ్రవాదం జరిగిందని, వాటిని అధిగమించి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో గౌరవ ముఖ్యమంత్రి వర్యులు నడుపుతున్నారని అన్నారు.. 2024లో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి నేపథ్యంలో ఎంతో భయపడ్డామని, ముఖ్యమంత్రి అనుభవంతో, కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతోందని అన్నారు.. కేంద్రం తరుపున ప్రధాని నరేంద్ర మోదీ పెద్దన్న పాత్ర పోషిస్తూ ఏపీకి సహకారం అందిస్తున్నారని..ఎన్డీఏ కూటమిపై ప్రజలు ఉంచిన నమ్మకం నిలబెట్టు కుంటూ పనిచేస్తున్నామని చెప్పారు.. చంద్రబాబు గారుని వైసీపీ ప్రభుత్వం అన్యాయంగా అరెస్టు చేసి, టీడీపీ కష్టకాలంలో ఉన్నప్పుడు నిస్వార్థంగా ముందుకొచ్చి నిలబడిన గౌరవ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి మనమంతా రుణపడి ఉన్నామని, వారి సహకారాన్ని ఎప్పటికీ మర్చిపోకూడదని అన్నారు..డిప్యూటీ సీఎం పంచాయితీ రాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు.. ఎంతమంది విమర్శించినా రాష్ట్ర అభివృద్ధికి కే కట్టుబడి ముందుకు వెళ్తున్నారన్నారు.. అలాగే, గౌరవ టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ఎన్నో అవమానాలు, విమర్శలు ఎదుర్కొన్నా రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని, లోకేష్ గారితోనే మా ప్రయాణం అని అన్నారు.. మాట ఇచ్చిన విధంగా 16000 డీఎస్సీ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత లోకేష్ గారుది అని కొనియాడారు..ఎలాంటి అవినీతికి తావు ఇవ్వకుండా లోకేష్ పనిచేస్తున్నారని, ఇంతటి పోటీ ప్రపంచం లో మన రాష్ట్రానికి ఎన్నో పరిశ్రమలు తీసుకొస్తున్నారన్నారు..రాష్ట్ర ప్రజల నమ్మకం నిలబెట్టుకుంటూ పనిచేస్తామని, బొబ్బిలి రాజకీయ చరిత్రలో 44,000 మెజారిటీ ఇచ్చిన ప్రజలకు నా మీద ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, ప్రజల దయతో వచ్చిన పదవిని భారంగా భావించకుండా, గత 5 ఏళ్లుగా ఉండిపోయిన సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.. త్వరలోనే పారాది వంతెన పూర్తి చేసి ప్రజలకు అందిస్తామని అన్నారు..బొబ్బిలి రోడ్లు అభివృద్ధి చేశామని, ఒక్కొక్క సమస్య పరిష్కారం చేస్తున్నామని చెప్పారు..మన నియోజకవర్గ సమస్యలను ప్రభుత్వం దృష్టికి అసెంబ్లీ ద్వారా తీసుకెళ్ళానని, లోకేష్ గారిని, పవన్ కళ్యాణ్ గారుని, ఎందరో మంత్రులను కలిసి మన నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి సహకరిం చమని కోరానని తెలిపారు.. పంట కాలువలలో పూడికలను నా సొంత నిధులతో తీయించి, సాగునీటి ఇబ్బందులు లేకుండా చేశానని..పట్టణ ప్రజల తాగునీటి కష్టాలు తీర్చేందుకు సువర్ణముఖి నది నుంచి 123.9 కోట్లతో ప్రాజెక్టు మొదలుపెట్టామని చెప్పారు..గత ప్రభుత్వం హయాంలో పనులు చేయడానికి కాంట్రాక్టర్లు భయపడేవారని, కానీ ఇప్పుడు బొబ్బిలి పట్టణంలో అభివృద్ధి పనులకు కాంట్రాక్టర్లు ముందు వచ్చి పనిచేస్తున్నారన్నారు.

23-06pg10.qxd:23-06pg10.qxd 1/1/02 6:26 AM Page 1






## నేటి నుంచి యుఎస్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్

# లక్ష్యసేన్, తన్వి శర్మపై టైటిల్ ఆశలు

**ఫుల్లర్టన్, జూన్ 22:** యుఎస్ ఓపెన్ బ్యాడ్మింటన్ సూపర్ 300 టోర్నమెంట్ నేటి నుంచి ఫుల్లర్టన్‌లో ప్రారంభం కానుంది. లక్ష్యసేన్, తన్వి శర్మతో కూడిన భారత షటర్లు ఈ టోర్నీపై భారీ ఆశలు పెట్టుకున్నారు. మాజీ ప్రపంచ ఛాంపియన్‌షిప్ సిల్వర్ మెడలిస్ట్ కిదాంబి శ్రీకాంత్‌తో పాటు పలువురు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. పారిస్ ఒలింపిక్స్ సెమీఫైనలిస్ట్ లక్ష్యసేన్‌కు ఈ టోర్నీలో రెండో సీడ్ లభించింది. తొలి రౌండ్‌లో బెల్జియం షట్లర్ జూలియన్ కరాగ్గితో తల పడతాడు. తరువాతి రౌండ్లలో చైనీస్ తైపీకి చెందిన ప్రపంచ 6వ ర్యాంకర్ చౌ టియెన్ చెన్ రూపంలో గట్టి ప్రత్యర్థి ఎదురయ్యే అవకాశం ఉంది. చౌతో ముఖాముఖి పోరులో లక్ష్యసేన్ 5-4 ఆధిక్యంలో ఉన్నారు. ఇండోనేషియా ఓపెన్‌లో తొలి రౌండ్‌లోనే నిష్క్రమించిన లక్ష్యసేన్... టోర్నీలో పుంజుకోవాలని చూస్తున్నాడు. ఇక ఐదో సీడ్ కిదాంబి శ్రీకాంత్... తొలి రౌండ్‌లో చైనీస్ తైపీకి చెందిన లియావో జువోఫుతో తలపడనున్నారు. భారత్ తరపున సనీత్ దయానంద్, శంకర్ ముత్తుస్వామి సుబ్రమణ్య కూడా ప్రధాన డ్రాకు అర్హత సాధించారు.

మహిళల సింగిల్స్ విభాగంలో మొత్తం ఏడుగురు భారత షట్లర్లు బరిలో దిగుతున్నారు. ఐదవ సీడ్ తన్వి శర్మ, ఆరో సీడ్ దేవిక సిహాగ్ ఆశలు రేకెత్తిస్తున్నారు. ఇటీవలి ఆస్ట్రేలియన్ ఓపెన్ సూపర్ 500 క్వార్టర్‌ఫైనల్స్‌కు దూసుకెళ్లిన 17 ఏళ్ల తన్వి...జర్మనీకి చెందిన ఇవోన్ లీతో తన తొలి మ్యాచ్ ఆడనుంది. ఈ ఏడాది థాయ్‌లాండ్ మాస్టర్స్ సూపర్ 300, అజర్‌బైజాన్ ఇంటర్నేషనల్ టోర్నీల్లో టైటిల్స్ నెగ్గిన దేవిక.. తొలి రౌండ్‌లో పెరూకు చెందిన ఇనెస్ లూసియా కాస్టిల్లో సలాజర్‌తో ఆడనుంది. గత వారం జరిగిన మకావు ఓపెన్‌లో క్వార్టర్‌ఫైనలిస్ట్‌గా నిలిచిన అన్మోల్ ఖర్.. తొలి రౌండ్‌లో బల్గేరియాకు చెందిన కలోయానా నల్బంటోవాతో తలపడనుంది.

## వైల్డ్‌కార్డ్‌తో వింబుల్డన్‌లో దిగనున్న సెరెనా



**లండన్, జూన్ 21:** వింబుల్డన్ గ్రాండ్ స్లామ్ టోర్నీతో టెన్నిస్‌లోకి రీఎంట్రీ ఇస్తున్న 44 ఏళ్ల సెరెనా విలిమయ్స్‌కు వైల్డ్‌కార్డ్ లభించింది. 2022లో రిటైరైన దిగ్గజ టెన్నిస్ క్రీడాకారిణి సెరెనా..నాలుగేళ్ల తర్వాత తిరిగి రాకెట్ పట్టనుంది. వచ్చే వారం ప్రారంభంకానున్న వింబుల్డన్ గ్రాస్ కోర్ట్‌లో పాల్గొనేందుకు సెరెనాకు వైల్డ్‌కార్డ్ లభించింది. వైల్డ్ కార్డు జాబితాను నిర్వాహకులు విడుదల చేశారు. ఈ జాబితాలో సెరెనాకు చోటు దక్కింది. ఆల్ ఇంగ్లాండ్ క్లబ్‌లో సెరెనా విలియమ్స్ ఏకంగా ఏడుసార్లు వింబుల్డన్ టైటిల్ అందుకుంది. మాజీ ప్రపంచ నంబర్ వన్ సెరెనా... 23 సార్లు గ్రాండ్ స్లామ్ సింగిల్స్ నెగ్గింది. 2022 యూఎస్ ఓపెన్ తర్వాత ఇప్పటివరకు ఒక్క సింగిల్స్ మ్యాచ్ కూడా ఆడలేదు. ఈ వారం బెర్లిన్ ఓపెన్‌లో తన చెక్ డబుల్స్ భాగస్వామి కరోలినా ముచోవాతో కలిసి ఆడిన తొలి మ్యాచ్‌లోనే సెరెనా పరాజయం పొందింది. ఇక సెరెనా, ఆమె సోదరి వీనస్ విలియమ్స్‌కు వింబుల్డన్ డబుల్స్ ఈవెంట్‌లో ఆడేందుకు వైల్డ్ కార్డు లభించింది. వీరిద్దరూ వింబుల్డన్‌లో ఆరుసార్లు డబుల్స్ విజేతలుగా నిలిచారు. అక్కడ చివరిసారిగా విజయం సాధించి దశాబ్దం గడిచింది.

# న్యూజిలాండ్‌కు ఈజిప్ట్ షాక్

# ఉరుగ్వేను నిలువరించిన కేప్‌వెర్డే

**వాంకోవర్, జూన్ 22:** సాకర్ ప్రపంచకప్‌లో ఈజిప్ట్ చరిత్ర సృష్టించింది. 92 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ తొలి విజయాన్ని అందుకుంది. గ్రూప్-జీలో భాగంగా న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈజిప్ట్ 3-1 గోల్స్ తేడాతో విజయం సాధించింది. ఫిఫా ప్రపంచకప్ చరిత్రలోనే ఈజిప్ట్ తొలిసారి గెలుపు రుచి చూసింది. 1934లో ఫిఫా ప్రపంచకప్‌లో ఎంట్రీ ఇచ్చిన ఈజిప్ట్‌కు అప్పటి నుంచి ఇదే తొలి గెలుపు. జికో, సలాహ్, ట్రెజెగెట్ గోల్స్ చేసి విజయంలో కీ రోల్ పోషించారు. దీంతో ఈజిప్ట్ అభిమానుల సంబరాలు అంబరాన్ని అంటాయి.

ఈ మ్యాచ్ తొలి అర్ధభాగంలో న్యూజిలాండ్‌దే ఆధిక్యం అంతా. దూడుకుగా ప్రారంభించిన న్యూజిలాండ్ ఫార్వర్డులు పదే పదే ఈజిప్ట్ గోల్ పోస్ట్‌పై దాడులకుదిగారు. సర్‌ప్రీత్ సింగ్, ఎలిజా జస్ట్ గోల్స్ చేసేందుకు ప్రయత్నించినా ఈజిప్ట్ అడ్డుకుంది. అయితే 15వ నిమిషంలో కార్నర్ నుంచి వచ్చిన బంతిని ఫిన్ సుర్మాన్ మెరుపు వేగంతో గోల్‌చేసి న్యూజిలాండ్‌ను ఆధిక్యంలో నిలిపాడు. స్కోరును సమంచేసేందుకు ఈజిప్ట్ తీవ్రంగానే ప్రయత్నించింది. సలాహ్, ఇమామ్ అషూర్ ఇద్దరూ గోల్ చేసేందుకు చాలాదగ్గరగా వచ్చారు. కానీ న్యూజిలాండ్ గోల్‌కీపర్ అడ్డుగోడలా నిలిచాడు. దీంతో తొలి అర్ధభాగం ముగిసేసరికి న్యూజిలాండ్ 1-0 ఆధిక్యం నిలుపుకుంది.

**మూడు గోల్స్‌తో ఈజిప్ట్ జోరు**

రెండో అర్ధభాగంలో ఈజిప్ట్ చక్కని ప్రణాళికతో పుంజుకుంది. వెంటవెంటనే మూడు గోల్స్ చేసి న్యూజిలాండ్‌కు షాకిచ్చింది. రెండోఅర్ధభాగం ఆట ప్రారంభమైన కొద్ది సేపటికే న్యూజిలాండ్ మరో గోల్ కు దగ్గరగా వెళ్లింది. కాలమ్ మెక్‌కోవాట్ తలతో కొట్టిన బంతిని ఈజిప్ట్ గోల్ కీపర్ మోస్తఫా షోబీర్ అద్భుతంగా అడ్డుకున్నాడు. అనంతరం ఈజిప్ట్ ఆటగాడు జీకో ఫ్రీ 58వ నిమిషంలో హెడర్‌తో గోల్ చేసి 1-1తో సమవుజ్జీగా నిలిపాడు. ఆ తర్వాత 9 నిమిషాలకే సలాహ్ (67వ నిమిషం) బంతిని నెట్‌లోకి పంపించి ఈజిప్ట్‌కు ఆధిక్యం అందించాడు. ఈ ఆధిక్యాన్ని అలాగే కాపాడుకుంటూ ఈజిప్ట్ మ్యాచ్ ముగింపు దాకా తీసుకెళ్లింది. ఆట ముగియడానికి ఎనిమిది నిమిషాలు ఉండనగా ట్రెజెగెట్ (82వ నిమిషం) ఈజిప్ట్‌కు మూడో గోల్ అందించి విజయం ఖాయం చేశాడు. దీంతో ఈజిప్ట్ సంబరాల్లో మునిగిపోయింది. తాజా విజయంతో ఈజిప్ట్ గ్రూప్-జీ పాయింట్ల పట్టికలో టాప్‌లోకి దూసుకెళ్లింది. దీంతో నాకౌట్ దశకు చేరువైంది. రెండు మ్యాచ్‌ల్లో ఒక డ్రా, ఒక గెలుపుతో ఈజిప్ట్ ఖాతాలో ప్రస్తుతం నాలుగు పాయింట్లు ఉన్నాయి.

**ఉరుగ్వేకు షాకిచ్చిన కేప్ వెర్డే**

గ్రూప్-హెచ్‌లో భాగంగా ఉరుగ్వే, కేప్ వెర్డే మధ్య జరిగిన మ్యాచ్ 2-2తో డ్రాగా ముగిసింది. సాకర్ వరల్డ్ కప్‌లో తొలిసారి ఆడుతున్న కేప్ వెర్డే వరుసగా రెండో మ్యాచ్‌లోనూ అద్భుత ప్రదర్శనతో ఆశ్చర్యానికి గురిచేసింది. గత వారం టోర్నీ ఫేవరెట్ స్పెయిన్‌కు షాకిచ్చిన ఈ పసికూన... తాజాగా రెండుసార్లు ప్రపంచ కప్ విజేత ఉరుగ్వే జోరుకు అడ్డుకట్ట వేసింది. అత్యుత్తమ ప్రదర్శన కనబర్చి రెండో డ్రాను తన ఖాతాలో వేసుకుంది.

ఫస్టాఫ్‌లో ఉరుగ్వే రెండు గోల్స్, కేప్ వెర్డే ఒక గోల్ సాధించాయి. తొలి అర్ధభాగం 21వ నిమిషంలో కేప్ వెర్డే గోల్ సాధించి 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. కెవిన్ పినా సాకర్ ప్రపంచకప్‌లో కేప్ వెర్డేకు తొలి గోల్ సాధించి పెట్టాడు. ఫస్టాఫ్ ముగిసే చివరి నిమిషంలో ఉరుగ్వే రెండు మెరుపు గోల్స్ చేసింది. 44వ నిమిషంలో మాక్స్ అరౌజో తొలి గోల్ అందించగా, ఇంజ్యూరీ టైమ్(45+6నిమిషం)లో అగస్టిన్ కానోబియో వెంటవెంటనే గోల్స్ చేయడంతో ఉరుగ్వే 2-1తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

సెకండాఫ్‌లో కేప్ వెర్డే ఆటగాళ్లు అద్భుతంగా పుంజుకున్నారు. హీలియో వరేలా 61 వ నిమిషంలో గోల్ సాధించి సమవుజ్జీగా నిలిపాడు. ఆ తర్వాత ఏ జట్టూ గోల్ చేయకపోవడంతో మ్యాచ్ డ్రా అయ్యింది. ఇరుజట్లకు ఒక్కో పాయింట్ లభించింది. దీనికి ముందు జరిగిన బెల్జియం, ఇరాన్ మ్యాచ్ గోల్ లెస్ డ్రాగా ముగిసింది.



## 92 యేళ్ల తర్వాత ఈజిప్ట్‌కు తొలి గెలుపు



కేప్ వెర్డే గోల్ సంబరం

# టిజి20 లీగ్‌లో రంగారెడ్డి రైజింగ్

**హైదరాబాద్, జూన్ 22 (వార్త క్రీడా ప్రతినిధి)** తెలంగాణ టీ20 లీగ్ రెండో రోజు తొలి మ్యాచ్‌లో రంగారెడ్డి రైజర్స్ గెలుపొందింది. నల్గొండ నైట్స్‌పై 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన నల్గొండ నైట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 189 పరుగులు చేసింది. దివేశ్ సింగ్ మెరుపు ఇన్నింగ్స్‌తో నల్గొండ నైట్స్ 150మార్కు దాటింది. దివేష్ సింగ్ 27 బంతుల్లో 5 ఫోర్లు, ఓ సిక్స్‌తో 48 రన్స్‌తో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. చివర్లో హార్షవర్థన్ సింగ్ 20 బంతుల్లో 40రన్స్‌తో మెరుపులు మెరిపించాడు. కెప్టెన్ రాహుల్ (30), వరుణ్ గౌడ్ (26), నితీశ్ రెడ్డి (20) పరుగులతో రాణించారు. రంగారెడ్డి బౌలర్లలో పున్నయ్య 3 వికెట్లు.. నితిన్, ఆర్యన్ చెరో రెండు వికెట్లు, తనయ్ ఒకవికెట్ పడగొట్టారు.


190 పరుగులల భారీ లక్ష్యాన్ని రంగారెడ్డి రైజర్స్ అలవోకగా అందుకుంది. 16.3 ఓవర్లలోనే 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని పూర్తిచేసింది. తనయ్ త్యాగరాజన్ కెప్టెన్ ఇన్నింగ్స్‌తో జట్టును గెలిపించాడు. 30 బంతుల్లో 7 ఫోర్లు, 5 సిక్స్‌లతో 71 రన్స్ సాధించాడు. అతనికి తోడుగా ఆదిత్య జవ్వాజి 32 బంతుల్లో 41 రన్స్, అవినాష్ రావు 6 బంతుల్లో 22, నితిన్ సాయి 9 బతుల్లో 26 రన్స్ మెరుపులు మెరిపించడంతో రంగారెడ్డి రైజర్స్ గెలుపు సునాయాసమైంది. నల్గొండ బౌలర్లలో అనికేత్ రెడ్డి, వరుణ్ గౌడ్ చెరో రెండేసి వికెట్లు తీశారు.



## తిలక్ వర్మ, అమన్ రావు సెంచరీల మోత

హైదరాబాద్, జూన్22(వార్త క్రీడా ప్రతినిధి): టీజీ20 లీగ్‌లో రెండో రోజు సెంచరీల మోత మోగింది. స్టార్ ప్లేయర్ తిలక్ వర్మ, అమన్ రావులు విధ్వంసం సృష్టించారు. దీంతో ఉప్పల్ స్టేడియంలో సోమవారం జరిగిన మెదక్ ఫాల్కన్స్, వరంగల్ వారియర్స్ మ్యాచ్‌లో పరుగుల వరద పారింది. మొదట వరంగల్ వారియర్స్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 258 రన్స్ చేసింది. వరంగల్ ఓపెనర్, కెప్టెన్ అమన్‌రావు మెరుపు సెంచరీ సాధించాడు. ఆరంభం నుంచే ఫోర్లు, సిక్సర్లతో విరుచుకుపడ్డ అమన్ 32 బంతుల్లోనే శతకం బాదేశాడు. దీంతో టోర్నీలో సెంచరీ చేసిన తొలి బ్యాటర్‌గా ఘనత సాధించాడు. అమన్ రావు 48 బంతుల్లో 12 ఫోర్లు, 13 సిక్స్‌లతో 142 రన్స్ చేశాడు. అనంతరం మెదక్ ఫాల్కన్స్ ఇన్నింగ్స్‌లో కెప్టెన్ తిలక్ వర్మ విధ్వంసం సృష్టించాడు. 43 బంతుల్లో 12 ఫోర్లు, 6 సిక్స్‌లతో సెంచరీ సాధించాడు. అదే దాడి చివరి వరకు కొనసాగిస్తూ మరో రెండు బంతులుండగానే మెదక్ ఫాల్కన్‌కు ఒంటిచేత్తో తిలక్‌వర్మ మూడు వికెట్ల విజయాన్ని అందించాడు. 14 ఫోర్లు, 8 సిక్స్‌లతో 56 బంతుల్లో 136 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు.

# ఐటీ, ఫార్మా షేర్ల జోరుతో లాభాల్లో మార్కెట్లు




## సెన్సెక్స్ 291, నిఫ్టీ 90 పాయింట్ల వృద్ధి

**ముంబై, జూన్ 22:** సోమవారం నాడు భారతీయ ఈక్విటీ సూచీలు లాభాలతో ముగిశాయి. ఐటీ, ఫార్మా రంగ షేర్లలో భారీ కొనుగోళ్లు జరగడం దీనికి ప్రధాన కారణంకాగా, ముడి చమురు ధరలు తగ్గడం కూడా పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంచింది. సెన్సెక్స్ 291.17 పాయింట్లు (0.38 శాతం) పెరిగి 77,094.07 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 90 పాయింట్లు (0.37 శాతం) పెరిగి 24,102.90 వద్ద ముగిసింది. నిఫ్టీ సాంకేతిక స్థితిగతులపై స్పందిస్తూ, 24,200స్థాయి తక్షణ 'రెసిస్టెన్స్ జోన్' (అడ్డంకి స్థాయి)గా కొనసాగుతోందని నిపుణులు పేర్కొన్నారు. "ఈ స్థాయిని దాటి స్థిరంగా ముందుకు సాగితే బుల్లిష్(అప్‌ట్రెండ్) వేగం బలపడుతుంది. తద్వారా తదుపరి ముఖ్యమైన లక్ష్యమైన 24వేల 400 స్థాయికి చేరుకునే అవకాశం ఉంటుంది" అని ఒక విశ్లేషకుడు తెలిపారు. "అదే సమయంలో, కిందకు చూస్తే 24,000-23,900 స్థాయి కీలకమైన 'సపోర్ట్ జోన్' (మద్దతు స్థాయి)గా పనిచేస్తోంది" అని నిపుణులు పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా చమురుధరలు తగ్గుతూ ఉండటం మార్కెట్ వర్గాల్లో ఉత్సాహాన్ని నింపింది, ఇది వివిధ రంగాలలో సానుకూల వాతావరణానికి దోహదపడింది.

ఐటీ, ఆరోగ్య సంరక్షణ (హెల్త్‌కేర్) రంగ షేర్లలో రోజంతా కొనసాగిన కొనుగోళ్ల కారణంగా ఈ లాభాలు నమోదయ్యాయి. నిఫ్టీ సూచీలో సిప్లా, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ అత్యుత్తమ పనితీరు కనబరిచిన వాటిలో ఉన్నాయి. ఈ షేర్లలోని బలమైన లాభాలు, వినియోగదారుల ఆధారిత రంగాలలో కనిపించిన బలహీనతను భర్తీ చేయడంలో సహాయపడ్డాయి. విస్తృత మార్కెట్ కూడా దృఢంగా ముగిసింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 0.34 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ సూచీ 0.6 శాతం పెరిగాయి. ఇది ప్రధాన షేర్ల (ఫ్రంట్‌లైన్ స్టాక్స్)కు మించి పెట్టుబడిదారుల ఆసక్తి కొనసాగుతోందని సూచిస్తోంది. వివిధ రంగాల సూచీలు మిశ్రమ ఫలితాలను నమోదు చేశాయి. రంగాల వారీ కొనుగోళ్లు, సానుకూల సెంటిమెంట్ కారణంగా నిఫ్టీ ఐటీ, నిఫ్టీ ఫార్మా, నిఫ్టీ హెల్త్‌కేర్ సూచీలు అతిపెద్ద లాభాలను ఆర్జించాయి. మరోవైపు, నిఫ్టీ ఎఫ్ఎంసిజి, నిఫ్టీ కన్స్యూమర్ డ్యూరబుల్స్ సూచీలు నష్టాలతో ముగిశాయి, దీంతో అవి ఆ రోజు అత్యంత పేలవమైన పనితీరు కనబరిచిన రంగాలుగా నిలిచాయి.

తగ్గిన ముడి చమురు ధరలు, డిఫెన్సివ్, టెక్నాలజీ స్టాక్‌లలో ఎంపిక చేసిన కొనుగోళ్లు మార్కెట్‌కు మద్దతునిచ్చాయని, అయితే కీలకమైన దేశీయ, ప్రపంచ ఆర్థిక పరిణామాల నేపథ్యంలో పెట్టుబడిదారులు అప్రమత్తంగా ఉన్నా

## రూ.7,623 కోట్ల బ్యాంక్ కుంభకోణం కేసు

## ఇద్దరు రిలయన్స్ సంస్థ మాజీ సిఇఓల అరెస్ట్




**న్యూఢిల్లీ, జూన్ 22:** బ్యాంక్ రుణాలను దారి మళ్లించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రిలయన్స్ ఎడిఎ గ్రూప్ కేసులకు సంబంధించి, సెంట్రల్ బ్యూరోఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) సోమవారం ఇద్దరు మాజీ అధికారులను అరెస్టు చేసింది. వీరిలో రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్(ఆర్‌సిఎఫ్ఎల్) మాజీడైరెక్టర్, సిఇఒ దేవాంగ్ మోడీ, అలాగే రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఆర్‌హెచ్ఎఫ్ఎల్) మాజీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సిఇఒ రవీంద్ర సుధాల్కర్ ఉన్నారు.

సిబిఐ తెలిపిన వివరాల ప్రకారం, ఈ ఇద్దరు మాజీ అధికారులు ప్రభుత్వ రంగ బ్యాంకులకు మొత్తం రూ.7,623 కోట్ల మేర అక్రమ నష్టాన్ని కలిగించారని ఆరోపణలున్నాయి. ఆర్‌సిఎఫ్ఎల్ కేసులో, నిందితులు 13 ప్రభుత్వ రంగ బ్యాంకులకు 4,097 కోట్ల నష్టాన్ని కలిగించారని ఏజెన్సీ పేర్కొంది. ఆర్‌హెచ్ఎఫ్ఎల్ కేసులో, 10ప్రభుత్వ రంగ బ్యాంకులకు రూ.3,526కోట్ల నష్టం వాటిల్లింది. తమకు,తమకు సంబంధించిన సంస్థలకు అక్రమ లబ్ధి చేకూర్చారని ఏజెన్సీ పేర్కొంది. వివిధ ప్రభుత్వ రంగ బ్యాంకులు,ఎల్ఐసి నుండి అందినఫిర్యాదుల ఆధారంగా రిలయన్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్(ఆర్‌కామ్), రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఆర్‌హెచ్ఎఫ్ఎల్), రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఆర్‌సిఎఫ్ఎల్), రిలయన్స్ టెలికాం లిమిటెడ్ (ఆర్‌టిఎల్)లపై సిబిఐ ఏడు ఎఫ్ఐఆర్‌లను నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈకేసులు సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ఉన్నాయి.

ఆర్‌కామ్ కేసులో కంపెనీ, ఆర్‌కామ్‌కు చెందిన ఐదుగురు సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు, పది మంది బ్యాంకు అధికారులతో సహా 16 మంది నిందితులపై సిబిఐ 29.05.2026న తన మొదటి ఛార్జిషీట్‌ను దాఖలు చేసింది.




# హార్ముజ్‌ను దాటిన 4 ఎరువుల నౌకలు

### నాలుగు రోజుల్లో కృష్ణపట్నం, కాకినాడ రేవులకు రెండు నౌకలు రాక

### మరో రెండు పారాదీప్, ముంద్రా ఓడరేవులకు చేరిక

**ముంబై, జూన్ 22:** భారత్‌కు ఎరువులను తీసుకువస్తున్న నాలుగు నౌకలు హార్ముజ్ జలసంధిని సురక్షితంగా దాటాయి. అమెరికా-ఇరాన్ శాంతి ఒప్పందం కుదిరినప్పటి నుండి, సుమారు 0.18 మిలి యన్ టన్నుల ఎరువులు, వాటి తయారీకి అవసరమైన ముడి పదార్థాలను మోసుకెళ్తున్న నాలుగు నౌక లు, ఉద్రిక్తతలు నెలకొన్న హార్ముజ్ జలసంధిని సోమవారం సాయంత్రం దాటాయని ప్రభుత్వ ఉన్నతాధి కారులు తెలిపారు. ఇందులో సుమారు 92,250.07 టన్నుల యూరియా ఉంది. పశ్చిమాసియాలో ఘర్షణలు మొదలైనప్పటి నుండి హోర్ముజ్ జలసంధిలో మొత్తం సుమారు 0.33 మిలియన్ టన్నుల యూరియా, 0.220.25మిలియన్ టన్నుల డిఎపి (డైఅమ్మోనియా ఫాస్ఫేట్) రవాణా నౌకలు నిలిచిపోయాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. శాంతిఒప్పందం తర్వాత జలసంధిని దాటిన నౌకలలో, సుమారు 50వేల టన్నులు, 42వేల750 టన్నుల యూరియాను మోసుకెళ్తున్న రెండునౌకలు రాబోయే రోజుల్లో కృష్ణపట్నం, కాకినాడ ఓడరేవులకు చేరుకోనున్నాయి. అలాగే, 32,251టన్నుల సల్ఫర్, 55వేల టన్నుల డిఎపిని మోసుకెళ్తున్న మరో రెండు నౌకలు పారాదీప్, ముంద్రా ఓడరేవులకు చేరుకోనున్నాయి. "ఈ కొత్త దిగుమతులు రాగానే, దేశంలో ఇప్పటికే ఉన్న ఎరువుల నిల్వలను భర్తీ చేయడానికి, వ్యవసాయ అవసరాలను తీర్చడానికి వెంటనే వాటిని దించుతారు" అని ఒక అధికారి తెలిపారు.




# రెపో రేటు యధాతథం!

# ఎస్‌బిఐ రీసెర్చ్ నివేదిక

**ముంబై, జూన్ 22:** పెరిగిన అనిశ్చితి నేపథ్యంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్య విధాన కమిటీ (ఎంపిసి) వేచి చూసే ధోరణిని కొనసాగించే అవకాశం ఉందని, తగ్గుతున్న ముడిచమురు ధరలు, బలపడిన రూపాయి ద్రవ్యోల్బణ ప్రమాదాలను తగ్గించగలవని అంచనా వేస్తున్నట్లు సోమవారం ఒక నివేదిక తెలిపింది. "తక్షణ చర్యలు తీసుకోవడానికి అనిశ్చితి చాలా ఎక్కువగా ఉంది. ప్రస్తుతానికి యథాతథంగా ఉంచండి, తటస్థంగా ఉండండి, స్పష్టత కోసం వేచి చూడండి. ప్రత్యామ్నాయాలను తెరిచి ఉంచండి అనేది ఎంపిసి సమావేశ నిమిషాలలోని అంతర్లీన సందేశం," అని ఎస్‌బిఐ రీసెర్చ్ నివేదిక పేర్కొంది. సమీప భవిష్యత్తులో రుతుపవనాలే అత్యంత అనిశ్చితిని కలిగిస్తున్నాయని, జూన్ 2026 నాటికి ఇప్పటివరకు 42 శాతం లోటుతో, గత 126 ఏళ్లలో ఐదవ అత్యంత పొడి నెలగా నిలుస్తుందని నివేదిక పేర్కొంది. సానుకూల హిందూ మహాసముద్ర ద్విధ్రువం కొంత ఉపశమనం కలిగించవచ్చని కూడా పేర్కొంది. ముడిచమురు ధరల తగ్గుదల, రూపాయి విలువ పెరగడం దిగుమతి ద్రవ్యోల్బణాన్ని తగ్గించి, వినియోగదారుల ధరల సూచీ (సిపిఐ) ద్రవ్యోల్బణాన్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లక్ష్య పరిధిలో ఉంచడంలో సహాయపడతాయి.


అంచనాలు వాస్తవ ద్రవ్యోల్బణాన్ని గణనీయంగా మించిపోవడంతో, వినియోగదారుల విశ్వాసం సన్నగిల్లింది, దీనివల్ల కుటుంబాలు విచక్షణతో చేసే ఖర్చుల విషయంలో జాగ్రత్త వహిస్తున్నాయి. "ఈ తరుణంలో వడ్డీ రేట్ల పెంపు గురించి మాట్లాడటం అనవసరం అని మేము భావిస్తున్నాము... అనిశ్చిత సమయాల్లో, ఒక మంచి కేంద్ర బ్యాంకు తప్పుడు కచ్చితత్వం విషయంలో జాగ్రత్తగా ఉండాలి, టెయిల్ రిస్క్‌లకు వ్యతిరేకంగా దృఢంగా వ్యవహరించాలి, విశ్వసనీయతను కాపాడుకోవడానికి తగినంత క్రమబద్ధంగా ఉండాలి, పరిస్థితులకు అనుగుణంగా మారడానికి తగినంత సరళంగా ఉండాలి," అని ఆ నివేదిక పేర్కొంది. అరేబియా సముద్రంపై సోమాలియా జెట్ బలహీనపడటం వల్ల రుతుపవనాలు మందకొడిగా ఉన్నాయని, అయితే రాబోయే వారాల్లో ఈ జెట్ బలపడి, భారతదేశ పశ్చిమ తీరానికి తేమ ప్రవాహాలు పెరగవచ్చని అంచనాలు సూచిస్తున్నాయని ఆ పరిశోధనా సంస్థ తెలిపింది.

## భారత్‌లో డేటా సెంటర్ల విప్లవం: ఎఐతో భారీ డిమాండ్

**న్యూఢిల్లీ, జూన్ 22:** భారత్‌లో డేటా సెంటర్ల విప్లవం రాబోతోందని ప్రముఖ అంతర్జాతీయ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ గోల్డ్‌మన్ సాక్స్ తన తాజా నివేదికలో వెల్లడించి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ), క్లౌడ్ కంప్యూటింగ్ వినియోగం గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో, ఆసియాలోనే అత్యంత వేగంగావృద్ధిచెందుతున్న డేటా సెంటర్ మార్కెట్‌గా భారత్ అవతరిస్తోందని పేర్కొంది. దేశంలోని యువ జనాభా, అపారమైన ఇంజినీరింగ్ నైపుణ్యం కలిగిన మానవవనరులు, ప్రభుత్వ సానుకూల విధానాలు ఈ రంగానికి మరింత ఊతమిస్తున్నాయని వివరించింది.

ముంబై, చెన్నై నగరాలు డేటా సెంటర్లకు ప్రధాన గమ్యస్థానాలుగా మారాయి. సబ్‌మెరైన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ల లభ్యత ఇందుకు ప్రధాన కారణం కాగా, ఆ తర్వాతి స్థానాల్లో ఢిల్లీ-ఎన్‌సిఆర్, బెంగళూరు నగరాలు కొనసాగుతున్నాయి. వీటికి తోడు పశ్చిమాసియా దేశాలకు వ్యూహాత్మకంగా చేరువలో ఉండటం కూడా భారత్‌కు కలిసొచ్చే అంశమని నివేదిక పేర్కొంది.

ఈ రంగానికి సంబంధించిన తాజా గణాంకాలు కూడా ఇదే వృద్ధిని ధ్రువీకరిస్తున్నాయి. నైట్ ఫ్రాంక్ ఇండియా నివేదిక ప్రకారం, దేశంలోని డేటా సెంటర్ల సామర్థ్యం గత ఏడాది చివరి నాటికి 1.6 గిగావాట్లకు చేరుకుంది. ప్రస్తుతం మరో 0.32 గిగావాట్ల సామర్థ్యం కలిగిన డేటా సెంటర్లు నిర్మాణ దశలో ఉండగా, 2.92 గిగా వాట్ల సామర్థ్యం పనుల కోసం వివిధ సంస్థల మధ్య చర్చలు జరుగుతున్నాయి.





### బ్యాంకింగ్, మార్కెట్, రక్షణ రంగాల ప్రముఖులతో

## ఆర్థిక మంత్రి నిర్మల వరుస భేటీలు

**న్యూఢిల్లీ, జూన్ 22:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం ఆర్థిక, చెల్లింపుల, కమోడిటీ మార్కెట్లు, రక్షణ రంగాల కీలక ప్రతినిధులతో పలు ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహించారు. ఆర్థిక వ్యవస్థలోని కీలక విభాగాలు, జాతీయ సంస్థలలోని భాగస్వాములతో ప్రభుత్వం కొనసాగిస్తున్న సంప్రదింపులకు ఇది నిదర్శనం. ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నీలకంఠ మిశ్రా, పరస్పర ఆసక్తి గల అంశాలపై చర్చించేందుకు ఆర్థిక మంత్రిని కలిశారని, ఆర్థికమంత్రి 'ఎక్స్'లో తెలిపారు. ఆర్థిక వృద్ధి, అభివృద్ధికి ఆర్థిక సహాయం, ప్రపంచ ఆర్థిక సవాళ్లపై భారతదేశం బహుళపక్ష సంస్థలతో సన్నిహితంగా సంప్రదింపులు జరుపుతున్న తరుణంలో ఈ సమావేశం జరిగింది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దిలీప్ ఆస్బే ఆర్థిక మంత్రిని కలిశారు. డిజిటల్ చెల్లింపులలో భారతదేశం వేగంగా టవిస్తరిస్తున్న నేపథ్యంలో, దేశ చెల్లింపుల మౌలిక సదుపాయాలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పెరుగుతున్న తరుణంలో ఈ సంప్రదింపులు ముఖ్యమైనవిగా పరిగణించబడు తున్నాయి. ఆర్థిక మంత్రి కమోడిటీ క్యాపిటల్ మార్కెట్ పార్టిసిపెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సిపిఎఐ) ప్రతినిధి బృందంతో కూడా సమావేశమయ్యారు. ఈ చర్చలు వస్తు, మూలధన మార్కెట్లు, విస్తృత ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన అంశాలపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, భారత నౌకాదళ అధిపతి అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్, ఆర్థిక మంత్రి సీతారామన్‌ను కలిశారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.